THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

ESTABLISHED 1984

₹20

15.12.2017

సపరివార పత్రిక





Himalaya
SINCE 1930
సహజమైన
చిరునవ్వుతో
అలంకరణ
YOU HAVE GIFTED
₹2 for corrective cleft surgery
Himalaya
HERBALS
Strawberry Shine Lip Care
Naturally glossy, soft and nourished lips
Strawberry Shine Lip Care
Himalaya Herbals
100% Natural Colour
care for lips
స్ట్రాబెర్రీ సద్గుణాలతో సంపన్నమైన మరియు
100% సహజమైన రంగుతో, హిమాలయా
స్ట్రాబెర్రీ షైన్ లిప్ కేర్ అత్యంత కోమలం మరియు
సహజమైన నిగనిగ
Strawberry Shine
Lip Care
100% సహజమైన రంగు



THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

సపరివార పత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

ఓవర్‌లోడ్

ఆహారానికి సంబంధించిన ఇంద్రియాలు రెండున్నాయి. ఒకటి నాలుక, రెండవది పొట్ట.

పొట్ట అమాయకమైంది. నాలుక ప్రమాదకరమైనది. భుజించేటప్పుడు కడుపు నిండబోతుండగా అది నాలుకను హెచ్చరిస్తుంది. "ఓ నాలుక గారూ! ఇక దయచేసి ఆపండి. చోటు లేదు" అని.

కాని నాలుక దాని మాటను ఖాతరుచేయక "ఓ పొట్టగారూ! మంచి మంచి ఫలహారాలు సిద్ధంగా వున్నాయ్. ఇప్పుడిప్పుడే ఆపను"

ఈ ప్రకారంగా పొట్ట యొక్క హితబోధను తిరస్కరించి అతిగా తిని, జీర్ణం చేసుకోలేక, మనిషి నానా బాధలు పడుతుంటాడు.

సకాలంలో పొట్ట చేసే హితబోధ నాలుక పాటిస్తే వ్యక్తి యొక్క ఆరోగ్యం చక్కగా వుండి ఆధ్యాత్మికంగా ధ్యాన, జప, దైనందిన యోగాభ్యాసాలకు లోకవ్యవహార కార్యనిర్వహణకు అనుకూలత ఏర్పడుతుంది. కాని జిహ్వాచాపల్యంతో ఇంద్రియాలకు బానిసై తత్ఫలితంగా ఆరోగ్యాదులను చెడగొట్టుకుంటున్నాడు.

శరీరం ఓ బస్సు. బస్సులో రెట్టింపు జనాన్ని కూర్చోబెట్టి నడిపితే మార్గమధ్యంలో ప్రమాదం వాటిల్లుతుంది. కనుక బస్సులోగాని, కారులోగాని పరిమిత జనాన్ని తీసుకునిపోయేవిధంగా ప్రభుత్వం శాసనం చేసింది.

కాబట్టి ఎక్కువగా తీసుకెళ్తే ఓవర్‌లోడ్ కేసుకింద అరెస్ట్ చేసి శిక్షిస్తారు. రోగమే ఆ శిక్ష. అశాంతియే ఆ శిక్ష. అందుకని శరీరమనే బండిలో అతి బరువును వేయక, జాగ్రత్తగా నడిపించుకునిపోవాలి.

ఆరోగ్యమే మహాభాగ్యమనే సూక్తిని మనం ఎన్నడూ విస్మరించరాదు.

-శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి



పాఠక దేవుళ్ళకు నమస్కారం.

ఎడిటర్

వేమూరి బలరామ్

ESTABLISHED 1984 | సంపుటి 34 | 15.12.2017 | సంచిక 24

అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

Simplicity is the badge of distinction

సీరియల్స్

జై భారత్ — చిత్ర వెంకటేష్ 24
ఆఆఇఈ — పుట్టగంటి గోపీకృష్ణ 38
వసంతసేనా చారుదత్తం — ఖలందర్ 52
మనిషిలో మనిషి — సూర్యదేవర రామ్మోహనరావు 64

కథలు

కాఖాగాఘా — శ్రీమతి పి.వి.శేషారత్నం 14
డూప్ (బహుమతి కథ) — శాంతారాం సూరపు 44
ఆ ఒక్కటీ అడక్కు — సి.యమున 58

స్పెషల్ ఫీచర్స్

జాతి ఆరోగ్యం మెరుగైంది 8 సంపన్నుల సంపద మార్గాలు 10 కుండలిని 20
బెస్ట్ సెక్స్ టిప్స్ 48 పర్‌ఫెక్షన్, పంక్చువాలిటీ 62 మనుషులంతా ఒక్కటే 69

శీర్షికలు


ఒక చిన్నమాట 18 ఆత్రేయ మధురగీతాలు 19 బాపుబొమ్మ 23
పర్సనల్ ఎజెండా 29 సత్యాన్వేషణ 30 ఫర్ U 31 అనిల్ 32
చందమామ రావే 34 ఐ లవ్ మనీ 35 సెక్స్&సైకాలజీ 36
నేనెవరో తెలుసా! 43 వరఫలం 57 అంతా రాజకీయమే 61
కదిలే బొమ్మల కబుర్లు 70 చివరిరోజుల్లో...73 ఈ శీర్షిక మీదే 74

ముఖచిత్రం : రకుల్‌ప్రీత్‌సింగ్

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor: VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM
Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad
Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433


Himalaya
SINCE 1930
మీ పిల్లలు తమ పళ్లని సక్రమంగా బ్రష్ చేసుకుంటారా?
హిమాలయ కంప్లీట్ కేర్ టూత్‌పేస్ట్ ఉపయోగించడానికి ప్రయత్నించండి.
పవర్ ప్యాక్డ్ రక్షణతో
నీమ్ । మిస్వాక్ । త్రిఫల
Himalaya
SINCE 1930
Complete Care
Toothpaste
GUM EXPERT
Healthy gums • Strong teeth • Fresh breath
పుచ్చు పళ్లు, పంటి నొప్పి, చిగుళ్ల సమస్యలతో పోరాడుతుంది.
మంచి ఫలితాల కోసం మీ డెంటిస్ట్‌ని క్రమబద్ధంగా సందర్శించండి మరియు నోటి శుభ్రత సూచనల్ని అనుసరించండి.



అత్యధిక సర్క్యులేషన్‌గల ఏకైక తెలుగు వారపత్రిక

1.12.2017

వచ్చేవారం స్పెషల్
జ్యోతికను కలవండి

ఆహారం విషయంలో, వ్యాయామం విషయంలో అప్రమత్తత అవసరమని ప్రబోధిస్తున్న 'స్వామి వివేకానంద' ఉవాచ అందరికీ శిరోధార్యం.

ప్రగతి గురించి ఆలోచించకముందే కాలుష్యాల గురించి ఆలోచించాలన్న 'ఒక చిన్నమాట' మనోభిప్రాయంలో నిజం ఉంది. "సత్కార్యాలకు ధనాన్ని వినియోగించడంవల్ల ధనంపై వ్యామోహము నశిస్తుంది" అన్న 'సత్యాన్వేషణ' మార్గదర్శిగా రూపుదిద్దుకుంది.

ఎమ్.ఉమామహేశ్వరరావు కాకినాడ

మధుమేహ వ్యాధికి ముఖ్యకారణం అజీర్ణమే అని చెప్తూ ఆ వ్యాధిరాకుండా ఉండేందుకు ఏంచేయాలో ఇచ్చిన సలహాలు ఉపయుక్తంగా ఉన్నాయి.

బ్యాంకుల సమస్యలగురించి చాలా చక్కగా వివరించారు. ఒత్తిడి నుంచి తేరుకోడానికి ఇచ్చిన మానసిక చికిత్సా సూచనలు ఆసక్తికరంగా ఉన్నాయి.

'కదిలే బొమ్మల కబుర్లు' చెబుతూ ఇస్తున్న చిత్రసమీక్షలు ది బెస్ట్.

కథలు, సీరియల్స్ బాగున్నాయి.

సి.మైథిలీ సర్పవరం

గతాన్ని మర్చిపోయి వర్తమానంమీద స్థిరమైన పాదం మోపగలిగితే సమస్య పరిష్కారం మరింతసులభమవుతుంది అనే విషయాన్ని 'ఆ ఆలోచన అనవసరం...' ఆర్టికల్ ద్వారా మంచి విషయాలను చదివించారు.

'ఫర్ U' శీర్షిక డాక్టర్‌తో సమానం.

గొల్లపూడి మారుతీరావుగారి 'ఒకే కథ ఎన్నో ముఖాలు' కథ మా హృదయాలను ఎంతగానో కదిలించింది.

జి.వి.మురళీమోహన్‌రావు
కోటరామచంద్రపురం

డా॥ గొల్లపూడి మారుతీరావుగారి 'ఒకే కథ-ఎన్నో ముఖాలు' కథఅందించినందుకు అభినందిస్తూ 'గీతం' వర్శిటీ విశాఖవారిచే 'డాక్టరేట్' పొందిన గొల్లపూడి మారుతీరావుగారికి శుభాకాంక్షలందజేసుకుంటున్నాం.

'చివరి రోజుల్లో...' దామెర్ల రామారావుగారి 'కృష్ణలీలలు' చిత్రం, భారత్ నుండి లండన్ ఇంపీరియల్ మ్యూజియంకు ఎంపికైన '12' చిత్రాల్లో ఇది ఒకటవడం గర్వకారణం.

ఎన్.ఎస్.చంద్రబోస్ విశాఖపట్నం

ఇది మంచి సమయం



7.12.2017 నుండి 13.12.2017 వరకు

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, మార్గశిరమాసం, కృష్ణపక్షం.

7.12.2017 గురువారం
తిథి: చవితి ఉ. 7.16 వరకు. తదుపరి పంచమి తె. 4.45 వరకు
నక్షత్రం: పుష్యమి సా. 7.54 వరకు
వర్జ్యం: ... 6.44 వరకు
దుర్ముహూర్తం : ప.10.03-10.48 వరకు. మ. 2.30-3.14 వరకు
రాహుకాలం: మ. 1.18 నుండి 2.41 వరకు
మంచి సమయం: ప. 11.00 నుండి 12.20 వరకు
సూర్యోదయం: 6.21కి
సూర్యాస్తమయం: 5.27కి

8.12.2017 శుక్రవారం
తిథి: షష్ఠి రా. 2.52 వరకు
నక్షత్రం: ఆశ్లేష సా. 6.28 వరకు
వర్జ్యం: ఉ. 7.56-9.26 వరకు
దుర్ముహూర్తం: ప. 8.31 నుండి 9.16 వరకు. మ. 12.14-12.59 వరకు
రాహుకాలం: ప. 10.28 నుండి 11.52 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.22కి
సూర్యాస్తమయం: 5.27కి

9.12.2017 శనివారం
తిథి: సప్తమి రా. 1.41 వరకు
నక్షత్రం: మఖ సా. 5.41 వరకు
వర్జ్యం: ఉ. 6.05 నుండి 7.38 వరకు
దుర్ముహూర్తం: ఉ. 6.18 నుండి 7.47 వరకు
రాహుకాలం: ప. 9.05-10.29 వరకు
మంచి సమయం : ప. 10.50 నుండి 11.25 వరకు
సూర్యోదయం: 6.23కి
సూర్యాస్తమయం: 5.28కి

10.12.2017 ఆదివారం
తిథి: అష్టమి రా. 1.12 వరకు
నక్షత్రం: పూర్వఫల్గుని సా. 5.35 వరకు
వర్జ్యం: రా. 12.58-2.36 వరకు
దుర్ముహూర్తం: సా. 3.58 నుండి 4.42 వరకు
రాహుకాలం: సా. 4.03-5.26 వరకు
మంచి సమయం : ప. 11.25 నుండి 12.25 వరకు
సూర్యోదయం: 6.23కి
సూర్యాస్తమయం: 5.28కి

11.12.2017 సోమవారం
తిథి: నవమి రా. 1.22 వరకు
నక్షత్రం: ఉత్తరఫల్గుని సా.6.09 వరకు
వర్జ్యం: రా. 2.57-4.38 వరకు
దుర్ముహూర్తం : మ. 12.15-12.59 వరకు. మ. 2.29-3.13 వరకు
రాహుకాలం: ఉ. 7.43-9.06 వరకు
మంచి సమయం: ప. 10.30 నుండి 11.36 వరకు
సూర్యోదయం: 6.24కి
సూర్యాస్తమయం: 5.28కి

12.12.2017 మంగళవారం
తిథి: దశమి రా. 2.09 వరకు
నక్షత్రం: హస్త సా. 7.18 వరకు
వర్జ్యం: రా. 3.51-5.33 వరకు
దుర్ముహూర్తం: ప. 8.33 నుండి 9.18 వరకు.రా.10.36 నుండి 11.21 వరకు
రాహుకాలం: మ. 2.40 నుండి 4.04 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.24కి
సూర్యాస్తమయం: 5.28కి

13.12.2017 బుధవారం
తిథి: ఏకాదశి రా. 3.26 వరకు
నక్షత్రం: చిత్త రా. 8.58 వరకు
వర్జ్యం: రా. 3.03 నుండి 4.47 వరకు
దుర్ముహూర్తం: ప. 11.32 నుండి 12.16 వరకు
రాహుకాలం: ప. 11.54 నుండి 1.17 వరకు
మంచి సమయం: ప. 9.30 నుండి 10.25 వరకు
సూర్యోదయం: 6.25కి
సూర్యాస్తమయం: 5.29కి

జాతి ఆరోగ్యం మెరుగైంది

ఆయుర్దాయం పెరిగింది
అంటురోగాలు తగ్గాయి

"భారతదేశం అద్భుతమైన ఆర్థికప్రగతిని సాధించింది. అయితే ఆ ఆర్థిక ప్రగతికి తగినట్టుగా సామాజిక, ఆరోగ్య రంగాలలో ప్రగతి కనిపించటంలేదు.

ఆ రెండు అంశాలలో కూడా దేశం ముందున్నప్పుడే అది నిజమైన అభివృద్ధి అవుతుంది. కాబట్టి ఆరోగ్య అంశంలో మీరంతా శ్రద్ధ చూపాలి" అంటూ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ వైద్యులను ఉద్దేశించి ఇటీవల చేసిన ప్రసంగంలో అన్నారు.

రాష్ట్రపతి ఆ మాటలు చెపుతున్న సమయానికి అటు ఇటుగా భారత ప్రభుత్వం తరపున నియమించబడిన ఒక బృందం 'హెల్త్ ఆఫ్ ది నేషన్ స్టేట్స్' అనే ఒక నివేదికను విడుదల చేసింది.

ఆ నివేదికలో ప్రస్తుతం భారతదేశంలో ఉన్న ఆరోగ్య పరిస్థితులు, దేశంలోని వివిధ ప్రాంతాలలో అనారోగ్య భారం ఎలా ఉన్నది, ఏ యే అనారోగ్య అంశాలవలన మరణాలు సంభవిస్తున్నాయి వంటి అంశాలను ఆ నివేదికలో పేర్కొన్నారు.

అది ఒక విధంగా జాతీయస్థాయిలో ఆరోగ్య విధానం రూపొందించేందుకు ఉపయోగపడే నివేదిక. దేశ ఆర్థికాభివృద్ధిలో జనాభా ఆరోగ్య పరిస్థితి కీలక పాత్ర వహిస్తుందనటంలో సందేహం లేదు. 'ఈసురోమని బాలలుంటే దేశమే గతి బాగుపడునోయ్' అన్నారు మహాకవి.

ఆ విషయం ఎంతో ముందుగానే గుర్తించినప్పటికీ భారతదేశంవంటి విశాల దేశంలో ఆరోగ్య పరిస్థితి అంశంపై సమగ్రమైన సమాచారం కరువైంది. దీనివలన వివిధ ప్రాంతాలలో ఏదో ఒక విధమయిన అంటురోగం ప్రబలినపుడో లేదా-

ఒక అంతుపట్టని వ్యాధితో ఆ ప్రాంత ప్రజలు బాధపడుతున్నవైనం బయటపడినపుడో ప్రభుత్వాలు అప్పటికప్పుడు స్పందించటం తప్పించి, శాశ్వత ప్రాతిపదికన అధ్యయనం చేసి ప్రాంతీయ ఆరోగ్య అవసరాలను గుర్తించి నివారణకు తగిన ప్రణాళికతో సిద్ధంగా ఉండటం జరగటంలేదు. దీనికి కారణంగా భారత ప్రభుత్వం దగ్గర ఆరోగ్య పటం లేకపోవడమే అంటున్నారు.

భారతదేశంలో కొన్ని అంశాలు రాష్ట్రాల పరిధిలోకొస్తాయని రాజ్యాంగం పేర్కొన్నది. వాటిలో శాంతిభద్రతల అంశంతో పాటు ఆరోగ్యం కూడా వస్తుంది. ప్రజా ఆరోగ్యం, వైద్యంవంటి అంశాలు రాష్ట్రాలకు చెందినవి. ఆ యా రాష్ట్రాలు ఆరోగ్యాన్ని పరిరక్షించాలి.

తమ రాష్ట్రానికి కావాల్సిన ఇతర సౌకర్యాల గురించి, రాష్ట్రంలో నెలకొన్న అనారోగ్యాల గురించి కేంద్రానికి తెలియచేసి, నిధులు సంపాదించాలి. అయితే అటువంటి సమగ్ర నివేదిక ఒకటి రాష్ట్రాలపరంగా అందటంలేదు.

21వ శతాబ్ద ప్రారంభంలో ఒక నివేదికను కేంద్రం తయారుచేసుకుంది.ఇక ఆ తర్వాత అటువంటి ఒక సమగ్ర సమాచార కరదీపిక ప్రభుత్వాలదగ్గర లేదు. భారతదేశం సువిశాల దేశం. ప్రపంచ జనాభాలో ఐదోవంతు జనాభాని కలిగిన దేశం. భిన్నమైన వాతావరణ పరిస్థితులు, భౌగోళిక అంశాలకు నిలయం.

పర్వత ప్రాంతాలు, మైదానాలు, ఎడారులు, తీర ప్రాంతాలు, లోయలు ఇలా పలురకాల ప్రదేశాలు ఉన్నాయి. అదేవిధంగా జీవవైవిధ్యం అధికమే.

రోగకారక క్రిములు, కీటకాలు ఎక్కువే. అవి కూడా ప్రాంతీయంగా భిన్నంగా కనిపిస్తాయి. మంచినీటి సరఫరా, రక్షిత మంచినీటి లభ్యత అంశాలలోనూ తేడాలున్నాయి. వెరసి ఒక ప్రాంతంలో సంభవించే రోగాలకు మరో ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొనే అనారోగ్య అంశాలకు పోలిక ఉండదు.

ఏ ప్రాంతంలోని ప్రత్యేకతలనుబట్టి అక్కడి అనారోగ్య అంశాలను అంచనావేసి, వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. కాని నేటివరకు చాలా ముఖ్యమైన రోగాల గురించిన సమాచారం మాత్రమే మన రాష్ట్రాలదగ్గర ఉంది. అర్థాంతర మరణాలకు కారణమవుతున్న రోగాలు, ప్రజలను పడకేయిస్తున్న ప్రమాదకర అనారోగ్య అంశాలు, వాటివలన ఏర్పడుతున్న ఇబ్బందులువంటివాటిని ఒక నియమబద్ధంగా అధ్యయనంచేయలేదు. వాటికి సంబంధించిన సక్రమమయిన కొలబద్ద లేదు.



ఐ.టి. కార్యకలాపాలు కాకుండా ఐ.టి.లో పరిశోధన, నైపుణ్యాభివృద్ధిమీద దృష్టిపెట్టాలి.
-శివనాడార్, హెచ్.సి.ఎల్. అధినేత

ఒక రాష్ట్రాన్ని మరో రాష్ట్రాన్ని పోల్చి సమస్యకు కారణాలను గుర్తించే ప్రయత్నం జరగలేదు. దీనివలన సమాచార లోపం తీవ్రమయింది. సమాచారం సక్రమంగా అందుబాటులో లేనందున విధాన రూపకల్పనలో సమస్య ఏర్పడుతున్నది.

ఈ లోటును భర్తీ చేసేందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం 2015 అక్టోబరులో చొరవ తీసుకుంది. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, ఇండియన్ మెడికల్ రీసెర్చ్, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెట్రిక్స్ అండ్ ఇవాల్యుయేషన్, దాదాపు 100 ఇతర సంస్థలకు చెందిన నిపుణులందరి సహకారంతో ఒక నివేదికను రూపొందించారు.

వివిధ పత్రికలలో వచ్చిన పరిశోధక వ్యాసాలు, వార్తలు వంటివి కూడా ఈ నివేదిక తయారీలో సహాయపడ్డాయి. దాదాపు రెండు సంవత్సరాలపాటు సాగిన ఈ అధ్యయనం 1990-2006 మధ్యకాలంలో వచ్చిన అనారోగ్య అంశాలు అధ్యయనం చేసి ఒక్కొక్క రాష్ట్రంమీద పడుతున్న అనారోగ్య భారం, రోగ భారాలను అంచనా వేశారు.

ఇది ఒక సమగ్రమయిన ప్రపంచస్థాయి నివేదికగా నిలుస్తుంది. ఇందులో స్త్రీ, పురుషుల అనారోగ్యాలను విడివిడిగా నమోదు చేశారు.

అదేవిధంగా ఏ వయసులో ఎటువంటి అనారోగ్యాలకు గురవుతున్నది నమోదుచేశారు. ప్రకృతి అంశాల వలన వచ్చే రోగాలు, ఋతువుల ఆధారంగా సంభవించే అనారోగ్యాలు, ఆరోగ్యకర వాతావరణం అలవరచుకోనందున వస్తున్నవి కూడా చేర్చారు.

పోషకాహార లోపంతో ఏర్పడుతున్నవి, మనిషి తన అలవాట్లవల్ల చెడగొట్టుకుంటున్న అనారోగ్యంవంటివన్నింటినీ విడివిడిగా, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రపరంగా ప్రత్యేకంగా నివేదికలో ప్రస్తావించారు. దీని ఆధారంగా ఏ రాష్ట్రానికి ఆరోగ్య బడ్జెట్ ఎంత అవసరమో సులభంగా గుర్తించగలరు.

ఏ యే రాష్ట్రాలు ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలను రోగాలబారినుండి రక్షించాలో తెలుస్తుంది. ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి మధ్య ఉన్న తేడాలు అర్థమవుతాయి. ఒక రాష్ట్రంలో ఆరోగ్య పరిస్థితులు మెరుగ్గా ఉండటానికి కారణాలు ఏమిటో గుర్తించి వాటిని ఇతర రాష్ట్రాలను అనుసరించమని చెప్పటానికి వీలు అవుతుంది.

గడచిన పాతికేళ్ళలో ప్రజారోగ్యం మెరుగైంది. అందుకు సాక్ష్యం పెరిగిన ఆయుర్దాయం. 1990లో స్త్రీల ఆయుర్దాయం 59.7 సంవత్సరాలు కాగా అది

2016 నాటికి 70.3 సంవత్సరాలకు పెరిగింది.

పురుషులకన్నా స్త్రీలు ఎక్కువ కాలం బ్రతకటం కొనసాగుతున్నది. 1990లో పురుషుల ఆయుర్దాయం 58.3 సంవత్సరాలుకాగా అది 2016 నాటికి 66.9 సంవత్సరాలు అయింది.

ప్రజా ఆరోగ్యం, శిశు ఆరోగ్యం, ఆయుర్దాయం వంటి అంశాలు మెరుగైనట్టుగా సరాసరిలో చెపుతున్నా ప్రాంతీయంగా తీవ్రమైన తేడాలున్నాయి.

కేరళ రాష్ట్రం ఆయుర్దాయంలో జాతీయ సరాసరి కన్నా మెరుగ్గా ఉంది. శిశు మరణాలు కేరళ, గోవా రాష్ట్రాలలో తక్కువగా ఉన్నాయి.

అస్సాం, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌వంటి రాష్ట్రాలు వెనకపడున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో జాతీయ సరాసరికన్నా స్త్రీ, పురుష ఆయుర్దాయం స్వల్పంగా మెరుగుగా ఉంది. రాష్ట్రాలమధ్య ఆర్థికపరమయిన అసమానతలే కాక ఆరోగ్యపరమైన అసమానతలు నెలకొనివుండటం గమనించాల్సిన విషయం.

అదేవిధంగా కేరళ సాధించిన నూటికి నూరు శాతపు అక్షరాస్యతకు, ఆ ప్రాంత మెరుగైన ఆరోగ్య స్థితికి సంబంధం ఉందని అంగీకరించాల్సిందే.

ఆరోగ్య అంశాలలో ప్రజలలో అవగాహన పెంచాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వాలది. ప్రజా ఆరోగ్యాన్ని కబళిస్తున్న అంటురోగాలమీద భారతదేశం విజయం సాధిస్తున్నది. పలురకాల అంటురోగాలను నివారించగలిగింది. ప్రసవ మరణాలను తగ్గించింది.

ఆరోగ్యం విషయంలో ఎన్నోరకాల జాగ్రత్తలు తీసుకుంటున్నా, సమాజంలో అవగాహన పెరిగి, ప్రభుత్వ పథకాలు సత్ఫలితాలు ఇస్తున్నప్పటికీ ప్రపంచస్థాయిలో భారతదేశం ఇంకా వెనకపడే ఉంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో కూడా మన స్థానం ముందుండకపోవటం విచారించాల్సిన విషయం.

అంటురోగాలను గణనీయంగా తగ్గించుకురాగలగటం భారత్ సాధించిన విజయం. ఆ రోగాల వల్ల మరణాలను తగ్గించామన్న సంతోషాన్ని కొత్తగా వచ్చిన రోగాలతో సంభవిస్తున్న మరణాలు మింగేస్తున్నాయి. ఇతర రోగాలు దేశ భారాన్ని 1996 నాటి 30% నుండి 2016 నాటికి 55%కి పెంచాయి.

అదే సమయంలో ప్రమాదాలలో ఇరుక్కుని మరణాలు, గాయాలు 9% నుండి 12%కి పెరిగాయి.

అంటురోగాలు కాని వాటి భారం 48 నుండి 75% వరకు ఉంటున్నది. కేరళ, గోవా, తమిళనాడువంటి రాష్ట్రాలు అంటురోగాల ప్రభావాన్ని నియంత్రించాయి. కాని అదే సమయంలో ఆ రాష్ట్రాలలో ఇతర తరహా రోగాలు పెరుగుతున్నాయి.

ప్రమాదాలలో గాయాలు జరుగుతున్నాయి. దీనికి భిన్నంగా సామాజిక సూచీలలో వెనకబడున్న బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లో అంటురోగాలు కాని రోగాలు తక్కువగా ఉన్నాయి.

పాత రోగాలపై విజయం సాధించిన ఆనందం నిలవనీయకుండా కొత్త రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. 1999 నుండి రోగభారాన్ని పెంచటంలో

జీవనశైలితో కొత్త రోగాలు

పోషకాహార లోపం అలాగే ఉంది

గుండెజబ్బులు, డయాబెటిస్, శ్వాసకోశఅనారోగ్యాలు, మానసిక అనారోగ్యాలు, నాడీసంబంధిత, మూత్రపిండ సంబంధిత అనారోగ్యాలు భారంగా మారుతున్నాయి. 1990ల నుండి 2016 నాటికి డయాబెటిక్ భారం 80% పెరగటం ఆందోళన కలిగిస్తున్నది. గుండెజబ్బులు 34% అధికమయ్యాయి.

ఈ కొత్త రకం అనారోగ్యాలకు జీవనశైలిలో వచ్చిన మార్పుగా చెప్పుకోవాల్సివుంటుంది. శారీరక శ్రమకు దూరమైన తరం డయాబెటిస్ బారినపడుతున్నారు. తీవ్రమైన ఒత్తిడులమధ్య ఉద్యోగబాధ్యతలు నిర్వహిస్తున్నవారు గుండెజబ్బులకు గురవుతున్నారు.



కుటుంబ బాధ్యతలు నిర్వహించినట్లే పరిశ్రమలను మహిళలే సమర్థవంతంగా నడిపించగలరు. -నారా బ్రాహ్మణి
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హెరిటేజ్ ఫుడ్స్

వ్యక్తిగత, కుటుంబ సమస్యలు మానసిక అనారోగ్యాన్ని తెచ్చిపెడుతున్నాయి.

కాలుష్యంవలన ఆరోగ్యం చెడుతున్నది. ఇటీవలి కాలంలో ఢిల్లీలో పెరిగిన కాలుష్యం, దానివల్ల తలెత్తిన సంక్షోభం అందరికీ తెలిసినదే. పారిశ్రామిక ప్రాంతాల వలన తలెత్తుతున్న వాయు, జల కాలుష్యాలు ప్రజా ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి.

ఆటలు లోపించటం, ఎయిర్ కండిషన్ గదుల్లో చదువు, ఉద్యోగాలువంటివి శరీరాన్ని బలహీనపరుస్తున్నాయి. డి విటమిన్ లోపంవల్ల కొత్తరకపు అనారోగ్యాలు తలెత్తుతున్నాయి.

సరికొత్తగా తలెత్తుతున్న అనారోగ్య సమస్య ప్రమాదాలవల్ల గాయాలబారిన పడటం. ఇదికూడా వ్యక్తిగత నిర్లక్ష్యంవల్ల వస్తున్నటువంటి సమస్యే. గాయాలకు మూలకారణం రహదారి ప్రమాదాలు.

అతివేగం, నిర్లక్ష్యంగా నడపటం, వాహనాల లోపం వల్ల పలువురు గాయాలపాలవుతున్నారు. ఇది పురుషుల్లో అధికం. దీని ప్రభావం కుటుంబంమీద, సమాజపు ఆర్థికప్రగతిమీద కూడా పడుతుంది.

యువతలో తమకుతాము చెరుపుచేసుకునే మనస్తత్వం పెరిగింది. గాయపరచుకోవటం, ఆత్మహత్యాయత్నాలు నేటి యువతలో కనిపిస్తున్న చిత్రమైన పరిస్థితి. ఇది రాష్ట్రాలకు అనారోగ్య భారంగా తయారవుతున్నది. ఇతర దేశాలలోకన్నా భారత్‌లో అధికంగా ఉంది. పోషకాహార లోపం సమస్య విషయంలో దేశం పురోగతి సాధించింది.

1990తో పోల్చినపుడు 2016లో చాలావరకు మెరుగైంది. అయినా నేటికి శిశు, స్త్రీ పోషక పదార్థ లోపం ప్రజల అనారోగ్యానికి మూలమవుతున్నది. ఇరుగు పొరుగు దేశాలతో పోల్చినపుడు ఈ అంశంలో భారత్ బాగా వెనకపడున్నది.

పట్టణ నగరాలలో 'జంక్ ఫుడ్' ఆహారపు అలవాట్లు అనారోగ్యాలను తెస్తుంటే, గ్రామీణ ప్రాంతాలలో పేదరికంవల్ల పోషక పదార్థాలు అందక అనారోగ్యాలు కలుగుతున్నాయి. పారిశుధ్యం విషయంలో దేశం ప్రగతి సాధించింది.

రక్షిత నీటిసరఫరా సౌకర్యం పెరుగుతున్నది. కలుషిత జలాలు ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నాయి.

వ్యక్తిగతంగా నీటి పరిశుభ్రత విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాల్సివుంది. ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సౌకర్యాలను కాపాడుకోవటం, దుర్వినియోగం కాకుండా చూడటం ప్రజల బాధ్యత.

కొన్ని సందర్భాల్లో ఒకరిద్దరి నిర్లక్ష్యధోరణి మొత్తం గ్రామ ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నది. డయాబెటిక్, కొలెస్టరాల్, హైబీపీవంటి అంశాలు అధికంగా కనిపిస్తున్న రాష్ట్రాల జాబితాలో తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రోగాలు పురుషులలో అధికంగా కనిపిస్తున్నాయి.

ఎవరికి వారు జాగ్రత్త వహించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. కొన్నిరకాల అనారోగ్యాలు పూర్తిగా జీవనశైలికి సంబంధించినవి.


ఈ విషయంలో ప్రభుత్వాలుగాని, మరెవరూగాని ఏమీ చెయ్యలేరు. ఆరోగ్యం విషయంలో ప్రభుత్వానికున్న బాధ్యత కాదనలేనిది. అయితే రాష్ట్రప్రభుత్వాలు తమ దృష్టిని ఆరోగ్య అంశాలమీద పెట్టటంలేదు.

ప్రజా ఆరోగ్య, సంక్షేమాలనుండి ప్రభుత్వం తప్పించుకుని ప్రైవేటు రంగాల పాత్రను పెంచుతున్నది. ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలు కార్పొరేట్ ఆసుపత్రులకు లబ్ధి చేకూర్చేవిగా ఉన్నాయి.

నివేదికలో దేశ ఆరోగ్య పరిస్థితి, వివిధ రాష్ట్రాలలో ఉన్న అనారోగ్యాల వివరాలు ఉన్నాయి. ఇక ఇప్పుడు మిగిలింది ఆ నివేదిక ఆధారంగా ఆరోగ్య విధానాల రూపకల్పన. ఆరోగ్య భారత నిర్మాణానికి కలిసికట్టుగా రాష్ట్రాలు, కేంద్రాలు కృషిచెయ్యకుంటే ఆరోగ్యభారత నిర్మాణం ఎండమావిగా మిగులుతుంది.

ఆర్థికంగా సాధించిన ప్రకృతి ఫలాలు ప్రజలకు సంతోషాన్ని ఇవ్వవు. ప్రజలు ఆరోగ్యంకోసం అధికంగా డబ్బు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితి వస్తే అది అభివృద్ధిగా భావించలేం.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు



వీరు తమ ఆదాయంలో 60% తిరిగి వ్యాపారంలోకి, 20% స్టాక్ మార్కెట్‌లోకి, 20% స్థిరాస్తులలోకి పెడుతున్నారు.

ఆర్.ఎస్.అగర్వాల్, ఆర్.ఎస్.గోయంకా
ఇమామి కంపెనీ స్థాపకులు

సంపన్నుల సంపద మార్గాలు

ఆర్థికరంగంలో స్తబ్దత ఏర్పడిందన్నది సర్వత్రా వినిపిస్తున్నమాట. ఎదుగుదల మందగించింది. సంస్థలు నష్టాలలో పడుతున్నాయి.

ఉద్యోగాల సృష్టి సరిగా లేదు. అభద్రతాభావం వ్యాపిస్తున్నది అని మీడియా చెపుతున్నది.

ఈ పరిస్థితికి కారణంగా పెద్దనోట్ల రద్దును ప్రథమ కారణంగా, జి.ఎస్.టి. అమలును రెండవ కారణంగా పేర్కొంటున్నారు. అయితే భారతదేశంలో ఆర్థికపరంగా పరిస్థితి ఆందోళనచెందాల్సిన అవసరం లేదంటున్నాయి అంతర్జాతీయసంస్థలు. మందగించిన భారత్ వృద్ధిరేటు మిగిలినదేశాలకన్నా మెరుగ్గానేవుందని ఐరోపాదేశాలు అంటున్నాయి.

ప్రపంచ రేటింగుల్లో భారత్ ముందుకు వెళుతున్నది. ఆందోళన అనవసరమని దేశంలోని ఇతర గణాంకాలు అంటున్నాయి. భారతీయుల దగ్గర ధనముంది, సంపద వుంది. ఆ విషయం ఇటీవల మార్కెట్‌లోకి వచ్చిన పబ్లిక్ ఇష్యూలకు లభించిన ఆదరణ ధృవీకరించింది.

ఈ ఆర్థికసంవత్సరపు తొలిఆరునెలల్లో ఏకంగా 26 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులుగా పబ్లిక్ ఇష్యూద్వారా వచ్చింది. ఇంత పెద్ద మొత్తంలో ప్రజల నుండి పెట్టుబడులురావటం ఒకరికార్డు.దీనికి ముందున్న రికార్డ్ 2008లో వచ్చిన 21 వేల కోట్లు.

మనది కుబేరుల దేశం

పబ్లిక్ ఇష్యూలద్వారా వచ్చిన 26 వేల కోట్లలో అధికశాతం, అంటే 12 వేల కోట్లు సంపన్నులనుండి, కార్పొరేట్ సంస్థలనుండి రాగా మిగిలిన 9 వేల కోట్లు ఇతరులనుండి వచ్చింది.

రాబోయేకాలంలో వచ్చే పబ్లిక్ ఇష్యూలకు ఆదరణ పెరిగితే పెట్టుబడులు షేర్ మార్కెట్‌లో మరింతగా పెరుగుతాయి.ఇదంతా భారతదేశ ఆర్థిక వ్యవస్థ మీద భారతీయులు వెలిబుచ్చుతున్న భరోసాగానే భావించాలి.

ప్రభుత్వ నిర్ణయాలు తక్షణం దెబ్బతీసినవిగా కనిపించినా దీర్ఘ కాలంలో తప్పకుండా మేలుచేసేవనే నమ్మకం ప్రజలలో ఇప్పుడు ఏర్పడింది.

గాడితప్పిన వ్యవస్థనుచక్కదిద్దే యత్నంలో భాగంగానే నరేంద్రమోడీ ప్రభుత్వ నిర్ణయాలన్న భావన పెరుగుతోంది. తాజాగా 'అవుట్ లుక్ బిజినెస్' పత్రిక ప్రచురించిన సర్వేలో సంపద సృష్టి అనేది భారత్‌లో మహాద్భుతంగా వుందని తేలింది. సంపద సృష్టించటంలో వేగం పుంజుకుందని 'వెల్త్ఎక్స్ అండ్ నైట్ ఫ్రాంక్' వారి నివేదిక పేర్కొన్నది.



తన ఆదాయంలో 80% ప్రత్యక్ష పెట్టుబడుల్లో 20% స్థిర వ్యాపారంలో పెడుతున్నాడియన.

రవి జైపూరియా
ఆర్.జె.గ్రూప్ సంస్థ అధిపతి



వివాహ సంబంధాలలో విప్లవాత్మక మార్పు తెచ్చిన ఈయన తన పెట్టుబడులను ప్రత్యక్ష పెట్టుబడులు, స్థిరాస్తుల మధ్య సమంగా పంచుతున్నాడు.

మురుగ వెల్ జానకి రామన్
భారత్ మ్యాట్రిమోనీ సంస్థాపకులు

అత్యధిక సంపన్నులను కలిగిన ప్రపంచ దేశాలలో భారత్‌ది ప్రస్తుతం 11వ ర్యాంక్.ఆసియా ఖండ దేశాలలో చూసుకున్నప్పుడు సంపన్నుల సంపద 4.7% ఎదుగుదలతో ప్రథమ స్థానంలో వుంది.

ఒకవైపు ఆర్థికరంగంలో ఒడుదుడుకులు వున్నప్పటికీ భారతదేశంలో సంపన్నులుఎదగటం ఒకరకంగా ఆశ్చర్యకరం మరోవైపు ఆహ్వానించదగినది.

పెద్దనోట్ల రద్దు, జి.ఎస్.టి. నిర్ణయాల అమలు తర్వాత నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న ఇతర ఆర్థిక సంస్కరణల వేగం పెరుగుతున్నది.

ఆ సంస్కరణలు అమలులోకి రాగానే భారత దేశంలో సంపద సృష్టి మెరుగవుతుంది, సంపన్నుల సంఖ్య పెరుగుతుంది.

ఐదు తరగతుల సంపన్నులు

భారతదేశంలో అల్ట్రా హై నెట్‌వర్త్ ఇండివిద్యువల్స్ (యు.హెచ్.ఎన్.డబ్ల్యు.ఐ.) సంఖ్య 6,740గా ప్రస్తుతమున్నది. వీరంతా దేశపు అత్యంత సంపన్నులు. వారంతా కలిసి సృష్టించిన సంపద లేదా వారి చేతిలో వున్న సంపద విలువ 604 బిలియన్ డాలర్లు.

సంపన్నులను అంతర్జాతీయ సంస్థలు ఐదు తరగతులుగా వర్గీకరించారు. ఒక మిలియన్ డాలర్లకి పైన పది మిలియన్ డాలర్లకు మధ్య సంపద కలిగిన వారిని మిలియనీర్స్‌గా,ఆపైన 30 మిలియన్ డాలర్ల వరకు సంపద వున్నవారిని మల్టీ మిలియనీర్స్‌గా గుర్తించారు.

30 మిలియన్ డాలర్లు నుండి 100 మిలియన్ డాలర్ల మధ్య వున్నవారిని యు.హెచ్.ఎన్.డబ్ల్యు.ఐ.లు అన్నారు. వంద మిలియన్ డాలర్ల సంపద దాటిన వారిని సెంటామిలియనీర్లుగా, వెయ్యి మిలియన్‌డాలర్ల సంపదమించినవారిని బిలియనీర్లుగా గుర్తించారు.

మన దేశంలో ప్రస్తుతం దాదాపు మూడులక్షల మంది మిలియనీర్లు వున్నారు. దాదాపు వందమంది బిలియనీర్లు వున్నారు. ఇదే పద్ధతిలో ఆర్థిక సంస్కరణలు కొనసాగితే సంపన్నుల జాబితాలోకి చేరేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.

2022 నాటికి అగ్రరాజ్యంగా నిలబడాలన్నది భారతదేశ లక్ష్యం. సరిగ్గా ఆ సమయానికి అటూ ఇటూగా మనదేశంలో 6,60,800 మంది మిలియనీర్లు తయారవుతారు. బిలియనీర్లు ప్రస్తుతమున్న 95 నుండి 238కి పెరుగుతారు. మల్టీ మిలియనీర్లు, సెంటా మిలియనీర్స్‌కూడా పెరగనున్నారు. దేశం ఆర్థికంగా ఎదుగుతున్నదనేదానికి సంకేతం ఇది.

2026 నాటికి అధిక సంపన్నులు కలిగిన వారున్న నగరాలుగా ముంబయి, ఢిల్లీలు తమస్థానాలను నిలుపుకోగా, కలకత్తాను వెనక్కి నెట్టి హైదరాబాద్ మూడవ స్థానానికి చేరుతుందనేది అంచనా.

సంపద అనేది సృష్టించటం ఒక ఎత్తు అయితే, తాము సంపాదించిన సంపద విలువను మరింతగా పెంచటం రెండవ దశ.

తొలిదశలో కష్టం వుంటుంది. భౌతికంగా శ్రమిస్తారు. రెండవ దశలో వారి ముందుచూపు పాత్ర కీలకమవుతుంది. త్వరగా సంపద పెంచుకోగలిగిన మార్గాలను అన్వేషించి, ఆ రంగంలోకి తమ పెట్టుబడులను మళ్ళించటంద్వారా సంపదను మెరుగుపరుచుకుంటారు. ఇందుకు ముందుచూపు, నిపుణుల సహకారం అవసరమవుతుంది.

ధనరూపంలో పెట్టుబడులు

గత ఆర్థిక సంవత్సరంలో భారతీయులు పెట్టిన పెట్టుబడులు విశ్లేషించినప్పుడు దాదాపు 50% పెట్టుబడులు బంగారం మీద, 42% రియల్ ఎస్టేట్ లోనూ జరిగిందని తెలుస్తుంది. బంగారంమీద 65 వేల కోట్లకుపైగా, స్థిరాస్తి మీద 55 వేల కోట్లకుపైగా పెట్టుబడులు జరిగాయి.

ఇక మిగిలిన రంగాలన్నీ కలిసి మిగిలిన 8%ని పంచుకున్నాయి. అదే సమయంలో భారతీయులు విదేశాలలో వివిధ అంశాలమీద పెట్టిన పెట్టుబడులు లక్ష కోట్లవరకు వుంది. వాటిలో స్థిరాస్తి, బంగారం మీద కలిపి పెట్టినది 15 వేల కోట్లవరకే.

చాలా కాలంగా సంపన్నులు తమ అధిక ఆదాయాన్ని ఈ రెండు రంగాలలోనే పెట్టుబడిగా పెట్టారు. అయితే ఆ రెండు రంగాలలో పెట్టుబడులు ఇక ముందు తగ్గుతాయన్నది అంచనా.

బంగారం, స్థిర ఆస్తులు ఇక ముందు సంపన్నులను అంతగా ఆకట్టుకోవన్నది స్థిరపడుతున్న అభిప్రాయం. సాంప్రదాయ పెట్టుబడి రంగాల నుండి లాభాలు అంతగా రాని పరిస్థితి ఏర్పడుతున్నది.

ప్రభుత్వ నిఘా పెరగటం, ఆదాయపు పన్ను



అశోక్ ఛాజెర్
అరిహంట్ సూపర్ స్ట్రక్చర్స్ సంస్థ ఛైర్మన్

ఈయన తన పెట్టుబడుల్లో నూటికి నూరుశాతం స్థిరాస్తుల్లోనే వుంచుతున్నాడు.

Courtesy : OUTLOOK BUSINESS

వసూళ్ళమీద పెట్టిన నిఘా, ఆధార్ వినియోగం వంటివి 'తెరవెనుక' పెట్టుబడులకు దూరంగా జరగక తప్పనిసరి పరిస్థితి తెచ్చింది.

ఇక ముందు తమ పెట్టుబడులను స్థిర ఆస్తుల మీదనుండి పక్కకు మళ్ళిస్తున్నది.

బ్యాంకుల్లోని డిపాజిట్స్‌వల్ల లాభం అంతగా కనిపించటంలేదు. పన్నులేని బాండ్స్‌లో పెట్టినా 6% మించి వడ్డీ లభించటంలేదు.

పెట్టుబడులను ఐదేళ్ళు మించి వుంచటం అనేది ఈ పద్ధతిలో కుదిరేది కాదు. కాబట్టి తమకు నేడు



తన పెట్టుబడులను 70% ఈక్విటీలో,10% రియల్ ఎస్టేట్‌కు కేటాయించాడీయన.

అరుణ్ చిట్టిలప్పిల్లే
వండర్లే ఎమ్యూజ్‌మెంట్ పార్క్స్ & రిసార్ట్స్

వస్తున్న 6-7% పెరుగుదలకు మించిన లాభం ఆర్జించటం ఎలా అన్నది వారు వేసుకున్న ప్రశ్న. సంపన్నుల ఆలోచనల్లో ఒక్కసారిగా మార్పు మొదలైంది. స్థిరాస్తి, బంగారంమీద మోజుతగ్గిస్తున్నారు. పెట్టుబడులను ధనరూపంలోనే వుంచే ఆలోచన చేస్తున్నారు.

ఐదేళ్ళలో రెట్టింపు

షేర్ మార్కెట్‌లో పెట్టుబడులకన్నా, బాండ్స్‌లో, మ్యూచ్యువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ రంగాలలోకి తమ పెట్టుబడులను తీసుకువెళుతున్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో 172 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ రంగాలలో వుండగా అది వచ్చే ఐదేళ్ళలో 341 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా.

అనగా ప్రస్తుతమున్నవారికి ఐదేళ్ళలో రెట్టింపు అవుతుంది. ఇంత పెద్ద మొత్తంలో నగదు అందుబాటులోకి తెస్తున్నారు.

బాండ్స్ రూపంలో గత సంవత్సరంలోవున్న లక్షా పదహారు కోట్లనుండి 2 లక్షల 22 వేల కోట్లకు పెట్టుబడులు పెరుగుతాయి.ఇవన్నీ సంపన్నుల పెట్టుబడులద్వారా సమకూరుతున్నవే.

అన్నింటికన్నా అత్యధికంగా సంపన్నుల పెట్టుబడులు ప్రత్యక్ష పెట్టుబడుల్లోకి వెళుతున్నాయి. వచ్చే ఐదేళ్ళలో ఇదే పద్ధతిలో కొనసాగితే మొత్తం ఎనభైఏడువేల కోట్లపైచిలుకు ధనం ప్రత్యక్షంగా పెట్టుబడుల్లోకి వారు తెస్తారు.

బీమాలో పెట్టుబడులు రెట్టింపు అవుతున్నాయి. మ్యూచ్యువల్ ఫండ్స్ రెండున్నరరెట్లు పెరిగాయి. ప్రావిడెంట్ ఫండ్‌లో పెట్టుబడిని పెడుతున్నారు. సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంట్, కరెంట్ ఎకౌంట్ ఇలా అన్నిచోట్లా ధనం రూపంలోనే సంపదను నిలిపి వుంచుతున్నారు సంపన్నులు.

విదేశాలలో పెట్టుబడులు,సంపద విస్తరణ అంశం మీదకూడా సంపన్నుల దృష్టిపడింది. తాము కోరుకున్నప్పుడు తిరిగి పొందగల్గినవిధంగా డబ్బు అందుబాటులో వుండాలన్న కొత్త ఆలోచన వీరిది.

గతంలో స్థిరాస్తి, బంగారం, ఇతర నవరత్నాలు మీద పెట్టిన పెట్టుబడులు వెనక్కి రాబట్టటంలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సంపన్నులు తమ ఆలోచనను ధనరూపంలోకి మార్చటానికి ఇష్టపడుతున్నారనుకోవాలి.

తమ దగ్గరున్న సంపద పెరగాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఆ ఎదుగుదల కనీస తృప్తినిచ్చే స్థాయిలో వుండాలన్న ఆలోచన వుంటుంది.

తగినంత ఆదాయం ఇవ్వని సంపదను 'సంపద' అనేందుకు వీలులేదు.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ పద్ధతులను సంపన్నులు మార్చుకోకతప్పదు.పన్నులు కట్టగా 4%కిమించి ఆదాయం ఇవ్వని ఆస్తులు 'నిరర్థకం' అని ప్రతి ఒక్కరు భావిస్తున్నారు.

మధ్యతరగతివారి సొంత ఇంటి కల నెరవేరిన తర్వాత తమ పెట్టుబడులు ఎటువైపుకు మళ్ళించాలనే సందేహంలో పడుతున్నారు.

మార్గదర్శనంకోసం తమ పైవర్గంలో వున్నవారి పెట్టుబడుల పద్ధతులను నిశితంగా గమనించటం సహజం. ఏ ఒక్కరు కూడా తమ స్థాయిలో మార్పు లేకుండా వుండాలనుకోరు.

మధ్యతరగతివారు ఉన్నత తరగతికి చేరాలనుకుంటే, మిలియనీర్, బిలియనీర్ అవటమెలా అనుకుంటాడు.

అటువంటి ఆలోచన, ఆశ మనుషులలో లేకుంటే ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల రాదు. 'పైపైకి' అనే సూత్రం ప్రతి ఒక్కరూ పాటించాల్సిందే.

పెట్టుబడుల సూచనలు చేసే నిపుణుల వివరణ ప్రకారం సంపన్నులలో ఆలోచనలు భిన్న రకాలు. కొందరు ధనరూపంలో పెట్టుబడులు వుండి, వాటి మీద వచ్చే సంవత్సరంనుండి 12-15% ఆదాయం వస్తే చాలనుకుని 'ఈక్విటీ'లో పెట్టుబడులు పెడుతున్నారు. కొందరు ఇతరరకాల వస్తువులను పెట్టుబడులకు అనుకూలంగా భావిస్తున్నారు.

అయితే తమ పెట్టుబడులను ఏదో ఒక్కదానిమీద కేంద్రీకరించటంలేదు. టాప్ పెట్టుబడి అంశంగా 'ఈక్విటీ'ని భావించి కనిష్ఠంగా 40 నుండి గరిష్ఠంగా 80% వరకు పెట్టుబడి పెడుతున్నారు.

సంపదను అనుభవిస్తున్నారు

రియల్ ఎస్టేట్‌మీద 20% కన్నా తక్కువ పెట్టుబడిపెడుతున్నారు. విలాసవంతమైన సామాగ్రి కొనటానికి, పురాతనసామాగ్రి సేకరణకు, ఖరీదైన కార్లు, ఇతర నవీన అంశాలకు వెచ్చిస్తున్నవారు వున్నారు.

మోడీ ప్రభుత్వనిర్ణయాలు దేశం లోని ప్రతిఒక్క రంగాన్ని దెబ్బతీసిందనేది ప్రతిపక్షాలఆరోపణ. అన్ని వర్గాలవారు కుదేలు అయ్యారని అంటున్నారు.

కాని ఖరీదైన, సౌకర్యవంతమైన కార్ల అమ్మకాలు గత తొమ్మిదినెలల్లో సాధించిన ప్రగతి గతంలో ఎన్నడూ సాధించలేదు.

కాబట్టి డబ్బులున్నవారికి ఎటువంటి దెబ్బ తగలలేదని అర్థమవుతోంది. సంపదను కూడబెట్టటంలో,ఆ సంపదను ప్రదర్శించటంలో సంపన్నులు ప్రత్యేక బాటలో నడుస్తున్నారు.

సంపన్నుల ఆలోచనల్లో ఒక స్పష్టమైన మార్పు కనిపిస్తున్నది. ఇదివరలో కూడా సంపన్నులున్నారు. నేటి సంపన్నులను తలదన్నేవారు వుండివుంటారు. కాని వారెవరూ తమ సంపదను ప్రదర్శించటానికి ఇష్టపడేవారు కాదు.

తమ సంపదను అనుభవించిన వారూ తక్కువే. అందుకు భిన్నంగా నేటి సంపన్నులు తమ సంపదను హాయిగా అనుభవిస్తున్నారు.

అందుకు ఏమాత్రం సంశయించటంలేదు. సంపాదించిన సంపదను వారసులకు అందించటంలో అర్థంలేదని, తాము అనుభవించక మరెవరికో అప్పగించటం ఎందుకు అనుకుని తామే భిన్న రీతులలో అనుభవిస్తున్నారు.

డి.వెంకటేశ్వరరావు



THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

సపరివార పత్రిక

నూతన సంవత్సర కానుక సరికొత్త విజయాల వేదిక

పిడపర్తివారి

2018 క్యాలెండర్ ఉచితం

కాలాన్ని, దాని కదలికలను అంచనావేయడం అనితర సాధ్యం.
రెప్పపాటుసమయాన్ని ఆపాలన్నా ఆ సృష్టికర్తకే అసాధ్యం.
కాల పురుషునికాలం అంత గొప్పది. అటువంటి కాలం గురించి
తెలుసుకోవాలనే జిజ్ఞాసగలవారికోసమే ఈ స్వాతి
క్యాలెండర్. కాలజ్ఞానాన్నిచ్చేదే స్వాతి క్యాలెండర్.
ఈ క్యాలెండర్‌లో రోజుయొక్క ప్రాముఖ్యత, సంవత్సరంలోని 365
రోజుల గ్రహానుకూలత, వారం, వర్జ్యం, తిథి, నక్షత్రం, దుర్ముహూర్తం,
సుముహూర్తం, రాహుకాలం మొదలైన వాటితోపాటు ఏ నెలలో
ఏ పండుగ మొదలైనవాటిగురించి వివరించబడింది.
స్వాతి క్యాలెండర్ మీ వద్ద వుంటే 12 నెలలు అనగా 365 రోజుల
అదృష్టమంతా మీ చేతిలో వున్నట్లే.
లగ్న నిర్ణయకర్తలవంటి బహుముఖ ప్రజ్ఞావంతులుసైతం
ప్రామాణికంగా తీసుకునేది స్వాతి క్యాలెండర్‌నే. కనుక ఈ క్యాలెండర్
కోసం ముందుగా మీ కాపీని రిజర్వుచేసుకోండి.





మ్యాప్‌లిథో పేపర్, మల్టీకలర్ ప్రింటింగ్‌తో 2018 క్యాలెండర్‌ను పాఠకదేవుళ్ళకు నూతన సంవత్సర
కానుకగా స్వాతి సపరివార పత్రిక **5.1.2018 సంచిక** తో ఉచితంగా అందిస్తోంది.
ముందుగానే మీ కాపీని ఏజెంట్‌ద్వారా రిజర్వ్ చేసుకోండి.

కాఖాగాఘా

'కాత్యంబాలే' అని సంస్కృతంలో నీ పేరేంటి అని అడిగిన చిదంబరం తాతయ్యగారి ప్రశ్నకు ముద్దుగా జవాబు చెప్పింది పొరుగింటి తాయారమ్మ గారి మనవరాలు 'కాంచనమాల'

ఆయన ఊరుకోలేదు. 'కస్యాః పుత్రీ?' ఎవరమ్మాయి? అని సంస్కృతంలో కొనసాగించాడు.

కాంచనమాల కూడా "కంచుక వత్సాః' కంచుక మూర్తి కూతురిని' అని ఠక్కునసమాధానమిచ్చింది.

"కింతే హస్తే?... నీ చేతిలో ఏముంది?"

"తాళపత్రం" రెట్టించాడు.

"కావారేఖా" దానిమీద గీతలున్నాయేమిటి.

"కాఖాగాఘా' గోరింటాకుతో ఎర్రగా పండిన చేతుల్ని చూసుకుంటూ కిసుక్కుమని నవ్విందికాంచనమాల. సూటిగా గుండెకు మన్మథబాణం గుచ్చుకున్నట్టయింది ఆ యువకుడికి. చారల షరాయి బనీను వేసుకుని నూతి పళ్ళెంమీద పళ్ళు తోముకుంటూ 'అమ్మమ్మా!' అంటూ నందకిషోర్ పెట్టిన గావుకేకకు హడలిపోయి పరిగెత్తుకొచ్చింది కాత్యాయని.

నోట్లోంచి తోముకుంటున్న బ్రష్ జారిపోయినా పట్టించుకోకుండా మనవడు ఆశ్చర్యంతో కళ్ళు విశాలం చేసి చూస్తున్న దిక్కుకు చూసి ముసిముసిగా నవ్వుకుంది ఆవిడ.

ఎదురుగా కాంచనమాల నందూ తాతగారిదగ్గర నేర్చుకున్న సంస్కృత పాఠం ముద్దు ముద్దుగా వల్లెవేస్తోంది. నందూ అరుపుకు కారణం కాంచనమాల అందం... అని అర్థమైంది కాత్యాయనికి.

"ఏ మెరుపుతీగ అయినాగానీ మనం ముట్టుకుంటే మాత్రం షాక్ తినడం ఖాయంరా మనవడా నీకెందుకురా. ఎలాగూ సన్యాసుల్లో కలిసిపోయి దేశసేవచేస్తానంటున్నావటగా మీ అమ్మతో" అంది కాత్యాయని నర్మగర్భితంగా.

"ఇలాంటి తీగ ఇన్నాళ్ళూ కంటబడలేదుగా అమ్మమ్మా! అందుకే అలా అన్నానుగానీ నువ్వే శరణు"


"లాభం లేదురా. తాయారమ్మగారి మనవరాలు ఆ కాంచనమాల. ఆవిడకి మహా చాదస్తం. పిల్లను ఎంతో క్రమశిక్షణతో పెంచింది"

"నాకు మాత్రం క్రమశిక్షణతక్కువా?ఐఐటివస్తే గానీ వీల్లేదంటూ అమ్మానాన్నా నా తోలు తీస్తానంటే బుద్ధిగా చదువుకుని సాధించలేదూ! అయినా నాకేం ఉద్యోగం కూడా ఉంది. వాళ్ళ బామ్మకు నా గురించి నువ్వు రికమెండ్ చెయ్యొచ్చుగా అమ్మమ్మా"

"చెయ్యొచ్చనుకో... కానీ ఓ పెద్ద చిక్కుంది మనవడా"

"క్షణంలో విడదీస్తాడు నీ మనవడు"

"కుదిరే వ్యవహారం కాదులే. పైగానీకు సెలవెక్కడుంది. రేపేగా నీ తిరుగు ప్రయాణం" ముందరి



గోరింటాకుతో ఎర్రగా పండిన ఆమె అరచేతులను తమకంగా పెదాలకానించుకున్నాడు అతడు. రసరమ్యలోకాల్లో తేలిపోయారు ఆ యువదంపతులు. వారం తిరక్కముందే ఇంకా వాళ్ళకి తనివితీరక ముందే కొంపలంటుకుపోయినట్టు వచ్చి పడిపోయింది ఆషాఢం. అప్పుడు ఆ దంపతులిద్దరూ ఏం చేశారు?

శ్రీమతి పి.వి.శేషారత్నం



కాళ్ళకు బంధం వేసింది.

"అవసరమైతే నెల్లాళ్ళు సెలవుపెట్టి పారేస్తాను"

"అయినా ఓ పెద్ద కండిషన్ ఉందిరా. సంస్కృతం వచ్చిన కుర్రాడికి గానీ ఆవిడ తన మనవరాలినివ్వదు. ఆ విషయంలో మాత్రం భగవంతుడు కూడా ఆవిడను ఒప్పించలేడు"

"అదెంత పని అమ్మమ్మా... మన తాతయ్య ఉన్నాడుగా నేర్పేందుకు. ఎంత త్వరగా నేర్చుకుంటానో చూడు" "ఇవి ఐఐటి లెక్కలు కాదురోయ్"

"అయినా సరే కాంచనమాల కోసం ఎంత కష్టమయినా భరిస్తాను"

"అయితే నువ్వు మీ తాతయ్యకి ఏం చెప్పి ఒప్పిస్తావో నీ ఇష్టం. ఆయన దగ్గర సంస్కృతం నేర్చుకున్నాకే తాయారమ్మగారితో మాట్లాడుదాం" తాతయ్యతో మనవడు ఏం మొరబెట్టుకున్నాడోగాని నెల రోజుల్లో తమిళం అని అడ్వర్‌టైజ్‌మెంట్‌లాగా పది రోజుల్లో మనవడికి సంస్కృతం నేర్పేశాడాయన.

"శ్లోకపు పాఠం నేర్చుకునేందుకు వచ్చినప్పుడు మీ బామ్మగారిని నీతో తీసుకురామ్మా కాంచనా! నీ సంస్కృతంవింటారు" చిదంబరం తాతగారి మాటలకు అమాయకంగా తలకాయ ఊపింది కాంచనమాల. అందుకే ఆరోజు ఆవిడ వచ్చే సమయానికి సంస్కృత పాఠం మంచి రసపట్టులో ఉంది.. శిష్యులిద్దరినీ పరీక్షిస్తున్నారు తాతగారు.

"నందూ! కాంచనా! ఈ శ్లోకానికి అర్థం చెప్పండి చూద్దాం. "లావణ్యంక్వనుయోషితే?"

"నేను చెప్తాను తాతయ్యా. స్త్రీలకు లావణ్యం ఎక్కడుంటుంది అని కదా నీ ప్రశ్న. వపుషి అంటే శరీరంలో" అన్నాడు నందూ.

"శభాష్ మనవడా!నభసికే సంచారమాతన్వతే"

"నేను చెప్తాను తాతయ్యగారూ. ఆకాశంలో ఏం తిరుగుతూ ఉంటాయనికదా మీ ప్రశ్న? అండజాః అంటే పక్షులు" అంది కాంచనమాల.

"కాసాముచ్చతరా భవనిత వినదాః? నువ్వు చెప్పగలవా?" నందూకేసి చూశారు తాతగారు.

"ఓ వేటియొక్క ధ్వని చాలా ఎక్కువగా ఉంటుంది అని అడిగారుకదూ? భేరీణాం"

"శభాష్... నువ్వుచెప్పమ్మా... క్వక్రీడతో దమ్పతీ?" సమాధానం తెలిసినా కాంచనమాల సిగ్గుతో తల వంచుకుంది.

"నేను చెప్పనా... దంపతులు ఎక్కడ క్రీడిస్తారు అని కదా అడిగారు? నికాయే అంటే గృహమునందు" ఠక్కున చెప్పాడు నందూ.

"ఇది చెప్పగలవేమోచూడమ్మాకాంచనా? కేషుస్వప్రకటిటేకరోతి భగవాన్ శ్రీరాఘవః పౌరుషం?" ఠక్కున చెప్పింది కాంచన.

"రక్షస్సు అంటే రాక్షసులపట్ల శ్రీరాముడు తన పౌరుషాన్ని ప్రకటించాడు"

"ఇపుడు ఎవరుముందుచెప్తారోవాళ్ళు గెలిచినట్టు... యం ప్రత్యుత్తర మధ్యవర్ణ ఘటితో దేవో వందేవో స్తువం:" ఇద్దరూ ఒకేసారి చెప్పారు... 'పుండరీ కాక్ష'

టార్గెట్ టాలీవుడ్డే

'వెయ్యి అబద్ధాలు' సినిమాతో తెలుగువారికి పరిచయమైన భవ్యశ్రీ ఆపైన తమిళ పరిశ్రమలో అనేక అవకాశాలు దక్కించుకుని, అక్కడ దూసుకు పోతున్నది. అక్కడెన్ని అవకాశాలు వస్తున్నా తన టార్గెట్ టాలీవుడ్డే అంటోంది.

"అనుకోకుండా సినిమాల్లోకి వచ్చేశా. ఇప్పుడు సినిమాలే నా లోకం. నటించేకొద్దీ విడదీయరాని బంధం ఏర్పడుతున్నది. నటనకు ప్రాధాన్యంగల పాత్రలు దక్కడం నా అదృష్టం. కష్టం, సుఖం, పని, వినోదం, విరామంలాంటి వాటన్నింటికీ సమ ప్రాధాన్యం ఇస్తూ, సమతౌల్యంగా సాగాలన్నది నా అభిప్రాయం" అని చెప్పింది భవ్యశ్రీ.



శభాష్ అంటూ పొంగిపోయారు చిదంబరంగారు. కాత్యాయని అందుకుంది. 'ఇదిగో మిమ్మల్నే. అన్నీ బాగానేఉన్నాయిగానీ చివరిపాదం నాకర్థంకాలేదు"

"కాత్యాయనీ? ఇందాక వీళ్ళు చెప్పిన సమాధానాలలోని మధ్య అక్షరాలు కలిపితే ఏ దేవుడి పేరు వస్తుందో ఆ దేవునికి నేను నమస్కరిస్తూ స్తుతిస్తున్నాను. అని అర్థం"

"ఓహో... వపుషి అండజాః భేరీణాం... నికాయే... రక్షస్సు... ఈ పదాలలోని మధ్య అక్షరాలు కలిపితే పుండరీకాక్ష అని వచ్చిందన్నమాట.ఎంత బావుందండీ ఈ శ్లోకం?" కాంచనమాల బామ్మ తాయారమ్మ పొంగిపోతూ చిదంబరంగారికి నమస్కరించింది.

"ఇదిగో కాత్యాయనమ్మా ఇవాళ నాకెంత సంతోషంగా ఉందో తెలుసా? మా కాంచన ఇంత తొందరగా సంస్కృతం నేర్చుకోగలదనుకోలేదు సుమా... అయినా చెప్పినవారు సామాన్యులా మహాపండితులు కదా! అవునూ ఈ అబ్బాయి ఎవరు?"

"బెంగుళూరులో ఉండే మా పెద్దమ్మాయి సుజాత కొడుకు తాయారమ్మగారూ!"

"అలాగా ఎంతచురుగ్గా ఉన్నాడో?"అంటూ చిదంబరం గారి వైపు తిరిగి బాబుగారూ నా మనవరాలిని మీ నోటితో అన్ని పీడలూ పరిహారమవ్వాలని ఆశీర్వదించండి అన్ని పీడలూ వదిలిపోతాయి" అంది.

కాంచనమాల సిగ్గుపడుతూనే తాతగారికి నమస్కరించింది.ఆయన "ఆసనే బాలపీడాచశయనే పతిపీడతః! భోజనే బంధుపీడా చ త్రిపీడాస్తు సదా తవ! అనేసరికి తాయారమ్మగారు విస్తుపోయింది.

"సరిగానే ఆశీర్వదించాను తాయారమ్మగారూ! కూర్చున్నప్పుడు మాతృమూర్తిగా పిల్లలపీడ... శయనించినపుడు భార్యగా ఆమెకు పతిపీడ... భోజనసమయంలో అతిథులనాదరించే ఇల్లాలిగా బంధుపీడ... ఈ మూడుపీడలు ఆడవారికి ఉండడం అంటే పెద్దవారు మీకు నేను వేరే చెప్పాలా?"

తాయారమ్మగారు పొంగిపోతూ "అయితే అందుకు మా కాంచనకు వివాహం కావాలని మీ ఆశీర్వచనమన్నమాట. ఇదిగో కాత్యాయనీ సుజాత మీ మాట కాదనదుకదా! సంస్కృతం తెలిసిన ఈ అబ్బాయికి ఇష్టమైతే మా కాంచనకు అడగాలనివుంది"

కాంచనమాల బామ్మ మాటలకు సిగ్గుపడి అక్కడి నుంచి పారిపోయింది.

శోభనం నాటి రాత్రి కాంచనమాల పొడవాటి జడనుదొరకబుచ్చుకున్నాడు నందకిషోర్...

"అమ్మదొంగా నన్ను పరీక్షలో గెలిపించడం కోసం మా తాతయ్య ముందు రాత్రి ఎక్కడెక్కడినుంచో ఏరి రాసి ఉంచుకున్న నాలుగు శ్లోకాలను మాయం చేసింది ఎవరుట?" అంటూ మెడ వెనుక తమకంగా ముద్దాడాడు. అరమోడ్పుకళ్ళతో అంది.

"లేకపోతే అన్నాళ్ళు నేర్చుకున్నా తమరికి ఒకే ఒక్క సంస్కృత శ్లోకం వచ్చునని బట్టీ పట్టించిన నాకు తెలియకపోతే కదా!"



స్పష్టమైన విధానం లేనప్పుడు ప్రతిపక్షాల ఐక్యతా చర్చలు అవకాశవాదమవుతాయి.

-ప్రకాష్ కారత్, సి.పి.ఎమ్. నేత

"ఐనాగానీ మీ బామ్మ దగ్గర నేను సంస్కృత పండితుడిలా మంచిబిల్డప్ ఇచ్చానా లేదా?"

"ఇందులో మీగొప్ప నాగొప్ప ఏమి ఉన్నాయిలెండి. మా బామ్మకు పుండరీకాక్షుడంటే చాలా ఇష్టమని అమ్మమ్మగారికి తెలుసు. అందుకే తాతయ్యగారిచేత అలాంటి అర్థంవచ్చే శ్లోకాన్ని ఎంపికచేయించారు"

"అయితే మా అమ్మమ్మ నాకు సాయం చెయ్యకపోతే నువ్వు నాకు దక్కేదానివి కాదన్నమాట"

"నేను శ్లోకాలు మాయం చేసినంత మాత్రాన తాతయ్యగారివంటి పండితులకు శ్లోకాలే కరువా? నామీద దొరవారిదొంగచూపుల్ని పసిగట్టి మీ తాతయ్యగారు...???" కాంచన మాట పూర్తి చెయ్యలేదు.

"నిజమే సుమా! ఇది మార్చి ఇంకొక్క శ్లోకం అడిగినా నేను మీ బామ్మదగ్గర దొరికిపోయేవాడిని"

"మీకో రహస్యంచెప్పనా? మీకు సంస్కృతంరాదని మాబామ్మ ఎపుడోపసిగట్టేసినా పెద్దలంతాకావాలనే మనల్ని ఒకటిచేశారు.అందుకే మీరుకూడా మాబామ్మ మనసు ఎన్నడూనొప్పించనని ప్రామిస్‌చెయ్యండి"

"అలాగే ప్రియా! అంటూ తమలపాకు చిలకలందిస్తున్న గోరింటాకుతో ఎర్రగా పండిన ఆమె అరచేతులను తమకంగా పెదాలకానించుకున్నాడు నందకిషోర్. రసరమ్యలోకాల్లో తేలిపోయారు యువ దంపతులు. వారం తిరక్కముందే ఇంకా వాళ్ళకి తనివితీరకముందే కొంపలంటుకుపోయినట్టు వచ్చిపడిపోయింది ఆషాఢం.

"కాంచనా! రెడీయేనా? ఆలస్యమైతే మా ఆయనకుతిక్కరేగుతుంది. వెళ్ళొస్తాం బామ్మగారూ! బాబిగాడి పుట్టినరోజు ఫంక్షన్ అయిపోగానే మా ఇద్దరినీ మావారు దింపేస్తారులెండి" ఆలోచనల్లోంచి తేరుకుని తనను హడావుడి పెడుతున్న స్నేహితురాలు హరిణితో కలిసి పట్నానికి బయలుదేరిందిగానీ కాంచనమాలకి పరమాశ్చర్యంగాఉంది.

ఎందుకంటే హరిణి కొడుకు పుట్టినరోజు వేడుకను తమ ఊరికి పది కిలోమీటర్ల దూరంలో ఖరీదైన హోటల్‌లోచెయ్యడం నిజంగా ప్రపంచంలో ఎనిమిదో వింతే... అది తనతోనే స్కూల్లో చదువుకుంది కదా! తనకు బాగాతెలుసు దానిపుట్టింటివారు అంత ఉన్నవాళ్ళేంకాదు. అలాగని హరిణి భర్తకూడా అంత తేలికగా డబ్బు ఖర్చుపెట్టేరకం కాదు.

పోనీలే ఏదయితేనేం ఈ వేడుక పేరుతో కాసేపు ఇలా బయటికి రావడం ఆనందంగానే ఉంది అనుకుంది కాంచనమాల.

"అబ్బ నా దిష్టే తగిలేలా ఉందే కాంచనా! నీలి రంగు డ్రెస్‌లో పచ్చని పనసతొనలా ఎంత ముద్దొచ్చేస్తున్నావో? మీ నందకిషోరుడు నిన్నుగానీ ఇప్పుడు చూస్తేనా?" కాంచనమాల బుగ్గలుకెంపులయ్యాయి.

"చాల్లేవే పొగడ్తలు... మా ఆయన ఎందుకుంటారు ఇప్పుడు? ఇది ఆషాఢ మాసమని మర్చిపోయావా ఏమిటి?"

"అది సరేగానీ నిజం చెప్పవే... నీకు మీ నందూని ఒక్కసారి కలుసుకోవాలని లేదూ!" కాంచనమాల భారంగా నిట్టూర్చింది. "ఒక్క నెల ఎంతసేపు గడిచిపోతుందిలే అని సరిపెట్టుకుంటున్నాను"

"అయ్యో పిచ్చిదానా! అయితే ఈసారి అధిక ఆషాఢమని తెలియదా?"

"అధికఆషాఢమా? బామ్మచెప్పలేదే" అంది.

"అమ్మదొంగా... అంటే నీకూ మీ నంద కిషోర్ని చూడాలని తహతహగా ఉందికదూ ఐనా మీ ఇంట్లో ఫోన్‌లేదుగనుక బ్రతికిపోయావు గానీ నాకయితే ఇంట్లోకాపలా? ఫోన్‌లో మాట్లాడక పోతే మా ఆయనకి కోపం... మాట్లాడితే ఆయనసరస సంభాషణలకు నా నరాలుపొంగిపోతూ ఉండే వనుకో" కాంచనమాల పకపకా నవ్వింది. "అవునూ... హోటల్‌లో పెట్టారేంటే పుట్టిరోజు...

"మీ ఆయన ఇంత ఖర్చుకి ఇష్టపడ్డాడా?"

"ఎక్కడన్నా బావగానీ వంగతోట దగ్గర కాదని సామెతుంది చూశావా. అది మా ఆయనకి చక్కగా సరిపోతుందే?"

"మరి?" ఆశ్చర్యంగా చూసింది.

"ఓ మావయ్య తన మేనల్లుడికి పుట్టినరోజు బహుమతి ఇలా ఇచ్చాడనుకో"

"ఎవరే నాకు తెలియని ఆ మేనమామ?"

హరిణి నవ్వింది. "ఇంకెవరు మీ నందకిషోరే... ఆషాఢం పేరు చెప్పి మీ బామ్మ మీ ఇంటి దరిదాపుల్లోకి కూడా రానీయటం లేదట...

"అదిగో 101 నంబరు గదిలో మీ నందూ ఎంత బేలగా ఎదురుచూస్తున్నాడో వెళ్ళవే...అతనికోరికను తోసిపుచ్చలేక కేవలం మీ ఇద్దరినీ ఇలా కలపడంకోసమే నా కొడుకు పుట్టినరోజు వంకతో నిన్ను లాక్కొచ్చాను. ఈ అవకాశాన్ని వృధా చేసుకోకు. వెళ్ళు. నేనిక్కడే లాంజ్‌లో కూర్చుంటాను" హరిణి మాటలకు ఒక్క క్షణం ఆమెవంక సంభ్రమంగా చూసినా కాంచనమాల మనసు ఒక్కక్షణం ఆగలేకపోయింది.

ఆమె కాళ్ళు అప్రయత్నంగా ఆర్తిగా నందూవున్న గదివైపు వడివడిగా అడుగులు వేశాయి.ఆ కంగారులో గదిలో అడుగుపెట్టీపెట్టగానే ముందుకు తూలిపడబోయిన ఆమెను రెండు బలమైన చేతులు పట్టుకున్నాయి. "నందూ..."

"కాంచనా! అదిగో అటుచూడు అక్కడ ఎవరున్నారో?" అక్కడ కుర్చీలో కూర్చున్న బామ్మనుచూసి కాంచన అవాక్కయింది.

"అమ్మలూ! నా మనవడి నిగ్రహం గురించి నాకు ఇంక ఏ దిగులూ లేదు. పల్లెటూళ్ళో అయితే అమ్మలక్కలు బుగ్గలు నొక్కుకుంటారని తెలుసు. అందుకే కుర్రపిల్లలు కాసేపు సరదాగా గడుపుతారని నేనే ఇలా ఏర్పాటు చేశాను.

ఇది సరికాదు

లలిత కోమలాంగి లావణ్యత్రిపాఠిపై ఈమధ్య నిర్మాతతో వివాదం కబుర్లు హోరెత్తించాయి.

ఈ విషయంపై తాను నోరువిప్పితే విషయం మరింత పెద్దది అవుతుందంటూ చిర్రుబుర్రులాడింది లావణ్య.

"విషయం పూర్తిగా తెలుసుకుని రాస్తే బావుంటుంది. ఎవరిష్టం వచ్చినట్లు వాళ్ళు రాసేసకుంటున్నారు. నా గురించి నాకు, నా సన్నిహితులకు బాగా తెలుసు. నాకు నచ్చే సినిమాలే నేను చేస్తాను. ఏది పడితే అది చేయాల్సిన అవసరం నాకు లేదు. ఇప్పటికే పుకార్లు చాలా వ్యాపించాయి. ఇది సరి కాదు" అంటూ వాడిగా స్పందించింది.



చక్కగా ఓ గంట కబుర్లు చెప్పుకుని వచ్చెయ్యండి. నేను హరిణి కొడుకుతో కాసేపు ఆడుకుంటాను" అంటూ బయటికి వెళ్ళిపోతున్న బామ్మవైపు విస్మయంగా చూస్తున్న కాంచనమాలకు దగ్గరగా వచ్చి నందూ ఆమె చేతులు పట్టుకున్నాడు.

"కాంచనా! అధిక ఆషాఢం మనకు భారంకాకుండా మనకు తెలియకుండానే ఉత్కంఠగా గడిచిపోవడం కోసమే నీతో తమాషాలు చేస్తూ వస్తున్నాను తప్ప సంప్రదాయాన్ని గౌరవించని అవివేకిని కాను నేను. ఆషాఢం ప్రతిజంటకు ఓ వరంలాంటిది.

విరహంలోని ప్రేమ పరిమళమూ కొత్తజంటకు పరిచయం కావడం... ఆ ప్రణయ పరీక్షలోని తొలిమెట్టును దిగ్విజయంగా నెగ్గుకు రావడం ఆలుమగల భావిదాంపత్య జీవితానికి అత్యవసరం...

ఇది తరతరాలుగా ప్రతి జంటకూ ఎదురయ్యే మధురానుభవమే! మీ బామ్మగారు మన పెళ్ళయిన పదవరోజున అంటే ఆషాఢం ప్రారంభం అయ్యే ముందురోజే నాతో అనునయంగా ఈ ధర్మబద్ధ నిషేధం చాటున ఉన్న అసలు అంతరార్థం ఏమని చెప్పారో తెలుసా?

బాబూ! వేసవి ఎడబాటులో వేగిన తనువులూ మనసులూ ఆషాఢం తొలకరికి తొందరపడతాయి. శ్రావణఆగమనందాకా ఆగి ఆ ప్రేమరాశిని పౌరుషం, స్త్రీత్వంగా సమ్మిశ్రితంగా చేయగలిగితే జాతికి ఆరోగ్యవంతమైన వారసత్వం అందుతుంది"

"అయితే అంతా కలిసి తోడుదొంగలయి నన్నే డిపించారన్నమాట" ఉక్రోషంగా అలకతో మూతిని సున్నాలా చుట్టింది.

కానీ నందూ తేలిగ్గా నవ్వుతూ అన్నాడు "అదిగో ఇలా చిరు అలకతో నా నిగ్రహాన్ని పాడుచెయ్యకు కాంచనా! బామ్మగారి దగ్గర నా మాట పోతుంది.

"ఊ... మా బామ్మదగ్గర మీ మాట పోవడం నాకు మాత్రం ఇష్టమా? ఐతే ఆషాఢమేఘాలతో సందేహాలు ఆపకుండా పంపుతారుగా" తల్లీతండ్రీ లేని తనను ప్రాణంకంటె మిన్నగా పెంచిన తన బామ్మ మాటకు నందూ అంతగా విలువనివ్వడం చూసి కాంచన కళ్ళల్లో నుండి అశ్రువొకటి ప్రేమగా జారిపడింది.

అంతలోనే ఆమె ఊహలకు రెక్కలొచ్చి నందకిషోర్ బాహుబంధంలో ఉక్కిరి బిక్కిరయిపోతుంటే ఆమె అరచేతిలోని కాఖాగాఘాలు సిగ్గుతో గోరింటలయి ఎర్రగా పండిపోయాయి.

ఒక చిన్నమాట



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

ఒక తండ్రికి స్కూలు చదువు పూర్తిచేస్తున్నతన కొడుకు భవిష్యత్తులో ఏమవుతాడో తెలుసుకోవాలనిపించింది. ఆ అబ్బాయి అభిరుచి తెలుసుకోవటానికి ఆయన ఒక ఉపాయం ఆలోచించాడు. అబ్బాయి గదిలో లేనప్పుడు వాడు చదువుకొనే బల్ల మీద నాలుగు వస్తువులు పెట్టాడు.

ఆధ్యాత్మిక గ్రంథం, వెండినాణెం, మద్యంసీసా, శృంగారపత్రిక పెట్టి ఆ కుర్రాడు ఏది ఎన్నుకుంటాడో దానినిబట్టి వాడి మనస్తత్వం తెలుసుకోవచ్చను కొన్నాడు. ఆధ్యాత్మిక గ్రంథమైతే సన్మార్గంలో నిజాయితీ అయిన ఉపాధి వెతుక్కొంటాడు.

వెండి నాణెమయితే ఏదైనా వ్యాపారంలోకి వెళ్తాడు. మద్యంమీద మక్కువ జూపిస్తే తాగుబోతే. శృంగార పత్రిక అంటే స్త్రీ లోలత్వం ఇక ఏమి పట్టించుకొంటాడు అని తండ్రి ఆలోచించాడు. కొడుకు గదిలోకి వచ్చేసమయానికి తలుపుచాటున నిల్చునికొడుకు ఏమి చేస్తాడో గమనించాలనుకొన్నాడు.

కొడుకు గదిలోకి రాగానే పుస్తకాలు మంచం మీదికి విసిరేశాడు. తల తిప్పి చూసి తన టేబుల్ మీద ఉన్న వస్తువులను ఆసక్తిగా గమనించాడు. టేబుల్ దగ్గరకు వెళ్ళి ఆధ్యాత్మిక గ్రంథం చేతి కింద పెట్టుకొన్నాడు. వెండినాణెం జేబులో వేసుకొన్నాడు. మద్యంసీసా మూత తీసి నోటినిండా పోసుకొని గుటక వేశాడు.

శృంగారపత్రిక తెరచి మధ్యపేజీలో బొమ్మ తీరిగ్గా చూశాడు.కొడుకు వ్యవహారం చూసి తండ్రి షాక య్యాడు. "ఓరిదేవుడా! నా కొడుకును దేశాధిపతిని చేస్తున్నావా" అని ఆశ్చర్యపోయాడు.

ప్రపంచవ్యాప్తంగా రాజకీయాల గురించి, రాజకీయ నేతల గురించి ఇటువంటి హాస్యోక్తులు ఎప్పుయినా వినవస్తాయి. ఎన్నికల సమయమయితే అన్ని పార్టీలు అన్ని హద్దులూ దాటేస్తాయి.

రాజకీయనేతలూ తమ వాక్ప్రవాహంలో ఎటు ప్రవహిస్తున్నారో గ్రహించుకోరు.

జాతీయస్థాయిలో మాధ్యమాలు కూడా చురుగ్గా చర్చల్లో పాల్గొంటాయి. ప్రజలయినా, మేధావులైనా, ఆలోచనాపరులైనా కాస్త నిర్భీతిగానే తమ ఆమోదాన్నో, వ్యతిరేకతనో స్పష్టపరుస్తూ విశ్లేషణ, విమర్శ కొనసాగిస్తారు.

ప్రాంతీయ స్థాయిలో నాయకులపట్ల తీవ్రమైన విమర్శచేయటానికి కాస్త వెనుకాడుతారు.

ప్రజల మంచికే అయినా, నాయకుని మంచికే అయినా తమ అభిప్రాయం నిక్కచ్చిగా చెప్పరు.

నాయకులకు తమకు అనుకూలమైన మాటలు వినటమే బాగుంటుంది.రాజు,నూతనవస్త్రాల సంగతి అందరికీ తెలుసు. అందరూ రాజుగారి బట్టలు బాగున్నాయని ప్రశంసించేవారే. కంటికి స్పష్టంగా కనిపించే విషయంపైకి చెప్పరు. చివరకు ఏ మొహమాటమూ లేని కుర్రాడు "రాజు గారు బట్టలు వేసుకోలేదు" అని కేకపెట్టేగాని రాజుగారికి అసలు విషయం తెలియలేదు. నిజం నిష్ఠూరంగా ఉండటమేకాదు అవతలివారిని ఏకంగా శత్రుపక్షం కింద జమకట్టే ప్రమాదం ఉంది. గుజరాత్‌లో ఎన్నికల సమయం. పరస్పర నిందారోపణలు సహజమే. సవాళ్ళు విసురుకోటమూ కాదనరు.



యూత్ కాంగ్రెస్ ఆన్‌లైన్ మ్యాగజైన్ అయిన 'యువదేశ్'లో ప్రధానమంత్రి నరేంద్రమోడీకి సంబంధించి ఒక మీమ్ ప్రచారం చేసి చాలా విమర్శలకు గురయ్యారు. ప్రధానమంత్రి, అమెరికా ప్రెసిడెంటు, బ్రిటీష్ ప్రధాని కలిసి మాట్లాడుకొంటున్న ఫోటోను మనప్రధానిని కించపరిచే మాటలతో నింపారు.

"మా ప్రతిపక్షంవారు నా గురించి ఎన్నెన్ని మెమేలు చేశారో చూస్తున్నారు కదా!" (ప్రధాని మోడీ)

"దానిని మెమే అనరు. మీమ్ అంటారు" (ట్రంప్ అమెరికా అధ్యక్షుడు)

"నువ్వు వెళ్ళి చాయ్ అమ్ముకో పో" (మే - బ్రిటీష్‌ప్రధాని) ఈ అనుకరణ చూడగానే సగటు భారతీయునికి చాలా కోపం వచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో ఇతర దేశాధిపతులు మన ప్రధానిని కించపర్చినట్లు మనం ప్రచారంచెయ్యటమా? అందరూ ప్రధాని చాయ్ అమ్మటాన్ని తక్కువచేసి చూపించారని మాత్రమే అనుకొన్నారు. ఆ విషయమే చర్చలు జరిగాయి.

కాని నిశితంగా పరిశీలిస్తే ఇంటర్నెట్‌లో మునిగి తేలి ఇటువంటి రకరకాల అనుకరణలు చేసే యువత తమకున్న జ్ఞానం ప్రధానికి లేదని 'మీమ్' అనే మాటను 'మెమే'గా పలికారని చిత్రించింది.

ఇది వారి మానసిక దౌర్బల్యం. అర్థంలేని అహంభావం. 'మీమ్' గ్రీకుమాట నుండి వచ్చింది. అను కరణగా జన్యుసంబంధమైన విషయంగా ఒక శాస్త్రవేత్త 1970లలో ఈ పదం వాడాడు. ఇంటర్నెట్ రోజుకు ఎన్నెన్నో పదాలు సృష్టిస్తుంది. అవన్నీ గొప్పగా ప్రచారంలోకి వస్తాయి.

'సెల్ఫీ'ని త్వరలోనే అందరూ స్వీకరించారు. ఒక సందర్భంలోని ఫోటో మరో సందర్భానికి వాడుకొంటూ 'మీమ్' అని, వీడియో క్లిప్పింగులు వాడుకోవటం 'వైన్' అని, మూవీలు, వీడియోలు తమ అనుకరణ కోసం వాడుకోటం 'జీఫ్' అని అంటుంటారు. ఈ పదాలన్నీ తెలుసుకోవటం పాండిత్యానికి నిదర్శనమే కాదు.

ఎవరికి కావలసిన విషయాలు, ఎవరికి ఇష్టమైన విషయాలు వాళ్ళు తెలుసుకుంటారు.ఇందులో హెచ్చుతక్కువలేమీ ఉండవు. కానీ ఈ మీమ్‌లు కార్టూన్ల స్థానాన్ని ఆక్రమించుకొంటాయా! అని కొందరు సందేహాలు వెలిపుచ్చుతుంటారు.

సాంకేతిక సౌలభ్యంవల్ల హాస్యం సృష్టించటానికి ఇతర సాధనాలు వాడుకొని రకరకాల పేర్లు పెట్టుకోవచ్చుకాని రచన వచ్చినపుడే దానితో పాటు పుట్టిన కార్టూన్‌కున్న విశిష్టస్థానాన్ని ఇవి పొందలేవు. ముద్రణ, కార్టూన్లు కొనసాగుతూనేవుంటాయి. రాజకీయకార్టూన్ల కథే వేరు.

మనదేశంలో కె.శంకర్ పిళ్ళై (శంకర్)ను రాజకీయ కార్టూన్లకు తండ్రిగా భావిస్తారు. ఆయన నడిపిన కార్టూన్ల వారపత్రిక శంకర్స్ వీక్లీ 1948 నుండి 1975 వరకు దిగ్విజయంగా కొనసాగింది. జాతీయస్థాయిలో పేరు తెచ్చుకొన్న కార్టూనిస్టులు జర్నలిజం చరిత్రలో నిలిచిపోయారు. ఆర్.కె.లక్ష్మణ్ కార్టూన్లు ఎవరు మరచిపోగలరు? కార్టూన్లు హాస్యము, వ్యంగ్యము,వ్యాజ్య,విమర్శల మిళితం కావచ్చు.

హాస్యాన్ని పండించటంలో కూడా ఎంతో హుందాతనం ఉంటుంది.అది లేనప్పుడు ఎన్నిసాంకేతిక సౌలభ్యాలు వాడుకొన్నా నవ్వులపాలే అవుతారు.



భారతమాతకు జేజేలు



ప. భారతమాతకు జేజేలు
బంగరు భూమికి జేజేలు
ఆసేతు హిమాచల సస్యశ్యామల
జీవధాత్రికీ జేజేలు ॥భారతమాతకు॥

చ. త్రివేణి సంగమ పవిత్రభూమి
నాల్గు వేదములు పుట్టిన భూమి
గీతామృతమును పంచిన భూమి
పంచశీల బోధించిన భూమి ॥భారతమాతకు॥

చ. శాంతిదూతగా వెలసిన బాపూ
జాతి రత్నమై వెలిగిన నెహ్రూ
విప్లవ వీరులు వీరమాతలు
ముద్దుబిడ్డలై మురిసే భూమి ॥భారతమాతకు॥

చ. సహజీవనము సమభావనము
సమతావాదము వేదముగ ॥2॥
ప్రజాక్షేమము ప్రగతి మార్గము
లక్ష్యములైన హూక్షణభూమి ॥భారతమాతకు॥

సంగీతం కె.వి.మహదేవన్ గానం ఘంటసాల

నా సంకల్పాలు : నా సంకల్పాలు నాకంటె బలీయమయినవి. అందుకే వాటిముందు నేను ఎన్నోసార్లు ఓడిపోయాను. ఇక టైమ్ లేదు. త్వరపడక తప్పదు. అనుకున్న పనులు చేసితీరాలి. ఆరోగ్యం నాకు సహకరించకపోయినా జరిగితీరాలి. -ఆచార్య ఆత్రేయ

లేలేలే లేలేలే... నా రాజా...



ప. ఆ. లేలేలే లేలేలే... నా రాజా... లేలే... నా రాజా...
లేలేలే నా రాజా... లేలే... నా రాజా...
లేవనంటావా... నన్ను లేపమంటావా...
నిద్దుర లేవనంటావా... నన్ను లేపమంటావా...
లేలేలే లేలేలే... నా రాజా... లేలే... నా రాజా...

చ. ఆ. పెట పెటలాడే పచ్చివయసు పైపైకొచ్చిందీ...
అ. వచ్చీ వచ్చీ మెరమెరలాడే
మేని నునుపు మెత్తగ తగిలిందీ ॥2॥
ఆ. మెత్తని మత్తూ... వెచ్చని ముద్దూ... ఒద్దిగ కుదిరింది
అ. ఇద్దరు ఉంటే... ఒక్కరికేలా... నిద్దుర వస్తుందీ...
రారారా... రా... నా రోజా... రావే నా రోజా... ॥2॥
అ. రాతిరయ్యిందా ఆ. హాయ్
అ. నన్ను లేచి రమ్మందా ఆ. హాయ్ ॥2॥ ॥లేలేలే॥

చ. ఆ. నల్ల నల్లనీ కన్నులలోన ఎఱ్ఱని కైపుందీ
అ. ఎఱ్ఱ ఎఱ్ఱనీ కుర్రతనమును జుర్రుకు తాగాలి ॥2॥
ఆ. తాగిన రాత్రీ... తాగని పగలూ.. ఒక్కటి కావాలీ.. ॥2॥
అ. ఆఖరి చుక్కా... ఆ. హాయ్
అ. చక్కని చుక్కా... ఆ. హాయ్
అ. అప్పుడు ఇవ్వాలీ...
రారారా రా నా రోజా ఆ. లల్లాలా...
అ. రావే... నా రోజా
రాతిరయ్యిందా నన్ను లేచి రమ్మందా ॥2॥
ఆ. లేలేలేలేలే... నా రాజా... లేలే... నా రాజా

సంగీతం కె.వి.మహదేవన్ గానం ఘంటసాల, ఎల్.ఆర్.ఈశ్వరి

కుండలిని



మానవ దేహంలో కుండలినీ శక్తి మేల్కొలుపుకోసం ఎదురుచూస్తూ నిద్రాణంగా నిలిచి ఉంటుంది. మనిషిదేహంలో వుండే అద్భుతమైన ప్రాణశక్తిలో, అతి తక్కువ భాగాన్ని మాత్రమే నిత్య జీవనంలో ఉపయోగిస్తూవుంటాం.

అనంతశక్తిని అందించగలిగే కుండలిని మేల్కొల్పగలిగితే మనిషికి అసాధ్యమైనవని ఏదీకూడా మిగలదు.

ఉన్నతస్థితి

విశ్వమంతా నిండివున్న ప్రాణ శక్తి మన శరీరంలో మూలాధారక చక్రంలో, 3½ చుట్లు చుట్టుకుని వున్న సర్పంలా వుంటుంది.

ఇలా మూలాధారక చక్రంలో నిలిచి, నిద్రాణ స్థితిలో వున్న సర్ప రూప కుండలినిని మేల్కొల్పటమే 'కుండలినీ' యోగం.

మానవ శరీరంలో వున్న షట్చక్రాలు కూడా కుండలిని పైపైకి జేరి సహస్రారంలో, నివాసమేర్పరచుకుంటుంది.కుండలినీ యోగంద్వారా మానవుడు తనలో నిక్షిప్తమై ఉన్న అనంత శక్తిని యోగమార్గంలో ప్రేరేపించి ఉన్నతస్థితిని అందుకుంటాడు.

కుండలినీ శక్తి మేల్కొలిపి తద్వారా విశ్వంతో అనుసంధానం చేసుకుంటాడు. విశ్వం తనలోనే వున్నదని, లోకమంతా కూడా విశ్వప్రాణశక్తి నిండి వుందని గ్రహిస్తాడు.




మానుష దేహంలో ఎన్నో నాడులున్నాయి.ఆ నాడులు భౌతికంగా కంటికి కనిపించవుకానీ ప్రాణశక్తిప్రవాహాలను శరీరంలోని అన్ని భాగాలకు అందిస్తాయి.ఆ నాడులయొక్క కేంద్రాలను మనం చక్రాలు అని పిలుస్తాం.

మేల్కొన్న కుండలినీ వెన్నెముక ఆధారంగా వున్న సుషుమ్న నాడి ద్వారా షట్చక్రాలను దాటుకుంటూ సహస్రారం చేరుతుంది.

అందుచేత కుండలినీ ఏ అడ్డు లేకుండా ఊర్ధ్వముఖంగా పైపైకి వెళ్ళాలంటే నాడీశుద్ధి అవసరం.

అందుచేత కుండలినీ యోగంలో నాడీశుద్ధి మొదటి అడుగు.

మన దేహంలో 114 నాడీకేంద్రాలు లేదా చక్రాలు ఉన్నట్లు యోగులు చెప్తారు. ప్రతీ నాడీకేంద్రంకూడా త్రికోణాకృతిలో ఉంటుంది. 114 చక్రాలలో రెండు చక్రాలు శరీరానికి వెలుపల ఉంటాయి.



చక్రాలు ప్రాణశక్తిని శరీరంలోని వివిధ భాగాలకు అందజేస్తాయి. తద్వారా శరీర అవయువాలన్నీ సరైన రీతిలో పనిచేసేలా చూస్తాయి.

మానవ శరీరంలోని నాడులలో ఎక్కడైనా లేదా ఎప్పుడైనా అడ్డువున్నట్టయితే శారీరక,మానసిక మరియు ఆధ్యాత్మిక పరమైన వ్యాధులకు అవి కారణమవుతాయి.

భారతీయయోగశాస్త్రం ప్రకారం మానవ శరీరంలో వున్న చక్రాలలో ఏడింటిని ముఖ్యమైనవిగా గుర్తించింది. ఈ చక్రాలు వెన్నెముక మూలంనుంచి మొదలై తలపై ఉన్న మాడువరకు వ్యాపించి ఉన్నాయి.

ఈ చక్రాలను సరైన స్థితిలో ఉంచితే మనిషి ఆరోగ్యం అన్ని విధాల మెరుగుపడుతుంది.

ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అందుకోగలుగుతారు.

1. మూలాధార చక్ర

(నేను మూలాన్ని పట్టుకున్నాను) ఈచక్రం మానవ దేహంలో, గుద స్థానానికి, ప్రత్యుత్పత్తి అవయవాలకు మధ్యలో వెన్నెముక మొదలయ్యే చోట ఉంటుంది.

ఇది ఎరుపురంగుతో ప్రకాశిస్తూ ఉంటుంది. ఈ చక్రం మానవుని ప్రాథమిక అవసరాలైన రక్షణమరియు అస్తిత్వానికి ప్రతీక.

ఈ చక్రం ఆహారం, నిద్రలపై ఆధిపత్యాన్ని కలిగివుంది. ఈ చక్రం



2

సరైన స్థితిలో లేకుంటే మనుషులలో భయం, అభద్రతాభావం, ఆందోళన చోటు చేసుకుంటాయి.

ఈ చక్రాన్ని సరైన స్థితిలో వుంచటానికి చక్రశక్తిని మరింత ఉద్దీపింపచేయటానికి వీరభద్రాసనం బాగా ఉపయోగిస్తుంది.

యోగాసనం- వీరభద్ర :

మొదట శరీరాన్ని నిటారుగా నిలబెట్టి నమస్కార ముద్రలో వుండి రెండు కాళ్ళను, 3½ నుంచి 4 అడుగుల దూరంవరకు దూరంగా జరపాలి. ఎడమకాలును, కుడికాలికి 45° కోణంలోను, కుడికాలును కుడివైపుగా 90° కోణంలోను ఉంచాలి.

ఈ కుడి, ఎడమ పాదాలు రెండూ ఒకే సరళరేఖలో ఉండేట్టు చూసుకోవాలి. శరీరం పైభాగాన్ని కుడివైపుకు తిప్పాలి. చేతులను నమస్కారముద్రలో కలిపివుంచి భూమికి నిలువుగా పెట్టాలి. ఆ తర్వాత కుడి మోకాలును పిక్కల వైపుగా ఉండేట్టు జరపాలి.

అప్పుడు మోకాలు కింది భాగం భూమికి నిలువుగా, నిటారుగా ఉంటుంది. తలను ఎటూ వంచకుండా వుంచి ముందువైపుకు దృష్టిసారించాలి లేదా వెనక్కివంచి చేతుల బొటనవేళ్ళను చూడాలి. ఇదే భంగిమలో 5 నుంచి 8 శ్వాసలకాలం నిలిచివుండాలి.



2. స్వాధిష్టాన చక్ర

(**నా**కు చేయూత లభించింది). ఈ చక్రం ప్రత్యుత్పత్తి అవయవాలకు కొంచెంపైగా వెన్నెముకలో ఉంటుంది. ఈ చక్రం రంగు కాషాయం (ఆరెంజ్). అన్నిరకాల సుఖాలపై ఈ చక్రం నియంత్రణ కలిగి ఉంటుంది. కామపరమైన కోర్కెలు, భౌతిక సుఖాలు ఈ చక్రం పరిధిలోనివి.



3

బద్ధ కోణాసనం :

వెన్నెముక నిటారుగా కూర్చుని, మోకాళ్ళను వంచాలి. రెండు కాళ్ళ అరికాళ్ళు, ఒక దానికి ఒకటి తాకేటట్టు వుంచి, రెండు చేతులతో పాదాలను గట్టిగా పట్టివుంచాలి. లోతుగా శ్వాసను తీసుకుని శ్వాసను వదలాలి.

తొడలు, మోకాళ్ళు నేలకు ఆనేట్టు చేయాలి. ఆ తర్వాత రెండు కాళ్ళను అదే భంగిమలో వుంచి సీతాకోకచిలుక రెక్కల్లా పైకి, కిందకి కలుపుతూ వుండాలి.

నిదానంగా మొదలుపెట్టి నెమ్మదిగా వేగం పెంచాలి. ఈ సమయంలో, సాధారణ స్థాయిలోనే గాలిపీల్చటం వదలటం చేయాలి.

ఇదే ఆసనంలో 5 నుంచి 10 సార్లు గాలితీసుకుని వదిలేవరకు ఉండాలి.

3. మణిపూర చక్ర

(**నే**లకు వెలుగుతున్నాను) దీనిని 'సోలార్ ప్లెక్సస్ చక్ర' అని అంటారు. దీని రంగు పసుపు. ఇది నడుము భాగంలో వుంటుంది.

ఈ చక్రం విజయం సాధించాలన్న ఆలోచనను, తన గురించిన చింతపై అధికారం కలిగి ఉంటుంది. ఈ చక్రానికి సంబంధించిన నాడులలో ప్రాణప్రవాహానికి అడ్డు ఏర్పడినట్లయితే మనుషులు అతిగా బాధ పడుతూ ఉంటారు.

ఉత్తాన పాదాసనం :

నేలపై సమాంతరంగా పడుకుని రెండు పాదాలు దగ్గరగా వుంచాలి. శ్వాసతీసుకుని, లోపలే కుంభించి వుంచి (నిలిపివుంచి), రెండు పాదాలను కలిపి వుంచే 10 అంగుళాల వరకు పైకి లేపాలి. కాళ్ళు వంగకుండా ఉంచి పాదాలను సాధ్యమైనంత ముందుకు సాగదీయాలి.

ఈ స్థితిలో ఐదు సెకన్ల కాలం ఉండాలి.

ఆ తర్వాత గాలిని నెమ్మదిగా వదులుతూ, రెండు కాళ్ళను నిదానంగా భూమిపైకి తీసుకురావాలి.

4. అనాహత చక్ర

(**నే**నంటే ప్రేమ) అనాహత చక్రం మనిషి హృదయ స్థానంలో వెన్నెముకపై ఉంటుంది. దీని రంగు ఆకుపచ్చ.

ఈ చక్రం మనలోని సృజనాత్మక శక్తికి కారణం. ఇది ప్రేమ, కరుణలను వాటిని నిత్యజీవితంలో వ్యక్తంచేసే శక్తిని ప్రసాదిస్తుంది.

ఉష్ట్రాసనం:

భూమిపై మోకాళ్ళమీద కూర్చుని తొంటి దగ్గర చేతులుంచాలి. మోకాళ్ళు, భుజాలు ఒకదాని కొకటి సమాంతరంగా ఉండాలి. అరికాళ్ళు ఆకాశాన్ని చూస్తూ ఉండేట్టు పెట్టాలి. గాలి లోపలికి తీసుకుని నిదానంగా తలను, చేతులను వెనక్కు వంచాలి. అరిచేతులతో అరికాళ్ళను పట్టుకోవాలి. చేతులు సరళరేఖలో ఉండాలి. వంగకూడదు, మెడమీద ఒత్తిడి పెట్టకూడదు.



4

Courtesy : STAYFIT



5

మెడను సాధ్యమైనంతగా, సాధారణ స్థితిలోనే వుంచాలి.

ఈ భంగిమలో రెండు శ్వాసల కాలం ఉండాలి. ఆ తరువాత నెమ్మదిగా గాలినివదులుతూ శరీరాన్ని సాధారణ స్థితిలోకి తీసుకురావాలి.

5. విశుద్ధ చక్ర

(నేను సత్యాన్ని). ఈ చక్రం కంఠానికి సరిగా వెనుక భాగంలో వుంటుంది. దీనిరంగు నీలం. కుండలిని శక్తి, విశుద్ధ చక్రాన్ని జేరితే గొప్ప శక్తిగల మనిషిగా మారతాడు. గొప్పశక్తి అంటే ఇక్కడ అధికారం లేదా నిర్వహణ సామర్థ్యం అని అనుకోకూడదు. ఈ విశుద్ధ చక్రాన్ని జేరినటువంటి కుండలిని, మనిషి కదలకుండానే, కావాల్సినవన్నీ అతనున్నచోటకే అందుతాయి.

మత్స్యాసనం:

శరీర భాగాలు వంచకుండా సరళరేఖలో ఉండేటట్టు చూసుకుని భూమిపై పడుండాలి. ఆ తరువాత రెండు చేతులను నడుం కిందగా పోనిచ్చి తుంటిభాగంలో ఉంచాలి.

అరచేతులు, భూమివైపు తిరిగి వుండాలి. రెండు మోచేతులు ఒక దానితో మరొకటి దగ్గరగా జరపాలి.

గాలి లోపలికి తీసుకుని, తలను, రొమ్ము భాగాన్ని పైకి లేపాలి. రొమ్ము భాగంపైనే వుంచి నిదానంగా తలను వెనుకకు వాల్చాలి.

మాడు నేలకు తగిలేలా చూడాలి. తల భూమికి అంటుతుండగా మోచేతు లను రెండింటినీ భూమికి గట్టిగా అదమాలి. ఎంత సమయం సౌకర్యంగా ఉంటుందో చూసుకుని ఈ ఆసనంలో, అంత సమయం ఉండాలి.

ఇబ్బంది వుంటే ఈ భంగిమను వదిలేయాలి. ఆసనం వేయక ముందు ఉన్న స్థితిలోకి శరీరాన్ని తీసుకువచ్చి కాసేపు విశ్రాంతి తీసుకోవాలి.

6. ఆజ్ఞా చక్ర

(నేను జ్ఞానిని) ఆజ్ఞాచక్రం మన రెండు కనుబొమ్మల మధ్య నాసాగ్రం పైన ఉంటుంది. దీనిని 3వ కన్నుగాను, జ్ఞాననేత్రంగాను చెప్తారు. ఈ చక్రం నీలవర్ణంలో ఉంటుంది. ఈ చక్రం బుద్ధి వికాసానికి కారణం. ఈ చక్రంలోకి కుండలినీ శక్తి ప్రవాహం జేరితే విచక్షణాజ్ఞానం పెరిగి సమత్వ స్థితిలో వుండి ప్రశాంతంగా జీవించవచ్చు. అంతరంగంలో శాంతినెలకొంటుంది.



6

బాలకాసనం:

కాలి మడమలపై తుంటి భాగాన్ని ఉంచి తలను భూమిపైకి వంచాలి. రెండు చేతులను నేలపై ఆనేట్టు సరళ రేఖలో వుంచాలి. అరచేతులు ఆకాశాన్ని చూస్తూ ఉండాలి. నెమ్మదిగా రొమ్ము భాగాన్ని తొడలపై ఆనించాలి. అదే స్థితిలో 15 నుంచి 20 శ్వాసల కాలంవరకు ఉండాలి.

7. సహస్రార చక్ర

(విశ్వశక్తితో అనుసంధానం చెందాను) ఇది చక్రాలలో ఏడవది. ఈ చక్రం ఊదా రంగులో (వంగపండు రంగులో) వేయిరేకులా పద్మంలో ఉంటుంది. ఈ చక్రము మన తలపై మాడు ఉండే స్థానంలో ఉంటుంది.

విశ్వమంతా వ్యాపించివున్న శక్తితో ఈ చక్రం మనలను అనుసంధానం చేస్తుంది. ఈ చక్రంద్వారా మన మానవ శరీరంలోకి ఆధ్యాత్మికత ప్రవేశిస్తుంది. మన మనస్సు ఆధ్యాత్మికత వైపు మగ్గుతుంది.

అహం కారం కరుగుతుంది. ఈ చక్రం కుండలినీ శక్తి ప్రవేశించంగానే అవధులులేని మహా అద్భుత ఆనందం మనల్ని ముంచెత్తుతుంది.

యోగాసనం-పద్మాసనం:

సహస్రార చక్రాన్ని కుండలినీ శక్తిలో జేరటానికి పద్మాసనంలో కూర్చుని ధ్యానం చేయాలి. ఎడమ తొడపై కుడికాలిని, కుడి తొడపై ఎడమకాలును ఉంచాలి.

దీనిని పద్మాసన స్థితి అంటారు. కళ్ళు మూసుకుని, ఈ స్థితిలో శ్వాసను లోతుగా పీల్చి నిదానంగా లోపలి గాలిని పూర్తిగా బయటకు వదలాలి.

దృష్టిని సహస్రారంపైవుంచి, ఆ చక్రంలో శాంతి, ఆనందాలు నిండుతున్నాయని భావన చేయాలి.



7

ఈ సమయంలో మనస్సు అటూఇటూ వెళ్ళవచ్చు. కానీ దాన్ని ఎప్పటికప్పుడు మీ శ్వాసపై నిలపాలి. అంతరంగంలోని ఆనందాన్ని శరణువేడి ధ్యానంలో నిలిచిపోవాలి. అలా 3-10 నిమిషాలసేపు చేయాలి.

మూలాధారం నుంచి ఆజ్ఞా చక్రాన్ని చేరటానికి ఎన్నెన్నో యోగ ప్రక్రియలు అందుబాటులో వున్నాయి.

ఆజ్ఞాచక్రం నుంచి సహస్రారంకు చేరాలంటే మార్గమంటూ ఏమీలేదు. మండూకంలాగానో (కప్ప), మర్కటం (కోతి)లాగానో దూకివెళ్ళవలసిందే.

అందుచేతనే మన పూర్వీకులు గురువు తప్పక అవసరం అని నొక్కి చెప్పారు. గురువు శబ్దానికి అర్థం 'అజ్ఞానాన్ని తొలగించేవాడు' అని.

ఎప్పుడైనా మనిషి ముందుకు దూకాడు అంటే అర్థం వాడు మూర్ఖుడైనా అయ్యుండాలి లేదా ఒక వ్యక్తిని నమ్మి పూర్తిగా వారిని శరణువేడి వారి ఆజ్ఞానుసారం దూకి ఉండాలి.

చాలామంది యోగసాధకులుఅటు మూర్ఖులు కాక, ఇటు గురువుపట్ల సంపూర్ణ విశ్వాసం లేక ఆజ్ఞాచక్రం దగ్గరే ఆగిపోతుంటారు. ఆజ్ఞాచక్రం దగ్గర ఆగిపోయినవారికి శాంతి ఒక్కటే అందుకోవలసినదిగా అనిపిస్తుంది.

కానీ ఎవరైతే గురువునునమ్మి ముందుకు వెళ్తారో వారికి శాంతి లేదా ప్రశాంతత అనేది తొలి మెట్టు. అక్కడనుండే వారు తమపరమలక్ష్యాన్ని అందుకోవటానికి ముందుకు ప్రయాణం సాగిస్తారు.

పాలపర్తి శ్రీకాంత్



సీరియల్

జై భారత్



మన ప్రభుత్వం, అధికారులు ఆ ముష్కరులను పట్టుకోవాలని ఎంతో ప్రయత్నిస్తున్నాయి. కాని ఏం లాభం లేకుండా పోతుంది.

మన అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆ ఉగ్రవాదులు చేతికి చిక్కినట్టుచిక్కి తప్పించుకుని పోతున్నారు. ఇంకా రక్తపాతం సృష్టిస్తున్నారు.

ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మనదేశం ఒక మరుభూమిగా మారిపోతుంది.

అలా జరగటానికి ఎంతమాత్రం వీలులేదు. ఆరు నూరైన ఈ దేశాన్ని, ఈ దేశ ప్రజలను కాపాడుకోవలసిన బాధ్యత ఈ దేశ పౌరుడిగా ప్రతి ఒక్కరిమీద ఉంది. అందుకే నేను ఒకటి నిర్ణయించుకున్నాను.

ఈ దేశంలో ఉన్న కరడుగట్టిన నేరస్థులను, ఉగ్రవాదులను కూకటివేళ్ళతో పెకిలించివేస్తాను. ఒక్కొక్కరిని వేటాడి వెంటాడి చంపుతాను. నా కొడుకుకోసం నేను సంపాదించిన ఈ డబ్బు, ఆస్తి ఆ ముష్కరుల పని పట్టటానికి ఉపయోగిస్తాను''

"ఈ క్షణంనుంచి వాళ్ళమీద యుద్ధం ప్రకటిస్తున్నాను. ఇంతకాలం నా కొడుకుకోసం వాడి భవిష్యత్తుకోసం డబ్బు సంపాదించాను. ఇప్పుడు ఈ రాక్షసులను చంపటానికి సంపాదిస్తాను. ఈ పని నా ఒక్కడి వల్ల సాధ్యంకాదు. దానికి నీ సహకారం కావాలి. ప్లాన్ నాది యాక్షన్ నీది.

నీకు ఎప్పటిలాగే నెలకు జీతం ఇస్తాను. దాంతో పాటు నువ్వు పూర్తిచేసిన ప్రతి అసైన్‌మెంట్‌కు ఐదులక్షలు ఇస్తాను. నువ్వు సరేనంటే వెంటనే మన పని మొదలుపెడదాం. నీకు రెండునిమిషాలు గడువు ఇస్తున్నాను. ఈలోగా నీ నిర్ణయం చెప్పు'' అని పూర్తిచేశాడు పండరీనాథ్.

అంతా విన్న ప్రద్యుమన్ నిర్ఘాంతపోయాడు. పిచ్చివాడిలా పండరీనాథ్‌వైపు చూశాడు. మనుషులను చంపటం ప్రద్యుమన్‌కు కొత్త కాదు.

ఒక కమెండోగా అతను ఎన్నోసార్లు శత్రువులను జాలి దయ లేకుండా చంపాడు.కాని ఇప్పుడు పండరీనాథ్ చంపమంటున్నది తన దేశ ప్రజలను సివిలియన్స్‌ను. అందుకే ఎటూ నిర్ణయించుకోలేకపోయాడు. ఒక క్షణంపాటు అయోమయంలో పడ్డాడు. తప్పు ఒప్పులను బేరీజు వేసుకున్నాడు.

అయితే బాగా ఆలోచించినతరువాత తను చేస్తు

చిత్ర వెంకటేష్



న్నది తప్పుకాదని తోచింది. పండరీనాథ్ చంపమంటున్నది గొప్పవాళ్ళను కాదు. మంచివాళ్ళను కాదు. అమాయకులను కాదు. దేశంలో అల్లకల్లోలం చేస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్న ఉగ్రవాదులను, బడా నేరస్థులను చంపమంటున్నాడు.

ఇందులో ప్రద్యుమన్‌కు ఎలాంటి తప్పు కనిపించలేదు. ఒక రకంగా దీన్ని ప్రక్షాళన అనవచ్చు. పొలాలకు చీడపడితే మందులుకొట్టి వాటిని ఎలా నిర్మూలిస్తామో ఇదికూడా అంతే. ఈ ఆలోచన రాగానే ప్రద్యుమన్ సరే అన్నాడు.

ఇద్దరి మధ్య అగ్రిమెంట్ కుదిరిపోయింది. ఆ తరువాత ప్రద్యుమన్ రంగంలోకి దిగాడు. పండరీనాథ్ చెప్పినవాళ్ళను ఒక్కొక్కరిని చంపుతూవచ్చాడు. ఇటీవలే యాదవ్‌తో పదిమంది పూర్తయ్యారు. ఇంకా ఎంతమందిని చంపేవాడో తెలియదు కాని అనుకోకుండా సిన్హా సీన్‌లోకి వచ్చాడు. ప్రద్యుమన్ చేస్తున్న యాగానికి తాత్కాలికంగా తెరపడింది.

చైనాలోని బీజింగ్... బీజింగ్ సిటీలో ఒక పాష్ ఏరియాలో ఉన్న అపార్ట్‌మెంట్‌లో అప్పుడే గడియారం గణగణమంటూ చప్పుడు చేసింది.

విశాలమైన డబుల్‌కాట్‌మీద పడుకున్న ఒక యువకుడు బద్ధకంగా కళ్ళుతెరిచి మెల్లగా పక్కకు తిరిగి చూశాడు. అతనిపక్కనే ఒక అందమైన అమ్మాయి పడుకుని వుంది. ఆమెను చూసి మెల్లగా నవ్వుకుని గడియారంమీద చేత్తో ఒక దెబ్బవేశాడు. కాళ్ళమీద ఉన్న దుప్పటిని పక్కకులాగి మంచం మీద నుంచి దిగాడు. బాత్రూమ్‌లోకి వెళ్ళి రిఫ్రెష్ అయ్యాడు.

టవల్‌తో మొహం తుడుచుకుంటూ కిచెన్‌లోకి వెళ్ళాడు. గ్యాస్ స్టవ్‌మీద కాఫీ మేకర్ పెట్టి సిగరెట్ వెలిగించాడు.

సిగరెట్ తాగుతూనే కాఫీ తయారుచేసి రెండు కప్పులలో పోసి మంచందగ్గరికి వచ్చాడు.

అప్పుడే ఆ అమ్మాయి కూడా లేచి మంచంమీద కూర్చుంది. అతనివైపు చూసి చిన్నగా నవ్వింది. ఆమె పేరు సుజి. నిజానికి ఆమె చైనీస్ యువతి అయినా చూడటానికి అలా కనిపించదు.

సన్నగా, పొడుగ్గా, నాజూకుగా ఉంటుంది. ఆమె తల్లి ఇంగ్లీష్ వనిత. తండ్రి పక్కా చైనాదేశస్థుడు. ఆమెకు పూర్తిగా తల్లి పోలికలు వచ్చాయి. అందుకే ఆమెనుచూస్తే ఎవరూ చైనా అమ్మాయి అనుకోరు.

ఆ యువకుడి పేరు గౌతమ్. ఇండియన్ రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ డిపార్ట్‌మెంట్‌లో ఏజంట్. ఇటీవలే

జరిగిన కథ 3

చైనాలో ఇంగ్లీషు చెప్పే ట్యూటర్‌గా సెలక్ట్ అవుతాడు ప్రద్యుమన్. ఎవరూలేని ప్రద్యుమన్‌కి తల్లి, చెల్లిగా నటించేందుకు, ఓ ఇద్దరు ఆడవాళ్ళని, ఓ ఇంటిని ఏర్పాటు చేస్తాడు సిన్హా.

ప్రద్యుమన్ బీజింగ్ వెళ్ళే విమానం ఎక్కుతాడు పండరినాథ్‌తో తనకుఎలా పరిచయంకలిగిందీఆలోచనలో పడతాడు. పండరినాథ్ బిజినెస్ మాగ్నెట్. అతని కొడుకు ప్రయాణం చేస్తున్న విమానం ఉగ్రవాదుల బాంబ్ బ్లాస్టింగ్‌లో పేలిపోతుంది.

వందలమంది ప్రయాణీకులు చనిపోతారు. ఉగ్రవాదుల్ని ఏరిపారేయాలని పండరినాథ్ నిర్ణయించుకున్న సమయంలో సెక్యూరిటీ ఆఫీసర్‌గా ప్రద్యుమన్ ఆయనవద్ద చేరతాడు.

ఓ రోజు ప్రద్యుమన్‌ని తన ఛాంబర్‌లోకి పిలుస్తాడు పండరినాథ్. ఆ తర్వాత జరిగేది చదవండి.

LINGERIES Courtesy : ARORNA

ప్రపోజ్ చెయ్యరు

తాను ఓవర్‌నైట్ స్టార్ అంటే రకుల్‌ప్రీత్ సింగ్ అస్సలు ఒప్పుకోదు.

"హీరోయిన్ కావాలనుకున్నాను. 'ది బెస్ట్' అని పించుకోవాలనుకున్నాను. కష్టపడితే తప్ప ఇవన్నీ సాధ్యపడవని విశ్వసించాను. ఆదిలో ఛాన్సులు మిస్సయ్యాను కదా అని నిరుత్సాహపడలేదు.

నాలో కాస్తంత టామ్‌బాయ్ లక్షణాలుంటాయేమో, నాకెవరూ అంత త్వరగా ప్రపోజ్ చెయ్యరు. నా సహనటులంతా నా ఫ్రెండ్స్ అయిపోతుంటారు" అని అవీ ఇవీ అన్నట్లు చెప్పుకొచ్చింది.



డిపార్ట్‌మెంట్‌లో చేరి చైనాలో పోస్ట్ అయ్యాడు. ఇది అతని మొదటి అసైన్‌మెంట్.

చైనా మిలిట్రీ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఏం జరుగుతుందో తెలుసుకుని ఇండియన్ ఎంబసీకి రిపోర్ట్ చెయ్యటం అతని డ్యూటీ.

తనకు ఏజంట్‌గా ఉద్యోగం వచ్చినందుకు ముందు చాలా సంతోషపడ్డాడు గౌతమ్. అడ్వంచర్స్ చెయ్యటం అంటే అతనికి చాలా ఇష్టం. అందుకే ఇంకేం ఆలోచించకుండా ఈ ఉద్యోగంలో చేరిపోయాడు. చేరినతరువాత కాని ఈ ఉద్యోగంలో ఎంత రిస్క్ ఉందో అతనికి తెలిసింది.

ప్రతి క్షణం చాలా అప్రమత్తంగా ఉండాలి. అధికారులకు అనుమానం రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ప్రతి అడుగు తూచితూచి వెయ్యాలి. ఏమాత్రం పొరపాటు జరిగినా ఇంతే సంగతులు.

అధికారులు వెంటనే అతన్ని అరెస్ట్ చేసి జైలులో పెడతారు. తమ దేశ రహస్యాలు తెలుసుకోవటానికి వచ్చిన ఏజంట్ అని కేసుపెట్టి ఇంటరాగేట్ చేస్తారు. ఆ ఇంటరాగేషన్ ఎలా ఉంటుందో గౌతమ్ ప్రత్యక్షంగా చూడకపోయినా తెలుసు.

చైనాలో ఉద్యోగంలో చేరినవెంటనే తన పని మొదలుపెట్టాడు గౌతమ్. చైనీస్ అధికారులకు అతని మీద అనుమానం కలగకుండా ఉండటానికి భారత ప్రభుత్వం ఒక చక్కని ఎత్తువేసింది.

ఒక పెద్ద చైనా కంపెనీలో అతనికి ఉద్యోగంవచ్చేలా చేసింది. అతనిది నైట్‌షిఫ్ట్. పగలంతా ఖాళీ. అందుకే తన అఫీషియల్‌పని పగటివేళకు మార్చుకున్నాడు.

ప్రతిరోజూ మిలిట్రీ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు వెళ్ళి అక్కడ ఏం జరుగుతుందో గమనించేవాడు. గత ఎనిమిది నెలలుగా ఆ డిపార్ట్‌మెంట్‌లో చాలా హడావిడిజరుగుతోంది. దానికి కారణం ఏమిటో అతనికి తెలియలేదు. తెలుసుకోవటానికి చాలాప్రయత్నాలు చేశాడుకాని వీలుకాలేదు.

ఆ డిపార్ట్‌మెంట్‌లో ఇంకో ముఖ్యమైన విషయం కూడా గౌతమ్ గమనించాడు. ఆ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న అధికారులు రాత్రీ పగలు అని తేడా లేకుండా పని చేస్తున్నారు. విశ్రాంతి లేకుండా నిర్విరామంగా కష్టపడుతున్నారు.

వాళ్ళు ఏదో ముఖ్యమైన ప్రాజెక్ట్‌ను చేపట్టారని దాన్ని యుద్ధప్రాతిపదికమీద పూర్తిచెయ్యాలని ప్రయత్నిస్తున్నారని చూచాయిగా గౌతమ్‌కు తెలిసింది. ఆ ప్రాజెక్ట్ ఏమిటో, దేనికి సంబంధించిందో తెల్సుకోవాలనిపించింది గౌతమ్‌కు.

కాని అది అంత తేలిక కాదని అతనికి తెలుసు. ఎలా తెలుసుకోవాలో అని ఆలోచనలో పడినప్పుడు అనుకోకుండా సుకా గురించి అతనికి తెలిసివచ్చింది. సుకా ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో చిన్న ఉద్యోగి. వయస్సు యాభై సంవత్సరాలు ఉంటాయి.

లావుగా,పొట్టిగా అమాయకంగాఉంటాడు.అతన్ని ట్రాప్‌చేస్తే డిపార్ట్‌మెంట్ రహస్యాలు తెల్సుకోవచ్చని గౌతమ్ భావించాడు. అనుకున్నట్టుగానే సుకా వీక్‌పాయింట్ పట్టుకున్నాడు.

తను చెప్పినట్టు చేస్తే అతనికి కావల్సినంత డబ్బు ఇస్తానని ఆశపెట్టాడు. అప్పుడు ఆ సమయంలో సుకా చాలా సమస్యలలో ఉన్నాడు. అందుకే గౌతమ్ ప్రపోజల్‌కు వెంటనే ఒప్పుకున్నాడు. డబ్బు చేతికి అందగానే సుకా ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లోఏంజరుగుతుందోచూచాయిగాచెప్పాడు.

"మా డిపార్ట్‌మెంట్‌ఫిఫ్త్ జనరేషన్ యుద్ధవిమానం తయారుచేస్తుంది. ఇంకా పూర్తికాలేదు. త్వరలోనే పూర్తి అవుతుంది" అని చావుకబురు చల్లగాచెప్పాడు. ఆ మాటలు వినగానే గౌతమ్ మైండ్ ఒక్కసారిగా బ్లాంక్ అయిపోయింది. ఫిఫ్త్ జనరేషన్ విమానం గురించి అతనికి పెద్దగా తెలియదు.

ఒక విషయంమాత్రం ఖచ్చితంగా తెలుసు. ఆ విమానం చాలా శక్తివంతమైనది. దాని ధాటికి ఏ విమానం అడ్డుకోలేదు, తట్టుకోలేదు.

ప్రస్తుత కాలంలో ఎవరు ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానం ముందుగా తయారుచేస్తారో వాళ్ళకు ప్రపంచం దాసోహం అంటుంది. ఏ దేశం ఆ దేశంతో యుద్ధం చెయ్యటానికి సాహసించదు.

ఈ బాంబులాంటి వార్తను గౌతమ్ వెంటనే తన బాస్‌కు చెప్పాడు. ఆయన ఈ విషయాన్ని మిలిట్రీ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ సిన్హాకు చెప్పాడు. తరువాత సిన్హా ఈ విషయం ప్రధానికి చెప్పటం ఆయన ఆ విమానం గురించి పూర్తి వివరాలు తెలుసుకోమని చెప్పటం చకచక జరిగిపోయాయి.

అది గతం. ప్రస్తుతానికి వస్తే గౌతమ్ ఇచ్చిన కాఫీ కప్పును చిరునవ్వుతో అందుకుంది సుజి. "ఈ రోజు నీ ప్రోగ్రాం ఏమిటి? కాఫీ సిప్‌చేస్తూ అడిగాడు గౌతమ్.


"**ఈ** రోజు శనివారం, రేపు ఆదివారం. నాకు రెండురోజులు ఆఫీసు సెలవు. ఎక్కడి కైనావెళ్ళి ఎంజాయ్‌చేస్తే చాలా బాగుంటుంది. ఈ మోనోటనస్ జీవితం నుంచి కొంచెం రిలీఫ్ దొరుకుతుంది" అంది సుజి.

"నాకు ఈ దేశం, ఊరు కొత్త. ఇక్కడ ఎలాంటి అందమైన ప్రదేశాలు ఉన్నాయో నాకు అంతగా తెలియదు. నువ్వే ఏదైనా మంచిస్థలం ఉంటేచెప్పు. అక్కడికివెళ్ళి హాయిగా గడిపి వద్దాం" అన్నాడు గౌతమ్.

"సిటీకిదూరంగా పాతిక కిలోమీటర్లదూరంలో 'లవర్స్ ప్యారడైజ్' అనే స్పాట్ ఉంది. అక్కడ చాలామంది ధనవంతులు, డబ్బున్నవాళ్ళు గెస్ట్ హౌస్‌లు కట్టుకున్నారు. తమకు తీరిక ఉన్నప్పుడు అక్కడికి వెళ్ళి ఎంజాయ్ చేస్తుంటారు. ఆ గెస్ట్‌హౌస్‌లో అన్నిసౌకర్యాలుఉన్నాయి. నువ్వు సరేనంటే అక్కడికి వెళదాం" అంది సుజి.

"ఇక ఆలస్యం ఎందుకు, అక్కడికే వెళదాం" అన్నాడు గౌతమ్ సంతోషంగా.

ఆ తరువాత తతంగం చాలా వేగంగా జరిగిపోయింది. సుజి ఫోన్‌చేసి ఒక కాటేజీ బుక్ చేసింది. సరిగ్గా పదిగంటలకు ఇద్దరూ కారులో బయలుదేరారు. ఆ రోజు అన్ని ఆఫీసులకు సెలవు. అందుకే రోడ్డుమీద పెద్దగా ట్రాఫిక్



ఎంపిక చేసిన వర్గాలను సంతృప్తిపరిచే రాజకీయాలపై బి.జె.పికి నమ్మకం లేదు. -విజయ్ రూపాని, సి.ఎమ్. గుజరాత్

లేదు.షాపులు, మాల్స్‌కూడా మూసేశారు. గంటన్నరతరువాత ఇద్దరూ లవర్స్‌పార్క్ చేరుకున్నారు. కారు ఒక కాటేజీముందు ఆగింది. కారు చప్పుడువిని ఆ కాటేజి కేర్‌టేకర్ కంగారుగా బయటకు పరిగెత్తుకుంటూ వచ్చాడు.

అతను టిపికల్ చైనీస్‌యువకుడు. ఇంగ్లీష్ రాదు అతనికి. అందుకే సుజి అతనితో చైనీస్ భాషలో మాట్లాడింది. అతను నవ్వి ఇద్దరి సామానులు తీసుకుని లోపలికి నడిచాడు. సామానులు లోపలపెట్టిన తరువాతకారుని షెడ్డులోపెట్టివచ్చాడు.

ఈలోగా సుజి, గౌతమ్ కాటేజీఅంతా చూసి వచ్చారు. ఇద్దరికీ కాటేజీ బాగా నచ్చింది. ఎయిర్ కండిషన్ ఫెసిలిటీ కూడా ఉంది.

ఆ యువకుడు డబ్బు తీసుకుని వెళ్ళిపోయిన తరువాత గౌతమ్ తలుపులు మూసి బెడ్ రూమ్‌లోకి అడుగుపెట్టాడు. అప్పుడే సుజి బట్టలు మార్చుకుంటుంది. గౌతమ్ లోపలికి రావటం ఆమె గమనించలేదు. గౌతమ్ పిల్లిలా అడుగులు వేసుకుంటూ ఆమె వెనుక చేరాడు. రెండు చేతులు ఆమె నడుం చుట్టూ వేసి దగ్గరకు లాక్కున్నాడు.


ఎప్పుడు ఇదే ధ్యాస. నాకు ఒళ్ళంతా చిరాకుగా



DISHA PATANI Photography : NICK SAGLIMBENI Courtesy : MAXIM

అదే నా లక్ష్యం

మంచి నటి అనిపించుకోవాలన్నదే తమన్నా తపన. అనుక్షణం ఇందుకోసం ప్రయత్నాలు సాగిస్తూనే ఉంటానంటుంది. "తమన్నా మంచినటి అనిపించుకోవాలన్నదే నా లక్ష్యం. ఈ మాటను నా మనస్సులో ఎప్పుడో ముద్రించేసుకున్నాను. సినిమాల్లోకి అడుగుపెట్టాక తమన్నా అనే ఓ హీరోయిన్ ఉందని గుర్తింపు పొందాలి కదా. అదే చేశాను.నాపరిధిలో గ్లామర్‌పాత్రలుచేశాను.ఇప్పుడు నా లక్ష్యం దిశగా మరింత బలంగా అడుగులు వేస్తున్నాను. మంచి పాత్రలు వస్తున్నాయి. మనస్సు ప్రశాంతంగా ఉంది" అంటూ చెప్పుకొచ్చింది.



ఉంది. స్నానంచేస్తే కాని నాకు మూడ్ రాదు. నువ్వు కూడా తయారయితే ఏదైనా మంచి హోటల్‌కు వెళ్ళి భోజనం చేద్దాం" అంది సుజి. తన నడుం చుట్టూ పెనవేసుకున్న అతని చేతులను బలవంతంగా విడదీసి బాత్రూమ్‌లోకి వెళ్ళబోయింది.

"అయినా నాకు తెలియక అడుగుతాను. ఇక్కడ మనం ఎందుకువచ్చాం" సుజీని చూస్తూ సీరియస్‌గా అడిగాడు గౌతమ్.

"ఎంజాయ్ చెయ్యటానికి" అంది సుజి.

"ఎంజాయ్ అంటే ఊరికే కబుర్లు చెప్పుకోవటమా. ఆ పని మన అపార్ట్‌మెంట్‌లో కూడా చెయ్యవచ్చు. ఇంతదూరం రావలసిన అవసరం లేదు"

"నీ ఉద్దేశం నాకు అర్థమైంది. ఇప్పుడు వద్దని చెప్పాను కాని అసలు వద్దని అనలేదు.భోజనం చేసిన తరువాత ఎంజాయ్ చేద్దామని అన్నాను. నువ్వు సరిగ్గా అర్థంచేసుకోలేదు" అంది సుజి.

"ఊరికే తమాషాకు అన్నాను. నువ్వువెళ్ళి స్నానం చేసిరా ఈలోగా నేను రెండు కాల్స్ చేసి వస్తాను" అంటూ బెడ్‌రూమ్‌లోంచి బయటకు వచ్చాడు.

ఎందుకైనా మంచిదని అటూఇటూ చూశాడు. ఎవరూ లేరని నిర్ధారణ చేసుకున్న తరువాత తన సెల్ తీసి తన బాస్‌కు కాల్ చేశాడు.

"స్పాట్ అంతా మామూలుగా ఉంది. నేను సుజి లవర్స్ పార్క్‌కు వచ్చాం. రెండు రోజులు ఇక్కడే గడుపుతాం. అవకాశం వస్తే బ్లాక్ కోబ్రా గురించి తెలుసుకోవటానికి ప్రయత్నిస్తాను" అన్నాడు గౌతమ్.

"నువ్వు ఏజెంటువని ఆమెకుతెలియదు కదూ"

"ఇంతవరకు తెలియదు. అయినా నేను ఒక ఏజెంటులా కాకుండా ఒక మామూలు మనిషిలా క్యాజువల్‌గా అడుగుతాను. దానికి ఆమె కూడా క్యాజువల్‌గా జవాబు ఇస్తుంది. ఆమె పరిచయంఅయినప్పటినుంచి మా మధ్య ఇలాగే జరుగుతుంది. నామీద ఆమెకు కొంచెం కూడా అనుమానంగా లేదు. ఈ విషయం గ్యారెంటీగా చెప్పగలను"

"గుడ్ అలాగే మెయిన్‌టెయిన్ చెయ్యి"

"ఇంతకుముందు నేను సంపాదించిన సమాచారం మీకు ఉపయోగపడిందా"

"ఎంతో ఉపయోగపడింది. చైనీస్ డిఫెన్స్ రహస్యాలు ఎంత తెలుసుకుంటే అంత మంచిది. మన డిఫెన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఎంతో పనికివస్తుంది. మనం పాకిస్తాన్ గురించి భయపడవలసిన పనిలేదు. కాని చైనా విషయంలో మాత్రం చాలా జాగ్రత్తగా ఉండాలి. వాళ్ళ రక్షణశాఖ బలం ఎంతో మనకు చూచాయిగా కూడా తెలియదు.

వాళ్ళ పేపర్‌లోకాని టీవీలో కాని ఇలాంటి విషయాలు ప్రసారం చెయ్యరు. పైగా వాళ్ళ అధికారులందరు గొప్ప దేశభక్తులు. దేశాన్ని విపరీతంగా ప్రేమించే వాళ్ళు. దేశం కోసం ప్రాణాలు అయినా ఇస్తారుకాని చిన్న రహస్యం చెప్పటానికి ఇష్టపడరు.

అందుకే నువ్వు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇన్ని రోజులు నీ గురించి తెలుసుకోలేకపోయారని గర్వపడకు. ఆత్మవిశ్వాసం ఉండటం మంచిదే. కాని ఓవర్



రాజకీయాలలోకి ప్రవేశించాల్సిన ఆవశ్యకత ప్రస్తుతానికి నాకు లేదు.
-రజనీకాంత్, నటుడు

సీరియల్

9 కథలకి 9 బహుమతులు



ఆ గ్రహానుగ్రహ లక్షణం కలిగినవే నవగ్రహాలు. ఇవి జాతకరీత్యా అనుకూలత కలిగినప్పుడు ఉచ్ఛస్థితిలోకి తీసుకువెళ్ళగలవు. గ్రహస్థితి సరిగా లేకుంటే అధఃపాతాళానికి నెట్టివేయగలవు. అందుకే నవగ్రహాల అనుగ్రహానికి ప్రతిఒక్కరూ పాత్రులయ్యేందుకు వాటిని ఆరాధిస్తారు. నవగ్రహాల ముఖ్యలక్షణాలలో కొన్ని ఇవి: వాటిని దృష్టిలో వుంచుకుని కథల పోటీని ప్రకటిస్తున్నాం.

1. **రవి...** ఆరోగ్యాన్ని ప్రసాదించేవాడు
2. **చంద్రుడు...** మానసిక బాధలను తొలగించేవాడు
3. **కుజుడు...** అప్పులు తొలగించేవాడు
4. **బుధుడు...** వ్యాపారాభివృద్ధికి
5. **గురువు...** శుభాలనిచ్చేవాడు
6. **శుక్రుడు...** వివాహాలకు, దంపతుల అనుబంధాలకు
7. **శని...** అహంకారాన్ని తొలగించేవాడు
8. **రాహువు...** చంచల స్వభావాన్నిచ్చేవాడు
9. **కేతువు...** భక్తికి, ముక్తికి

పైన చెప్పిన నవగ్రహాల లక్షణాలను సబ్జెక్టులుగా చేసుకుని రచయిత(త్రు)లను కథలు రాయవలసిందిగా కోరుతున్నాం. రాయగలిగితే అన్ని సబ్జెక్టులపైనా రాయొచ్చు. పాఠకదేవుళ్ళకు అక్షర నైవేద్యంగా మీ కథలను అందించండి.

ప్రతి కథకి ₹10,000 బహుమతిగా అందజేస్తాం

కథలను పంపవలసిన చిరునామా : ఎడిటర్, స్వాతి సపరివార పత్రిక, అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట, పోస్ట్ బాక్స్ 339, విజయవాడ 520 002

రచనలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ : 9.12.2017

కాన్ఫిడెన్స్ మంచిది కాదు. ఆ లక్షణం ఉంటే మాత్రం తప్పకుండా ఆ మనిషి తప్పటడుగు వేస్తాడు.

అనుమానం అంటూ చైనీస్ అధికారులకు రాకూడదు. వచ్చిందంటే మాత్రం నిన్ను నీవు ఎంత కష్టపడినా రక్షించుకోలేవు. పాతాళంలో దాక్కున్నా అరెస్ట్ చేసి జైలులో పెడతారు. రహస్యాలు చెప్పమని చిత్రవధ చేస్తారు. చైనీస్ టార్చరింగ్ పద్ధతులు చాలా భయంకరంగా, ఆటవికంగా ఉంటాయి.

మనిషి అన్నవాడు ఆ బాధలు భరించలేడు. అంతకంటే ఆత్మహత్య చేసుకోవటం నయం అనుకుంటాడు. ఆ పరిస్థితి నీకు రాకూడదని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. సుజిని కూడా పూర్తిగా నమ్మకు. నమ్మినట్టు ప్రవర్తించు. ఆమె కూడా నీలాగే వాళ్ళ దేశం కోసం పనిచేస్తుండవచ్చు.

అందుకే ప్రతి అడుగు ఆచితూచి వెయ్యమని హెచ్చరిస్తున్నాను. ప్రస్తుతానికి ఇంతే ఉంటాను బై" అంటూ లైన్ కట్‌చేశాడు గౌతమ్ బాస్.

గౌతమ్ కూడా సెల్ ఆఫ్ చేసి లోపలికి వెళ్ళబోయాడు. అప్పుడు బయట పెద్దగా సైరన్ మోగిన చప్పుడు వినిపించింది. గౌతమ్ చప్పున కిటికీ దగ్గరికి వెళ్ళి మెల్లగా తెరిచిచూశాడు.

ఒక మిలిట్రీ కారు వేగంగా అతను ఉన్న కాటేజి ముందు నుంచి దూసుకుపోయింది. వెంటనే ఇంకో జీపు ఆ కారును అనుసరిస్తూ వెళ్ళింది. మొదటి కారు వెళ్ళి గౌతమ్ కాటేజీకి నాలుగు కాటేజీల తరువాత ఒక కాటేజి ముందు ఆగింది. రెండో వాహనం వెళ్ళి దాని వెనుక ఆగింది.

గౌతమ్ లోపలికి వెళ్ళి బైనాక్యులర్స్ తెచ్చుకుని కళ్ళముందు పెట్టుకుని చూశాడు. కారుమీదగుర్తులను బట్టి ఆ కారులో వచ్చిన మనిషి పెద్ద మిలిట్రీ అధికారని తెలుస్తోంది. జీపులో వచ్చినవాళ్ళు అతని సెక్యూరిటీ పర్సనల్. కారులోంచి ఒక అధికారి దిగి కాటేజీ లోపలికి వెళ్ళాడు. జీపులోంచి దిగిన మిలిట్రీ జవాన్లు కాటేజీ బయట ఉండిపోయారు.

కొన్ని క్షణాలపాటు వాళ్ళను చాటుగా గమనిస్తూ ఉండిపోయాడు గౌతమ్. అతనికి ఎందుకో కొంచెం భయం వేసింది. తరువాత నింపాదిగా లోపలికి వెళ్ళాడు. అప్పుడే సుజి బాత్రూమ్‌లోంచి బయటకు వచ్చింది. ఆమె శరీరంమీద టర్కీటవల్ తప్ప ఇంకో గుడ్డముక్కలేదు. ఆ చిన్నటవల్ ఆమె ఎద అందాలను పూర్తిగా కప్పలేకపోతుంది.

మామూలు పరిస్థితిలో అయితే ఆ అందాలను చూస్తూ మైమరచిపోయేవాడు.కాని ఇప్పుడు అతనికి ఆ మూడ్ లేదు. "ఏమిటి అలా ఉన్నావు" ముభావంగా ఉన్న గౌతమ్‌ను అడిగింది సుజి.

"ఏం లేదు" అన్నాడు గౌతమ్.

"అబద్ధం ఏదో ఉంది.కాని నాదగ్గర దాస్తున్నావు"

"ఇప్పుడే మిలట్రీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన పెద్ద అధికారి ఇక్కడికి వచ్చాడు. మన కాటేజీకి కొంత దూరంలో ఇంకో కాటేజీలో దిగారు. అతని వెంట నలుగురు జవాన్లు కూడా వచ్చారు. అంత పెద్ద అధికారి ఈ సివిలియన్ ఏరియాకు ఎందుకు వచ్చాడా అని ఆలోచిస్తున్నాను" అన్నాడు గౌతమ్.

"ఇక్కడ ఇది మామూలే. ఏదైనా రహస్యంగా మాట్లాడుకోవటానికి ఆఫీసులో అవకాశం లేనప్పుడు చాలామంది అధికారులు ఇక్కడికివస్తుంటారు. అటు అఫీషియల్ విషయాలుచూసుకుంటూ ఇటు ఎంజాయ్ కూడా చేస్తారు. ఉండండి నేను వెళ్ళి విషయం ఏమిటో కనుక్కుంటాను. ఈలోగా నువ్వు స్నానంచేసి తయారుగాఉండు. భోజనానికి వెళదాం" అంది.

గౌతమ్ టవల్ తీసుకుని స్నానానికి వెళ్ళిపోయాడు. సుజి, గౌతమ్ వదిలిపెట్టిన బైనాక్యులర్స్ కళ్ళముందు పెట్టుకుని చూసింది. ముందుకారు మీద డిపార్ట్‌మెంట్ గుర్తును చూసింది. అంతే ఆమె గుండె జారిపోయింది. శరీరం సన్నగా వణికింది.

ఆ కారు ఆమె పనిచేస్తున్న డిపార్ట్‌మెంట్‌కు చెందింది. కారుమీద గుర్తులను బట్టి అది తన బాస్ మావో కారని వెంటనే గుర్తుపట్టింది సుజి. ఆమె గుండెలు రాకెట్ వేగంతో కొట్టుకోసాగాయి.

మావో లాంటి మనిషికి ఈ లవర్స్ ప్యారడైజ్‌లో ఏం పని అని ఆశ్చర్యపోయింది. తన సిబ్బందితో ఇక్కడికి ఎందుకు వచ్చాడో ఆమెకు అర్థంకాలేదు. ఇంతలో ఆమె ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ గౌతమ్ రిఫ్రెష్ అయి ఆమె దగ్గరికి వచ్చాడు.

ఇద్దరూ కాటేజీ నుంచి బయటకు వచ్చారు. గౌతమ్ కాటేజీకి తాళం వేస్తూ ఓరగా పక్కకు తిరిగి చూశాడు. ఇద్దరు మిలిట్రీ జవాన్లు గేటు దగ్గర నిలబడి పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు. వాళ్ళు గౌతమ్‌ను కాని, సుజిని కాని చూడలేదు.

ఇంకా ఉంది

కృతీకర్బంద



'రాజ్‌రీబూట్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది కృతీ కర్బంద. ఇంకా తనను తాను తెలుసుకునే ప్రయత్నాల్లోనే ఉన్నానంటున్నది. నటన తన తొలి ప్రాధాన్యం అని, భాష రెండోది అని చెప్తున్నది. ఆమె వ్యక్తిగత విశేషాలు, అభిప్రాయాలు.

▶ **హారర్‌నుంచి దేనికైనా మారడం:** చాలా కష్టం. అయితే చాలా సరదాగా కూడా వుంటుంది. ఓ తరగతినుంచి మరో తరగతికి వెళ్ళినట్లు అన్నమాట. అయితే, నా చుట్టూ వున్న వ్యక్తులవల్ల సౌకర్యంగా ఫీలయ్యాను

▶ **నా సహనటుడు :** కార్తీక్ అర్యన్ చాలా ఫన్నీగా ఉంటుంది. సెన్సాఫ్ హ్యూమర్ తనలో ఎక్కువ

▶ **పరేష్‌రావల్‌తో కలిసి పనిచేయడం:** అద్భుతంగా వుంది. తొలిరోజు వర్క్‌షాప్‌లో నా పక్కనే వున్నారుకాని, నేను అస్సలు నోటీస్ చెయ్యలేదు. తర్వాత చూసి సిగ్గుపడ్డాను. ఆయన ఆదరంగా రిసీవ్ చేసుకున్నారు. ఆయనో వాకింగ్, టాకింగ్, యాక్టింగ్ స్కూల్

▶ **ఖాళీ దొరికితే :** వెబ్ సిరీస్, టీ.వీ. షోలు ఎక్కువగా చూస్తుంటాను. రిలాక్సవడానికి ఇవి సహకరిస్తాయి

▶ **అతిడ్రమెటిక్‌గా ఉండేవి :** ఏవీ నేను చెయ్యను. బుర్రపైన అధిక ఒత్తిడి తేలేను. నేను చాలా సున్నితం

▶ **నాకున్న మరో ఎడిక్షన్ :** ఆన్‌లైన్ షాపింగ్. ఇదో ఒబెషన్ అవుతుందనే భయం లేకపోలేదు

▶ **ఎన్నో భాషల్లో:** పనిచేశాను. నచ్చిన భాష అంటే చెప్పలేను. నటన నాకు ముఖ్యం కాని భాష కాదు

▶ **దక్షిణాదిలో సినిమాలవల్ల :** అనేక భాషలు నేర్చుకోగలిగాను. దీనివల్ల శక్తి దక్కినట్లయింది. కొంతమేర భద్రతా భావం పెరిగింది

▶ **నాదృష్టిలో భాషఅనేది:** సెకండరి

▶ **ప్రస్తుతం నేను :** వెబ్ సిరీస్ ప్రయత్నించడంలేదు. కొద్ది నెలలపాటు పనితో బిజీ. అయితే, భవిష్యత్‌లో చేయాలన్న ఆసక్తి ఉంది. ఇది అతిపెద్ద ప్లాట్‌ఫారం అనేది నా అభిప్రాయం. పూర్తిగా ఛాలెంజింగ్‌గా, విభిన్నంగా వుంటే తప్పకుండా చేస్తాను

▶ **నటిని కాకపోయి వుంటే:** బహుశా జ్యూయలరీ డిజైనర్‌ని లేదా ఫ్యాషన్, జ్యూయలరీకి సంబంధించిన ఏదో ఒక పని చేసేదాన్ని

▶ **సినీ పరిశ్రమలోని మార్పులను:** అందరం డ్రైవ్ చేస్తున్నవాళ్ళమే. ఈ మార్పుకు పలానావాళ్ళు కారణం అని ఏదో ఒక్క పేరు చెప్పలేము. ఇది భారీ టీమ్ ప్రభావం. ఈ మార్పు వెనుక ఎన్నో కారణాలు ఉన్నాయి. అలాగే ఎందరో వ్యక్తులు ఉన్నారు

▶ **ఓ సినిమా విజయానికి:** వందలాది మంది కారణమవుతుంటారు

శ్రీమద్రామాయణకాలం

ఈ మధ్య ఢిల్లీ సైంటిఫిక్ సెంటర్ రిసెర్చ్ స్టడీస్‌వారు శ్రీమద్రామాయణ కాలాన్ని తేల్చేశామంటూ రామజననాన్ని క్రీ.పూ.5116గా చెప్తూ ఒక పత్రిక విడుదల చేశారు. పైగా రాముడు జనవరి10వ తేదీన పుట్టినట్టు కూడా చెప్పారు.

అయితే మహర్షి వాల్మీకి ప్రతి సంఘటననీ ఖగోళంలో కన్పించే గ్రహాలఉనికి ఎప్పుడేవిధంగా ఉందో దాన్ని ఆ గ్రంథంలోనే ఉటంకించాడు.

గడియారాలు లేనికాలంలో కాలాన్ని చక్కగా వాళ్ళు గణించి చెప్తే, అనేక రీతుల్లో గడియారాలొచ్చాక మనం తప్పు లెక్కల్ని వేసుకుంటున్నాం.

రాముడు జనవరిలో పుట్టాడట. జనవరి అంటే పుష్యమాసం అవుతుంది. రాముడు చైత్రమాసంలో పుట్టాడని మనం శ్రీరామనవమి పండుగని కూడా చేసుకుంటూంటే ఇలాటి పరిశోధనలు ఏమీ తెలియని భక్తులకి నిజమనే అభిప్రాయాన్ని కల్గిస్తాయి.

మనకి యుగవిభజనలో రామాయణం 7వేల ఏళ్ళ క్రితం జరిగినట్టుగా (5110+2017=7127) చెప్పబడింది. ఆ విషయాన్ని మరువకూడదు. ❒

అహంకారానికి ఫలితం

కార్తవీర్యార్జునుడు తన భార్యా, ప్రియురాండ్రతో కలిసి నర్మదానదిలో స్నానం చేస్తూంటే -

అదే సమయానికి రావణుడుకూడా నదిలో ఎగువ స్నానాన్ని ప్రారంభించి, దిగువలో ఉన్న కార్తవీర్యార్జునునికి నీరు రాకుండా తన బాహువులతో అడ్డు వేశాడు.

భార్యలముందు అవమానపడిన కార్తవీర్యార్జునుడు రావణుణ్ణి బంధించి తన కారాగారంలో పడేశాడు. రావణుడు తన తాత విశ్రవునికి ఈ సమాచారాన్ని చెప్తే ఆయన కార్తవీర్యార్జునుని వద్దకొచ్చాడు.

అంతే ఆయన తన గురువనే అభిమాన గౌరవాల కారణంగా ఆయన కోరిక మేరకి రావణుణ్ణి విడిచిపెట్టాడు. ఇంత అవమానం తనకి జరిగినా రావణునిలో మార్పు లేదు.

ఇలాటి అహంకారులకి అవమానమే ఫలితం అవుతుంది.



సత్యాన్వేషణ

శ్రీ కనకమహాలక్ష్మీదేవి స్తుతి

సరసిజనయనే! సరోజహస్తే! ధవళతమాంశుక గంధమాల్య శోభే
భగవతి హరివల్లభే! మనోజ్ఞే! త్రిభువన భూతికరి! ప్రసీదమహ్యామ్॥

కమలములవంటి కన్నులుగల, పద్మములవంటి హస్తములు గల, తెల్లని వస్త్రముచేత, గంధముచేత, పుష్పమాలికలచేత ప్రకాశించుదానవు, త్రిభువనముల వారికీ సంపదలు కలిగించుదానవు అయిన భగవతీ! ఓ విష్ణుప్రియా! లక్ష్మీదేవి! నన్ను అనుగ్రహించు తల్లీ! ❒

ఎన్ని అవమానాలు కలిగినా వాళ్ళలో మార్పుండదు - రాదు. ❒

గురుద్రోహి

గురువైన పరశురాముని వద్దకి వెళ్ళిన కర్ణుడు పరశురాముడు తనకి అస్త్రవిద్య నేర్పడేమోననే సంకోచంతో భార్గవగోత్రుణ్ణి అని పరిచయం చేసుకున్నాడు. నిజానికి ఇతని గోత్రం అది కానేకాదు. భృగువుకి పుత్రుడైన భార్గవుడు పరశురాముని వంశానికిచెందిన మూలపురుషుడు.

ఆ గోత్ర అభిమానంతో కర్ణునికి చదువు ప్రారంభమయ్యాక కర్ణునికులం గురించిన నిజం సాక్ష్యపూర్వకంగా తెలిసింది పరశురామునికి.

కాబట్టి కులం గోత్రం అనే రెంటినీ దాచి అబద్ధమాడిన కర్ణుడు గురుద్రోహి అవుతాడు. అందుకే 'కులం గోత్రం తెలియాలి' అంటారు అపరిచితుల విషయంలో. ❒

{ ఆత్మనియంత్రణయే గొప్ప స్వాధీనత. }

పెద్దలమాట

తనకి పోగాలం (పోయే కాలం - మరణం) దాపురిస్తే ఎందరు చెప్పినా వినరు ఎవరైనా. అందుకే పాతకాలంలో 'వాడికి పొయ్యేకాలం వచ్చిం'దని తిడుతూండేవారు.

ధృతరాష్ట్రుడు స్వయంగా ఆహ్వానించి అడిగాడు వ్యాసుణ్ణి - తన బలం పాండవబలం అనే రెంటిలో ఎవరు గొప్ప? ఎవరు గెలుస్తారు?- అని.

స్పష్టంగా చెప్పాడు వ్యాసుడు - 'కౌరవులు యుద్ధంలో మరణిస్తారు పాండవులవల్ల' అంటూ, పిల్లల్ని సరి చూసుకో!' అని.

రాయబారానికి వచ్చిన కృష్ణుడు చెప్పాడు 'యుద్ధం మంచిది కా'దని. అశ్వత్థామనీ, కర్ణుణ్ణీ నమ్మకోవద్దని విదురుడూ, కృష్ణుడూ కూడా చెప్పారు. ఇక భీష్మద్రోణులు చెప్పని సందర్భమే లేదు. అయినా కౌరవులంతా నశించారంటే కారణం -

వాళ్ళకి పోగాలం దాపురించింది కాబట్టే ఎవరు, ఎంత వారు, చెప్పినా వినాలని అనిపించకపోవడమే. పెద్దల మాట వినాలనేది ఇందుకే. ❒

నవగ్రహాల నడకలు

మన నడకలన్నీ గ్రహాల గమనాల మీదే ఆధారపడి ఉంటాయనేది మనకి తెలిసిన సత్యమే కదా! గ్రహాలన్నీ ఒకే చోట ఉన్నా ఏ ఒక్కరూ ఏ ఒక్కరి ముఖాన్నీ చూసుకోరు.

ఏ ఒక్కరూ ఏ మరొకరి రంగులోనూ ఉండరు. ఏ ఒక్కరూ మరొకరి కక్ష్యలో ఆ గ్రహం పరిగెత్తే వేగంలో పరిభ్రమించరు. కొందరు ప్రదక్షిణాకారంగా కొందరు అప్రదక్షిణాకారంగా తిరుగుతూ ఉంటారు.

ఇలా ఎన్నో చిత్రవిచిత్రాలు వాళ్ళలో ఉన్నాయి. వాళ్ళ నడకల ఆధారంగా నడిచే మనలో కూడా ఇన్ని వింత మనస్తత్వాలు ఎందుకు ఉండవు?

వుంటాయి మరి.

జ్ఞాపకశక్తిని పెంచే స్నేహం

ఏళ్ళు గడుస్తున్నా, వృద్ధాప్యం ఎనభైలకు చేరినా కొందరిలో అమోఘమైన జ్ఞాపకశక్తి ఉంటుంది. వీరిలో తెలివితేటలు, శక్తి సామర్థ్యాలు కూడా తగ్గవు. ఇందుకు కారణం వారి మనస్సుకు దగ్గరగా వచ్చిన మంచి స్నేహితులేననేది నిపుణుల అభిప్రాయం.

స్నేహితులతో సత్సంబంధాలు ఉండి, ఏ విషయాన్ని అయినా వారితో పంచుకునేవారిలో వయస్సు మీద పడుతున్నా, జ్ఞాపకశక్తి తగ్గుదల నామమాత్రంగా వుంటుందని అధ్యయనకారులు చెప్తున్నారు.

సామాజిక అనుబంధాలు, స్నేహితులతో బాంధవ్యాలు తక్కువగా ఉండేవారిలో మతిమరుపు స్థాయి అధికంగా వుంటుంది. అంటే గాఢమైన స్నేహం మానసిక ఆరోగ్యాన్ని ఇవ్వడం మాత్రమే కాకుండా మెదడు సామర్థ్యాన్నీ ప్రభావితం చేస్తుందన్నమాట. ◆

చలి సమస్యలకు చెక్

శీతాకాలం మొదలయిందంటే తీసుకునే ఆహారంలో తగిన జాగ్రత్తలు పాటిస్తుండాలి.దగ్గు,జలుబు, జ్వరం వంటివి ఈ సీజన్ సమస్యలు.

వంటింట్లో లభించే కొన్ని పదార్థాలతో తగిన జాగ్రత్తలు తీసుకుంటుండాలి. ఓ గ్లాసుపాలలో చిటికెడు పసుపు వేసి మరిగించి తాగుతుంటే, జలుబూ, గొంతునొప్పి తగ్గిపోతాయి.

దాల్చినచెక్క శరీరక జీవక్రియను శీఘ్రతరం చేస్తుంది. కాఫీ, గ్రీన్ టీ, టీలలో కొద్దిగా దాల్చినచెక్క పొడి వేసుకుని తాగుతుండాలి. గ్లాసు పాలలో పావు టీస్పూన్ మిరియాలపొడి వేసుకుని తాగితే గొంతులో మంట, జలుబువంటి సమస్యలు తగ్గిపోతాయి.

తేనె జలుబు,దగ్గుల్ని తగ్గించే శక్తి కలిగివుంటుంది. ఈ సీజన్‌లో తప్పనిసరిగా తీసుకోవాల్సింది అల్లం. గుడ్లలో పోషకాలు అధికంగా వుండి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ◆

భోజనం తర్వాత

మంచి ఆహారం తినడంతోపాటు తినడానికి, తిన్న తర్వాత పాటించాల్సిన సూత్రాలు కొన్ని తప్పనిసరిగా వుంటాయి. తిన్న వెంటనే అసంకల్పితంగా మనం చేసే పనులవల్ల ఒక్కోసారి అనారోగ్యాలకు దారితీసే అవకాశాలు వుంటుంటాయి.

ఆహారం తినగానే నడిస్తే మంచిదన్న అపోహ చాలామందిలో వుంటుంది. అయితే తిన్న తర్వాత అరగంటవరకు వాకింగ్ చెయ్యకూడదనేది నిపుణుల అభిప్రాయం.అలాగే తినీ తినగానే నిద్రపోకూడదు.

తినగానే పడుకోవడంవలన జఠరసాలు ప్రతికూల దిశలోకి వెళ్ళి జీర్ణప్రక్రియ దెబ్బతినే అవకాశం వుంటుంది. అలానే ఆహారం తినగానే స్నానం చెయ్యకూడదు. భోజనం చేశాక అరగంటవరకు టీ, కాఫీలు తాగకుండా ఉండటం ఎంతైనా మంచిది. ◆



Courtesy : MAJI SAHELI

కలిసి చేస్తే మేలు

దైనందిన జీవితంలో వ్యాయామాలు తప్పనిసరిగా భాగం కావాలన్న సంగతి అందరూ చెప్పేదే, అందరూ వినేదే. వ్యాయామాలను ఎవరికివారు చేస్తుంటే కొన్నాళ్ళకు బోరనిపిస్తుంది. అదే ఎక్కువమందితో కలిసి చేయడంవల్ల ఆరోగ్యానికి మరింత మేలు జరుగుతుందనేది తాజా పరిశోధనల్లో గుర్తించారు.

నలుగురితో కలిసిచేయడంవల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఒంటరిగాకంటే గ్రూపుగా పనిచేసినప్పుడు మానసికంగా, శారీరకంగా, భావోద్వేగపరంగా మెరుగైన పరిస్థితులుంటాయని నిపుణులు వివరిస్తున్నారు. ◆

రోజుకు రెండుసార్లు

నోటిలోని బ్యాక్టీరియా పలు రుగ్మతలకు కారణమవుతుంటుంది. ఈ పరిస్థితి తలెత్తకుండా రోజుకు రెండుసార్లు తప్పనిసరిగా బ్రెష్ చేసుకోవాలి.

ఉదయం, రాత్రి పడుకునేముందు బ్రెష్ చేసుకోవడం అవసరం. ఆహారం తిన్న ప్రతిసారీ కూడా నీటితో బాగా పుక్కిలిస్తుండాలి.

ఉప్పులో తేనె, పసుపు, పాలు, నిమ్మరసం కలుపుకుని పేస్ట్‌మాదిరి తయారుచేసుకుని, పళ్ళు తోమడంవలన గార, పసుపురంగు పోయి పళ్ళు తెల్లగా మెరిసిపోతుంటాయి.

వేపకొమ్మలను మృదువుగా తయారుచేసుకుని బ్రెష్‌చేసుకోవడంవల్ల నోటిలోని క్రిములు నశిస్తాయి. పళ్ళు దృఢంగా, తెల్లగా వుంటాయి. ◆

వెల్లుల్లితో బరువుకు చెక్

వెల్లుల్లిరెబ్బలు తింటుంటే క్రమంగా బరువు తగ్గుతారని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి. వేయించిన ఆరు వెల్లుల్లిరెబ్బలను ప్రతిరోజూ తింటుంటే క్రమంగా బరువు తగ్గుతారనేది తాజా అధ్యయన సారాంశం.

ఆరు వెల్లుల్లిరెబ్బలు పొట్టుతీసి ముక్కలుగా కోసి, కొద్దిగా వేయించి పేస్ట్‌చేసి, కొంచెం తేనె కలిపి ప్రతిరోజూ పరగడుపున తింటుండాలి.

వెల్లుల్లిలో ఉండే అలిసిన్ అనే పదార్థం కొవ్వును వేగంగా కరిగించడంలో ఉపకరిస్తుంది.

తేనెలోని ఆమ్లజనకాలు కూడా శరీరంలోని కొవ్వును కరిగించడంలో సహకరిస్తాయి.


Asia

Asia is the biggest continent, More than half the people in the world live here!
In Asia, you can also find
the world's longest railway,
the world's biggest country,
the country with the most people
and the world's longest wall!





అనిల్


Russia
China
North Korea
Japan
South Korea
India
Philippines
Vietnam
Combodia
Bangladesh
Thailand
Malaysia
Brunei
Sri Lanka
Singapore
Indonesia



కథల ప్రయోజనం

ఒక గ్రామంలో కృష్ణశర్మ అనే బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన వేద, శాస్త్ర, పురాణాలు సమస్తమూ చదివాడు. సాయంకాలంవేళ ఆయన ఇంటికి ఊళ్ళోవాళ్ళు అనేకమంది వచ్చేవారు. ఆయన సమయోచితంగా వాళ్ళకు రకరకాల కథలు చెప్పి, ఆనందింపచేస్తూ ఉండేవాడు.

కృష్ణశర్మకు వేదశర్మ అనే కొడుకు ఉండేవాడు. అతనుకూడా బాగా చదువుకుని, రాజుగారి వద్ద ఆస్థానపండితుడుగా పనిచేస్తున్నాడు.

"మీరు మీ విజ్ఞానాన్ని ఎందుకు వ్యర్థంచేస్తూ కథలు చెబుతారు?" అని వేదశర్మ తండ్రిని అడిగాడు.

"ఒక పిట్ట కథతో ఎన్ని పనులైనా చెయ్యవచ్చు. ఎదుటివాడిమీద దెబ్బతీయవచ్చు. గడ్డ సమస్యను తేలికగా అర్థమయ్యేటట్లు చేయవచ్చు. మెదడుకు



పదును పెట్టవచ్చు" అన్నాడు కృష్ణశర్మ.

ఈ సమాధానం వేదశర్మకు తృప్తి కలిగించలేదు. ఒకసారి వేదశర్మ రాజుగారి పనిమీద సముద్రందాటి మయూర దేశం వెళ్ళవలసి వచ్చింది. అతన్ని అంత దూర ప్రయాణంమీద ఒంటిగా పంపటం ఇష్టంలేక, వెంట కృష్ణశర్మకూడా బయలుదేరాడు.

మయూరదేశం చేరిన మర్నాడు వేదశర్మ తాను వచ్చిన పని ముగించుకున్నాడు. అతని గౌరవార్థం ఒక విందు ఏర్పాటుచేశారు. వేదశర్మా, అతని తండ్రీ శాకాహారులనీ, మద్యం ముట్టరనీ ఆ దేశపు రాజుకు తెలుసు. అందువల్ల వారికి తగినట్టుగానే విందు ఏర్పాట్లు జరిగాయి. అక్కడి ఆస్థాన విదూషకుడికి వేదశర్మను ఎగతాళి పట్టించాలనిపించింది. విందు సమయంలో అతను వినయంగా వేదశర్మను సమీపించి, ఏవేవో మద్యాల పేర్లుచెప్పి, "మీరు ఏది పుచ్చుకుంటారు?" అని అడిగాడు. వేదశర్మ తెల్లబోయి, అవేమిటో తనకు తెలియవని అన్నాడు.

చాలామంది వేదశర్మ అజ్ఞానానికి నవ్వారు. వెంటనే కృష్ణశర్మ విదూషకుడితో, "ఈ నవ్వు నాకు కొంగల నవ్వును గుర్తుచేస్తోంది" అన్నాడు. "కొంగల నవ్వా? అదేమిటి?" అని విదూషకుడు అడిగాడు.

"మరేమీలేదు. ఒకసారి మానససరోవరంలోఉండే ఒక రాజహంస దారితప్పి ఒక కొంగల గుంపు మధ్య వాలింది.కొంగలు దాన్ని ఏవోప్రశ్నలు వేశాయి. హంస వాటికి ఓపికగా సమాధానాలు చెప్పింది. 'నువ్వు ఏం తింటావు?'అని కొంగలుఅడగగా, 'లేతతామర తూండ్లుతింటాను' అని హంస జవాబు చెప్పింది.

'నత్తలూ,సీతలూ తినవా?'అనికొంగలు అడిగాయి. అవిఏమిటో తనకు తెలియదని హంస చెప్పేసరికి, కొంగలు విరగబడి నవ్వాయి" అన్నాడు కృష్ణశర్మ.

విదూషకుడి ముఖం మాడిపోయింది. విందు ముగిసినాక విదూషకుడు తండ్రి, కొడుకులిద్దరినీ తన ఇంటికి భోజనానికి ఆహ్వానించాడు.

విదూషకుడు ఇంకా చాలామందిని ఆహ్వానించాడు. అందరితోపాటు తండ్రి కొడుకులకు కూడా మాంసం వడ్డించారు. కృష్ణశర్మ అభ్యంతరం చెప్పాడు. విదూషకుడు పొరపాటు జరిగిపోయిందని ఒప్పుకుని, ఇలా అన్నాడు :

"నేను కూడా ఈ దేశానికి రాక ముందు మద్య మాంసాలు ముట్టని వాణ్ణే. కాని, ఇక్కడ స్థిరపడ్డాక, పరిస్థితులనుబట్టి నా అలవాట్లు మార్చుకున్నాను. మీరు కూడా అలా ఎందుకు చేయకూడదు?" దీనికి ఏం జవాబు చెబుతాడోనని అందరూ కృష్ణశర్మకేసి కుతూహలంగా చూశారు.

"ప్రవర్తన మార్చుకోవటం మనిషిస్థాయినిబట్టి ఉంటుంది. వెనకటికి ఒక సింహం పశువులకొట్టంలో చిక్కుబడిపోయింది. ఆ కొట్టంలో పశువులైతే లేవు గాని, బోలెడంత గడ్డిఉన్నది. సింహం బయటికి రాలేకపోయింది. అది ఆకలితో రెండు వారాలపాటు మలమలా మాడింది. అయినా అది జంతుమాంసం కోసం ఎదురుచూసిందే గాని, గడ్డి ముట్టలేదు" అన్నాడు కృష్ణశర్మ.

విదూషకుడికి మరొకసారి పరాభవం జరిగింది. అతను కృష్ణశర్మకు క్షమాపణ చెప్పుకుని, ఆయనకూ, ఆయన కొడుక్కూ తగిన భోజనం ఏర్పాటుచేశాడు.

సేకరణ : చందమామ

తండ్రి చెప్పే కథల ప్రభావం వేదశర్మకు తెలిసి వచ్చింది. తిరుగు ప్రయాణంలో అతను తండ్రిని మెచ్చుకుని, "మీరు చెప్పిన కథలు నాకూ తెలుసు. కాని వాటిని ఇలా ఉపయోగించవచ్చునని నాకు తెలియదు.కథలతో ఎదుటివాడిని దెబ్బకొట్టటమూ,మెదడుకు పదునుపెట్టటమూ ఇప్పుడు చూశాను.

నాకొక సమస్య ఉన్నది. నా కింద ఎందరో ఉద్యోగులున్నారు. వాళ్ళపట్ల నేనెంతో ప్రేమాభిమానాలు కలిగి ఉంటాను. అది అలుసుగా తీసుకుని, వాళ్ళు నన్ను లోకువ కట్టేసి, గౌరవించటం తగ్గించారు.

అందుచేత నేనిప్పుడు వాళ్ళపట్ల కఠినంగా ఉంటు



న్నాను. ప్రస్తుతం వాళ్ళు నన్ను చూసి హడిలిపోతున్నారు. ఇదీ నాకు తృప్తిగా లేదు. వాళ్ళకు నా మీద గౌరవం ఉండాలి, భయం ఉండరాదు" అన్నాడు.

కృష్ణశర్మ నవ్విఇలా అన్నాడు : "ఇదే సమస్య ఒకప్పుడు ఒక పాముకు వచ్చింది.

అది ఒక మునివద్దకు వెళ్ళి 'ప్రజలకు నేనంటే అసహ్యం ఉండకుండానూ, భయం ఉండకుండానూ ఒక మార్గం చెప్పండి' అని అడిగింది.ఎవరికీ హాని చెయ్యవద్దు అని మునిచెప్పాడు. అలాగే పాము సాధువులా ప్రవర్తించ సాగింది.

త్వరలోనే దానిసంగతి అందరికీ తెలిసిపోయింది. చిన్నపిల్లలుకూడా దాన్ని బాధించసాగారు.

అది నానా అవస్థలూపడుతూండగా ముని దాన్ని చూసి, జాలిపడి,'నా సలహా నువ్వుతప్పుగా అర్థంచేసుకున్నావు. నిన్ను కరవవద్దన్నానుగాని, బుసకొట్టవద్దన్నానా? నువ్వు ఎవరికీ హాని చెయ్యకు. కాని ఇతరులు నీకు హానిచేసేలా ఉంటే బుసకొట్టు'అన్నాడు" తండ్రి చెప్పిన ఈ కథవిన్న తరువాత వేదశర్మకు,తన కిందివాళ్ళతో ఎలా ప్రవర్తించాలో అర్థమైపోయింది. అది మొదలు అతను కథలవల్ల లాభంగుర్తించి,తను కూడా కథలు చెప్పడం నేర్చుకున్నాడు.

వసుంధర





భవిష్యత్తు గురించి ఆలోచనలతో జ్యోతిష్యం చెప్పించుకోవడం, సంఖ్యాశాస్త్రం వంటివి నమ్మడం చేయకండి. వాటిమీద నమ్మకం ఏర్పడితే మీ వ్యక్తిగతమైన శక్తులను కోల్పోతారు. వర్తమానంలో ఎంత జాగ్రత్తగా జీవిస్తే భవిష్యత్తు జీవితం అంత వెలుగుతో నిండుతుంది.



సురేష్ పద్మనాభన్

Cell : *81860 00039* www.themoneyworkshop.com

True are two sider of a coin

ఇది చదివినవారికి డబ్బు వశమవుతుంది

వేసవికాలం. ప్రశాంత సాయంత్రంవేళ అలా నెమ్మదిగా రోడ్డువెంట నడుచుకుంటూ వెళుతున్నాను. రోడ్డుకు ఒక పక్కగా పేదరికం ముఖంలో తాండవమాడుతున్న ఒకతను కూర్చున్నాడు.

అతని పక్కనే ఒక పంజరం, అందులో ఒక చిలుక. ఆ చిలుక కూడా బక్కచిక్కి వుంది. నేను ఆ చిలక జ్యోతిష్కుని గమనిస్తుండగానే అక్కడికి సమీపంలోకి ఒక ఖరీదైన కారువచ్చి ఆగింది.

ఆ కారులోనుండి ఆ కారుకి తగిన హోదా కలిగిన వ్యక్తి దిగాడు. అంతటి ఖరీదైన మనిషి తనదగ్గరికి వచ్చాడంటే అతను భారీ బహుమతి ముట్టచెపుతాడని, దానితో తన ఆకలిని పారద్రోలవచ్చని ఆ చిలక జ్యోతిష్కుడు మనసులో అనుకుంటున్నాడేమో.

ఆ జ్యోతిష్కుడు పంజరం తలుపుతీసి ఆ వచ్చిన వ్యక్తి పేరు చదవగానే చిలుక నెమ్మదిగా నడుచుకుంటూ వచ్చి అక్కడున్నటువంటి దొంతరలో నుండి ఒక కార్డుతీసి తిరిగి లోపలికి వెళ్ళింది.

జ్యోతిష్కుడు ఆ కార్డు వెంట తదేకంగా కొద్దిసేపు చూశాడు. అతడు తన భవిష్యత్తుగురించి ఏమి చెపుతాడోనని ఆ ధనికుడు ఎంతో ఆసక్తితో ముందుకు వంగి నిలబడ్డాడు. ఆ సన్నివేశం నాకు ఆశ్చర్యం కలిగించింది. ఈ ధనవంతుడు ఇదివరలో ఎంతోమందిని తన భవిష్యత్తుకోసం సంప్రదించి వుంటాడు.

హస్తసాముద్రికులు, జ్యోతిష్కులు, సంఖ్యాశాస్త్రం వారు తదితరులందరిచేత చెప్పించుకున్నవన్నీ అబద్ధాలేనని తేలిపోవటంతో చివరికి ఏం చేయాలో తోచక ఈ చిలుకను ఆశ్రయించి వుంటాడు.

ఇటు ఈ చిలుక బోనులో బందీ. తనకీ బోనులో నుండి ఎప్పుడు విముక్తి లభిస్తుందా,ఎప్పుడు హాయిగా ఎగరగలుగుతానా అని అది ఎదురుచూస్తుంటుంది. అలాంటి చిలుక తనకు జ్యోతిష్యం చెపుతుందని ఆ ధనికుడు అనుకుంటున్నాడు. ఎంత తమాషా.

అయితే ఇది ఈనాటి దృశ్యం కాదు. చరిత్రకు అందని కాలంనుండి కనిపిస్తున్న తమాషా. పిక్కలు వేసి, చేతులు చూసి, ముఖం గమనించి, సంఖ్యల ఆధారంగా, గ్రహస్థితినిబట్టి జ్యోతిష్యాలు చెప్పేవారు. చిలుకలు, బల్లులు, పక్షులు... ఇలా పలురకాల జీవులను మనం అనుకున్నది జరుగుతుందో లేదో తెలియజెప్పే సాధనాలుగా ఉపయోగించుకున్నాం.

మనిషి భవిష్యత్తు వివరణకు ఆ జీవులు సహకరిస్తాయని అనుకున్నాం. ధనబాబా అనే ఆయనకు తొమ్మిదో సంఖ్య అదృష్ట సంఖ్య అని చెప్పారు.

తొమ్మిదో సంఖ్య వచ్చే లాగా ఏ పనిచేసినా కలిసి వస్తుందని చెప్పారు. అది నమ్మిన ధనబాబా క్యాలెండర్‌లో తొమ్మిదో నెలైన సెప్టెంబర్ మాసం తొమ్మిదో తారీఖున, తొమ్మిది అనే సంఖ్య ముద్రించిన టీషర్టు తొడుక్కుని, అతికష్టపడి సంపాదించిన నాలుగు తొమ్మిదులు నెంబరు కల్గినవారు ఎక్కిరేస్ కోర్స్‌కి వెళ్ళాడు. అక్కడ తొమ్మిదో నెంబర్ గుర్రంమీద తొమ్మిదిలక్షలు పందెం కాశాడు.

గుర్రపు రేస్ మొదలైంది. లక్కీ నెంబర్ మీద నమ్మకం విశేషంగాగల ధనబాబా గెలుపు తనదేనన్న ధీమాలో వున్నాడు. రేస్ తీవ్రమయ్యేసరికి అందరూ కేకలు, కేరింతలు. ధనబాబా కూడా తన సీటులో నుండి లేచి మెడ బాగా సాగించి చూశాడు.

ఫలితం ప్రకటించేసరికి తొమ్మిదో నెంబరు గుర్రం సరిగ్గా తొమ్మిదో స్థానంలో వుంది. మొత్తం డబ్బంతా తొమ్మిదో గుర్రంమీద పెట్టిన ధనబాబా ఒక్కసారిగా కుప్పకూలాడు. చాలామంది కష్టాలు ఇంకా ఎంత కాలం కొనసాగుతాయో తెల్సుకోవాలనుకుంటారు. మరికొందరు తను అదృష్ట కాలం ఇంకా ఎంతకాలం కొనసాగుతుందో తెల్సుకుందామనుకుంటారు.

అయితే ఆ యా శాస్త్రాలలో బాగా నిష్ణాతులైన వారిని సంప్రదించటంలో ప్రమాదం లేదు. కాని నిజమైన విజ్ఞాని మీ భవిష్యత్తు ఎలా వుంటుందో ముందుగా చెప్పేవాడు కాదు. మీకు బంగారు భవిష్యత్తు ఎలా నిర్మించుకోవాలో చెప్పేవాడు అసలైన నిపుణుడు.

ఈ నిపుణుడు సరైన పదాలను ప్రయోగించి మీ మనసులో చక్కని ఆలోచనలు స్థిరపడేలా చేస్తాడు. చెడ్డవాళ్ళ చేతిలో చిక్కారా... మీ భవిష్యత్తు వారి చేతిలో బందీ అయిపోయినట్టే. మీ మెదడు అన్ని రకాల వ్యతిరేక భావాలనూ అంగీకరించి వాటిని నమ్మటం మొదలుపెడుతుంది.

మీ భవిష్యత్తు నిజంగానే నాశనమవుతుంది. అయితే అందుకు కారణం మీ భవిష్యత్తు ముందుగానే అలా రాసివుండటంకాదు. అన్నింటికన్నా ప్రమాదకర దశ ఆ జ్యోతిష్కుడు చెప్పినవి చెప్పినట్టు జరగడం. అలా జరగగానే ఇక మీరు శాశ్వతంగా అందులో కూరుకుపోతారు. ఇక మరో విషయం పట్టదు.

ముందేం జరగబోతుందో చెప్పించుకోవటం ఒక వ్యసనంగా మారుతుంది. ఎందులో అయితే మీకు నమ్మకం ఏర్పడిందో ఆ మాధ్యమం మీద మక్కువతో మీ వ్యక్తిగతమైన శక్తులను కోల్పోతారు.

ప్రతిరోజూ ఉదయం లేవగానే దినపత్రికల్లోని దినఫలం చదివి చూసుకోవటం మీ వ్యసనానికి తిరుగులేని నిదర్శనం. దయచేసి మీ మెదడు వున్న ప్రమాదకర స్థితిని అర్థంచేసుకోండి. అది వ్యతిరేక ఆలోచనలను అతిగా అందుకుంటోంది.

మంచి ఆలోచనలను అంత సులభంగా అంగీకరించక తిరస్కరిస్తోంది.మన భవిష్యత్‌ను మనకు ముందే తెలియచెప్పాలని ఈ విశ్వం భావించలేదని, అందుకనే అదొక సస్పెన్స్‌గా నిలిపిందని గ్రహించండి.

భవిష్యత్తు ముందుగానే తెలిస్తే జీవితం ఎంత భయంకరమో ఊహించండి. వర్తమానంలో ఎంత జాగ్రత్తగా జీవిస్తే, భవిష్యత్తు జీవితం అంత వెలుగుతో నిండుతుంది. **(వచ్చేవారం వస్తా)**

A Good Sex life Definitely means a better relationship



Courtesy : MAXIM

SEX AND సైకాలజీ

కె.ఎస్.ఎమ్. కడప

నా వయస్సు 21సంవత్సరాలు.నేను 10 సంవత్సరాల వయస్సు నుంచి హస్తప్రయోగం చేస్తున్నాను. మొదట్లో వీర్యం పడేదికాదు. కాని హస్త ప్రయోగంచేయగా చివరలో చక్కని అనుభూతికలిగేది. తర్వాత వీర్యం పడటంతో మరింత మధురానుభూతి కలుగుతోంది. నా అంగం స్తంభించినప్పుడు మూడున్నర అంగుళాలు మాత్రమే ఉంటుంది.

ఎందుకని ఇంత చిన్నదిగా ఉంది? హస్తప్రయోగం చేయడమే ఇందుకు కారణమా? నా అంగాన్ని కొంచెం పొడవు, కొంచెం లావు పెంచుకునే మార్గం ఏదైనా ఉందా? నేను పెళ్ళికి పనికివస్తానా లేక కేవలం హస్త ప్రయోగానికే పనికివస్తానా? ఇదంతా నాకు ఒక పజిల్‌గా ఉంది.

అంగ పరిమాణం చిన్నదిగా ఉన్నా పెద్దదిగాఉన్నా ఫర్వాలేదు. అంగస్తంభనలు ఉంటే చాలు. అందరు మనుష్యులు ఒకటే ఎత్తు. ఒకటే బరువు ఉండనట్లుగానే అంగపరిమాణాలు కూడా ఒకరికి ఒకరికి తేడాలు ఉంటాయి. కావలసిందల్లా స్తంభించడమే. మీరు చక్కగా హస్తప్రయోగం చేస్తున్నారు కనుక అంతా చక్కగానే సెక్స్‌లో కూడా పాల్గొనగలుగుతారు. స్తంభించిన పురుషాంగం మూడున్నర అంగుళాలు ఉంటే చాలు.

సెక్స్‌లో స్త్రీకి పూర్తి సుఖం, తృప్తి లభ్యం అవుతాయి. మీరు పెళ్ళికి పూర్తిగా అర్హులే. మనస్సులో ఎటువంటి అనుమానాలు, భయం పెట్టుకోకుండా హాయిగా ఉండండి. నిర్భయంగా పెళ్ళి చేసుకోండి.

కె.ఎన్.ఆర్. బెంగళూరు

నా వయస్సు 30 సంవత్సరాలు. నేను నాలుగు సంవత్సరాలుగా ఒకమ్మాయిని ప్రేమిస్తున్నాను. ఈ విషయం ఇంట్లో పెద్దలకు తెలిసింది. వాళ్ళు ఒప్పుకున్నారు. నేను ఈ అమ్మాయితో చాలాసార్లు సెక్స్‌లో పాల్గొన్నాను. పాల్గొన్న ప్రతీసారి కండోమ్ వాడుతున్నాను. ఇటీవల కాలంలో నేను ఆ అమ్మాయి దగ్గరకు వెళ్ళినప్పుడు ఘాటుగా ఏదో వాసన వస్తోంది. నాలో అనుమానం మొదలైంది.

ఆ అమ్మాయి ఇంకొకళ్ళతో కూడా సంబంధం పెట్టుకుంటోందని అనుమానం కలుగుతోంది. ఇదివరకు లేని వాసన ఇప్పుడు ఎందుకు రావాలి. పెళ్ళి అయిన నా స్నేహితులని ఇలా వాసన వస్తున్న విషయాన్ని అడిగాను.

వాళ్ళు ఇంకొకరితో సంబంధం ఉన్నప్పుడే ఇటువంటి ఘాటు వాసన వస్తాదని,లేకపోతేరాదని అన్నారు. దాంతో ఆ అమ్మాయిని నిలదీశాను. ఏ మాత్రం ఒప్పుకోలేదు. పైగా ప్రతి చిన్న విషయాన్ని సీరియస్‌గా మాట్లాడుతూ నన్ను అనుమానిస్తావా అంటూ పోట్లాడింది. ఆమెను నమ్మి పెళ్ళి చేసుకోవచ్చా, పెళ్ళి చేసుకోకూడదా?

పెళ్ళిచేసుకోవాలని అనుకున్నప్పుడు ఎటువంటి అనుమానాలు ఉండకూడదు. పూర్తిగా నమ్మాలి. అసలు అనుమానమే మనస్సులోకి రాకూడదు. వచ్చిందంటే అనుమానం పెనుభూతమవుతుంది.

ఆమెను పూర్తిగా నమ్మితేనే పెళ్ళి చేసుకోండి. అంతేగాని డౌట్‌పడుతూ పెళ్ళి చేసుకుంటే ప్రతిదీ మరోలా కనబడుతోంది. ఆమెమీద పూర్తి విశ్వాసంతో పెళ్ళి చేసుకోగలిగితే చేసుకోండి. లేకపోతే మానేయండి.

డి.ఎల్. మచిలీపట్నం

నా భార్య నా నాలికతో ఆమె యోనిని చూషణ చేయమని ఎక్కువగా ఫోర్సు చేస్తుంది. అసలు సెక్స్ కంటేఅందులోనే ఎక్కువసుఖం ఉందంటుంది.నాకు ఎందుకో యోనిచూషణ నచ్చదు. ఆమె ఫోర్సు మీద వేరేగత్యంతరం లేకఅలా చేస్తుంటాను. యోనిచూషణ చేయకుండా ఆమెను మార్చడం సాధ్యమేనా?

సెక్స్ అనేది సమభాగస్వామ్యం, సమభోగం. శృంగారంలో ఏదిచేసినా ఇద్దరికీ అది ఇష్టంగాఉండాలి. ఒకవేళ ఒకరికి ఇష్టం లేకపోయినా ఇష్టపడేటట్లు కృషి చేయాలి. ఏది ఏమైనా శృంగారంలో ఫోర్సు చేయడం మంచిది కాదు. ఫోర్సు చేయడం వల్ల సెక్స్ ఎడల ఉండే ఆసక్తి దెబ్బతింటుంది.

అంగచూషణ విషయంలో మీకు ఇష్టంలేని విషయాలన్నీ శ్రీమతి గుర్తించి మరొక రకంగా అనుభూతి కలిగేటట్లు చూడాలి. ఇద్దరి మధ్య చక్కని కమ్యూనికేషన్ ఉన్నట్లయితే ఇష్టాఇష్టాలు అతి తేలికగా పరిష్కారం అవుతాయి.

పి.ఎన్. పాలకొల్లు

స్త్రీలల్లో పెళ్ళి అయిన మొదట్లో సెక్స్‌లో చక్కగా ఎంజాయ్ చేయడం ఉండి ఆ తర్వాత వాళ్ళల్లో ఫ్రిజిడిటి ఎందుకు వస్తుంది?

మొదట్లో సెక్స్‌ని బాగా ఎంజాయ్ చేసి ఆ తర్వాత



డా॥జి. సమరం

సెక్స్ ఎడల ఎటువంటి ఆసక్తి లేకపోవడానికి, ఎంజాయ్ చేయకపోవడానికి దంపతుల మధ్య రిలేషన్‌షిప్ ప్రాబ్లమ్ కలగడమే కారణం. భర్త భార్య ఎడల నిర్లక్ష్యం వహించినా, ఇద్దరి మధ్య గొడవలు తలెత్తినా ఏదో కాపురం చేయడమే తప్ప సెక్స్‌లో అనుభూతులు లేకుండా అవుతాయి. దంపతుల మధ్య సత్సంబంధాలు, ప్రేమలు అత్యంత అవసరం.

కె.టి. పుట్టేలా

నా వయస్సు 60 సంవత్సరాలు. రిటైర్డ్ ఉద్యోగిని. నా భార్య చనిపోయింది. నాకు సుగరు వ్యాధి ఉంది. కాని సెక్స్ కోరికలు విపరీతంగా ఉన్నాయి. యోనిలో అంగప్రవేశం జరిపి రోజూ సెక్స్ చేయలేనుగాని ఫోర్‌ప్లే చేసి, స్త్రీ జననేంద్రియాలచూషణచేసి స్త్రీకి పూర్తిగా తృప్తిని ఇవ్వగలను. నేనూ తృప్తి పొందగలను. భార్య లేకపోవడంతో ఒంటరితనం భరించలేకపోతున్నాను. తోడు కావాలని మనస్సు కొట్టుకుపోతోంది. పిల్లలు పెళ్ళిళ్ళు అయ్యి వెళ్ళిపోయారు.

ఈ వయస్సులో తోడు కావాలని కోరుకోవడం సెక్స్ సుఖం పొందాలని ఆరాటం చెందడం ఎంత వరకు మంచిది? కాని మనస్సు ఊరుకోవడం లేదు. నా మనస్సు తృప్తి చెందేదెలా?

వృద్ధాప్యంలో ఒంటరితనం చాలా బాధిస్తుంది. ఎమోషనల్ ఎటాచ్‌మెంట్ కావాలని కోరుకుంటుంది. ఇలాంటి ఫీలింగ్ స్త్రీలకైనా, పురుషులకైనా ఉంటుంది. మీ బంధువుల్లోగాని, స్నేహితుల్లోగాని ఎవరైనా మీకు తోడు వచ్చేవాళ్ళు ఉంటారేమో చూడండి.

ఈ వయస్సులో ఎమోషనల్ ఎటాచ్‌మెంట్ కోసం తోడు చేసుకోవడం తప్పుకాదు. కాని మీ పిల్లలు ఎంతవరకు ఒప్పుకుంటారో చూడండి. అన్నీ కలిసి వస్తే తప్పకుండా ఒకరిని తోడు చేసుకోండి. దాంతో మీ సెక్స్ ఆరాటం కొంత చల్లబడుతుంది.

బి.ఆర్. రాజమండ్రి

నపుంసకుల్లో అంగం గట్టిపడకపోవడానికి కారణం ఏమిటి?

అంగం స్తంభించని వారిని నపుంసకులుగా పేర్కొంటారు. నపుంసకత్వం సాధారణంగా రెండు రకాలు. ఒకటి-మానసిక నపుంసకత్వం, రెండు-ఆంగిక నపుంసకత్వం. తాము వివాహం చేసుకున్నవారు ఏమాత్రం నచ్చకపోవడం, వారిని చూస్తుంటే ఎటువంటి ప్రేరణ కలగకపోవడం, వాళ్ళ ప్రక్కకి చేరినా, ఆమె ఎంత ప్రేరేపించినప్పటికి అంగం స్తంభించదు. మానసికంగా దిగులు, ఆందోళన, డిప్రెషన్ ఉన్న వాళ్ళల్లో కూడా అంగం స్తంభించదు. ఇవన్నీ మానసిక నపుంసకత్వం క్రింద వస్తాయి.

ఇటువంటి కొందరిలో భార్య దగ్గర అంగం ఏమాత్రం స్తంభించకపోయినా అందమైన మరో అమ్మాయి దగ్గర చక్కగా అంగం స్తంభిస్తుంది.

అలాగే దిగులు, ఆందోళన, డిప్రెషన్ ఉన్న వారికి మానసిక చికిత్స చేస్తే మామూలు అయిపోతారు. మానసిక నపుంసకత్వం చాలావరకు తాత్కాలికమైనదే లేదా కొన్ని పరిస్థితులు వరకే.

ఆంగిక నపుంసకత్వంలో నరాల జబ్బులు, హార్మోన్ల లోపాలు, రక్తనాళాల జబ్బులు ఉండటంతో మనస్సులో కోరిక ఉన్నప్పటికీ అంగం స్తంభించదు. కొందరు నపుంసకులని కొజ్జాలుగా కూడా పేర్కొంటారు. వీళ్ళకి స్త్రీల మీద ఎటువంటి వ్యామోహం, ఆకర్షణ ఉండదు. స్త్రీ ఎంతమాత్రం ప్రేరేపించినా వీళ్ళల్లో ఎటువంటి చలనం ఉండదు.

వీళ్ళకి మగవాళ్ళ మీదే ఆకర్షణ ఉంటుంది. మగవాళ్ళతో యానల్ ఇంటర్‌కోర్సు చేయించుకోవడం లేదా మగవాళ్ళ అంగచూషణ చేయడం జరుగుతుంది. కొజ్జాలుగా పేర్కొనబడే నపుంసకులు సెక్సులో పూర్తిగా విలక్షణత కలిగి ఉంటారు.

స్త్రీ మీద ఎలాంటి వ్యామోహం లేకపోవడం వల్లనే వీళ్ళల్లో అంగం గట్టిపడదు. కాని వీళ్ళల్లో ఎటువంటి నరాలు, హార్మోన్లు, రక్తప్రసరణ లోపాలు ఉండవు. వీళ్ళకి స్త్రీల మీద ఆకర్షణ ఉండదు కనుక అంగం స్తంభించదు. ఇటువంటి నపుంసకులని మొదట్లోనే గుర్తించినట్లయితే బిహేవియర్ మోడిఫికేషన్ థెరపీ ద్వారా మామూలు వ్యక్తులుగా చేయవచ్చు.

ముహూర్తానికి ఏమీ జరగదు...

మనదేశానిది ఒక చిత్రమైన సంస్కృతి. గతంలో పుట్టుకకు మాత్రం ముహూర్తం చూడటానికి కుదిరేది కాదు.

ఇప్పుడు సిజేరియన్ ఆపరేషన్లధర్మమా అని పుట్టుకకు ముహూర్తం పెట్టుకుంటున్నారు. ఇక అక్కడి నుండి బారసాల, అక్షరాభ్యాసం,వివాహం ఇలా ప్రతి ఒక్కదానిని ముహూర్తం పెట్టి మరీ చేయిస్తారు.

అంతవరకు సరేనని సర్దుకుపోవచ్చు. కాని శోభనాలకు ముహూర్తం పెట్టటం మన సంస్కృతిలోమాత్రమే కనిపిస్తుంది. ఇదికూడా దేశవ్యాప్తంగా ఒకేలాలేదు.

దక్షిణాదిన తమిళకుటుంబాలలో వివాహాలు పొద్దున ముహూర్తంలో జరిపి, అదేరోజురాత్రి శోభనం జరిపిస్తారు. వాస్తవంలో శోభనానికి ముహూర్తం పెట్టటం పెద్దల నమ్మకమేగాని ఆరోజున నిజానికి పడకగదిలో ఏమీ జరగదు.

తొలిముద్దు, తొలికలయిక అంటూ ఏవేవోకథలు చెపుతారుగాని తొలి కలయిక గురించిన గొప్ప అనుభవం తమకేమీ లేదని దాదాపు అరవై శాతం మంది దంపతులు చెప్పారు.

తొలిరోజు చేదు అనుభవాలే అధికమంటారు అమ్మాయిలు. అబ్బాయిలు బయటకు చెప్పుకోకపోయినా వారికి కలిగేది నిరాశ మాత్రమే. తొలిరోజు భయం, కంగారు, ఆదుర్దావంటి అనుభవాలు కలగలిపివస్తాయని కాబోసు మనపెద్దలు మూడు రాత్రులను పెట్టింది. కనీసం మూడు రాత్రుళ్ళ కాలంలో ఒకరినొకరు అర్థంచేసుకుని, మానసికంగా ముందడుగువేసి, ఆ తర్వాత శారీరకంగా ఒక్కటయ్యేచొరవ వస్తుందని పెద్దల నమ్మకం అయివుంటుంది.

పెళ్ళి భారీ తతంగం. వేళకు ఆహారం ఉండదు. అంతా పెద్దవాళ్ళ డైరెక్షన్‌లో నటించినట్టుగా ఉంటుంది. శరీరం పూర్తిగా అలసిపోయి హాయిగా నిద్రపోవాలనిపిస్తున్న వేళ తొలిరేయి అనుభవం అంటే చిరాకు రాక ఏమవుతుంది.

కేవలం 30 శాతం మాత్రమే తొలిరోజే చక్కగా అనుభవించామని చెప్పారు. మిగిలిన 70 శాతం మంది ఏమీ జరగకుండానే తెల్లవారి బయటకు వచ్చారు. మానసికంగా సిద్ధంకాకపోవటం, స్త్రీ, పురుష అంగాల గురించిన అవగాహన సరిగా లేకపోవటం వంటివి అడ్డంకిగా మారుతున్నాయి.

స్తంభించిన పురుషాంగం చూసి భయపడ్డామని చాలామంది అమ్మాయిలు చెప్పగా కొందరైతే అది చూసి భయపడి బాత్‌రూమ్‌లోకి వెళ్ళి రాత్రంతా అక్కడే వుండిపోయామన్నారు.

కొందరైతే తొలి కలయికలోనే గర్భం వస్తుందేమోనన్న బెంగమనసును తొలిచేస్తున్నందున ఆ రోజును ఆస్వాదించలేకపోయామన్నారు.


లైంగిక జీవితానికి ముందస్తు చర్చలు అవసరం. పెళ్ళి అనుకున్నప్పుడే లైంగిక అంశాలమీద అవగాహన పెంచుకోవాలి. అది లేక పురుషుడు ఆ రోజు అనుభవించడం తన హక్కు అన్నట్టుగా ప్రవర్తించితే స్త్రీకి జుగుప్స కలుగుతుంది. అదేవిధంగా ఏవేవో సందేహాలతో అతన్ని దూరంగా నెట్టే అమ్మాయిలు ఎంతకూ ఏదీ సక్రమంగా అనుభవించలేరు.

తొలిరోజున ఎటువంటి అనుభవం లేనివారే ఎక్కువ. రెండవరోజును ఎక్కువశాతం జంటలు ఆనందించాయి. ఇక మూడవ రాత్రి కోసం ఎదురు చూసేలా చేశాయి. అంతేకాని పెద్దలు పెట్టిన ముహూర్తానికి ఏదీ జరగలేదు అని అందరూ చెప్పారు. ◆

డా॥ జి.సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

సీరియల్

అలా ఇలా



పుట్టగంటి గోపీకృష్ణ

తరువాత జడ్జిమెంట్ ఇవ్వబోతున్న సుప్రీంకోర్టు జడ్జి లెవల్లో హుందాగా సీట్లో సర్దుకుని కూర్చున్నాడు వ్యాఘ్రం. "నువ్వు చెప్పింది నిజమే... మీ కిరణ్‌గాడు ఆ ఊరు వెళ్ళటం, గౌరి వెంటబడటమంతా నిజమే!" అన్నాడు ఆదిత్యవైపు చూసి.బ్రహ్మం, భ్రమరం ఆనందంగా హై ఫైవ్ కొట్టుకున్నారు.

ఆ తరువాత బ్రహ్మం చాలాసేపు చేతిని బాధగా రుద్దుకుంటూ ఉండి పోయాడు. "అయితే అందరం కలసిపోయినట్లేనా?" అడిగింది భ్రమరం.

"ఇప్పటికయితే ఇందులో ఏమీ మోసం కనపడడం లేదు కాబట్టీ, ఇంతకుముందు మన కంపెనీకి ఆదిత్య కృషి చేశాడు కాబట్టీ... కలసిపోవటానికి నాకు అభ్యంతరం ఏమీలేదు"

వ్యాఘ్రం ఆ మాట అన్నాడో లేదో,అందరూ గోల గోలగా పూర్వంలా ఒకరినొకరు అభినందించుకున్నారు. "అయితే నేను కిరణ్‌కి ఫోన్ చేసి చెప్తాను" అన్నాడు ఆదిత్య.

"ఒక్క నిమిషం..." అన్నాడు వ్యాఘ్రం. తరువాత నసుగుతున్నట్లు, "డబుల్ ఫీజు నిజంగా ఇస్తాడా?" అన్నాడు. "ఆ బాధ్యత నాది..." అన్నాడు ఆదిత్య.

"అయితే ఒక సమస్య ఉంది..." తనే అన్నాడు వ్యాఘ్రం.మళ్ళీ సమస్యా? అదేమిటి అన్నట్లు మొహం పెట్టారు అందరూ.

"ఆ కిరణ్ అంటే మండిపడుతున్నాడు మా కాంతారావు. ఇప్పుడు అతన్ని మనతోపాటు తీసుకువెళ్ళటం ఎలా?" క్విజ్ మాస్టర్ ప్రశ్న అడిగినట్లుగా అడిగాడు వ్యాఘ్రం.

"వాడికి ఒక మీసం, గడ్డం తగిలిస్తాం" చెప్పాడు ఆదిత్య.

"పంచె కూడా కడదాం... లోకల్ లుక్ వస్తుంది" చెప్పాడు బ్రహ్మం.

"పైగా ఆయన మీతో ఉంటాడుకాబట్టి ఎవరికీ అనుమానంకూడా రాదు" అంది భ్రమరం.

"అమ్మో! అదొకటి ఉందికదూ! వాడిని నా మనిషిగా పరిచయం చెయ్యాలి. తరువాత అసలు సంగతి తెలిస్తే మీరు ఊరినుంచీ తప్పుకుంటారు. నేనేమో ఆ ఊరివాడిని. మరి నన్నెవరు కాపాడతారు?" భయంగా అన్నాడు వ్యాఘ్రం.

"మన ప్లాన్ సక్సెస్ అయితే ఆ కాంతారావే మన పార్టీ అవుతాడు కదా! ఇక గొడవేముంది? అదీకాక మామూలు ఫీజుకు మూడు రెట్లు ఊరికినే వస్తుందా?" ఆశపెడుతూ అన్నాడు ఆదిత్య, వ్యాఘ్రంతో.

"ఇందాక రెట్టింపు ఫీజన్నావ్?" అనుమానంగా అడిగాడు వ్యాఘ్రం.

"నీకలా వినిపించి ఉంటుంది. నేనన్నది మూడు రెట్లే! అయినా మారువేషంలో ఉన్న కిరణ్‌ని చూసిన ఎవడూ వాడొక సాఫ్ట్‌వేర్ కంపెనీ ఓనరని అనుకోరు" చెప్పాడు ఆదిత్య.

"అయితే ఓ.కె." కళ్ళముందు మూడు రెట్ల ఫీజు



కనిపిస్తుంటే, బలవంతంగా నవ్వుతూ అన్నాడు వ్యాఘ్రం. "సో ఉయ్ ఆర్ గోయింగ్ టు నక్కలదొడ్డి" ఆనందంగా అన్నాడు ఆదిత్య.

"మరి వీళ్ళ సంగతి?" అడిగాడు వ్యాఘ్రం బ్రహ్మం, భ్రమరాలను చూపిస్తూ.

"అక్కడ వీళ్ళ అవసరం ఉంటుందనుకోను.అంతగా అవసరమైతే పిలుద్దాం. అప్పటివరకూ వీళ్ళకు పెయిడ్ హాలిడే" అన్నాడు ఆదిత్య.

ఆ మాటలు పూర్తిగా వినకముందే కలల్లోకి వెళ్ళిపోయారు వాళ్ళిద్దరూ.

జరిగిన కథ 16

మురారి, ఈషికను ఎవరో విడగొట్టే ప్రయత్నంలో వున్నారు,వారిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునేందుకు నక్కలదొడ్డికి తీసుకు వెళ్తానంటాడు వరసిద్ధి.

ఈషికని ప్రేమించిన ఆదిత్య ఆమె నక్కలదొడ్డి అనే గ్రామం వెళ్తుందని తెలిసి అక్కడికి వెళ్ళేందుకు సిద్ధపడతాడు.

తనతో పాటు ఎవరినయినా సహాయంగా తీసుకుని వెళ్దామని ఆలోచిస్తుండగా అతని ఫ్రెండ్ కిరణ్ ఫోన్ చేస్తాడు.

సంగతేమిటని కిరణ్‌ని ప్రశ్నించిన ఆదిత్యతో "నేను ఆత్మహత్య చేసుకోబోతున్నాను" అని చెప్పేసరికి హడావుడిగా కిరణ్ రూమ్‌కి వెళతాడు ఆదిత్య.

నక్కలదొడ్డిలోని కాంతారావు కూతురు గౌరిని ప్రేమించానని, తమ పెళ్ళికి కాంతారావు ఒప్పుకోవటంలేదని చెప్పేసరికి ఆదిత్య కిరణ్‌ని ఓదారుస్తాడు కిరణ్ శాంతిస్తాడు.

తను వెళ్ళాలనుకునే నక్కలదొడ్డి గ్రామానికి కిరణ్‌ని తీసుకెళ్ళాలని నిర్ణయించుకుంటాడు ఆదిత్య. ఇక జరిగేది చదవండి.



"నక్కలదొడ్డి దిగేవాళ్ళు రావాలండీ..." ఆర్టీసీ బస్ కండక్టర్ పెట్టిన కేకకు నిద్రనుండి మెలకువ వచ్చింది వ్యాఘ్రానికి. మిగిలినవారందరినీ నిద్రలేపి హడావుడిగా బస్ దిగాడు. అందరూ కిందకి దిగారో లేదో దుమ్మురేపుకుంటూ బస్సు వెళ్ళిపోయింది.

ఆదిత్య కొత్త పరిసరాలను ఆసక్తిగా చూస్తున్నాడు. "ఇక్కడనుండీ ఆటోలో వెళ్ళాలి..." సన్నటి మట్టిబాట చూపిస్తూ చెప్పాడు కిరణ్.

"మరి ఆటోలు ఏవీ?" అడిగాడు ఆదిత్య.

"ఇంకాసేపట్లో వస్తుంది. అవా 'ఆటోలు' కాదు, ఉంది ఒకటే ఆటో. అది వచ్చినప్పుడు ఎక్కాలి. లేకపోతే నడుచుకుంటూ వెళ్ళాలి" చెప్పాడు కిరణ్.

"అన్నీ నీకు ముందే తెలుసన్నట్లు మాట్లాడకు. నీ క్యారెక్టర్ ప్రకారం నువ్వీ ఊరు మొదటిసారి వస్తున్నావ్" జాగ్రత్త చెప్పాడు వ్యాఘ్రం.

ఈలోపు ఆదిత్య ఒక చేతుల బనియన్,పంచె కిరణ్ మీదకి విసిరాడు. 'వెళ్ళి... ఇవి వేసుకుని రా!" అంటూ.

"దానికంటే ముందు చేయవలసింది మరోటి ఉంది" అన్నాడు వ్యాఘ్రం తన సూట్‌కేస్ నుండి తీసిన మీసం, గడ్డం కిరణ్ మొహానికి అతికిస్తూ.

"అతికించేదేదో ఫ్యాషన్‌గా ఉండే గడ్డం అతికించవచ్చు కదా! ఇంత మొద్దు గడ్డమా?" అసంతృప్తిగా అన్నాడు కిరణ్.

"సరే అయితే ఇది ట్రై చేసి చూడు..." అని ఆ గడ్డంతీసి మరో మీసం అతికించాడు.

"దీన్ని మీసం అంటారా?" సగం మొహం కప్పిన మీసాన్ని తడుముకుంటూ అన్నాడు కిరణ్.



"దీన్ని వీరప్పన్ స్టైల్ అంటారు. దీని ఉపయోగం ఏంటంటే ఇది ఎవడికి తగిలించినా దానిచాటున ఉన్న మొహం ఎవడిదో ఎవరికీ తెలియదు"

"పవన్ కళ్యాణ్ మీసమో, రజనీకాంత్ మీసమో పెట్టకూడదా?" అన్నాడు కిరణ్.

"క్యారెక్టర్ డిమాండ్ చేసినట్లు వేషం ఉండాలి బాబూ..." చెప్పాడు ఆదిత్య.

"నీకు గౌరి కావాలా, గడ్డం కావాలా?" వ్యాఘ్రం దబాయించాడు.

కిరణ్ మారుమాట్లాడకుండా చెట్లచాటుకు వెళ్ళి తన ఒంటిమీద ఉన్న బట్టలు తీసేసి బనియన్ మాత్రం వేసుకుని పంచె కట్టుకోవటంరాక సహాయం అర్థించాడు. వ్యాఘ్రం చెట్టుచాటుకు వెళ్ళి కాసేపటి తర్వాత కిరణ్‌ని తీసుకుని ఇవతలకు వచ్చాడు.

చేతికో తాయెత్తూ, మెడలో పూసలదండా, కాళ్ళకి ముతకచెప్పులూ వేసుకోవటంతో అతని వేషం పరిపూర్ణమైంది. ఇంతలో కిరణ్ చెప్పినట్లే ఆటో వచ్చింది. రావటం రావటమే, "ఎక్కండి" అన్నాడు ఆటోవాలా దూకుడుగా. ఎప్పుడు వచ్చారో, ఎక్కడ ఉన్నారో కానీ మరో ఇద్దరు ప్యాసింజర్లు మెరుపువేగంతో ముందుగా ఎక్కి ఆటోలో కూర్చున్నారు. "ఇంతమంది ఎలా పడతారు? ముందు వీళ్ళని తీసుకువెళ్ళు. తరువాత మేము వస్తాం" అన్నాడు ఆదిత్య.

ఆ మాటకి ఎవరూ సమాధానం చెప్పకముందే ఆటోవాడు కిందకి దిగి, "మీరు ఆ పక్కకి జరగండమ్మా..." అన్నాడు ఆల్రెడీ ఎక్కిన పాసింజర్లని.

వాళ్ళు కాస్త జరిగారు. 'ఇంకాస్త సర్దుకోండయ్యా' విసుక్కున్నాడు ఆటోవాడు. వాళ్ళు మరింత జరిగారు. వాళ్ళ బరువు ఒకపక్క పడటంతో ఆటో టిల్ట్ అయి అటు ఒరగబోయింది. ఆటోవాడు బలమంతా ఉపయోగించి దానికి వేలాడి, దానిని పడకుండా ఆపి "నువ్వెక్కి ఇటుకూర్చోవయ్యా బ్యాలెన్స్ అవుద్దీ" అన్నాడు వ్యాఘ్రాన్ని.

వ్యాఘ్రం ఆటోలోకిదూరి మిగిలిన జాగాలో ఇరుక్కున్నాడు. ఆటో తిరిగి యధాస్థానానికి వచ్చి, మూడు కాళ్ళూ నేలమీద పెట్టింది. ఆ తరువాత ఆదిత్యని ఆటోలోనుండి కుడివైపు దిగకుండా అడ్డుగా పెట్టిన ఇనుపరాడ్‌మీద కూర్చో పెట్టాడు.

ఈలోపు పోగయిన ఇంకో ఇద్దరిని శంఖుచక్రాల్లా తనకి రెండువైపులా కూర్చోపెట్టుకుని, కిరణ్‌ని తన ఒడిలో కూర్చోపెట్టుకుని లోకాన్ని పాలిస్తున్న విష్ణుమూర్తిలా ఆటోని నడపసాగాడు అతను.

ఆటో మూడు చక్రాల్లో ఎప్పుడూ ఒక చక్రంగాల్లోనే ఉండేలా మెయిన్‌టెయిన్ చేస్తూ సర్రున ఊరివైపు దూసుకుపోయింది ఆటో.

ఆటోలో కూర్చున్న ఎవరికీ బయట ఏం జరుగుతుందో తెలియదు కాబట్టి గుండెపోటులూ గట్రా రాకుండా తప్పించుకోగలిగారు. పదిహేను నిమిషాల్లో వాళ్ళని ఊర్లో వ్యాఘ్రం ఇంటిముందు కూలేసి ఆటో ఆగమేఘాలమీద తిరిగి వెళ్ళిపోయింది.

వ్యాఘ్రం ముందుగా తన ఇంట్లోకి నడిచాడు. "ఇది తీసుకుని లోపలకు రా!..." అని తన బ్యాగ్ కిరణ్‌కి చూపించి లోపలకు వెళ్ళాడు ఆదిత్య. 'నౌకర్ వేషం వేసినంత మాత్రాన నౌకర్ పనులు కూడా చేయిస్తారా ఏమిటి?' అని గుణుస్తూ లోపలకు నడిచాడు కిరణ్.

వ్యాఘ్రం ఇంటికి కూతవేటు దూరంలో పక్క వీధిలో ఉంది వరసిద్ధి ఇల్లు. పాతకాలం నాటి మండువా లోగిలి అది. ఒకప్పుడు వెలగబెట్టిన రాజసం ఇప్పుడు లేకపోయినా ఆ వాసనలు మాత్రం ఇంకా పోలేదు. ఇంటికి ఆనుకుని పశువుల కొట్టం ఉంది. దాంట్లో ఒకప్పుడు ఎన్ని డజన్ల పశువులు ఉండేవో కానీ, ఇప్పుడుమాత్రం రెండు ఆవులూ, రెండు గేదెలూ ఉన్నాయి.

ఇంకోపక్క రెండు ఎడ్లు కట్టేసి ఉన్నాయి. చేయటానికి పనేమీ లేనట్లు, పనిచేసి చాలా రోజులైనట్లూ



ఒక మూల పడుకుని నెమరువేసుకుంటున్నాయి.

ఇంకోపక్క కోళ్ళ కొట్టం ఉంది. దానినిండా రంగు రంగుల కోళ్ళు ఉన్నాయి. కోళ్ళపందాల మీద వరసిద్ధి కుటుంబానికి మోజు ఎక్కువ. దాన్ని నిరూపిస్తూ రకరకాల జాతుల పందెంకోళ్ళు ఉన్నాయి.

నిన్న సాయంత్రం రెండు కార్లు ఇంటికి వచ్చాయి. ఒక దాంట్లో మురారి, సౌందర్య, వరసిద్ధి, రమేష్ వస్తే రెండో దాంట్లో వినాయకరావు, ఈషిక, మృదుల వచ్చారు. వరసిద్ధి కొడుకు రామ్మూర్తి, అతని భార్య లక్ష్మి బైటకు వచ్చి అందరికీ స్వాగతం పలికారు.

వారి రాకకోసం ఆ ఇల్లు సాధ్యమయినంతగా

రాత్రికి రాత్రి మారదు

బాలీవుడ్‌లో హీరో హీరోయిన్లకు ఇచ్చే పారితోషికం నడుమ ఎంతో వ్యత్యాసం ఉందంటూ 'అకీరా' నాటి రోజుల్లోనే సోనాక్షిసిన్హా వ్యాఖ్యానించింది. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితి మెరుగైందా? అనడిగితే నవ్వులతో సమాధానం ఇచ్చింది.

"సమానంగా రావడానికి చాలా వ్యత్యాసం ఉన్నప్పటికీ పారితోషికం చెల్లింపుల్లో కొంతమేరకు అనుకూల దృక్పథం కనపడుతున్నది.

ఇప్పుడు చాలావరకు పర్వాలేదు. ఏ రంగంలోనైనా ఈ చెల్లింపుల పక్షపాతం ఎన్నో ఏళ్ళుగా వుంటూనే ఉంది. కాబట్టి, ఈ ధోరణి రాత్రికి రాత్రి మారిపోదు కదా" అని చెప్పింది.



నంది అవార్డులమీద హైదరాబాద్‌లో కూర్చుని విమర్శలు ఏమిటి! ఆంధ్రప్రదేశ్‌కి రాకుండా!

-నారా లోకేష్, ఎ.పి. మంత్రి

ముస్తాబై కొత్త సొబగులు దిద్దుకుంది. రాత్రి భోజనాల తరువాత అలసిన శరీరాలు త్వరగానే నిద్రకి ఉపక్రమించాయి.

అలారంమోతకు తప్ప నిద్రలేవటం అలవాటు లేని ఈషిక తెల్లవారకముందే మొదలయిన కోళ్ళ కూతలూ, కుక్కల అరుపులూ, గేదెల గోలకి నిద్రపోదామన్నా పోలేకపోయింది.

లేచి బయటకు వచ్చిన ఆమెకి వేపచెట్టు మీదకి ఎగబాకుతున్న వినాయకరావు కనిపించాడు. "ఏంటి తాతయ్యా? ఏం చేస్తున్నావ్?" ఆయన దగ్గరకు నడుస్తూ అడిగింది ఈషిక.



"పళ్ళు తోముకోవటానికి వేపపుల్లకోసం ప్రయత్నిస్తున్నాను" ఆయాసంతో రొప్పుతూ అన్నాడు వినాయకరావు.

"హాయిగా బ్రష్షుమీద పేస్టు వేసుకుని రోజూ చేసుకున్నట్లు బ్రష్ చేసుకోవచ్చు కదా..."

"రోమ్‌లో ఉన్నప్పుడు రోమన్‌లా ఉండాలి" ఇంకా ఎగురుతూ అన్నాడు.

"ఇప్పుడు రోమ్‌లోకూడా ఎవరూ రోమన్లలా ఉండటం లేదు. ఐనా, నువ్వూరుకో, నేను చూస్తాను" అని ఆయన్ని ఇవతలకి లాగి, తను వేపపుల్ల తెంపటానికి ప్రయత్నించింది ఈషిక.

కానీ, ఆమెకి కొమ్మలు అసలు అందలేదు. ఇంతలో ఆవలిస్తూ బయటకు వచ్చాడు మురారి. "అడుగో మురారి వచ్చాడు. తను కోసిస్తాడు. నువ్వు తప్పుకో..." అన్నాడు వినాయకరావు.

"ఏం కోయాలి?" అయోమయంగా అడిగాడు మురారి "పళ్ళు తోముకోవటానికి వేపపుల్ల"

"అదెంతపని" అని రంగంలోకి దిగాడు మురారి. ముందు రకరకాలుగా ఎగిరి చూశాడు. కొమ్మలు అందలేదు. దూరంగా బావి దగ్గర కనిపించిన స్టూల్ తీసుకొచ్చాడు. అది ఎక్కినా కొమ్మలు అందలేదు.

ఇంతలో లోపల నుండి వచ్చిన వరసిద్ధి కొడుకు రామ్మూర్తి. "ఏంటో! సిటీలో వాళ్ళు ఆలస్యంగా లేస్తారనుకున్నాను. నా బుజ్జిముండలకంటే ముందు మీరే లేచినట్లున్నారు" అంటూ కోళ్ళగూటివైపు నడిచాడు.

"ఆస్తి అంతా కోళ్ళపందాలకు తగలెట్టాడు. ఐనా తృప్తి తీరలేదు కాబోలు...ఇంకా వాటి ధ్యానమే! ఛీ... ఛీ..." అంటూ వరసిద్ధి వాళ్ళ దగ్గరకు వచ్చి, "వినాయకం... ఇటురా! ముందు ఒక కాఫీ తాగు ఈలోపు మురారి నీకు కావాల్సిన వేపపుల్ల తెంపుతాడులే" అనటంతో అటు నడిచాడు వినాయకరావు.

ఈషిక కూడా ఆయన్ని అనుసరించింది. వేపపుల్ల తెంచటానికి సతమతమవుతున్న మురారికి సహాయము చేయటానికి అటు నడిచింది మృదుల.

"మురారిగారూ! కిందనుండి పుల్ల తెంపటం కష్టం. చెట్టు పైకెక్కితే వారానికి సరిపడా పుల్లలు తెంచవచ్చు" సలహా ఇచ్చింది మృదుల.

ఆమె సలహా నచ్చి మెచ్చుకోలుగా చూశాడు మురారి. అయితే ఉత్త చేతులతో చెట్టు ఎక్కటం తనవలన అయ్యే పని కాదు. నిచ్చెన ఉంటే ఎలాగోలా ప్రయత్నించవచ్చు.

"మీరు ఇక్కడే ఉండండి. నేనువెళ్ళి నిచ్చెన పట్టుకొస్తాను" అని పశువుల చావిడివైపు నడిచాడు.

ఈలోపు ఆవలిస్తూ లేచికూర్చున్నాడు రమేష్ తనకిచ్చిన గదిలో. తనకి ఎందుకింత త్వరగా మెలుకువ వచ్చిందో అతనికి అర్థంకాలేదు. ఇంతకంటే రణగొణధ్వనుల మధ్యకూడా అతను ఉదయం తొమ్మిదివరకూ మంచం దిగడు.

ఆలోచనల మధ్య మొహంమీదకి పోయిన అతని చేతికి మూతి చుట్టూ తడి తగిలింది. అది అక్కడకి ఎలా వచ్చిందో అని ఆలోచిస్తుంటే... బయట నుండి ఉత్సాహంగా తోక ఊపుకుంటూ లోపలకు వచ్చిన టైగర్ కనిపించింది.

"అమ్మాయ్! అబ్బాయి కాఫీ తాగుతాడేమో చూడు" అన్న ఒక స్త్రీ కంఠం బయటనుండి వినిపించింది. తను నిద్రలేచిన విషయం ఆమెకెలా తెలిసిందో రమేష్‌కి అర్థంకాలేదు.

ఆ తరువాత అతని మెదడులో బల్బ్ వెలిగింది. ఈ కుక్క తన మూతిని నాకి నిద్రలేపి బయటకు వెళ్ళి తను నిద్రలేచినట్లు మొరిగివుంటుందని...

"నేను నీకు ఏం అపకారం చేశానని, నాకు ఈ శిక్ష?" అన్నాడతను టైగర్‌తో.

"భౌ, భౌ..." అంది అది. కాఫీ కప్పు తీసుకుని రూములోకి వచ్చింది లక్ష్మి. "సౌందర్యకి ఇచ్చి పంపుదామనుకుంటే అది ఇంకా నిద్ర లేవలేదు నాయనా!... అందుకని నేనే తెచ్చాను" కాఫీకప్పు అతని చేతికి ఇస్తూ చెప్పింది ఆమె.

"ఈ కుక్క..." అని రమేష్ఏదో మాట్లాడబోతుంటే ఆపి, "దానిపేరు టైగర్ నాయనా..." అంది ఆమె.

"మరి ఈ టైగర్ మీ అమ్మాయిని లేపలేదేమండీ" అడిగాడు కాఫీ సిప్‌చేస్తూ.

"దీనికి కొత్త మనుషులంటే భలే ప్రేమ. అందునా ఈసారి వచ్చినవాళ్ళందరిలో నువ్వే దానికి బాగా నచ్చినట్లున్నావ్??"

'దీనికి నచ్చితే ఏంటి? నచ్చకపోతే ఏంటి?' అనబోయి లక్ష్మి మాట్లాడిన మాటలకు ఆగిపోయాడు రమేష్. "మా ఇంట్లో ఎవరైనా కొత్త మెంబర్ జాయిన్ కావాలంటే ముందు దీనికి నచ్చాలి. అందుకే మా ఇంట్లోజరిగే అన్ని పెళ్ళిచూపుల్లో ఇదే ముందు కూర్చుంటుంది" మురుసుకుంటూ చెప్పింది ఆమె.

'రేపు మీకు మనవడో మనవరాలో పుట్టి వాళ్ళు దీనికి నచ్చకపోతే ఏమి చేస్తారు? గొంతు నులిమి బైట పడేస్తారా?' అని ఆవేశంగా అనబోయి, ఆవిడ ఏదో మాట్లాడటంతో ఆగిపోయాడు. "ఎంతోమంది కొత్త వాళ్ళు మా ఇంటికి వచ్చారు. ఎవర్ని చూసినా

ప్రతి రూపాయికీ లెక్క

కోట్లు గడిస్తున్నాను కదా అని లెక్కలేనట్లు ఖర్చు పెట్టేసే గుణం సుకుమారి శృతీహాసన్‌కు లేనే లేదట. "సంపాదించిన ప్రతిరూపాయి నాకు లెక్కే. నా ఆదాయవ్యయాలను ఒకటికి రెండుసార్లు లెక్క పెట్టుకుంటా. నా వంటి ఇండిపెండెంట్ భావాలు గలవారికి సేవింగ్స్ తప్పనిసరి.

అలాగే కెరీర్ ప్లానింగ్‌లోనూ జాగ్రత్తలు అవసరం. నేను సంపాదించుకున్న ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చుచేసుకుంటాను. పెద్ద కార్లలో ప్రయాణంచేస్తే ఎక్కువ ఖర్చవుతుందని చిన్నకార్లల్లోనే ప్రయాణం చేస్తుంటా" అంటూ సరికొత్త సంగతులు చెప్పుకొచ్చింది శృతీహాసన్.




గతంలో ప్రజలు పులిని చూసి భయపడేవారు. కాని ఇప్పుడు ఆవును చూసి భయపడుతున్నారు. ఇది గోసంరక్షకుల చలువే.

-లాలూ ప్రసాద్ యాదవ్, ఆర్.జె.డి. నేత







ఆనందపడనంత నిన్ను చూస్తే పడుతుంది నాయనా? మరిదానికి నీలో ఏమి కనిపించిందో?"అందామె.

'ఇంకా నయం... దీన్ని తిట్టి తరిమాను కాదు... ఇంతకీ నేను నచ్చవలసింది వీళ్ళకా? దీనికా?' అనుకున్నాడు రమేష్. ఇంతలో అతనికి కిటికీలో నుండి బయట ఒక ఇంట్రెస్టింగ్ దృశ్యం కనిపించింది.

భుజాన నిచ్చెన వేసుకుని వేపచెట్టు దగ్గరకు వెళ్ళిన మురారి దానిని చెట్టుకు ఆనించి చెట్టు పైకి ఎక్కటానికి ప్రయత్నిస్తున్నాడు. అతను పడకుండా మృదుల నిచ్చెన నేలకు తాటించి గట్టిగా పట్టుకుంది.

"ఎందుకు మురారి చెట్టు ఎక్కుతున్నాడు?" అన్నాడు రమేష్ కాఫీకప్పు పక్కనపెట్టి. అదే అదనుగా అతనిమీదకి ఎగిరింది టైగర్. అతను మూతి కడుక్కోవాల్సిన అవసరం లేకుండా అతనిమూతి అంతా చకచకా నాకి తన ప్రేమ చూపించింది.

"ఛీ! ఛీ!!"అని చీదరించుకుంటున్న రమేష్‌ని అది అసలు పట్టించుకోనేలేదు. పైగా ఎగిరి మంచంమీద అతని పక్కన కూర్చుంది. ఈడ్చిపెట్టి ఒకటి ఇవ్వాలన్న కోరిక అతనికి బలీయంగా కలిగిందికానీ, దానిని చూసి మురిసిపోతున్న కాబోయే అత్తగారిముందు ఆ పని చెయ్యలేక పోయాడుఅదేమీ పట్టించుకోని లక్ష్మి అప్పుడే కిటికీ బయటకు చూసింది. ఒక్కసారిగా ఆవిడ మొహంలో నవ్వు మాయమయింది.

మురారి, మృదుల దగ్గరదగ్గరగా ఉండటం ఆవిడకి ఇష్టంలేదేమో అనుకున్నాడు రమేష్. కానీ కారణం అది కాదని వెంటనే తెలిసింది. "ఆ నిచ్చెన మెట్లు అతుకుపెట్టి ఉన్నాయి. వాడు పడిపోతాడు" అంటూనే కిటికీ దగ్గరకి వెళ్ళి "మురారీ!" అని గావుకేక పెట్టింది ఆమె. అయితే మురారి అప్పటికే ఆఖరి మెట్టుమీద బలం పెట్టటం, అది విరగటం, అతను అక్కడనుండి కిందపడటం,పడుతూ పడుతూ తనతో పాటు మృదులని కూడా పడెయ్యటం వెంట వెంటనే జరిగిపోయాయి. మరికొన్ని క్షణాల్లో ఒక పెద్ద గుంపు కింద పడిపోయిన వారి చుట్టూ చేరింది.

కింద మురారి ఉంటే, అతనిమీద మృదుల ఉంది. అందరూ తలాఒకమాటా మాట్లాడుతూ పరామర్శలు చేస్తున్నారు. "బాగా దెబ్బ తగిలిందా?"

"లేచి నిలబడగలవా?"

"అడుగుతుంటే మాట్లాడవే? నా మాటలు అర్థమవుతున్నాయా?"

"ఇవెన్ని వేళ్ళో చెప్పు..." ఇత్యాది పరామర్శలకి కింద ఉన్న ఇద్దరిలో ఎవరిదగ్గరనుండీ జవాబు రావటం లేదు. నిజంగానే ఈ మాటలేవీ వినపడటం లేదు మురారికి. యవ్వనం వచ్చిన తరువాత మొదటిసారి ఒక స్త్రీని అంత దగ్గరగా చూస్తున్నాడు.

ఆమె ఎంత బరువు ఉంటుందో తెలియదుకానీ, వందగ్రాముల పూల పొట్లాంకంటే మాత్రం బరువు ఉండదని ఘంటాపథంగా చెప్పగలడు. ఏవో కొన్ని విద్యుత్ తరంగాలు ఆమె శరీరంనుండి అతని శరీరంలోకి ప్రవేశిస్తున్నాయి.

నాగస్వరానికి మైమరచిన నాగుపాములా ఆమె చూపులకు అతను బందీఅయిపోయాడు. ఆమె లేవాలని ప్రయత్నిస్తున్నా అతని చెయ్యి నడుము చుట్టి వుండటంతో లేవలేకపోతోంది.

ఎట్టకేలకు అతని చెయ్యి విడిపించుకుని లేచి ఇంట్లోకి వెళ్ళిపోయింది మృదుల.ఆకాశంలో ఫెటిల్లున మెరుపులు మెరిసినట్లనిపించింది మురారికి. ఆడదాని చేతిస్పర్శలో ఇంత మహత్తుంటుందా అనుకున్నాడతను.

తర్వాత తను కూడా లేచి నిలబడ్డాడు మురారి. అటూ ఇటూ నడిచి చూసి అన్ని అవయవాలూ బానే ఉన్నాయని సెల్ఫ్‌డిక్లేర్ చేసుకున్నాడు. ఈలోపు రమేష్ ఒక బారాటిబొంగు తీసుకువచ్చి నెలరోజులకి సరిపడా కొమ్మలు తుంచి వినాయకరావుకి ఇచ్చాడు. "నీ కొడుక్కంటే, అల్లుడే చురుకోయ్" అన్నాడు వినాయకరావు, వరసిద్ధితో.

కోపంతో కళ్ళు ఎర్రబడగా విసవిసా ఇంట్లోకి వెళ్ళిపోయిన ఈషికని చూసినతరువాతకానీ జరిగిన పొరపాటు అర్థంకాలేదు మురారికి.


ఆమెముందు మృదులతో అంత సాన్నిహిత్యంగా ఉండే తప్పు జరిగిపోయిందని అతనికి అర్థమైంది. చటుక్కున నాలుక కరచుకున్నాడతను. ఆ విషయం ఇంకెవరన్నా చూశారా అని అటూ ఇటూ చూసిన అతనికి వినాయకరావు కనిపించాడు. వెళ్ళిపోతున్న ఈషికని దీర్ఘంగా చూస్తున్నాడతను.

'షిట్...' అనుకున్నాడు మురారి. ఈషిక విసురుగా ఇంట్లోకి నడిచి అప్పటికే అక్కడ ఉన్న మృదులకు ఒక హైఫైవ్ ఇచ్చింది. ఇంతలో ఈషికకి ఆదిత్య నుండి ఫోన్ వచ్చింది. "ఎక్కడ ఉన్నావ్?" అడిగింది ఆమె. "మీ పక్కవీధిలో..." చెప్పాడు ఆదిత్య.

"నువ్వు చాలా ఫాస్టోయ్! రావటం లేటవుతుందేమో అనుకున్నాను. అప్పుడే వచ్చేశావే?" అంది ఈషిక. "నేనే కాదు, మా గ్యాంగంతా వచ్చింది. ఇక్కడ ఈషిక ఉంటే అక్కడ ఆదిత్య ఉండగలడా?"

"అక్కడ ఆదిత్య... ఇక్కడ ఈషిక. 'అఆఇఈ'.మన పేర్లు భలే సరిపోయాయి. గమనించావా?"

ఇంకా ఉంది



నేనెప్పుడు నా హోదాను దుర్వినియోగం చెయ్యలేదు. ప్రజల సొమ్ముతో దేశం వదిలి పారిపోలేదు.

-రాబర్ట్ వాద్రా, సోనియా అల్లుడు

నేనెవరో తెలుసా!

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పై రాసి స్వాతి చిరునామాకు 16 డిశంబరు 2017 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

సినిమాలు బాగా పాపులర్‌కానికాలంలో ప్రజలకు వినోదం అందించినవి నాటకాలే.ఆంధ్రదేశంలో లెక్కలేనన్ని నాటక సమాజాలు ఉండేవి. ఈ నాటకసమాజాలే నైజాంలోని పలుప్రాంతాలలోకి వెళ్ళి ప్రదర్శనలు ఇస్తుండేవి.

నాటకబృందాలు తమ సరంజామాతో ఒక ఊరి నుండి మరో ఊరికి వెళ్ళి విడిది చేసి, అక్కడి పెద్దల సహకారంతో నాటకప్రదర్శనలు ఇచ్చేవి. నాటి నాటక సమాజంలో మహామహులు వుండేవారు.

అటువంటి నాటక ప్రదర్శనల మధ్య విరామసమయంలో ప్రేక్షకులను కదలకుండా కూర్చోపెట్టేందుకు ఇతరత్రా ప్రదర్శనలు వుండేవి. ఆ ప్రదర్శనలు ఇచ్చే వారిలో ఒక పదేళ్ళలోపు పిల్ల ఆ రోజుల్లో ప్రేక్షకులను గొప్పగా ఆకట్టుకునేది.

నెత్తిమీద చిన్న పాత్ర ఒకటి పెట్టుకుని తెరమీదకు ఆ అమ్మాయి వచ్చిందంటే ప్రేక్షకులంతా చప్పట్లు చరిచేవారు. ఆ నెత్తిమీదున్న పాత్ర కింద పడకుండా, తన కాళ్ళ కదలికతో స్టేజిమీదున్న మట్టిని ఒకకుప్పగా చేర్చి దానిమీద ఒక సూదిని గుచ్చి, అలాగే కిందికి వంగి కనురెప్పలతో ఆ సూదిని పైకి తీసేది.

కింద వున్న ఒక కర్చీఫ్‌ని నోటితో పైకి తీసేది. ఇదంతా తలమీద పాత్ర కింద పడకుండా ఆమెచేసిన నృత్యం.రబ్బరుబొమ్మలా శరీరం వంపగలిగిన,ఒంపు సొంపులు ప్రదర్శించగలిగిన ఆ అమ్మాయి అంటే పడిచచ్చేవారు. ఆ అమ్మాయి లేదంటే ప్రదర్శన ముందుకు సాగనిచ్చేవారు కాదు ప్రేక్షకులు.

ఒకసారి రాయలసీమ ప్రాంతంలో ఈ ప్రదర్శనలు జరుగుతున్నప్పుడు వేరే కారణంతో ఆ అమ్మాయి స్టేజ్ ఎక్కలేనపుడు, ఒక డూప్ చేత ఆ ప్రదర్శన చేయించి తమ నాటకం సాగేలా చేసుకున్నది ఆ 'నాటక సమాజం'.

అలా ఆ రోజు ఆ అమ్మాయికి డూప్‌గా చేసిన అబ్బాయే ఆ తర్వాతికాలంలో 'సత్యసాయి బాబా'గా ఆధ్యాత్మికబాట అందించినవాడు.అలాతన డూప్‌కి ఆ తర్వాతికాలంలో ఆమె భక్తురాలైంది.

అలా నాటకప్రదర్శనలలో అద్భుతమైనగుర్తింపు సాధించిన ఆమె మహానటి కన్నాంబకు సమకాలీకురాలు. ఆ తర్వాతికాలంలో ఆమె కూడా సినీనటిగా ప్రధానపాత్రల్లో కొంతకాలం, ఆపైన తల్లి, ఇతర ముఖ్యపాత్రలలోనూ కనిపించింది.

సాధారణంగా ప్రజలు మెచ్చిన నాటకాలను సినిమాలుగా మలుస్తుంటారు. అయితే ఎన్టీఆర్ తాను నటించిన ఒక హిట్ సినిమాని నాటకంగా మలిచి ప్రదర్శనలు ఇచ్చాడు. అలా ఆయన తన 'జయసింహా' సినిమాలో ప్రదర్శనకు తోటినటిగా తీసుకు వెళ్ళింది ఈ తారనే.

ఎన్టీఆర్‌హీరో అయినాస్వయంగా నాటకప్రదర్శన ఇచ్చింది ఆ ఒక్క నాటకాన్నే. ఆ సినిమాలోని, నాటకంలో నటించింది కూడా ఆమే.

ఆమెకు సంగీతం వచ్చు. నృత్యం వచ్చు. అందమైన రూపం వుంది. ఆనాటి కళల ప్రదర్శనకు కేంద్రమైన గోదావరి జిల్లా ఆమెది. ఎనిమిది ఏళ్ళ వయసులోనే స్టేజ్ ప్రదర్శనలు ఇచ్చింది. అయితే ఆమెకు తల్లిదండ్రులెవరో తెలియదు. ఆ కాలంలో గోదావరి జిల్లాలలో మేజువాణి ప్రదర్శనలు వుండేవి. కళావంతులు ఆ ప్రదర్శనలు చేసేవారు.

తమ కళలతో ఉన్నతవర్గాలవారిని ఆకట్టుకుని, వారి అండన జీవితం వెళ్ళబుచ్చే సామాజిక వర్గం నుండి వచ్చింది ఆ అందాలభామ. నాటివరకు ఆ వర్గం వారిదే కళలమీద పట్టు.

20వ శతాబ్దపు ప్రారంభంలో గ్రామ్‌ఫోన్‌కంపెనీలు వచ్చినపుడు ఆ కళాకారుల పాటలు,పద్యాలనేరికార్డు చేసి విడుదల చేశారు. అన్నివర్గాల మహిళలు స్టేజ్ ఎక్కేందుకు ఇష్టపడని రోజుల్లో,పురుషులే స్త్రీపాత్రలు పోషిస్తున్నసమయంలో ఈ భామ స్టేజ్‌మీదికివచ్చింది. పలు దశాబ్దాలు తన ప్రదర్శనతో ఆకట్టుకుంది.

1.12.2017 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు :
1. వేటూరి ప్రభాకరశాస్త్రి, 2. పెదకళ్ళేపల్లి.
₹ 500/- బహుమతి పొందిన విజేత :
ఎస్.లక్ష్మీదేవి, W/o ఎస్.రాజు,
#39-61-బి, బాపూజీనగర్, కర్నూలు-518 001

ఆమె జనవరి 2, 1918న విజయవాడలో పుట్టిందని ఆమెను పెంచిన ఆమె ఒక చోటన నమోదు చేసింది. ఒక కళాకారుడు ఆమెను కూతురిగా స్వీకరించాడు. అమ్మాయిలను అమ్ముకునే కరువుకాలంలో ఒక అమ్మాయిని పెంచుకునేందుకు సాహసించిన, అందునా కళావంతుల బిడ్డకు ఒక స్థాయిని కల్పించినందుకు, ఒక మంచి కళాకారిణిని తెలుగువారికి అందించినందుకు ధన్యవాదాలు చెప్పాల్సిందే.

పదేళ్ళవయసులో చింతామణి పాత్ర పోషించి మెప్పు పొందింది. నాటకకళలో గుర్తింపు వచ్చి ఎదుగుతున్న సమయంలో పెంపుడు తండ్రి మరణం, ఎవరూ లేని ఆ పిల్లను డ్రామా కంపెనీలో తీసుకుని వచ్చే ఇబ్బందులవల్ల నాటక సమాజాలు దూరంగా పెట్టడం ఆమెను ఇబ్బందిలోకి నెట్టాయి.

నటన, సంగీతం, నృత్యం తప్పించి మరో లోకం తెలియని ఆమె పట్టుపట్టి ఒక నాటకసంఘంకొంటే మరొకటి అని వెళ్ళి చిన్న, పెద్ద పాత్రలు ఏవైనా అంగీకరించింది. పౌరాణిక నాటకాలు తగ్గి సామాజిక అంశాలతో కూడిన నాటకాలు వస్తున్న సమయంలో 'రంగూన్ రౌడీ' నాటకం ప్రదర్శనతో ఆమె కళాకారిణిగా స్థిరపడింది.

సామాజికంగా గౌరవం లేని వర్గం నుండి వచ్చిన ఆమెను పెళ్ళిచేసుకుంటానని ముందుకు వచ్చిన నాటకకంపెనీలోని హార్మోనిస్టుతో 13వ ఏటనే తాళి కట్టించుకుంది. ఆ దంపతులిద్దరు కలిసి సొంతంగా నాటకసమాజం పెట్టుకున్నారు.

ఎందరో కళాకారులకు వారి కంపెనీలో అవకాశం కల్పించారు. తర్వాతికాలంలో సినీరంగంలో కమెడియన్‌గా గుర్తింపు పొందిన పద్మనాభం, డ్యాన్సర్‌గా పరిచయమైన రాజసులోచనలు తొలిగా వారి సంస్థ ద్వారానే స్టేజ్ ఎక్కారు.

1935లో సినీరంగం ఆమెకు స్వాగతం పలికింది. ఆ రోజుల్లోనే ఆమెకు వెయ్యి రూపాయిల పారితోషికం ఇచ్చారు నిర్మాతలు. అప్పటికి ఒక నటీమణికి అంత పారితోషికం ఇవ్వడం ఒక రికార్డు. సత్యభామగా తొలిసారి తెరమీద కన్పించింది.

పాటలు, పద్యాలు వచ్చినవారే నాటి తారలు. ఆ తర్వాతికాలంలో కన్నాంబతో కలిసి నాటకాలు ఆడి వారిద్దరు మంచి స్నేహితులయ్యారు. భర్తకు సినీ రంగంలో సంగీతదర్శకుడిగా అవకాశం రావటంతో మకాం మద్రాసుకి మార్చి, విజయవాడ మద్రాసు మధ్య నాటకాలకోసం తిరుగుతూ నాటక కళ మీదున్న ప్రేమ వదులుకోలేదు.

'శిలప్పదికారం' అనే తమిళ కావ్యం ఆధారంగా తెలుగులో 'పత్ని' సినిమాను గూడవల్లి రామబ్రహ్మం ఆలోచించినపుడు కన్నగి పాత్రకు ఎంచుకున్నది ఈమెనే. అదే పాత్రను తమిళంలో కన్నాంబ చేసింది. ఆ రెండు సినిమాలు ఆ యా భాషల్లో హిట్ అయ్యాయి. 'చెంచులక్ష్మి' సినిమాలోనూ లక్ష్మిగా నటించి మెప్పించింది ఆమె.

1947లో భర్త మరణంతో, నలుగురు పిల్లల బాధ్యత మీదపడగా సినిమాలకు తాత్కాలికంగా దూరమైనా, ఆ తర్వాత తిరిగి క్యారెక్టర్ నటిగా నటించి మెప్పు పొందింది.

విజయావారి సినిమాలు 'మాయాబజార్,' 'మిస్సమ్మ', 'గుండమ్మకథ'ల్లో ఆమెను చూడగలం. 2002లో ఆమె ఈ లోకం నుండి వెళ్ళింది. త్వరలో ఆమె శతజయంతి వస్తోంది.ఇంతకీ...

1. ఆ నటి ఎవరు?

2. ఆమె భర్తతో కలిసి నడిపిన నాటక సమాజం పేరేమిటి?

డూప్

₹ 10,000 బహుమతి పొందిన కథ

"ఆ అమ్మాయెక్కడ..." అడిగాడు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్.

"వెహికల్‌లో ఉంది సార్..." చెప్పాను.

"షాట్ ఆ అమ్మాయిదే పిలుచుకురా..." పాట కోసం పూరీ కోణార్క్ అవుట్‌డోర్ వచ్చి అయిదురోజులవుతుంది. రెండురోజులు పూరీలో షూట్ చేసుకొచ్చి మూడురోజులుగా కోణార్క్‌లో కొనసాగిస్తున్నాం.

అదే ఆఖరిరోజు. సాయంత్రానికి అయిపోతుంది. కోడైరెక్టర్, ప్రొడక్షన్ ఎగ్జిక్యుటివ్ కొంతమందిని పురమాయించి తరువాత షాట్‌కోసం ప్రిపేర్ చేయిస్తుండటంతో వాళ్ళతోపాటు ఉన్నాను.

నాకు ఈ వాతావరణం కొత్త. బిటెక్ చదువుకొనొచ్చి సినిమా టెక్నిక్ నేర్చుకుందామని నిర్మాత తరపున రావటంతో కాదనలేక ఎప్రెంటిస్‌గా పెట్టుకున్నారు. సూర్యుని భార్యల్లో ఒకరైన మాయాదేవి మందిరంనుండి ముందుకు నడిచాను.

సూర్యదేవాలయపు శిధిల గర్భగుడి ప్రాంతాన్ని దాటి, అప్పట్లో భక్తులు బారులు తీరిన జగమోహానం ప్రక్కనుండి ముందుకెళ్ళి చెరోవైపున్న నాట్యమండపం భోగమండపం గుండా గుడిప్రాంగణం బైట ఉద్యానవనంవైపు నడిచాను. తిరిగి ఆ అమ్మాయితో వస్తుండగా, "ఈ జగమోహానం తప్పితే మిగిలిన వేటికీ పైకప్పులు లేవెందుకని" అడిగింది.

"దాదాపు 800 ఏళ్ళనాటి కట్టడమిది. అరవైయ్యేళ్ళుగా సముద్రపు ఇసుకతో కప్పబడి మట్టిదిబ్బగా మారిపోయినదాన్ని. వందేళ్ళక్రితం బ్రిటీష్‌వాళ్ళు తవ్వకాలు జరిపి వెలికితీశారు.

అన్నీ శిధిలమవ్వగా మిగిలిన ఈ జగమోహానం కప్పు కూలకుండా లోపల అంతా ఇసుకతో నింపమని అప్పటి బెంగాల్ గవర్నర్ ఆదేశించారు" చెప్పాను.

జగమోహానం మెట్లప్రక్కన విరిగిపోగా మిగిలిన గుర్రపు శకలాలను చూసి, "ఇటు నాలుగు అటు మూడు మొత్తం ఏడుగుర్రాలు వారంలోని ఏడురోజులకు సూటీలంటకదా..." అంది.

"ఔను... ఇటు అటు పన్నెండు జతల చక్రాలు పన్నెండునెలలకు ప్రతీకలు" చెప్పాను."ఇరవైనాలుగు గంటలకు చిహ్నాలని చెప్తారే" అంది.

"కావొచ్చు... రథం రూపంలో మందిరం రాళ్ళతో నిర్మించాలనుకోవటం ఎంత గొప్ప ఆలోచన..." ప్రశంసగా అన్నాను.


"అంతేనా. ఆ రాతిని తొలిచి దివ్యమైన అలంకరణలుగా మలచి ఓహ్.. చూడటానికి రెండు కళ్ళు చాలవు" పరవశంగా అంది.

"కళ్ళేమిటి... ఏళ్ళుచాలవు. భాషకందని భావాన్ని రాళ్ళపై రాశారన్నారు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్" చెప్పాను. స్పాట్ దగ్గరవ్వటంతో ఇద్దరం నిశ్శబ్దమైపోయాం.ఆమె ఒక డూప్.

అటువైపు షాట్ అయిపోయినట్టుంది. సందర్శకులంతా ఒక్కుమ్మడిగా ఇటువైపురాసాగారు.అందులో ఓ పదిమంది నా ఈడువాళ్ళు ఆ అమ్మాయిని ఉద్దేశించి ఏదో ఒరియా పాటపాడారు.ముసుగు చూడు... ముసుగందం చూడు... ముసుగున వున్న సొగసును చూడు' ఇదే బాణీలో... అప్రయత్నంగా ఆ అమ్మాయి నా చెయ్యి పట్టుకుంది.

"విప్పందే ఎలా చూసేది మచ్చా" వాళ్ళలో ఎవరో చేసిన కామెంట్‌కి అంతా గొల్లున నవ్వారు.

సందర్శకుల సమయం అయిపోవటంతో సెక్యూరిటీ ఆ గ్రూపుని అదిలించారు.



సందర్శకులు ఒక్కొక్కరు వెళ్ళిపోతుండటంతో ప్రాంగణం చాలావరకు ఖాళీ అయింది.

యూనిట్ వాళ్ళమే మిగిలాం. చీకటిపడుతుండటంతో చుట్టూ లైట్లు వెలిగాయి. మాయాదేవి మందిరందగ్గర కెమేరా పెడుతున్నారు.

వితౌట్ అవుట్ బ్రేక్ అనుకుంటాను. వెళ్ళాలో ఉండాలో అర్థంకాలేదు. ప్రొడక్షన్ బాయ్... (ఇప్పుడు బాయ్ ప్లేస్‌లో ఆఫీసర్ అంటున్నారు).

టిఫిన్ తెచ్చిపెట్టటంతో గర్భగుడి శిధిలాలప్రక్కన మెట్లపై ఆమెతో కూర్చున్నాను. తినటానికి అన్నట్టు ఆమె తలపై ముసుగు తీసింది. తింటూ షాట్ పెడుతున్నచోటే దృష్టి నిలిపాను. డ్యాన్స్ మాస్టర్ ప్రాక్టీస్ చేయిస్తున్నదాన్నిబట్టి అది హీరోయిన్ షాట్.

"అవునూ... పూరీ అంటే అక్కడ జగన్నాథుడు ఉన్నాడు. మరిక్కడ దేవుడే లేనప్పుడు కోణార్క్‌కి సూర్యదేవాలయమని అంత పేరెందుకు? ఇక్కడికి వచ్చేదాకా ఈ గుడిలో దేవుడు ఉండడని తెలీదు. కట్టడం పూర్తికాకుండానే పడిపోయిందటకదా"

"ఎవరన్నారు?" అని అడిగాను.

"మేకప్ అన్న" అని చెప్పింది.

శాంతారాం సూరపు

సెల్ : 94407 59448

"అదేంకాదులే... ఈ వెనుక శిధిలాలు కనిపిస్తున్నాయా... అక్కడ 230 అడుగుల ఎత్తయిన గర్భగుడి ఉండేదట. జగమోహనంకంటే వంద అడుగుల ఎత్తు" అని వివరించాను.

"పూరీలో గర్భగుడికూడా ఎత్తైనదే కదా"అంది.

"అవును 215 అడుగులు" చెప్పాను.


"అదిప్పటికీ నిలబడి ఉండటానికి ఇది పడిపోవడానికి కారణం?" అడిగింది.

"రెండు కారణాలు చెప్తారు..." అన్నాను.

"అవునవును... అదీ విన్నాను. ఎవరో సుల్తాన్ దాడి చేశాడని" అంది.

"కాలాపహాడ్" చెప్పాను. "అంటే ఇక్కడ దేవుడుండటం పూజలందుకోవడం జరిగేవన్నమాట"అంది.

"అదొక్కటేనా... ఉదయించే సూర్యకిరణాలు విగ్రహం నడుమ వున్న వజ్రంపైపడి కాంతులీనేవట... విగ్రహంకూడా గర్భగుడి పీఠానికి శిఖరానికి



గ్లామర్ తగ్గింది

ఎంచక్కా నాజూగ్గా తయారయిపోయిన పరిణీతి చోప్రా ఈ మధ్య తన అందం తగ్గిపోతున్నదని లబలబలాడిపోయింది.

ఇంతకూ విషయం ఏమిటంటే 'సందీప్ ఔర్ పింకీ ఫరార్' సినిమాకోసం ఏకంగా పదహారేసిగంటల చొప్పున షూటింగ్ ఎడతెరపి లేకుండా కొనసాగిందట. దీంతో పాపం అలసిపోయినట్లుంది.

"షూటింగ్ లొకేషన్‌లో పదహారుగంటలు గడిచిపోయాయి. నాలుగురోజులు ఇలాగే జరిగింది. నిద్ర లేదు. ఇన్ని రోజులు నిద్ర లేకపోతే గ్లామర్ తగ్గిపోతుంది కదా" అంటూ వాపోయింది.



అమర్చిన అయస్కాంత క్షేత్రాలమధ్య గాలిలో తేలియాడేదట..." చెప్పాను. "అబ్బ... అలా ఇప్పుడుంటే ఎంత బావుండేది. జన్మ తరించిపోయేది ఆ దృశ్యాన్ని చూసి" అని అబ్బురంగా అంది.

"ఆ అద్భుతంకోసం శిఖరంపై అమర్చిన 52 టన్నుల అయస్కాంత బలక్షేత్రానికి తర్వాతకాలంలో వచ్చిన పోర్చుగీసు ఓడలు గుర్రై నాశనం అవుతుండటంతో ఓడల వాళ్ళు ఆ అయస్కాంతాన్ని పెకిలించి నిర్మాణాన్ని చెడగొట్టారని, కట్టడానికి ఉపయోగించిన రాళ్ళు ఒక్కొక్కటిగా పడిపోయి దేవాలయం శిధిలమవుతుండటంతో అప్పటి ఖుర్దా రాజు విగ్రహాన్ని జగన్నాథ మందిరానికి తరలించాడని చరిత్ర" చెప్పా.

"కాలాపహాడ్ దాడిచేసినప్పుడు పూజారులు దొంగచాటున పూరీ చేర్చారని విన్నాను" అంది.

"ఏది నిజమో మరి" అన్నాను.

"మతం మాటేమో కాని... అద్భుతమైన కట్టడాల్ని పడగొట్టాలనుకోవటం పైశాచికంకదా" అంది.

"మతం మాటేమోకాని, అద్భుతమైన టాలెంట్‌ని అడుగున పెట్టాలనుకోవడంమాత్రం పైశాచికం కాదా" అడిగాను.

ఆమె వెంటనే మాట్లాడలేదు. తరువాత "పాలకుడైనా చాలకుడైనా ఆఫ్టరాల్ హ్యూమన్ బీయింగ్... భావోద్వేగాలకు బానిస" అంది నిట్టూరుస్తూ.

వెనుకనుండి వెలుగు జిగేలుమనటంతో ఇద్దరం ఒక్కసారి లేచాం.గర్భగుడి శిధిలాలదగ్గర షాట్‌ప్రిపేర్ చేస్తున్నారు. లైటింగ్ అరేంజ్‌మెంట్‌బట్టి తెలిసింది.

టాప్ ఏంగిల్ షాట్. డ్యాన్స్ అసిస్టెంట్లు పొజిషన్ చూసుకుంటున్న దాన్నిబట్టి ఆర్టిస్ట్ ఆ శిధిలాలపై డ్యాన్స్ చెయ్యాలి. అంటే షాట్ ఆ అమ్మాయిదే.ఆమె క్కూడా అర్థమైనట్టుంది. ఒంటిపై బురఖా తీసింది. మాయాదేవి మందిరందగ్గర షాట్ అయిపోయినట్టుంది. ఫ్లడ్‌లైట్లు ఆరిపోయాయి.

హీరోయిన్ అమాంతం ఆ వెలుగులోంచి ఈ వెలుగులోకి ప్రత్యక్షమైనట్టు అనిపించింది.

ఆ అమ్మాయిని అలా చూస్తుంటే అదే కాస్ట్యూమ్, అదే మేకప్... నఖశిఖపర్యంతం అదే పోలిక. ఈసారి హీరోయిన్ బురఖాలోకి మారి అటుగా వచ్చింది.

మేం కూర్చున్న మెట్లమీదుగా స్పాట్ దగ్గరికెళ్ళింది ఈమె. అప్పటికి జిమ్మి జిబ్ క్రేన్ అమర్చివుండటంతో మాష్టర్ రాగానే షాట్ రెడీ అయింది.

మాష్టర్ చెప్పిన మూమెంట్స్‌ని రెండుసార్లు ప్రాక్టీస్ చేసి టేక్‌కి రెడీ అయింది. షాట్ అరెంజ్ చేసినంత సేపు లేదు టేక్ ఓకే అవ్వటం.

"థాంక్‌గాడ్... కాళ్ళకేం లేకుండా ఈ రాళ్ళపై అడుగుపెట్టడమే కష్టమనుకుంటే మూమెంట్స్‌తో పరుగెత్తడం ఒకటి" గీరుకుపోయిన కాళ్ళపై స్ప్రే కొట్టుకుంటూ అంది-

ఈసారి షాట్ పరుగెత్తు కుంటూ నాట్యమండపం మెట్లెక్కి జగమోహనంవైపు చూడటం... ఆ అమ్మాయి తలమీదుగా ఉదయ రవికిరణం జగమోహనం ముఖ ద్వారంగుండా లోపలికి వెళ్ళినట్టు,విగ్రహంపైపడ్డ ఆ మిహిరమయూఖం వజ్రంద్వారా కాంతులీనుతున్నట్టు తర్వాత గ్రాఫిక్స్‌తో జతచేసి మొహంపై పడ్డ వెలుగులో హీరోయిన్‌ని రివీల్ చేస్తారు. అక్కడికి వెళ్ళే సరికి స్త్రై క్యామ్ రెడీగా ఉంది. జిమ్మి అరేంజ్ చేస్తున్నారు.



తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు పోటీ పరీక్షల్లో ర్యాంక్‌లు సాధించలేకపోతున్నారు.

-పి.నారాయణ, ఎ.పి. మంత్రి

ఆ అమ్మాయితో రెండు సార్లు పైకి పరుగెత్తించి స్త్రై క్యామ్ షాట్స్ తీసుకున్నాక, జిమ్మీతో తీసుకోవటానికి మళ్ళీ పైకి ఎక్కించారు.

లైటింగ్ ఇంకా అక్కడే ఉండటంతో హీరోయిన్‌పై షాట్స్ తీసుకుంటారని అర్థమైంది.

హీరోయిన్ ఫ్రేమ్‌లోనికి రావటంతో తిరిగి ఈమె బురఖాలోనికి మారింది. ఇద్దరం భాగమండపందగ్గర కూర్చున్నాం "అవునూ... ఇందాక మాటల్లో షాట్ రావడంతో షటప్పయ్యాం. ధర్మపాలుని కథ ఏదో ఉందంట కదా" అందామె.

"అవును బిశు మహారాణా అనే స్థపతి ఆధ్వర్యంలో 1200 మంది శిల్పులు పన్నెండేళ్ళు ఈ కట్టడంకోసం పనిచేశారుట. గర్భగుడి శిఖరాన్ని ఎలా నిలబెట్టాలో తెలియాక కొట్టుమిట్టాడుతుంటే ధర్మపాలుడనే పన్నెండేళ్ళ బాలుడు అతిపెద్ద అయస్కాంత బల క్షేత్రంలో నిలబెట్టొచ్చని పరిష్కారం చెప్పాడట.



ఆ చెప్పింది తన తనయుడని తెలియని బిశుతో పాటు ఆ పన్నెండువందలమంది, ఒక బాలునికి చేతనైనది తమకి చేతకాలేదని తెలిస్తే రాజా తమని బ్రతకనివ్వడని భయపడ్డారుట. తండ్రిని వాళ్ళని కాపాడ్డానికి ఆ బాలుడు ఆ శిఖరంపైనుండి నదిలో దూకి తనువు చాలించాడట"చెప్పాను.

"అంతమందిని కాపాడటానికి తను ప్రాణత్యాగం చెయ్యాలనుకోవటం... ఎంత సాహసం కదా..." ఆర్ద్రంగా అంది ఆమె. త్యాగం తప్పితే అందులో సాహసమేమిటో నాకు అర్థంకాలేదు.

"అప్పట్లో చంద్రభాగనది ఈ పక్కగా ప్రవహిస్తూ

సముద్రంలో కలిసేదట" నా ధోరణికి అడ్డు పడుతూ "నదులంతరించిపోయినా సముద్ర ముంటుంది. నేర్పరులు అంతరించిపోయినా నిర్మాణం ఉంటుంది. డూప్‌లంతరించిపోయినా సాహసం ఉంటుంది" తన ధోరణిలో అంది.

అలా అర్ధరాత్రివరకూ హీరోయిన్‌పైనే షూట్ చేశారు. అనుకున్న పని దాదాపు అయిపోయింది.

ఇంకా టైం ఉంది కాబట్టి మరో రెండుగంటలు ఈ అమ్మాయితో ఇంకొన్ని షాట్స్ తీసుకుని పేకప్ చెప్పారు. తొమ్మిది దాటినదగ్గరనుండి దేవాలయ ప్రాంగణం దాటి ఉద్యానవనం బయట రోడ్డుపై ఏదో గడబిడ వినిపిస్తుంది.

ఆ గ్రూపు ఇంకా ఇక్కడనుండి వెళ్ళినట్టులేదు. ఆ టెన్షన్ హీరోయిన్‌లో బాగా కనిపిస్తుంది. అందుకే పేకప్ చెప్పినా ఒంటిపై బురఖా తియ్యకుండా అలానే బయలుదేరింది.


DISHA PATANI Photography : NICK SAGLIMBENI Courtesy : MAXIM

ఈ అమ్మాయి తను బురఖా వేసుకోవాలో లేదో తెలియక తికమకగా ముందుండి నడిచింది.

హీరోయిన్ నేరుగా కారెక్కకుండా మా అందరికోసం పెట్టిన బస్ ఎక్కి కూర్చుంది. ఆమె ఆంతర్యం అర్థమైన పెక్స్ ఈ అమ్మాయిని ప్రొడ్యూసర్, డైరెక్టర్, కెమేరామెన్, డ్యాన్స్ మాస్టర్ వున్న ఇన్నోవా ఎక్కించాడు.

ఉద్యానవనం నుండి రోడ్డుమీదికి రాగానే వేగం అందుకున్నాయి మా వాహనాలు. అప్పటికే సఫారీపై రెడీగా ఉన్న ఆ గ్రూపుకి మా వెనుక రావటానికి మించి మధ్యలో దూరటానికి అవకాశం దొరకలేదు.

ఇక అక్కడినుండి భువనేశ్వర్ 65 కిమీ తెల్లారితే అందరికీ హైదరాబాద్ ఫ్లైట్, ట్రైన్ బుకింగ్స్ ఉన్నాయి. ఎంత కాదన్నా అయిదుగంటలకు అంతా అటు ఎయిర్‌పోర్టు, ఇటు రైల్వేస్టేషన్ చేరుకుంటాం. అందుకే, రాత్రి అందునా కొత్త రూట్‌కాబట్టి షుమారు వేగంతో వెళుతున్నాయి మా వాహనాలు.

వెనుక ఆ గ్రూపు ఎంత ప్రయత్నిస్తున్నా మా డ్రైవర్ ముందుకు పోనివ్వకుండా అడ్డగిస్తున్నాడు.

అర్ధగంట విశ్వప్రయత్నం చేసినమీదట ఆ గ్రూపు ఇక డెస్పరేట్‌గా ముందుకు వెళ్ళబోయి రోడ్డుప్రక్కన మైలురాయికి గుద్దుకున్నారు. వెనుక కనుచూపుమేర వరకూ మళ్ళీ వాళ్ళ జాడలేదు. బెడద వదిలినట్టు అనుకుంటుండగా ఉన్నట్టుండి ఒకటికొకటి సడెన్ బ్రేకులతో ఆగిపోయాయి మా వాహనాలు.

ఊరు మొత్తం రోడ్డుపై బైఠాయించారు. ముందు దారి దోపిడీ ఏమో అనుకున్నాను. వాళ్ళంతా ప్రొడ్యూసర్ కారు చుట్టూ గిరేసి డ్రైవర్‌ని దిగమంటున్నారు.

అదే కోరుకున్నా

సినిమాలో సాహసాలు, వెరైటీలు కంగనా రనౌత్‌కు అమిత ఇష్టంలాగా వుంది. 'మణికర్ణిక' షూటింగ్‌లో ఇంతకుముందు ముఖంమీద కత్తి గాయం తగిలింది. ఇప్పుడు మరోమారూ గాయపడింది. కుడికాలు బెణికింది.

గాయపడడం గురించి కంగన నవ్వులతో, ఇది భలేగా నచ్చిందని చెప్తోంది. దెబ్బతగిలితే ఇష్టపడడమేంటీ- అంటే "రెండు నెలలుగా నిరవధికంగా షూటింగ్ జరుగుతున్నది. ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకుందామంటే కుదరడంలేదు. గాయపడితే బావుంటుందని కోరుకున్నా. విశ్రాంతి తీసుకోవచ్చుగా" అని కిసుక్కుమన్నది.

తన వెనుక నలుగురం ఉండటంతో పెక్స్ వాళ్ళతో జోక్యం చేసుకోబోయాడు.

డ్రైవర్‌ని వదిలి అతడిని అటు ఇటు నాలుగు తోపులు తోసి ఉద్రేకపడ్డారు వాళ్ళు. వాళ్ళ మాటలు బట్టి నాకు కొంచెం కొంచెం అర్థమైంది.

ఆ పదిమంది గ్రూపులో ఇద్దరు ముగ్గురు ఈ ఊరువాళ్ళు. వాళ్ళు కాల్ చెయ్యటంతో వీళ్ళు కాపు కాసి మమ్మల్ని అడ్డగించారు.

అయిదు... పది... పదిహేను నిమిషాలు... వెనుకెక్కడో వాహనం ఆగిన శబ్దం. ప్రొడక్షన్ వ్యాన్ ఎక్కి దిగిన ఆ గ్రూపు ముందుకు పరుగెత్తుకొచ్చారు.

అక్కడ వున్న పదిమంది మా వాళ్ళని ఫిల్ట్ పట్టుకుని గుంజుతూ 'ఎవడ్రా డ్రైవర్' అడిగారు. ఎవరూ మాట్లాడలేదు. మనిషికో చెంపదెబ్బ తగిలించారు.

ఊరువాళ్లు కల్పించుకుని వాళ్ళనుండి మావాళ్ళని విడిపించి పంచాయితీ పెట్టారు. నేను వాళ్ళతో చెప్పిందంతా మళ్ళీ చెప్పమన్నారు. మాటలు పోగేసుకుంటూ అంతా చెప్పాను. మధ్య మధ్యలో ఆ గ్రూపు నామీదికి రాబోతుంటే ఊరువాళ్ళు ఆపారు.

ఆపై ఆ గ్రూపుతో డిస్కషన్ పెట్టారు. అందులో బాగా జుట్టు నెరిసిన పెద్దాయన నా దగ్గరకు వచ్చి "జరిగిందేదో జరిగిపోయింది... మావాళ్ళు ఆ హీరోయిన్‌ని చూడటానికి ముచ్చటపడుతున్నారు. ఒక్కసారి మాలోకొస్తే బావుంటుంది" అన్నాడు.

ప్రొడ్యూసర్ దగ్గరకెళ్ళి విషయం చెప్పాను.

"అదెలా కుదురుతుంది. హీరోయిన్ వాళ్ళలోకి వెళ్ళాక వాళ్ళేమైనా చేస్తే మన సినిమాయే కాదు, ఎన్ని సినిమాలు ఆగిపోతాయి... కొన్ని కోట్ల వ్యవహారం" ప్రక్కనే ఉన్న పెక్స్ కలుగజేసుకుని హీరోయిన్ తరుపున వకాల్తా పుచ్చుకున్నాడు.

"కోట్లు సంగతి ప్రక్కన పెట్టండి. ముందు ఒంటిపైన కోట్లు తొడుక్కోవటానికి మనం ఉంటామోలేదో చూడండి" అప్పటికప్పుడు ఆ పదిమంది చేతుల్లో ప్రత్యక్షమైన పెట్రోల్ క్యాన్‌లు చూపి అన్నాను.

అది చూసి నా గొంతులో తడారిపోతుండగా "మరి ఆ అమ్మాయి వస్తుందేమో అడిగి చూస్తాను" అనేసి అప్పుడే గుర్తువచ్చినట్టుగా "ఈ అమ్మాయి



అయినా ఓకే కదా... ఓ లక్ష ఎక్కువిద్దాం... మాట్లాడు" అన్నాడు పెక్స్.

హీరోయిన్ అయితే కోట్లు లెక్కేసి ఇతరులతో పాటు తన ప్రాణాన్ని లక్షకి బేరమాడుతున్న అతడిని చూసి ఏమనుకుందో ఈ అమ్మాయి చప్పున కారు దిగింది. ఆ పదిమంది గెలిచినట్టుగా అరుస్తూ కారు దగ్గరకి రాబోతుంటే ఆ అమ్మాయికి అడ్డెళ్ళాను.

నన్నుతోసి ఆమెను మోసుకువెళ్ళిపోయారు. వదలకుండా వెనుక పరుగెత్తాను. నన్నుచూసి ప్రొడక్షన్‌వాళ్ళు కూడా ఉరికారు. పిచ్చిపిచ్చిగా గంతులేసి ఎక్కడబడితే అక్కడ ఆమెను అద్దేసి ముద్దులెట్టేసి చీకట్లోకి పట్టుకుపోబోతుంటే అడ్డుకోబోతున్న మాకు ఊరు ఊరంతా సాయం వచ్చారు.

వాళ్ళ చేతుల్లోంచి ఆ అమ్మాయిని విడిపించి వాళ్ళకి దేహశుద్ధి చేసి తాళ్ళతో కట్టిపడేశారు. అక్కడ ఏం జరిగిందో అర్థమయ్యేసరికి ఆ బీభత్సానికి గుర్తుగా జుట్టురేగి బట్టలు చిరిగి ఒళ్ళు నలిగి పెదవులు చిట్లి హృదయవిదారకంగా ఉంది ఆ అమ్మాయి రూపం.

మావాళ్ళంతా వాహనాల్లోంచి ఎప్పుడు దిగారో హీరోయిన్ రివ్వున పరుగెత్తికువచ్చి తన ఒంటిపైన బురఖావిప్పి ఆమెకు తొడిగి అంజలి ఘటించి అక్కున చేర్చుకుంది. ధర్మపాలుడిది సాహసమన్న ఆ అమ్మాయి మాట నాకిప్పుడు బాగా బోధపడింది.


కథ ముగింపు వాక్యంగా :

ఫణంకోసం కాకుండా ఇందరి ప్రాణాలకోసం డూప్‌గా వెళ్ళటం డ్యూటీ అనుకుందేమో ఆ అమ్మాయి ముఖంలో అదోలాటి సంతృప్తి గోచరిస్తుండగా మా వాహనాలు ముందుకు కదిలాయి.



బెస్ట్ సెక్స్ టిప్స్

ఆరోగ్యానికి, అందానికి, ఆనందానికి దోహదపడుతుంది సెక్స్. తాజా పరిశోధనలు సెక్స్ ఎందుకు అవసరమో ఆరోగ్యపరంగా వివరిస్తున్నాయి. వారంలో రెండురోజులకు తక్కువకాకుండా సెక్స్‌లోపాల్గొనేవారికి గుండెపోటు సమస్యవచ్చే అవకాశం 45శాతం తక్కువగా వుంటుంది. దాదాపు 12 వేలమంది సెక్స్ ఆనందం, ఆరో గ్యంమీద సర్వేతర్వాతతేలిన విషయం. సెక్స్‌కి ముఖం వాచిన వారి గుండె ఆరోగ్యం త్వరగా చెడుతుంది.



Courtesy : OUTLOOK TRAVELLER

మెరుగైన ప్రదర్శన తమ బాధ్యతల్లో చూపించే ఉద్యోగ స్తులందరూ సంతృప్తికర లైంగిక జీవితం గలవారని ఓరెగాన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు తేల్చారు.

మనుషుల జీవితంలో సెక్స్‌కి వున్న ప్రాధాన్యత అటువంటిది. పడకగదిలో సంతృప్తికరంగా జీవించే వారికి రోజంతా ఎంతో ఉత్సాహంగా గడుస్తుంది. పనిమీద శ్రద్ధ, దృష్టికేంద్రీకరణవస్తుంది.

హార్వర్డ్ విశ్వవిద్యాలయ పరిశోధ కుల నివేదిక ప్రకారం సెక్స్‌తో ఆరోగ్యం మెరుగవుతుంది. నెలలో 21 రోజులు లేదా అంతకన్నా అధికంగా స్ఖలించే మగవారు ప్రోస్టేట్‌గ్రంధి క్యాన్సర్‌కి గురయ్యే అవకాశం 20శాతం తక్కువగా వుంటుంది.

ఎవరైతే ఎక్కువ సమయం సెక్స్‌లో పాల్గొంటారో వారికి తెలియని అందం, ఆకర్షణ వస్తుంది. ఆ

పద్ధతి వుంది

ఫోర్‌ప్లే లేకుండా సెక్స్‌ని అస్సలు ఇష్టపడరు మగువలు. నూటికి 95% మహిళలు ఫోర్‌ప్లే కావాలనటమే కాదు ఎంత ఎక్కువ సమయం ఫోర్‌ప్లేలో పాల్గొంటే అంత ఆనందం సెక్స్‌లో పొందుతామని చెప్పారువారు. లైంగికంగా ఆమెను సిద్ధంచేయాలంటే ప్రత్యక్షంగా వుండనక్కరలేదు.

దూరంగా వుండికూడా ఆమెను మానసికంగా సిద్ధం చెయ్యగలరు. దీనికోసం సెక్సీ సంక్షిప్త సందేశాలుపంపించండి. మీరు కలిసినప్పుడు ఏమి చెయ్యదలచుకున్నది, రొమాంటిక్‌గా ఎలా వుండదలచుకున్నది మాటలలో చెప్పండి.

ఫోన్‌ని ఇలాఉపయోగిస్తే సాయంత్రంవేళ ఆమె రొమాంటిక్ మూడ్‌తో సిద్ధంగా వుంటుంది.

విషయంగుర్తు పెట్టుకుని అందంగా వుండండి. జీవితంలో ఎన్నోరకాల కొత్త విషయాలు నేర్చుకుంటాం. నైపుణ్యాన్ని సంపాదిస్తాం.

అందుకోసం పుస్తకాలు చదువుతాం,ఇతరులను సంప్రదిస్తాం, సాధనచేసి సాధిస్తాం. సెక్స్ కళ ఒక నైపుణ్యమే. దానిని అన్నిరకాలుగా శ్రమపడి అందులో నైపుణ్యవంతుడనిపించుకోవాలి.

పుస్తకాలు, బొమ్మలు, ఇతరుల పాఠాల ద్వారా, స్వయంకృషితోసాధించాల్సినది సెక్స్‌లోనైపుణ్యత.

తెలుసుకోవాల్సినవి

శరీరంలోనిభాగాలు, శరీరతత్వంతో పాటుగా ఆమె మనసును చదవాలి, అర్థం చేసుకోవాలి. అలా తెలుసుకున్నవారితో సెక్స్ ఎప్పుడా అని ఆమె ఎదురు చూస్తుంది. లేకుంటే సెక్స్ అనేది యాంత్రికంగా తయారై, త్వరగా ముగిస్తే బాగుండు పడుకుందాం అనే ఆలోచన మొదలవుతుంది.


అద్దం ముందు ఆమెను నిలబెట్టి, వెనక నిలుచుని మెడమీద ముద్దులుపెడుతూ, నెమ్మదిగా ఆమె వస్త్రాలను ఒక్కమాటుగా తొలగించటం, తొలగించిన తర్వాత కనపడే ఆమె భాగాలను మెచ్చుకుంటూ, స్పృజించటం ఆడవారు ఎంతగానో ఇష్టపడే క్రీడ. ఒక్కొక్క భాగాన్ని ముద్దాడాలి.

పూర్తిగా వివస్త్రనిచేసి మొత్తం శరీరమంతా ముద్దులతో ముంచెత్తినప్పుడు ఆమె అందించే ప్రతి స్పందనలు మజాని పెంచుతాయి.

మహిళల లైంగికభాగాల గురించి తెలిసినవారందరికీ జిస్పాట్ అనే పదం తెలిసే వుంటుంది. నిజానికి అది ఒక 'స్పాట్' కాదు. అది ఒక ప్రాంతం.

ఈ భాగానికి రాపిడి కాదు ఒత్తిడి అవసరం. ఆ భాగంద్వారా ఆమెకు ఆనందం అందించాలనుకుంటే వేళ్ళను ప్రయోగించాలి.

బొటనవేలు, చూపుడు వేలు కలిపితే ఇంగ్లీషు అక్షరం Cలాగా ఏర్పడుతుంది. బొటన వేలు కిందికి వుండేలా ఆ 'C' రూపాన్ని ఆమె యోనిలోకి ప్రవేశపెట్టి 'జిస్పాట్' ప్రాంతంమీద ఐదుసెకన్లకు మించకుండా వత్తి వదిలేయండి. అలా పలుమార్లచేసి ఫలితం గమనించండి. స్పర్శకు అంత శక్తి వుంటుందా అని ఆశ్చర్యపోవద్దు. సరైన స్పర్శ తగిలితే ఆడవారిముఖంలో వెలుగు వెంటనే కనిపిస్తుంది.



అందుకు కారణం ఆమెను ప్రేరేపించిన ఆ స్పర్శవల్ల వారి శరీరంలో శక్తివంతమైన సెక్స్ హార్మోన్ ఆక్సీటాసిన్ ఉత్పత్తి అవుతుంది. దీనివలన ఆడవారిలో టెస్టోస్టిరాన్ స్థాయి పెరిగి ఆమెలో సెక్సీ కోర్కెలు పెంచుతాయి.

ఆమెకు ఇష్టమైన భంగిమ ఏదో తెలుసుకున్నారా! తాను పైన వుండే భంగిమను ఇష్టపడతారు. ఆ భంగిమలో ఆమెకు తృప్తి ఎక్కువ.

క్లైటోరిస్‌కి, జిస్పాట్‌కి కూడా పురుషాంగం తగిలే భంగిమ ఇది. ఈ భంగిమలో పురుషాంగ ప్రవేశం ఆమెలో అధిక తృప్తిని తెస్తుంది.

ఆమెను లైంగికంగా రెచ్చగొట్టాలంటే ముందుగా ఆమె మెదడుగురించి ఆలోచించండి. ఆమె మానసికంగా ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆదుర్దా వంటివి ముందుగా అర్థంచేసుకుని వాటిని తొలగిస్తే ఆమె రిలాక్స్ అవుతుంది. తర్వాత మీ ఇష్టం.

ఇద్దరికి ఇష్టమైన పాటలు ఎంపికచేసుకుని, వాటిని ఆమెకువినిపిస్తే మూడ్‌సులభంగామార్చగలరు.

ఆమెకు ఇష్టం కలిగించే విషయం, అందునా ఆమెకు సంబంధించిన విషయం చెప్పండి. సాయంత్రం వేళ అలాంటిమాటలతో ఆమెను మెచ్చుకుంటే రాత్రివేళ ఆమె దగ్గరవుతుంది.

స్నానం సమయంలో వీపు రుద్దటం అనేది ఒకరికొకరు అందించుకునే సహాయంగా భావించి పాల్గొనాలి. ఆ వీపుమర్దన సెక్స్‌కి నాంది అవుతుంది.

సెక్స్‌కి సంబంధించిన కొన్నిరకాల ఆట వస్తువులున్నాయి. వాటిని ఉపయోగించేందుకు ఏమాత్రం భయపడని మగవాడిని కోరుకుంటామని ఆడవారు చెపుతున్నారు. తమను ఎంతో రెచ్చగొడుతున్న ఆ పరికరాలను ముందుగా ఉపయోగించి ఆ తర్వాత పురుషుడు తన అంగాన్ని వాడటం మాకెంతో మజా ఇస్తుందంటున్నారు ఆడవారు. కండోమ్‌తో పాల్గొనేవారు కండోమ్‌మీద ఏదైనా లూబ్రికెంట్ రాస్తే అంత త్వరగా స్ఖలనం కాకుండా వుంటుంది.

లూబ్రికెంట్ ఎంత ఎక్కువ వుంటే అంత ఎక్కువసేపు సాగుతుంది. తీసుకునే ఆహారానికి సెక్స్‌కి సంబంధముంటుంది.

ఆర్జినిన్ కలిగిన పదార్థాలను తీసుకోవాలి. చేప, గుడ్లు, పాల ఉత్పత్తులు, విత్తనాలు, ఎండుపండ్లు ఆహారంలో భాగం చేసుకోవాలి.స్త్రీ శరీరంలోని ప్రతి భాగం పురుషుడి స్పర్శను కోరుకుంటుంది. 'అణువణువు నీదెగా' అంటుంది ఆమె శరీరం. అన్ని భాగాలకు సరైన న్యాయంచేసి నప్పుడే ఆమెకు తృప్తి.

స్త్రీలలో కనీసం 75% మందికి క్లైటోరిస్ ద్వారానే భావప్రాప్తి కలుగుతుంది.

శరీరంలోని పలుభాగాలద్వారా తాము భావప్రాప్తికి చేరతామని మహిళలు అంటారు.

అందులో యోని, క్లైటోరిస్, చనుమొనలు, గర్భాశయ ముఖద్వారం వంటివి వుంటాయి. అయితే స్పర్శతో రెచ్చగొట్టడం వంటి చిలిపిపనులు ఎన్నో సెక్స్‌సుఖంలో భాగాలు.

ప్రతిసారి ఫోర్‌ప్లేతోనే మొదలవ్వాలని లేదు. అప్పుడప్పుడు ఎటువంటి ముందస్తు మాటలేకుండా జరిపే సెక్స్‌ని మహిళలు మెచ్చుకుంటారు.

అటు వంటివాటిని 'క్వీక్కీ'లు అని చెవులో చెప్పుకుంటారు. గబగబా చేసిన, మజామజాగా చెయ్యగలిగిన క్విక్కీలను వదలవద్దు. సెక్స్ అనేది పరుగు పందెం వంటిదికాదు. ఎవరు ముందుగా పరిగెట్టి గెలుస్తారు అనేది పరీక్షించుకునేందుకు. ఇది నెమ్మదిగా ప్రతిఅడుగు ఆనందంగాఅనుభవిస్తూ,ఆనందం పంచుతూ వేసే నడకవంటిది. ఇక్కడ 'స్లో అండ్ స్టడీ విన్స్ ది రేస్' అనేది సరిగా వర్తిస్తుంది.

కేవలం మగవాడి కోణంనుండి సెక్స్‌ని ఆలోచించకండి. అతివేగంగా ముగించుకుని అవతలికి వెళ్ళాలనుకుంటే ఇబ్బందే మరి. పురుషాంగం రంధ్రాలు చేసే యంత్రంలాంటిది కాదు. గబగబా లోపలికి వెళ్ళి, తిరిగి బయటకు తేవటానికి. ఆమె కోరిక, ఇష్టత, స్పందనలకు విలువ ఇవ్వాలి.

సెక్స్‌లో పాల్గొన్న ప్రతిసారి దుస్తులు పూర్తిగా తొలగించి పాల్గొనాలని లేదు.అప్పుడప్పుడు దుస్తులు తీయకుండా కేవలం అవసరంమేరకు తప్పించి సెక్స్ చెయ్యటం ఆమెకు చాలా ఇష్టమైన విషయం అని గుర్తించండి. ఆడవారికి బాగా ఇష్టమైన మాటలు నిన్ను ప్రేమిస్తున్నాను అనేదే కాదు నువ్వు నాకు కావాలి అనేది కూడా. ఇక ఆమె అంగాల గురించి చెప్పటాన్ని ఇష్టపడుతుంది. ఆ కీలకమాటలు ప్రయోగించి చూడాలి తేడా అర్థమవుతుంది.

సెక్స్ అంటే కేవలం అంగప్రవేశం మాత్రమేకాదు. ఆమెను మాటలతో మత్తెక్కించటం, ముద్దులు స్పర్శతో రెచ్చగొట్టడం వంటి చిలిపిపనులు ఎన్నో సెక్స్‌సుఖంలో భాగాలు.

వివాహమైన తర్వాత కూడా దంపతులు ఏకాంతానికి సమయం పెట్టుకోవాల్సిందే. జంటగా బయటకు వెళ్ళి ఒకరితో మరొకరు పాత ముచ్చట్లు చెప్పుకుని, తమ మధుర అనుభవాలను నెమరువేసుకుని సంసారపు తొలిదినాలను నెమరువేసుకోవాలి.

దాంపత్యంలో వుండే ఆ 'వేడి'ని ఎప్పటికీ తగ్గనివ్వకూడదు.సంసారంలో సంవత్సరాలు గడిచిన తర్వాత దంపతుల మధ్య మాటలు తగ్గి సెక్స్ యాంత్రికం అవుతుంది. అటువంటి యాంత్రికతలోకి పడవద్దు.

దానిని దాటి బయటపడాలంటే తిరిగి పాత కబుర్లలోకి వెళ్ళండి. ఆ కబుర్లు ఇద్దరి మనసులను దగ్గరికి తెస్తాయి. ◆

భావప్రాప్తి

సన్నివేశం పండాలంటే క్లైమాక్స్ బాగుండాలి. సెక్సీ సన్నివేశపు క్లైమాక్స్ భావప్రాప్తి. ఆ విషయం అర్థంచేసుకునే తాము చేరి, ఆమెను చేర్చగలగటమే అసలైన సెక్సీ పరమార్థం.

పురుషుడు తన నాలుకతో క్లైటోరిస్ భాగాన్ని తాకి, ఒత్తిడి, రాపిడి తీసుకురావటాన్ని ఆడవారిలో అధికశాతం ఇష్టపడతారు.

ఆ ఆనందం వారికి బాగా అందించాలంటే పక్కకు తిరిగి పడుకోమనండి.ఆ భంగిమలో నాలుకతో చేసే ప్రయోగంలో తమకు ఆనందం పెరిగి, త్వరగా భావప్రాప్తికి చేరుతున్నామని 50 శాతం మంది మహిళలు చెపుతున్నారు.

ఆమెను తనలో ఒదిగిపోయేలా చేయటం మగవారు నేర్చుకోవాలి. పక్కమీద ఒకరి కొకరు దగ్గరగాజరిగి పడుకోవటంలోని భంగిమలను ఇంగ్లీషులో 'స్పూనింగ్' అంటారు.

రెండు స్పూన్స్ ఒకదానిలో ఒకటి ఇమిడినట్టే, స్త్రీపురుషులు అలా ఇమిడిపోవాలి. ఇది నిలుచుని అయినా చేయవచ్చు. అలా తమని మగవాడు దగ్గరకు తీసుకోవటాన్ని ఇష్టపడతామని 78 శాతం మహిళలు చెప్పారు.

క్విక్ సెక్స్ అనేది సమయానికి సంబంధించినదేకాదు. భిన్నంగా చేసేది ఏదైనా క్విక్కీ కిందికే వస్తుంది. పదిహేనునిమిషాలలోపు ముగించేమాటల సెక్స్, ఓరల్ సెక్స్, సెక్సీ ఆటవస్తువుతో జరిపే సెక్స్‌వంటివన్నీ క్విక్కీలే. అటువంటి క్విక్కీలను వదులుకోవద్దు.

లైంగికంగా మంచి మూడ్‌లో వున్నప్పుడు కండోమ్ కోసం వెతుకులాట ఆమెకు ఎంతో కోపం తెప్పిస్తుంది.

అందుకే కండోమ్ అవసరమనుకున్నవారు ముందుగానే అందుబాటులో పెట్టుకోవాలి.

ఒకరాత్రి ఎక్కువ సమయం రొమాన్స్‌కి కేటాయించి, ఆనందాన్ని, తృప్తి పొందటం ఆ తర్వాత ఐదుసార్లు వరసగా 'క్విక్' సెక్స్‌లో పాల్గొనటం తిరిగి ఒకరోజు ఎక్కువసేపు సెక్స్‌లో గడపడం శరీరానికి, మనసుకు మేలుచేసే పద్ధతి.

తొడలను గట్టిగా పట్టుకుని, ఆ తొడలమీద చేతులు కదిలిస్తూ, క్రమంగా చేతివేళ్ళతో యోని భాగాన్ని అలా సుతిమెత్తగా తాకి తీస్తుంటే నాకు చెప్పలేనంత కిక్ ఎక్కుతుంది అని చెప్పారు చాలా మంది ఆడవారు. మీ భాగస్వామికి ఇష్టమేమో గమనించండి. భావప్రాప్తికి ఎలా చేరామనేది కాదు ముఖ్యం. భావప్రాప్తిని ఎంత గొప్పస్థాయిలో అనుభవించామనేది ముఖ్యం.

కేవలం యోనిప్రవేశంవల్లనే భావ ప్రాప్తి వస్తుందని కాని, క్లైటోరిస్ మాత్రమే భావప్రాప్తికి చేరుస్తుందనిగాని అనుకోవద్దు. ఆ రెండు భాగాలు భావప్రాప్తికి తీసుకు వెళ్ళేవే. ఏమి చేస్తున్నామనేదానిమీద దృష్టిపెట్టండి. సాధారణ సెక్స్ అయినా, నోటితో చేసేది అయినా, చేతితో చేసేది అయినా ముందుగా ఆమెను క్లైమాక్స్ అనుభవానికి సిద్ధంచెయ్యండి.

ముద్దులు, శరీర భాగాలను తాకటం, మర్దన వంటివాటితో ఆమెను ఒక్కొక్క దశ పైపైకి తీసుకు వెళ్ళండి. సెక్స్‌కి క్లైమాక్స్ స్ఖలనం అనేది పురుషుడి భావన. స్ఖలనంతో తన బాధ్యత అయిపోయిందని పురుషుడు అనుకుంటాడు.



ఏక సమయంలో ఒక భాగంమీదకన్నా ఎక్కువ భాగాలమీద తన ప్రభావం చూపి, భావప్రాప్తిని పెంచే మొగ వాడిని మరింతగా ఇష్టపడతారు. అటువంటి అను భవం వారికి అందించే యత్నం జరగాలి.

ఆమెకు ఎలాకావాలో, పడకగదిలో వుండగా ఎలా చేస్తే బాగుంటుందో, ఏ భాగాలను ముట్టుకున్నప్పుడు ఆమెబాగా స్పందిస్తుందో తెలియక ఇబ్బంది పడుతున్నవారు ఆ విషయం ఆమెనేఅడిగి తెలుసుకోవటం కాదు, ఎలా స్పర్శించాలో చేసి చూపించమని అడగండి. తన చేతితో తన శరీరభాగాలను ఎలా తాకుతుందో చూసి నేర్చుకుని అదే పద్ధతిలో మీరు ఆ తర్వాత చేయటం సరైన పద్ధతి.



అక్కడ ఏం జరుగుతుంది

స్తనాలమీద ముద్దులు పెట్టండి. కాని చనుమొనల జోలికి వెళ్ళవద్దు. అసలు అవి లేనట్టుగా ప్రవర్తించండి. వాటిమీద వేడిగాలి తగిలేలా ముక్కు, నోటి నుండి ఊదండి. కాని వాటిని తాకవద్దు.

వాటిని తాకకుండా వుండటం చాలా కష్టమైన విషయమే.కానితప్పదు. అలా చెయ్యగలిగితే ఆమెలో మరింత కదలికలు వస్తాయి. ఆపలేక ఆమే వాటిని అందిస్తుంది. అవి అందుకోగానే భావప్రాప్తి కలుగుతుంది ఆమెకు.

కిందిభాగంలో చేసే పనులకు ప్రాధాన్యత అవసరమే. అయితే అక్కడ ఏం జరుగుతున్నది, ఏం చేస్తున్నామన్నది గమనించాలి.

ఆమె క్లైటోరిస్‌మీద చేతితో లేదా నాలుకతో చేసే ప్రయోగాలు చాలా కీలకం. క్లైటోరిస్‌ని నాలుక లేదా చేతివేళ్ళతో అలా రుద్దుతూ ఆమె భావప్రాప్తికి చేరుతుంటే చూడండి. సెక్స్‌లో మగవారి శక్తి, మహిళలు ఆశించేది ఒక్కటిగాలేదన్నది పరిశోధకుల మాట.

పురుషులలో అధికశాతం మూడునుండి ఏడు నిమిషాలలో స్ఖలిస్తారని, కాని మహిళలు అంతకన్నా ఎక్కువ సమయం జరిపితేగాని భావప్రాప్తికి చేరరన్నది పరిశోధకుల మాట. దీనికి కారణం అంగ ప్రవేశం సరిగాచెయ్యక పోవటం, ఏ ప్రాంతంలో రాపిడి కలిగించాలో ఆ ప్రాంతంలో తగలని విధంగా అంగాన్ని లోపలకదిలించటం.

కాని స్త్రీ తనకు లైంగికంగా తృప్తినిచ్చినవాడిని పట్టుకుని పడుకోవాలనుకుంటుంది. అందుకే దగ్గరికి జరుగుతుంది. ఆమెను అలా పొదివి పట్టుకోగలిగితే మనసులోని లైంగిక ఆనందం, తృప్తి మగువలలో 30% అదనంగా వుంటుంది. అటువంటి కౌగిలి ఆనందం ఇవ్వగలిగిన పురుషుడినుండి మళ్ళీ మళ్ళీ సెక్స్ కావాలనుకుంటారు ఆడవారు.

చేసిన పనిమీద ఫీడ్‌బ్యాక్ తీసుకోవటం సహజం. ఆఫీసులో చేసే ఆ పనినే సెక్స్‌లో భాగస్వామి నుండి తీసుకోవటంవల్ల తప్పొప్పులు తెలు స్తాయి. మరో సారి ఆ తప్పులు లేకుండా సెక్స్‌లో పాల్గొని ఆమెను సంతృప్తిపరచగలుగుతారు. ◆



అంగప్రవేశం జిస్పాట్ దిశగా జరిపి, పురుషుడి శరీర బరువు పైనుండి కిందికిరావాలేగాని ఆమె వైపుకు నెట్టకూడదు. దీని వలన మూత్రనాళం నొక్కబడి స్ఖలనం త్వరగా జరగదు.

సెక్స్ ఆనందాన్ని అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్ళాలంటే ఆమె అంగంమీదవేలితో ప్రయోగాలు చెయ్యాలి. మధ్య చూపుడువేళ్ళకు మంచిపాత్ర వుంటుందన్న విషయం మరువవద్దు.

ఆ రెండువేళ్ళతో క్లైటోరిస్ మీద రాపిడి, యోని లోపల కదలికలతో ఆమెను ఎంతో ఆనందపరచగలరు.

నాలుక, వేళ్ళు మార్చిమార్చి చేసే ప్రయోగం మధురమైనది. ఆమె మీద వున్నప్పుడు ఆమె శరీరంలో కదలికలు వస్తున్నా, వేళ్ళతో కింద చేస్తున్నప్పుడు ఆమెలోని స్పందనలు కనిపిస్తుంటే ఆమె వాటిని ఆనందిస్తున్నదని అర్థం.

శరీరంతో ఒత్తిడిని ఇవ్వాలి

ఆ శరీరపు కదలికలకు అర్థం తన శరీరంలో ఏ ప్రదేశంలో ఒత్తిడిని, స్పర్శను కోరుకుంటున్నదో ఆ భాగం పురుషుడికి తగిలేలా చేయటం.

దీనిని గమనించి, ఆమెకు అనుకూలంగా మీ శరీరంతో ఒత్తిడిని ఇవ్వాలి. సెక్స్ ఆనందంలో నాలుకకు వున్న పాత్ర చాలామంది గుర్తించరు.

నాలుకతో ఆమెకు అందించగలిగిన ఆనందం చాలా వుంటుంది.నాలుక పక్కభాగం లేదా నాలుక కిందిభాగంలోని గరుకు ప్రాంతాలతో ఆమెను బాగా తృప్తిపరచగలరు అంటున్నారు సెక్సాలజిస్టులు.

పడకగది అలంకరణ, వాసనలు, ప్రయోగాలు, కొత్తదనంవంటివి సుఖజీవన సూత్రాలలో భాగం.

సాధారణ భంగిమలలో సెక్స్‌తోపాటు ప్రయోగాత్మక సెక్స్ అవసరమే. చాలామంది మగవారికి ఇష్టమైనది వెనుకనుండి ప్రవేశం. ఇది కుక్కల భంగిమ అంటారు. అయితే ఈ భంగిమలో పురుషుడు వేగంగా కాక చాలా నెమ్మదిగా కదలాలి. ఆమెకు ఆనందం ఏ భాగంలో తాకినప్పుడు కలుగుతుందో దానికి అనుగుణంగా కదిలే స్వాతంత్ర్యం ఆమెకు ఇవ్వాలి.



ఆమె క్లైటోరిస్ భాగం ద్వారా తృప్తిని పెంచాలనుకునే వారు అది చేతివేళ్ళతో అయినా, నాలుకతో అయినా చెయ్యాల్సిన పద్ధతి భిన్నమైనది.

క్లైటోరిస్‌మీద నాడీ మొనలు ఒకే తీరున వ్యాప్తి చెందివుండవు. కాబట్టి ఆ క్లైటోరిస్ భాగంమీద కుడి, ఎడమలుగా, ఆ భాగం మీద గుండ్రాలుగా కదిలించాలి. అది సరైన పద్ధతి. లైంగికంగా రెచ్చగొట్టటంలో సువాసనలకు స్థానముంది.

అందుకే మన సంస్కృతిలో పూలను వాడతారు. ఆ పూలను పరుపుమీద పరవండి లేదా మార్కెట్‌లో దొరికే సువాసన స్ప్రేల పరుపుమీద చల్లండి. ఆ సువాసనలను ఆమె అంత దూరం నుండే పసిగట్టి, మీ కోరికను అర్థంచేసుకుని దరిచేరుతుంది.

కొత్తదనం ఏ విషయంలో అయినా కోరుకోనివారెవరుంటారు. అందులో సెక్స్, రొమాన్స్ విషయంలో కొత్తదనం కోరిక చాలా సహజం. కాబట్టి కొత్త ప్రదేశాలలో, కొత్త కొత్త పద్ధతులలో లైంగిక ఆనందం, అనుభవాలకు వేదికలను నిర్మించటం అవసరం.

పడకగది ప్రయోగాలలో ఆమె కళ్ళకు గంతలు కట్టి ముందుకు వెళ్ళటం సరికొత్త ప్రయోగం. తదుపరి ఏమి జరగబోతున్నది ఆమెకు తెలియదు. ఎటునుండి ఎలాంటి స్పర్శ అందుతుందో, తదుపరి ముద్దు ఏ శరీర భాగంమీద పడుతుందో తెలియని విధంగా ఆమెలో ఉత్సాహం నింపగలుగుతారు.

లైంగిక అంశాలకు సంబంధించిన సాహిత్యం, సి.డిలు భద్రంగా దాచుకునేందుకు కాదు. ఆనందంలో ఉపయోగించుకోవాలి.

పోర్నోఫిల్మ్స్, పోర్నో పుస్తకాలను మీరు చదివి నెమ్మదిగా వాటి విషయం ఆమెకు వివరించి పక్కన కూర్చోపెట్టుకుని చూపితే ఆమె స్పంద నలు మారి సెక్స్‌లో సహకరిస్తుంది.

సెక్స్ సమయంలో తమ భాగస్వామి ఇలా చేస్తే బాగుంటుందన్నకోరిక చాలామందికి వుంటుంది. అందులో ఆమె నుండి కోరుకుంటున్న ఏడు అంశాలు మీరు, మీ నుండి ఆమె కోరుకుంటున్న అంశాలు విడివిడిగా కాగితాలమీద రాసి వాటిని చీటీలుగా చుట్టి ఒక డబ్బాలో పెట్టుకోండి.

ఒక్కొక్క రొమాంటిక్ రాత్రినాడు అందులోనుండి ఒకదానిని బయటకు తీసి ఆ రాత్రి దానిని సంపూర్ణంగా అనుభవించండి. సెక్సీ అంశాలు సంయుక్తంగా వీక్షించటం తగినదే.

పుస్తకాలు అయినా, సినిమాలు అయినా సెక్సీపరమైన సన్నివేశాలను కలిసి చూస్తూ ఆనందించగలరు. అదే సమయంలో ఆ చిత్రాలనుచూస్తూ లైంగికకార్యక్రమంలో పాల్గొనటం ఒక పెద్ద థ్రిల్. స్త్రీలు పురుషుడి శరీరం నుండి వచ్చే వాసనలను చాలా సులభంగా పసికడతారు.

ఆ వాసనను ఇచ్చే రసాయనాలను ఫిరోమోన్స్ అంటారు. చెమటపోసినప్పుడు ఆ వాసన మరింత పెరుగుతుంది. ఆ వాసన మహిళల ముక్కులు మాత్రమే పసికడతాయి.

ఆ వాసన వారిని సెక్స్‌వైపు తీసుకువెళుతుంది. ఆ ప్రత్యేకవాసనను నిలబెట్టుకోండి.

ఆమె నేర్పిన ముద్దులు

ముద్దులు మీరు ఇవ్వటంకాక అప్పుడప్పుడు ఆమెను ముద్దు పాఠాలు నేర్పమనండి. ముద్దు విషయంలో ఆమెముందుంటే అది ఇద్దరికీమేలు. ఆమె నేర్పిన ముద్దులను ఆమె మీదే ప్రయోగించి ఆనందం రెట్టింపు చెయ్యగలడు.

ఒక్కొక్కరోజు ఒకరుచొరవ తీసుకునేలాఏర్పాటు చేసుకోండి.ఆ రోజంతా వారిదే సెక్సీ నాయకత్వం. వారిమాటప్రకారమే అంతా జరగాలి, ఆ రాత్రి అనుభవం చాలా మధురంగా ఉంటుంది.

మీలో కోరికలను ఆమె ఎంతగా రెచ్చగొడుతున్న విషయం చెప్పటంలో తప్పులేదు. అది అవసరం కూడా. అయితే లైంగికంగా ఇద్దరు పోటీపడి అనుభవిస్తున్న సమయంలో పిచ్చి ప్రశ్నలు వేసి ఆమె మూడ్ పాడుచేయకండి. ఎలా వుంది, భావప్రాప్తికి చేరావా లేదా అనే ప్రశ్నలు మధ్యలో అడిగి ఆమె అనుభవిస్తున్న మజాకి అడ్డుతగలవద్దు.

పడకగదిలో సాంకేతిక పరికరాలుంటే సెక్స్‌ని మరచిపోవటమే. సెల్‌ఫోన్, కంప్యూటర్‌లు ఒక సమయం తర్వాత దూరంగా వుంచండి.

ఎటువంటి శబ్దాలులేని ప్రశాంత వాతావరణంలో ఇద్దరు కబుర్లు, ఏకమవటం జరగాలేగాని బ్లీప్, బ్లీప్ శబ్దాలు అడ్డంకి కాకూడదు.

టి.సుదర్శన్

సీరియల్

వసంతసేనా చారుదత్తం

శకారుడిని సమీపించిన విటుడు, "కన్యాకుమారా! మంచి మాటలు చెప్పి, బండివాడ్ని నిలిపాను" అన్నాడు. "బావా! స్వాగతం! నాయనా బండీ, నీకూ స్వాగతం!" అన్నాడు శకారుడు.

"చిత్తం" అన్నాడు బండివాడు.

"నేను నీ దగ్గర దాచినదానిని తిరిగి అప్పగించు" అన్నాడు విటుడు కటువుగా. "దాచిందేమిటి?" తనకేమీ తెలియనట్లు అడిగాడు శకారుడు. "వసంతసేనను!"

"పోయింది!" "ఎక్కడికీ?"

"నీ వెనకాలే!"

"ఆమె అటువైపు రాలేదే?" అనుమానంగా అడిగాడు విటుడు.

"నువ్వు ఏ దిక్కుకు వెళ్ళావు?"

"తూర్పువైపుకి"

"ఆమె,దక్షిణం వైపుకు వెళ్ళింది"

"కాదు, నేనే దక్షిణం దిక్కుగా వెళ్ళాను" "అయితే, అది ఉత్తరం వెళ్ళివుం టుంది"

"ఆమె వెళితే, నువ్విక్కడ ఏం చేస్తున్నావు? నువ్వామెను ఊరకే పంపివుండవు. ఆమె వెళితే నువ్వు ఊరుకుండేవాడివా? కంగారు కంగారుగా మాట్లాడుతున్నావు! నా మనస్సు స్థిమితంగా లేదు. కీడు శంకిస్తోంది. జరిగిందేదో నిజం చెప్పు?"

"నా కాళ్ళు బావ బుర్రమీద పెట్టి ఒట్టుపెట్టుకుంటున్నాను. మనస్సు కాస్త పదిలపరుచుకో. ఇదిగో! ఇక్కడ చంపేశాను" అని అన్నాడు శకారుడు వికటంగానవ్వుతూ. విటుడు విచారంగా, "నిజంగానే చంపేశావా?" అడిగాడు.

"నామాట మీద నమ్మకం లేకపోతే, రాజుగారి బావమరిది మొదటి పరాక్రమం అదిగో! చూడు" అంటూ చూపించాడు శకారుడు.


కొద్దిదూరంలో ఆకులమధ్య నేలపై పడివున్న వసంతసేనను చూసి, "అయ్యయ్యో దౌర్భాగుణ్ణి! ఎలాంటిపని చూడవల్సివచ్చిందే!" అంటూ విటుడు సొమ్మసిల్లి నేలమీద పడిపోయాడు.

"హీ... హీ... హీ... బావ కూడా చచ్చిపోయాడు" అన్నాడు.

బండివాడు విటుడిని లేపుతూ, "లేవయ్యా, లే! తెలివి తక్కువవాడ్ని, బండి తోలి నేనే మొదట ఆమెను చంపేశాను" అన్నాడు బాధతో.

విటుడు కాసేపటికి తేరుకొని, లేచి నిలబడి, "హా! వసంతసేనా! దయావాహినీ పోయావా తల్లీ! ప్రేమ ఇక్కడినుంచి తన స్థిరమైన చోటికిపోయింది! ఓ సుముఖీ! నువ్వు నగలకే నగవు! క్రీడలతో కళకళలాడేదానవు.

సౌజన్యానికి నదివి! చిరునవ్వుల తిన్నెవు! మా వంటి వారిని ఆదరించేదానవు. శృంగారసౌందర్యనిధివి. అయ్యయ్యో, నశించిపోయావా?" అని ఏడ్వసాగాడు. "ఓరీ! ఈ ఘోరకార్యంచేసి ఏం సాధించావు? మాయ ఎరుగని నగరలక్ష్మిని చంపేశావు కదరా! ఈ దుష్కార్యాన్ని నువ్వు ఎవ్వడిమీదైనా తోయగలవు. నీతో స్నేహం రద్దు" అని విటుడు అక్కడి



ఖిలందర్

జరిగిన కథ (12)

ఆర్యకుడికి అభయమిచ్చిన చందనకుడు మరో సేనాధిపతియైన వీరకుడితో గొడవపడతాడు. ఆర్యకుడి గొలుసులు తొలగించి అతడిని బంధవిముక్తుడ్ని చేస్తాడు చారుదత్తుడు.

చారుదత్తుడి స్నేహాన్ని కోరుతూ అతనికి కృతజ్ఞతలుచెప్పి వెళ్ళిపోతాడు ఆర్యకుడు.

ఉద్యానవనంలోని చెరువుదగ్గర బట్టలు ఉతుక్కోవడానికి వచ్చిన బౌద్ధబిక్షువుని అటకాయించి దండిస్తాడు శకారుడు.

పక్కనేవున్న విటుడు అడ్డంపడతాడు. వసంతసేనను తీసుకువస్తున్న బండి, శకారుడి ముందు ఆగుతుంది. వసంతసేన శకారుడ్ని కాలితో తన్నుతుంది.

వసంతసేనను చంపెయ్యమని చెబుతాడు శకారుడు, విటుడితో. అందుకు విటుడు, బండివాడు ఇద్దరూ ఒప్పుకోరు.

శకారుడు, వసంతసేన గొంతు పిసికి ఆమె మీద ఎండుటాకుల్ని కప్పుతాడు.

ఇక జరగబోయేది చదవండి.

నుండి వెళ్ళిపోబోతుంటే, శకారుడు అతడ్ని పట్టుకున్నాడు.

"పాపీ,నన్ను ముట్టుకోకు.ఇంక నీతో వాదనలు నాకనవసరం. పోతున్నాను నేను" అన్నాడు విటుడు.

"ఒరేయ్,వసంతసేనను చంపి,నన్ను తిట్టి నువ్వెక్కడికిరా పరిగెత్తుతావు? నాలాంటి అమాయకుడు దొరికాడనా?" "ఏడిశావులే!"

"నీకు నూరు సువర్ణాలిస్తాను. పదహారుంబావు ఫణాలిస్తాను. హత్యకు సంబంధించిన నా పరాక్రమాన్ని నరమానవుల్లో ఎక్కడా చెప్పకూడదు"

"ఛీ! ఛీ! అవన్నీ నువ్వే దాచుకో"

"పాపం శమించుగాక!" అన్నాడు బండివాడు.

శకారుడు వికటంగా నవ్వాడు.

"నీకిష్టం లేకపోతే పోనీ, నవ్వితే నవ్వు, అవమానం పాలుచేసే నీ స్నేహం పోతే పోనీ!నాకెప్పుడూ నీ స్నేహం అక్కర్లేదు. గుణంలేని వింటిబద్దలా నిన్ను వదిలేస్తున్నాను" అన్నాడు విటుడు.

"బావా! కోప్పడకు! కోప్పడకురా.ఈ చెరువులో దిగి,జలక్రీడలాడుదాం!"

"ఏం పాపం,ఎరక్కపోయినానీవంటి వాడితో తిరుగుతూ వుంటే, జనులు నన్నుకూడా పాపి అంటారు. నగరస్త్రీలు అనుమానించి, ఓరకంటితో చూస్తుండగా, స్త్రీ హత్యాపాతకివి నీతో ఎట్లా తిరగను?" అని,

జాలిగా "వసంతసేనా! అమ్మా! ఇంకో జన్మలో గొప్పచరిత్ర గల నిర్మలమైన కులంలో పుట్టు" అని దుఃఖించాడు విటుడు.

"నా పుష్పకరండక ఉద్యానవనంలో వసంతసేనను చంపి, ఎక్కడికి పరిగెత్తుతున్నావురా! మా బావగారి దగ్గర నిన్ను రచ్చకీడుస్తాను!" అని శకారుడు విటుడి జుట్టు పట్టుకున్నాడు.

"ఓరీ, మూర్ఖుడా! ఆగు" అని విటుడు తన ఒరనుండి కత్తి తీశాడు.

"ఏమిరోయ్, భయపడిపోయావా?"

"ఇక నీ దగ్గరుంటే నాకు పిచ్చిపడుతుంది. కోపంతో నిన్ను చంపి, నేను హంతకుడ్ని కాలేను" అని, అక్కడి నుండి అతడు శర్విలకుడు, చందనుడు వున్న చోటికి బయలుదేరాడు.


"చావు, ఒరే బండీ! నాయనా! నేనేం చేశానురా?" "బాబూ! మహా గొప్ప కానిపనిని చేశారు"

"ఒరేయ్, నువ్వు కూడా కానిపనిని చేశానని అంటావా? ఇదిగో ఇలారా. ఈ ఆభరణం ఇస్తున్నాను, తీసుకో. అలంకరించుకునే సమయాల్లో ఇవి నావి. కానప్పుడు నీవి" "బాబూ! అవి మీకే రాణిస్తాయి. నాకెందుకూ?"

"అయితే పద. ఈ ఎద్దుల్ని తీసుకొని వెళ్ళి నా మేడపైభాగంలో వుండు. ఇదిగో నేనూ వస్తున్నాను"

బండివాడు వెళ్ళిపోయాడు.

'తన బాగు చూసుకొని బావ వెళ్ళిపోయాడు. ఈ బండివాడిని మేడపైభాగంలో సంకెళ్ళతో బంధించి పడేస్తాను. ఇలా ఈ రహస్యం దాగుతుంది. ఇక పోదాం! కానీ ఈమె నిజంగా చచ్చిందో లేదో!?





అమ్మ పాత్రకు సై!

'గుండె జారి గల్లంతయిందే' ఫేమ్ ఇషాతల్వార్ తల్లిగా నటించడానికి అంగీకరించి అబ్బురపరిచింది. గత ఏడాది 'రాజా చెయ్యివేస్తే'లో తళుక్కున మెరిసింది.

ఇప్పుడీ మలయాళ సినిమా చేస్తోంది. "వైవిధ్యమైన పాత్రలంటే నాకు ఇష్టం. రెబల్ మాదిరి ప్రవర్తించే టీనేజ్ కూతురికి అమ్మగా నటిస్తున్నాను. షూటింగ్‌ను చాలా ఎంజాయ్ చేస్తున్నా. పృథ్వీరాజ్‌తో నటించడం ఓ అద్భుతమైన అనుభవం.

ఎప్పటినుంచో ఆయనతో కలిసి నటించాలన్న కోరిక ఉంది. అందుకే అవకాశం రాగానే అంగీకరించా" అని చెప్పింది.

సరిగ్గా చావకుంటే మళ్ళీ చంపుతాను' అని తనలో తానే గొణుక్కుంటూ వసంతసేనను కదిలించి చూసి, 'బాగానే చనిపోయింది' అంటూ ఎండుటాకులన్నింటినీ పూర్తిగా కప్పుతాడామె మీద.

బౌద్ధభిక్షువు ఉతికిన తన కాషాయ వస్త్రాన్ని చెట్టుమీద ఆరబెట్టబోయి, చెట్టుపైనున్న కోతులను చూసి, ఆ ప్రయత్నాన్ని మాని, భూమ్మీద ఆరబెడితే, దుమ్ము తగులుతుందని భావించి, ఎండుటాకులు గుట్టగా వున్న చోటికి నడిచి, వాటి మీద వస్త్రాన్ని వేసి, దానిమీద ఎగిరి పోకుండా వుండేందుకై ఒక చిన్న రాయి కూడా పెట్టాడు.

ఇక దానిపక్కనే కూర్చొని ధర్మాక్షరాలుచ్చరించాలనుకొని, తనను జూదరి నుంచి రక్షించిన వసంతసేనను ఒకసారి గుర్తుకు తెచ్చుకున్నాడా క్షణంలో! ఆమెకు తానెప్పటికీ ఋణ పడివుంటాననుకున్నాడు.

అంతలో అతడికి ఆ ఆకుల్లోంచి నిట్టూర్పులు వినిపించసాగినాయి. వాటిని పరిశీలనగా వింటూ, అతడు ఆశ్చర్యంగా అటే చూస్తుండిపోయాడు. ఎండకు బాగా ఎండిన ఆ ఎండుటాకులు కాషాయవస్త్రం తడితో మెత్తబడి అణుగుతున్నాయి.

వాటిలోంచి నీటిబిందువులుసన్నగా రాలి క్రిందికి చేరాయి. దాంతో వున్నట్లుండీ పెద్దాకులు పక్షిరెక్కల్లో కదులుతున్నట్లు కనిపించిందతనికి!

ఆ ఆకుల కిందనే పడివున్న వసంతసేన ముఖం మీద ఆ చినుకులు పడి, ఆమెకు స్పృహవచ్చింది. ఆమె తన చేతిని ఒకదాన్ని పైకెత్తింది.

ఆకుల మధ్యలోంచి లేచిన ఆచేతిని బౌద్ధ సన్యాసి చూస్తుండగానే, మరో చెయ్యిలేచి పైకితేలింది.

ఆ రెండు చేతులను జాగ్రత్తగా పరిశీలించి చూశాడతను. వెంటనే వాటిని గుర్తించగలిగాడు. అవి తనకు అభయమిచ్చిన వసంతసేన చేతులేననిఅతడు వెంటనే ఆకులన్నీ పక్కకు తొలగించి చూస్తేఅక్కడ వసంతసేన కనిపించిందతనికి. కళ్ళుతెరచి, ఆ బౌద్ధ సన్యాసిని చూస్తూ, "నీళ్ళు... నీళ్ళు..." మెల్లగా అడిగిందామె. అక్కడ నుంచి చెరువు దూరంగానే వుంది.

వెంటనే అతడు తన వస్త్రాన్ని ఆమె ముఖం మీదికిపిండాడు. వెంటనే వసంతసేన లేచి కూర్చొని గట్టిగా దగ్గుతూ, తన గొంతును, మెడను సరిచేసుకుంది.

అతడామెవైపు తన బట్ట చెంగుతో విసరసాగాడు.

"అయ్యా! ఎవరు నువ్వు? నా పాలిటదేవుడివి?" అందామె.

"అమ్మా! నేను జ్ఞాపకం లేనూ? మీరు నన్ను పదిసువర్ణాలతోకొన్నారు" అన్నాడా భిక్షువు వినమ్రంగా. "ఆ జ్ఞాపకం వచ్చింది. కానీ మీరు చెప్పినట్లు కాదు!" అందామె.

"అమ్మా! ఏమిటమ్మా మీకీ దుస్థితి?" విచారంగా అడిగాడా సన్యాసి.

"వేశ్యకు, ఆ వృత్తికీ తగిన కానుక!" అంది విచారంగా ఆమె.

"అమ్మా! లేలే... చెట్టు దగ్గర మొలచిన ఈ తీగ పట్టుకొని, మెల్లగా లే!" అంటూచెట్టుతీగను ఆమె కందించాడు. ఆ చెట్టుతీగను ఆధారం చేసుకొని, లేచి నిలుచుంది వసంతసేన.

"అమ్మా! ఈ చెంతవున్న విహారంలో నాకొక బౌద్ధ ధర్మ సహోదరి వుంది. అక్కడ కొంచెం తేరుకొని వెళ్ళవచ్చు. మెల్లగా నడవండి" అనిఆమెను ముందుకు నడిపించుకుంటూ వెళ్ళసాగాడు భిక్షువు.

ఆ తోట నుండి బయటికి రాగానే, ఆ బౌద్ధ సన్యాసినినీ, వసంతసేననీ వింతగా చూడసాగారు జనులు.

అది ఉజ్జయినీ రాజ్య న్యాయ మందిరం. శోధనకుడు పీఠాలన్నీ సిద్ధం చేశాడు. న్యాయమూర్తులతో న్యాయమందిరం సిద్ధంచేసిన విషయాన్ని చెప్పేందుకై అతడు బయలుదేరుతూ, ముందువైపుకు నిశితంగా చూశాడు. శకారుడు అటువైపే వస్తుండడం చూశాడు.

పరమ దుర్మార్గుడూ నీచుడైన ఆ రాజ శ్యాలకుడికి కంటపడ కూడదని అతడు పక్కకి ఒదిగి నిలుచున్నాడు. ఆడంబర వేషంతో శకారుడు లోనికి వెళ్ళే ముందుగా పరిపరివిధాలుగా ఆలోచిస్తూ నిలుచున్నాడు.

తనని తాను ఒకసారి పరికించి చూసుకుంటూ, తను తోటలో కూర్చొని నీళ్ళతో, జలంతో, పానీయంతో,

స్త్రీలతో, యువతులతో, ఆడవారితో కలిసి స్నానంచేసి, శుభ్రమైన అవయవాలతో గంధర్వుడిలా తాను స్నాననుకున్నాడు. తను తన వెంట్రుకల్ని ముడివేసుకుంటాడు మళ్ళీ క్షణంలో జారవిడిచాడు. ఆపై క్షణంలో సిగలాగి ముడుచు కున్నాడు. రాజుగారి బామ్మర్ది చిత్ర విచిత్రంగానే కనిపించాలన్న భావన అతడిది.

'విషమూలిక గడిలో ప్రవేశించిన పురుగు, తోవ వెతుక్కుని బయటపడినట్లు ఇవతల పడ్డాను. ఈ కానిపనిని ఎవరిమీద రుద్దనూ! ఓహో! జ్ఞాపకం వచ్చింది, దరిద్ర చారుదత్తుడిమీద



దీన్ని వేయవచ్చు. వాడు నిత్యదరిద్రుడు, కనుక వాడి మీద ఎవరికీ జాలి కూడా ఉండదు. ముందుగా తగువు రాయించాలి. అది ఎలాగంటే - చారుదత్తుడు వసంతసేనని గొంతు నులిమి చంపాడని!'

ఏది ఎలా చెప్పాలో, చెయ్యాలో ఆలోచించుకొని, శకారుడు న్యాయస్థానంలోకి అడుగుపెట్టాడు. న్యాయస్థానంలో



రాబర్ట్ వాద్రా, వీరభద్రసింగ్‌లాగానే నేనూ రాజకీయ బాధితుడిని.


-విజయ్ మాల్యా, వ్యాపారవేత్త

పీఠాలు చక్కగా అమర్చబడివున్నాయి. న్యాయమూర్తులు వచ్చేంతవరకూ అతడు వాకిట్లోనే కూర్చొని ఎదురు చూడసాగాడు.

శోధకుడు అది గమనించి మరో వైపునుంచి వెళ్ళిపోయాడు.

ప్రధాన న్యాయమూర్తి న్యాయమందిరంలోకి ప్రవేశించాడు. "శ్రేష్ఠి! కాయస్థా!" అని ఆయన పిలవగానే,శ్రేష్ఠి అక్కడ వాలాడు."చిత్తం" అన్నాడు.

"ఆహా! వ్యవహారస్థితి అంతా ఇతరులమీద ఆధారపడి వుంటుంది. ఒకరి మనస్సు గ్రహించి తగవులు పరిష్కరించడం న్యాయాదికారి అన్నవాడికి చాలా కష్టం! జనులు, న్యాయానికి దూరంగా జరిగిన సంగతి



DISHA PATANI, Photography : NICK SAGLIMBENI, Courtesy : MAXIM

కప్పిపెట్టి చెబుతారు. స్వాభిమానంతో ఎవ్వరూ తమ తప్పుల్ని న్యాయస్థానం ముందు చెప్పరు. ఉభయపక్షవాదాల బలంతో దోషాలు రాజుకంటుతాయి. ఇంత ఎందుకు, విచారణచేసేవారికి నింద సులభంగానీ, మెప్పు సులభం కాదు! న్యాయాధిపతి అంటే-శాస్త్రం తెలిసినవాడైవుండాలి.నేర్పుగా కపటం కనిపెట్టేవాడై వుండాలి.

మంచివక్తయి వుండాలి. న్యాయాధిపతికి కోపం వుండకూడదు. స్నేహితులైనా, బంధువులైనా, అందరిపట్ల సమంగా వ్యవహరించాలి. వ్యవహారం నడిచిన తీరుని చూసి నిర్ణయం చేయాలి. బలహీనుల్ని రక్షించాలి.

ద్రోహుల్ని శిక్షించాలి. ధర్మం తప్పకూడదు. దురాశను దరి చేరనివ్వకూడదు. ఉపాయం ఎరిగి, ఇతరుల మనస్తత్వాన్ని గట్టిగా పరిశీలించాలి.

రాజుగారికి కోపం రాకుండా చూసుకోవాలి" అంటూ చిన్న పాటి ఉపన్యాసమే ఇచ్చాడు ప్రధాన న్యాయమూర్తి.

"మీ గుణాన్ని దోషమని ఎవడంటాడు? అంటే, వెన్నెలను చీకటి అన్నట్లే అవుతుంది" అన్నాడు శ్రేష్ఠి కాయస్థుడు.

శోధనకుడు వారికి ఎదురొచ్చి నమస్కరించాడు. ప్రధానన్యాయమూర్తి ప్రతి నమస్కారం చేసి,

"నాయనా! శోధనకా! న్యాయ మండపంలోకి నడు" అన్నాడు.

"దయచేయండి" శోధనకుడు ముందుకు నడిచాడు. న్యాయమూర్తి ఎత్తైన పీఠంమీద కూర్చుంటూ, "శోధనకా! బయటికెళ్ళి ఎవరెవరు వ్యవహార నిమిత్తం వచ్చారో కనుక్కో!" అన్నాడు. శోధనకుడు వెనుదిరిగి, వాకిలి దగ్గర కూర్చున్న శకారుణ్ణి చూస్తూ,

"ఎవరయ్యా ఇక్కడ? తగవు పరిష్కారానికి ఎవరు వచ్చారో చూడమన్నారు న్యాయాధిపతులు" అన్నాడు.

శకారుడు సంతోషిస్తూ, "వచ్చారూ, న్యాయాధిపతులు. నేను ఉత్తమ నర మానవుణ్ణి. అపర శ్రీకృష్ణుణ్ణి. రాజు గారి బామ్మర్దిని. రాజుకు బామ్మర్దిని, నాకు పనివుంది"అన్నాడు శకారుడు.

"సరే, అయ్యా, నిమిషం ఉండండి. న్యాయాధికారికెళ్ళి విన్నవిస్తాను" అని లోనికెళ్ళాడు శోధనకుడు.

"అయ్యా! రాజశ్యాలకుడు ఏదో తగువు పరిష్కారం కోసం వచ్చానంటున్నాడ"ని విన్నవించాడు శోధనకుడు.

"ఏమిటీ? మొట్టమొదటే రాజశ్యాలకుడి పనా? సూర్యోదయంలోనే గ్రహణం పడితే, ఒక మహాపురుషుడికి వినాశనం అంటారు.

శోధనకా! ఆ వ్యవహారం ఏదో గొడవగా ఉంటుంది. కనుక, ఇప్పుడు మీ వ్యవహారం చూసుకోండని చెప్పు" అన్నాడు ప్రధానన్యాయమూర్తి నిర్మొహమాటంగా.

శోధనకుడు శకారుడి దగ్గరకువెళ్ళి, "అయ్యా! ఇప్పుడు వెళ్ళిరండి.మీ వ్యవహారం ప్రస్తుతానికి చూడ్డానికి అవకాశం లేదంటున్నారు న్యాయమూర్తి" అని చెప్పాడు.

ఆ మాటవినగానే శకారుడుకోపంతో ఊగిపోయాడు. "ఏమిటీ!ఇప్పుడు నా వ్యవహారంచూడరా? ఇక్కడ మరెవరు కూడా లేరే! చూడకపోతే, మా అక్క మొగుడు, మా బావ పాలకరాజుకుచెప్పి, అక్కకు,మా అమ్మకుచెప్పి, ఈన్యాయాధికారిని తీసివేసి ఇంకొకణ్ణివేయిస్తాను" అని వెళ్ళేందుకై సిద్ధమవుతాడు.

"అయ్యా! కాసేపు ఆగండి. ఈ సంగతి వెళ్ళి చెప్పివస్తాను" అని వెళ్ళి న్యాయమూర్తికి విషయం చెప్పాడు శోధనకుడు.

"వీడొట్టి మూర్ఖుడు. ఏమైనా చేయగలడు! సరే నీ వ్యవహారం ఇప్పుడే చూస్తారు, రమ్మని చెప్పు" అని విసుగ్గా అన్నాడాయన.

శకారుడి దగ్గరికి వెళ్ళి, "రమ్మంటున్నారు, రండి!" అని పిలిచాడు.

"ఏమిటీ, రమ్మన్నారా? మొదట నా వ్యవహారం చూడనన్నారే? అయితే నా మాట విని, హడలిచచ్చాడన్నమాట! దేవుడికైనా దెబ్బే గురూ!"అన్నాడు శకారుడు.తను చెప్పేదంతాన్యాయమూర్తి నమ్మేలా చేయాలనుకున్నాడు శకారుడు."సుఖం మాకూ మీకూ కల్గిస్తాను, కలిగించాను కూడా!" అన్నాడు.

తగువు పరిష్కారానికి వచ్చికూడా ఎంత పొగరును ప్రదర్శిస్తున్నాడో ఈ మూర్ఖుడనుకున్నాడు న్యాయమూర్తి. అయినా పైకి పెదవుల మీదికి చిరునవ్వును వలికిస్తూ, "కూర్చోవయ్యా!" అన్నాడు.

"ఈ చోటంతా నా స్వంతం. కనుక నా యిష్టం వచ్చినచోట కూర్చుంటాను. ఇక్కడా, అక్కడా కూర్చుంటాను" అంటూ చివరికి అతడు నేలమీద కూర్చున్నాడు.

"నీకు వ్యవహారం వుందా?" అడి

మంచి పుస్తకాలు

మంచి మంచి పుస్తకాలను సూచించమని అభిమానుల్ని అడుగుతున్నది శ్రియాశరణ్. "చక్కని ప్రభావం చూపగల జీవిత కథలు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, మంచి ప్రేమకథలను సూచించండి.

మర్డర్ మిస్టరీలు, హారర్ కథలు దయచేసి మాత్రం సూచించవద్దు. వీటిని చదవడంవల్ల ఏవీ నేర్చుకోలేం కదా.

అదే మంచి పుస్తకాలు చదివితే ఎన్నో విషయాలు తెలుస్తాయి. విజ్ఞానం పెరుగుతుంది. షూటింగ్ విరామాల్లో ఏ కొంచెం ఖాళీ దొరికినా ఏదో ఒక పుస్తకం చదువుకోవడం నాకు అలవాటు" అని ఎంతో ఉత్సాహంగా చెప్పింది శ్రియ.



వచ్చే సంవత్సరం జూన్‌కల్లా స్మార్ట్ సిటీలు ప్రజల కళ్ళముందు కనిపిస్తాయి.

-హర్‌దీప్‌సింగ్‌పూరి, కేంద్రమంత్రి



గాడు న్యాయమూర్తి."అవును" సమాధానమిచ్చాడు శకారుడు.

"అదేమిటో చెప్పు"

"చెవిలో చెబుతాను. మూకుడంత గొప్ప కులంలో పుట్టినవాణ్ణి. నా తండ్రి రాజుకు మామగారు. రాజుగారు మా తండ్రికిఅల్లుడు.నేను రాజుగారిబామ్మర్దిని.రాజుగారు నాకు బావ,మా అక్కకు మొగుడన్నమాట!"

"అదంతా తెలిసిందే! కులం గొప్పదనంగురించి చెబితే ఏం లాభం! గుణం గొప్పది వుండాలి గాని! మంచి నేలలోనూ ముళ్ళచెట్లు మొలుస్తాయి గదా! ఇక నువ్వొచ్చిన పని ఏమిటో చెప్పు" విసుక్కున్నాడు న్యాయమూర్తి.

"ఇదిగో చెబుతున్నాను, నేరం నేను చేసినా, రాజుగారు నన్నేమీ చెయ్యరు. మా అక్క పెనిమిటి, రాజు సంతోషించి నేను క్రీడించడానికీ, జలకాలాడడానికీ తోటలలో అన్నింటి కన్నా మేలైన 'పుష్పక రండకం' నాకు ఇచ్చారు. కావలిస్తే, ఎండబెట్టడానికి, పెంచడానికి,తుంచడానికి, రోజూ నేను అక్కడికి వెళుతుంటాను. తలవని తలంపుగా స్త్రీ శరీరం ఒకటి కనబడింది నాకు. లేవనూలేదు"

"ఐతే ఏ స్త్రీకి ఆ విపత్తు కల్గిందో తెలిసిందా?" అడిగాడు న్యాయమూర్తి.

"ఆహా! న్యాయమూర్తి గారూ! ఈ నగరానికి భూషణం, నూరుభూషణాలు గలది. ఆమెనెందుకెరగను?

ఎవడో దుర్మార్గుడు తుచ్ఛమైన డబ్బుకోసం, నిర్జనమైన పుష్పకరండక ఉద్యానవనానికి తీసికొచ్చి, బలవంతంగా చేతులతో గొంతుపిసికి ఆ వసంతసేనను చంపేశాడు.నేనుకాదు" అని అతడు నాలుక్కర్చుకున్నాడు.

> **వనరులూ వసతులూ కాదు ఎవరి విజయానికైనా ఆలోచనా విధానమే మూలం.**

"ఏమిటీ?రక్షకభటులు ఎంత అశ్రద్ధగా వున్నారూ? శ్రేష్ఠి-కాయస్థా! 'నేను కాదు' అనేమాట ఇతని వాఙ్మూలంలో ముందు వ్రాయండి"

కాయస్థ "వ్రాశానండి" అన్నాడు.

"అరేరే తొందరపడి వేడిపాయసం మింగినట్టు నా పీకలమీదికే తెచ్చుకున్నాను. ఐనా నేను రాజుగారి బామ్మర్దిని. ఎవరైనా నన్నేం చేయగలర"ంటూ, "న్యాయమూర్తిగారూ! నేను చూశానని చెబుతున్నాను. ఎందుకలా రాయిస్తారూ?"అని తన కాలితో,కాయస్థుడు రాసినదానిని చెరిపేశాడు శకారుడు.

శకారుడి వింతప్రవర్తనని చూస్తూ, "డబ్బుకోసం చేతులతో గొంతు నులిమి చంపినట్లు నీకెలా తెలిసింది? చూశావా?" అడిగాడు ప్రధాన న్యాయమూర్తి. "ఏమిటండీ! నగలుండవలసిన మెడ, నుదురు ఖాళీగా వున్నాయి. తక్కిన అవయవాలకీ నగలు లేవు. కనుక అలా అనుకున్నాను" అన్నాడు శకారుడు.

"అయితే కావచ్చు" హమ్మయ్యా బ్రతికాననుకుని గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు శకారుడు."ఏమయ్యా సాక్షులెవరు?" అడిగాడు శ్రేష్ఠి ధనదత్తు.

"ఈ వ్యవహారం రెండు విధాలుగా చూడాలి" అన్నాడు న్యాయమూర్తి.

"ఎట్లా?" ప్రశ్నించాడు ధనదత్తు.

"మాటల్నిబట్టి, విషయాన్నిబట్టి - వాదిప్రతివాదుల మాటలాలోచించి,విన్నవిషయాన్నిబట్టి, న్యాయాధికారియైన నేను నిర్ణయం చేయాల్సివుంటుంది" సమాధానంగా అన్నాడు న్యాయమూర్తి.

"ఐతే ఈ వ్యవహారం వసంతసేన తల్లిమీద ఆధారపడివుంది" అన్నాడు శ్రేష్ఠి ఆలోచిస్తూ, "అవును, శోధనకా! కావున నువ్వు వసంతసేన తల్లిని బెదరగొట్టకుండా పిల్చుకొనిరా!" ఆదేశించాడు న్యాయమూర్తి.

"చిత్తం!" అని అతడు అక్కడినుంచి వెళ్ళాడు."ఆవిడ వచ్చేదాకా వేచివుండాల్సిందే" అన్నాడు న్యాయమూర్తి శకారుడితో. శకారుడు తన దున్నపోతు తలతో ఊకొట్టాడు. కొద్దిసేపటికే బండ్లో వసంతసేన తల్లిని పిల్చుకొని వచ్చాడు శ్రేష్ఠి ధనదత్త.

వసంతసేన కాలక్షేపానికి మిత్రుడింటికి వెళ్ళివస్తానని వెళ్ళింది. ఇతడేమో న్యాయమూర్తి పిలుస్తున్నాడని వచ్చాడు. జరగరానిదేమైనా జరిగిందేమోనన్న అనుమానం వచ్చింది వసంతసేనతల్లికి. భయపడుతూనే ఆమె న్యాయస్థానంలోకి అడుగుపెట్టింది.

న్యాయమూర్తిని చూస్తూ, "ఆర్యులకు శుభం కలుగుగాక" అంది వసంతసేన తల్లి వినమ్రంగా తనరెండుచేతుల్ని జోడించి.

ఇంకా ఉంది

వారఫలం

డిశంబరు 7 నుండి 13, 2017 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064



మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ప్రయత్న కార్యములు అనుకూలిస్తాయి. గత ప్రయత్నములు ఫలించుటచే సంతృప్తిని పొందగలరు. ప్రభుత్వతరహా వ్యవహారాలందు అనుభవజ్ఞుల సలహాలకు ప్రాధాన్యతనీయండి. అధికారులతో మీ పరిధిలకు లోబడి వ్యవహరించుకోవాలి. ఆర్థికమైన అనుకూలతలుంటాయి. మీ బాధ్యతల పట్ల అంకితభావములతో వ్యవహరించుకోగలరు. గృహమునందు నూతన సదుపాయాలు ఏర్పరచుకోగలరు. సోమ, బుధ వారాలందు ముఖ్యమనుకొన్న పనులను చేపట్టుకోండి.



వృషభం: కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా. వృత్తి-వ్యాపారాలందు మార్పులకై ప్రయత్నాలు ఆశావహకంగా సాగుతాయి. ఆదాయ వృద్ధికై మీ యోగ్యతలను పెంచుకొనేందుకు యత్నములు చేయగలరు. శ్రమ-ఒడలికలు గోచరింపబడుచున్న దీక్షతో పట్టుదలలు వహించగలరు. మనోధైర్యములుంటాయి. ఆరోగ్యమందు స్వల్ప చికాకులు ఉండగలవు. అధికారులచే మెచ్చుకోలుతనములు పొందగలరు. దంపతుల మధ్య మంచి అవగాహనలు సిద్ధిస్తాయి. కొత్త ప్రణాళికలను రూపొందించగలరు. గురు, శుక్ర, బుధ వారములు అనువైనవి.



మిథునం: మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3పా. చెడు మాటలకు ప్రభావితులు అవ్వకుండా ఆలోచనలతో సాగాలి. అనవసర ఖర్చులు, పిచ్చాపాటితనములచే మానసిక ఇబ్బందులు పొందగలరు. శారీరక అలసటలకు గురై మీ పనులను జాప్యంలతో సాగించే ప్రయత్నములు వుంటాయి. బంధుమిత్రులతో అవసరాలకు మించి వ్యవహరించకుండా లౌక్యములతో సాగాలి. తొందరతో కూడిన వాగ్దానాలు ఉండకుండా జాగ్రత్తలు అవసరం. శుక్ర, శని, ఆది వారములు అనువైనవి.



కర్కాటకం: పునర్వసు 4వపా, పుష్యమి, ఆశ్లేష. ప్రయత్నకార్యాలను బంధుమిత్రుల సహాయాలతో పూర్తిచేసుకోగలరు. ఖర్చులు ఉన్నా సంతృప్తిని పొందగలరు. నూతన వ్యాపార, వ్యవహారాలందు మీకనుకూలమైనవిగా ఉండేటట్లు చూసుకోండి. కుటుంబాన సమిష్టి నిర్ణయాలకు ప్రాధాన్యతనీయండి. ప్రయాణాలు కొన్ని ఆకస్మికంగా ఏర్పడగలవు. ఆహార, విహారాదులందు నియమాలకు ప్రాధాన్యతనీయండి. విద్యార్థులకు, నిరుద్యోగులకు అనుకూల సమయం. గురు, శుక్ర, సోమ వారాలు అనువైనవి.



సింహం: మఖ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని 1వ పా. మీ ప్రయత్నాలకు పట్టుదలలు జోడించాలి. వ్యక్తిగతమయిన విమర్శలకు దూరంగా ఉంటూ మీ కర్తవ్యాలను చేపట్టుకోవాలి. ఆదాయాలు పరవాలేనివిగా ఉంటాయి. ఖర్చులందు నియంత్రణా విధానాలు పాటించుకోవాలి. లేని ఉత్సాహములు తెచ్చుకొని వ్యవహరించవలసివుంటుంది. ఆరోగ్యం బావుంటుంది. కుటుంబ వ్యక్తులచే ఉత్సాహములు కొన్ని సిద్ధిస్తాయి. సంతానపు వ్యవహారాలు కొన్ని ఆదనంగా ఏర్పడగలవు. గత హామీలవంటివాటిని పరిశీలన చేసుకోవాలి. ఈ రాశివారికి శని, ఆది, బుధ వారములు అనువైనవి.



కన్య: ఉత్తరఫల్గుని 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా. ఈవారమంతా అనుకూలంగా సాగుతుంది. ముఖ్యమైన పనులు చేపట్టి పూర్తిచేసుకోగలరు. గత ఇబ్బందుల్ని అధిగమించు ప్రయత్నాలు చురుకుగా సాగుతాయి. వృత్తి, ఉద్యోగ వ్యాపారాలందు మీదైన తరహాలో సాగగలరు. పెట్టుబడులందు దీర్ఘకాలికంగా ఉండేది చేపట్టుకోండి. పూర్వీకుల నుండి సంపదలు లేదా పదోన్నతులు పొందుతారు. అభివృద్ధినేర్పరచు వ్యక్తుల కలయికలు ఏర్పడతాయి. బంగారం-డిపాజిట్లు ఏర్పరచగలరు. ప్రయత్నములను వేగవంతం చేసుకోండి. గురు, శుక్ర, సోమ వారములు అనువైనవి.



తుల: చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3 పా. మధ్య మధ్య చికాకులు పొందుతున్నా ఈ వారమందు కొన్నిట మేలును పొందుతారు. ఆదాయాలు మీరూహించుకొన్నట్లుగా ఉంటాయి. ప్రయత్నాలు మందంగా సాగుతాయి. కుటుంబమున మధ్యమ అనుకూలతలు వుంటాయి. కొన్ని విషయాలందు మౌనం పాటించుట మేలవ్వగలదు. యంత్ర, వాహన ఉపయోగములందు రూల్స్‌కు ప్రాధాన్యతను ఇచ్చుట మేలవ్వగలదు. విద్యార్థులకు వృద్ధి వివాహ యత్నములు అనుకూలించుటవంటివి ఉంటాయి. ఈ రాశివారికి గురు, శుక్ర, శని, ఆది వారములు అనువైనవి.



వృశ్చికం: విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. ఈ వారంలో శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. ఆదాయ, వ్యయాలు సమానంగా ఉంటాయి. ఆరోగ్యం మధ్యమంగా ఉంటుంది. భ్రాతృవర్గమున భాగస్వాములతోను పేచీలుండగలవు. భాగ్యమును వృద్ధిచేసుకొను అవకాశములేర్పడతాయి. స్థిరాస్తులకు బాగులువంటివి పూర్తిచేసుకోగలరు. ప్రైవేటు రంగాలందు అధికారులతో సంయమనములతో సాగాలి. మిత్రులతో ఉత్సాహములు పంచుకోగలరు. శని, ఆది, సోమ వారములు అనువైనవి.



ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. ఈ వారంలో సాధారణ కార్యక్రమాలకు ప్రాధాన్యతను ఇచ్చుకోవాలి. వృత్తి, వ్యాపారాలందు శ్రమలు ఎక్కువ ఉండి ఆదాయాలు అంతంతమాత్రంగా ఉంటాయి. చేపట్టుకొన్న తెలియని ఆటంకములచే జాప్యములతో పూర్తవుతాయి. మాతా-పితృ సేవాభాగ్యములు ఏర్పడగలవు. మానసికమైన ఒత్తిడులకు గురికాకుండా తగు మెలకువలు పాటించుకోవాలి. విద్యార్థులకు అనుకూలసమయం. ఈ రాశివారికి గురు, శుక్ర వారములందు అన్నిటా తగు మెలకువలు అవసరం.



మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా. ఈ వారమున వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలందు సంతోషములు యత్నీకృత కార్యలాభములు ఉంటాయి. ఆదాయాలు మీరువూహించుకొన్నట్లుగా ఉంటాయి. భాగ్యమును వృద్ధిచేయు ప్రయత్నములుండును. ప్రయాణాలందు కొంత జాగ్రత్తలు పాటించుకోవాలి. కొన్ని విషయాలు ఎక్కువ ఆలోచింపచేయగలవు. హామీలు ఇచ్చుట, ఋణములిచ్చుటకు అనువైన సమయం కాదు. వివాహ యత్నములు, శుభకార్య యత్నములు చురుకుగా సాగుతాయి. శని, ఆది వారాలందు అన్నిటా తగు మెలకువలు అవసరం.




కుంభం: ధనిష్ఠ 3, 4 పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలందు బిజీతనములు కొనసాగుతాయి. కుటుంబ సౌఖ్యములు సిద్ధిస్తాయి. కొన్ని గత ఋణాలను తీర్చగలుగుతారు. బంధుమిత్రులతో మితంగా వ్యవహరించుకోండి. ప్రయాణాలు సౌకర్యవంతంగా సాగుతాయి. శుభప్రయత్నాలకు జాప్యంలు, తెలియని ఆటంకాలు ఉండు సూచనలు కలవు. నూతనమైన వస్తువులను కొన్నిటిని ఏర్పరచుకోగలరు. సోమ, మంగళ వారములందు అన్నిటా మెలకువలు అవసరం.



మీనం: పూర్వాభాద్ర 4వపా, ఉత్తరాభాద్ర, రేవతి. గ్రహచారములు మిశ్రమ ప్రయోజనమునిస్తాయి. వృత్తి, ఉద్యోగాలందు క్రమాభివృద్ధితో కూడిన అనుకూలతలు ఉంటాయి. కుటుంబాన స్వల్ప ఇబ్బందులు, వస్తు, వాహన, పశువులచే ఇబ్బందులు ఉండగలవు. ధన వ్యయములు కొంత ఎక్కువ ఉండుటచే మానసిక ఆందోళనలు ఏర్పడగలవు. నూతన వ్యాపార తలంపులుంటాయి. అమలులో పెడితే ప్రయోజనాలు ఏర్పడగలవు. సంతానపు వ్యక్తిగత వ్యవహారాలు కొన్ని కొరుకుడుపడనివిగా ఉండి చికాకుని ఇస్తాయి. శని, ఆది, సోమ వారములు అనువైనవి.

కామెడీ కథ

ఆ ఒక్కటి అడక్కు



సి.యమున

"టైం పదవుతోంది. నేను రెడీ. బయల్దేరుదామా" దీనంగా అడిగింది సుమతి.

తలకి జెల్‌పెట్టించి, పూలచొక్కా తగిలించి కూని రాగం తీస్తున్న రాగాలరావు తలెత్తి చూసి షాక్ అయ్యాడు. "ఏంటిది సుమ్మీ, మనం వెళ్ళేది అబ్బాయి పెళ్ళిచూపులకా, లేదా అడుక్కుతింటానికా" అనుమానంగా అడిగాడు.

"ఈ డ్రెస్సే హండ్రెడ్‌పర్సెంట్ కరెక్ట్" ఖచ్చితంగా చెప్పింది సుమతి.

"నీ పేరులో మతిపోయి వత్తి 'సు' మిగిలినట్లుంది. ఆ పాతచీర, మెడలో సింగిల్ చైన్, చేతికి మట్టి గాజులు... ఎవరన్నా నమ్ముతారా నువ్వు కొడుకు పెళ్ళిచూపులకు వచ్చావంటే.సగ్రి గోల్డ్ చిట్‌లో సర్వం పోగొట్టుకున్న దీనమ్మలాగా ఎందుకీ గెటప్?"

"వాడి పెళ్ళిచూపులతో నాకు విసుగెత్తిపోయింది. వాడు ఆజన్మ బ్రహ్మచారిలాగే ఉండిపోయేటట్లు ఉన్నాడు. ఆ పెళ్ళివారిని నా కొడుక్కి పెళ్ళిభిక్ష పెట్టమని అడుక్కుంటాను. అదొక్కటే మార్గం. అందుకే ఈ డ్రెస్" అంటూ ముక్కుఎగబీల్చేసింది సుమతి.

"అవును సుమ్మీ, నాకు బాధగానే ఉంది. కాని ఏం చేస్తాం" విషాదంగా అన్నాడు రాగాలరావు.

"ఆపండి మీ ఓవర్‌యాక్షన్. అసలు సంబంధాలు తప్పిపోతున్నదే మీ వలన, మీ అమ్మవలన"

"ఎంత మాట అంటావు అత్తగారనే పెద్దంతరం, చిన్నంతరం లేకుండా" గయ్యిమంది రుక్మిణమ్మ.

"ఏదో కాస్త సాదాసీదా కండిషన్స్‌తో అందుబాటులోకి వచ్చే అరాకొరా సంబంధాలు మీ చెత్త ప్రశ్న అడిగి చెడగొట్టేస్తున్నారు" అని గుక్కతిప్పుకోకుండా వెళ్ళగక్కింది సుమతి.

"నువ్వు ఇంత మాట అన్నతరువాత నేను ఇంకా పెళ్ళిచూపులకు వస్తాననుకుంటున్నావా?"

"అమ్మా... అన్నప్రాసన నుండి అమెరికన్ కంపెనీలో ఉద్యోగందాకా వాడిని నువ్వే దగ్గర వుండి చూసుకున్నావు. అలాంటిది నువ్వులేకుండా వాడికి పెళ్ళిచూపులా?"

"కనీసం నీకన్నా విలువ వుందిరా రాగం.మీ ఇద్దరూ ఉద్యోగాలనిపరుగెత్తితే వాడివెనుక పరిగెత్తి పరిగెత్తి నేనుకదూ వాడిని పెంచింది. వాడివైఫ్ సెలక్షన్ నేనే చెయ్యాలని వాడెప్పుడో మాట ఇచ్చాడు. అందుకే నేను పెళ్ళిచూపులకు ఖచ్చితంగా వచ్చితీరుతా" డిక్లేర్ చేసింది రుక్మిణమ్మ.

"హూ... ఇంకా మీరు రావటం మానేస్తారనుకుని పిచ్చిమొకాన్ని ఆశపడ్డాను. వాడు ఎల్.కె.జి. చదివే రోజుల్లో పెళ్ళంటే ఏమిటో తెలియనప్పుడు ప్రామిస్ చేయించుకుని ఇప్పుడిలా ఆడుకుంటారా మాతో!మీ పుణ్యమా అని ఒక్క సంబంధం కుదరటంలేదు"

"దానికి నేనా కారణం... అత్తగారిని ఊరికే ఆడిపోసుకోకు"

"పెళ్ళిచూపుల్లో మీరు ఏదన్నా అడగండికాని, 'ఆ ఒక్కటీమటుకు అడక్కండి' అంటే వినకుండా, వదలకుండా అదే అడుగుతారు పెళ్ళికూతురిని. అది వినంగానే వాళ్ళు బయటకు నడవమంటున్నారు. నా మాట అబద్ధమా చెప్పండి" రుద్రమైన కంఠంతో నిలదీసింది సుమతి.

సుమతి గొంతులో దు:ఖపు జీర రుక్మిణమ్మ హృదయాన్ని కదిలించింది. "సర్లేవే, ఈ రోజు పెళ్ళి చూపుల్లో నేను నోరెత్తను. ఎవరన్నా అడిగితే నాకు ఈ రోజు మౌనవ్రతం అని చెప్పండి. సరేనా!"

"ఓహ్, థాంక్ యు అత్తయ్యా. ఏమండోయ్,మీరు డ్రెస్ మార్చండి. నేనూ మారుస్తాను. నిద్రపోతున్న వాడిని లేపితే వెంటనే పెళ్ళిచూపులకు వెళ్ళిపోవచ్చు" ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యి లాంగ్‌జంప్, హై జంపులతో హంగామా చేసేసింది సుమతి.

ఆర్టిఫిషియల్ నవ్వులతో, రన్ అవుతున్న టీవీతో ఆ హాల్ కళకళలాడుతోంది. చదివిన స్కూల్‌నుండి తినే ఫుడ్, చేస్తున్న ఉద్యోగంతోసహా ఫుల్ డీటెయిల్స్ మ్యాట్రిమోనియల్ సైట్‌ద్వారా నోటికి వచ్చేసినా ఇరు వర్గాలవారవే ఇంకోసారి అడిగి తెలుసుకున్నారు.

సాధ్యమైనంతవరకు సీన్‌లో తక్కువుండదల్చుకున్న రుక్మిణమ్మ బాత్‌రూమ్‌తోసహా ఇంటిచుట్టూతా వదలకుండా రౌండ్స్ వేసి ఇంటికి వాడిన సిమెంట్ నుండి గోడకు కొట్టిన కలర్స్‌దాకా తరిచి తరిచి తన మూగసైగలతోనే అడిగి తెలుసుకుంది.

అట్లాగే పెరటిలో కరివేపాకు చెట్టునుండి కుండీలో క్రోటన్ మొక్కదాకా కూడా మేనేజ్ చేసింది. అలవాటులేని సైగలతో చేతులు నొప్పులు వచ్చి, మూసుకున్న నోటితో ఊపిరాడక టీవీకి కళ్ళప్పగించి ఉన్నూరంటూ కూలబడింది సోఫాలో.

ఎదురుగా టీవీలో పెళ్ళి షాపింగ్‌కి మా అదుర్స్

లోకే వచ్చెయ్యండి. అండర్ వేర్‌నుండి అదిరే సూట్స్, ఫ్యాన్సీ చీరలనుండి పట్టుపరుపులు మరియు వజ్రాల వడ్డాణాలు-

ప్లాటినం పళ్ళాలు ఒక్కచోటే అలసిపోకుండా అరక్షణంలో కొనుక్కోండి' అంటూ ఒంటినిండా నగలు దిగేసుకుని ముఖంలోకళ్ళు పళ్ళుమాత్రమే కనపడుతున్న చిన్నది నవ్వుతూ ముప్పై సెకండ్స్‌లో కళ్ళముందు అన్ని ఐటమ్స్‌ని పరిచేసింది. అదిచూసి రుక్మిణమ్మ కళ్ళు పెద్దవి అయిపోయాయి.

'అంతేకాదు, ప్రక్కనేఉన్న మాకళ్యాణమండపంలో చక్కటి పెళ్ళి ఏర్పాట్లు, పసందైన విందుభోజనాలు. పనసపొట్టు కూరనుండి పన్నీర్ జిలేబీదాకా ఏ ఐటం అయినా అతి శుచిగా, రుచిగా వండి వడ్డించే సమర్థులైన మా కుక్‌లు' అంటూ ఇంకో ఇరవై సెకండ్స్‌లో మండపం డెకరేషన్స్, మెరిసిపోతున్న హాల్, ఘుమ ఘుమలాడే వండిన పదార్థాలతో కుక్కులను గిర్రున కెమెరా తిప్పి కవర్ చేసేసింది.

యాడ్ అయిపోయి ప్రోగ్రాం మొదలైంది. రుక్మిణమ్మలో ఆగని ఆవేశం మూగనోముకు తెరదించేస్తోంది. ఏర్పాటుచేసిన ఏకాంతంలో అరగంట గడిపి అప్పుడే బైటకొచ్చిన కాబోయే జంట తమ అంగీకారాన్ని భావిజీవితంమీద భరోసాని ప్రకటించేశారు.

"హమ్మయ్య, ఈ సంబంధమన్నా కుదిరేటట్లు ఉందని" ఊపిరి పీల్చుకుంది సుమతి.

"అందరూ సంతృప్తిగా ఉన్నట్లున్నారు. ఇంకా తాంబూలాల గురించి ఓ మాట అనుకుంటే మంచిదేమో" మధ్యవర్తి అన్నమాటకు బాణంలాగా బామ్మ నోటినుండి దూసుకువచ్చిన ప్రశ్న అడ్డుపడింది.

అంతే, 'ఈ పెళ్ళి నాకొద్దు' స్పాట్ డెసిషన్ ప్రకటించేసి విసవిసా లోపలికెళ్ళిపోయింది పెళ్ళికూతురు. "మీరు వెళతారా. మా అమ్మాయికి గంటలో ఇంకో పెళ్ళిచూపులు వున్నాయి" సీరియస్‌గా అన్నాడు పెళ్ళికూతురి తండ్రి.

"అయ్యో, అదేంటి అలా పెట్టుకోవటం..." లబలబలాడాడు రాగాలరావు.

"ఊ, కాక ఫోటోలో మీ అబ్బాయి బూచి అవతారం నాకు నచ్చలేదు. 'కరెంట్ స్టైల్ నాన్నా' అని పిల్ల ముచ్చటపడుతోంది కాదనటమెందుకనీ చూపులకు పిలిచాను. టైం చాలా విలువైనది కదా! ఎందుకయినా మంచిదని ఇంకొకరికి కూడా పెళ్ళిచూపుల అరెంజ్‌మెంట్ కమిట్ అయ్యాను.

మీ అబ్బాయి పిల్లకు నచ్చాడు.

అవకాశాల వెల్లువ

తమిళ, ఇంగ్లీషు సినిమాలతో జోరుమీదున్న పూజాకుమార్ తన తెలుగు చిత్రం 'గరుడవేగ' బాక్సాఫీస్ హిట్ అయిందని ఉత్సాహపడుతున్నది. "మంచి విషయం ఉన్నప్పుడు ప్రేక్షకులు ఏ భాషలోనైనా ప్రశంసిస్తారన్న విషయం మరోమారు రుజువయింది. ఇదంతా గొప్ప టీమ్ ఎఫర్ట్.

ఇప్పుడు నాకు ఆఫర్లు కూడా బాగా వస్తున్నాయి. వైవాహిక వ్యవస్థపట్ల నాకు విశ్వాసం ఉంది. అమ్మ పాత్ర పోషించడానికెన్నో భావోద్రేకాలు అవసరమవుతాయి. నాకెటువంటి అభ్యంతరాలూ లేవు" అంటూ చెప్పదలుచుకున్న విషయాలన్నీ చెప్పేసింది.



నేను అడ్జస్ట్ అయ్యి ఓకే చెప్పి ఆ పార్టీకి ఫోన్‌చేసి రావద్దని చెప్పదామనుకున్నాను.

ఈలోపు ఈ పెద్దామె దాని మనసు విరిగిపోయే ప్రశ్న వేశారు. సో..." వీధివంక చెయ్యిచూపాడు. ఆ పెద్దమనిషి. కలర్ఫుల్ కలల నుండి బయటపడి బయటకు నడిచారు పెళ్ళిగ్యాంగ్.

"ఒసేయ్, నన్ను క్షమించవే ఈ ఒక్కసారికి. ఈ మాటు పెళ్ళిచూపుల్లో మాట్లాడనుగాక మాట్లాడను. సరేనా" నిన్నటినుండి బతిమాలుతూనేవుంది ఏకధాటిగా ఏడుస్తున్న సుమతిని రుక్మిణమ్మ.

"ఏంటి బామ్మా, నీకు జోక్‌గా ఉందా. చివరిదాకా వచ్చిన సంబంధాన్ని చెడగొట్టేసి మళ్ళీ పెళ్ళిచూపులు అంటావా" సీరియస్‌గా దులిపేశాడు అమిత్.

"మొత్తం సైగలతోనే మేనేజ్ చేశానా, చివరిలో పొరపాటున టీవీకేసి చూశా. నోరుజారా. సారీరా"

"కారణం ఏదైతే ఏం, కష్టం నా కొడుకుదే కదా?" విసురుగా అంది సుమతి.

"నీ పెళ్ళికి ఏదో దుష్టశక్తి అడ్డుపడుతోందనిపిస్తోందిరా. లేకపోతే ఆ చివరి నిమిషంలో నేను నోరుజారటమేమిటీ" నెత్తీనోరు కొట్టుకుంటుంది రుక్మిణమ్మ.

"అడ్డుపడేది దుష్టశక్తి కాదు, మీ అత్యాశ, తొందరపాటు" అన్నాడు.

"ఆ చిన్న కోరిక కూడా అత్యాశేనా? మా రోజుల్లో ఎన్నెన్ని అడిగేవారు"

"ఎప్పుడో అరవై ఏళ్ళక్రితం సంగతి మాట్లాడుతారే? పెళ్ళికూతురిని అలా అడగటం ఎంత ఘోరం. ఆ ఒక్కటీ అడగవద్దని ఎంత మొత్తుకున్నా కూడా అదే అడిగి కొంపముంచారు..." అని వెక్కిళ్ళమధ్య అత్తగారిని ఝాడించింది సుమతి.

"పోనీలేవే, నేను పెద్దదాన్ని. నిన్నటి ఆవేశం వాళ్ళకి తగ్గివుంటుంది. ఒక్కసారి ఫోన్‌చేసిసారీ చెప్పి, కన్విన్స్ చేస్తాను" బ్రతిమలాడుతూ అడిగింది రుక్మిణి.

"అదేదో, వెంటనే చెయ్యి బామ్మా..." అంటూ చేతిలో మొబైల్ కుక్కి, స్పీకర్ ఆన్‌చేసి హడావుడి పెట్టేశాడు అమిత్.

పదిసార్లు ట్రైచేసినతర్వాత అవతల ఫోన్ తీశాడు పెళ్ళికూతురి తండ్రి.

విషయం విని "ఏంటి మాట్లాడుతున్నారు మీరు? నిన్న అమెరికా అబ్బాయితో పెళ్ళి ఖాయమైపోయింది. పెళ్ళికొడుకు రాత్రికి అమెరికా ఫ్లైట్ ఎక్కుతున్నాడని ఇప్పుడు తాంబూలాలు పుచ్చుకుంటున్నాం.

ఈ హడావుడిలో మీ ఫోన్ వినపడక ఇప్పుడు తీశాను. వచ్చే నెలలో స్కైప్‌లో పెళ్ళి. మీరు ఎక్స్ పెళ్ళిచూపులు చూసిన లిస్ట్‌లో ఉన్నారు, పెద్దవారు.

కాబట్టి పెళ్ళికి వచ్చి మా అమ్మాయికి, స్కైప్‌లో ఉన్న పెళ్ళికొడుక్కి అక్షింతలు వేసివెళ్ళండి. ఇహ ఇలాంటి దిక్కుమాలిన ఫోన్స్ చేయకండి" అంటూ క్లారిటీ ఇచ్చాడు. విషయం విన్నవాళ్ళందరికీ మొహంలో నెత్తురుచుక్క లేకుండా అయిపోయింది.

"ఇహ లాభం లేదురా అబ్బాయి, నేను చెప్పేమాట విను. ఆ ఏడుకొండలవాడి దగ్గరకు వెళ్ళివద్దాము"

"ఎవడైనా పెళ్ళి అయినతరువాత వెళతారు. మీరేంటి ఇంత అడ్డగోలుగా చెపుతున్నారు?" కన్నీటి కళ్ళతోనే చికాకుపడిపోయింది సుమతి.

"చూడు తల్లీ, రోజురోజుకు పెరుగుతున్న భక్తులతో మన గోడు ఆయనకు చేరుకోవటంలేదేమో! ఆడపిల్లల నెంబర్ తరిగి పెళ్ళికూతుళ్ళ డిమాండ్స్ పెరిగి, పెళ్ళికొడుకుల లిస్టు చాంతాడులాగా సాగి ఆయన కన్ఫ్యూజ్ అయిపోతున్నాడని అనుమానంగా ఉంది. అందుకని ఆయన చెవిలో మన బాధ చెప్పు



చర్చలు జరగాలంటే ఇరువర్గాల మధ్య విశ్వాసం అవసరం. ఒక వర్గం భయాందోళనలో వున్నప్పుడు చర్చలు చెయ్యలేం.

-అంగ్‌సాన్ సూకీ, మయన్మార్ నేత



కుంటే కరుగుతాడేమో అని ఆశ" చేతులెత్తి దండం పెట్టి తీర్మానించేసింది రుక్మిణమ్మ.

ఏదో ఆశతో అందరూ తలలూపేశారు.

నారాయణాద్రి తిరుపతికేసి చాలా వేగంగా దూసుకుపోతోంది. రుక్మిణమ్మ చెక్కలు తీసి తలా కాసిని పంచింది.

వద్దన్నవాళ్ళకి కూడా 'ఇంటి వెన్నతో చేసినవి నాయనా' అంటూ వెంటబడి మరీ ఇచ్చింది.

ఎదురు బెర్త్‌మీద ఉన్న పాతికేళ్ళ పడుచుపిల్ల నోటిలో వేసుకుని "అమ్మమ్మగారు బాగున్నాయి. కాని కాస్త వెల్లుల్లితగ్గిస్తే ఇంకా బాగుండేది" అంది.

"అవును అమ్మడూ, నువ్వు చెప్పింది నిజమే. నేను టెన్షన్‌లో ఉండి చేశానేమో నాలుగు రెబ్బలు ఎక్కువే పడ్డాయి" అంది.

"ఎందుకండీ టెన్షన్" నవ్వుతూ అంది ఆ పిల్ల.

మనవడి పెళ్ళిగోల చెప్పబోతున్న రుక్మిణమ్మను కళ్ళనుండి కాళ్ళదాకా బాడీ బాడీ ఊపేస్తూ సైగలు చేసి అడ్డుకున్నారు ముగ్గురూ. డిన్నర్ టైంకు ఇంటి నుండి తెచ్చుకున్న పూరీల్లో, ఓ రెండు కుర్మాకూర వేసి ఆ అమ్మాయికీ ఇచ్చింది రుక్మిణమ్మ.

తినిచూసిన అమ్మాయి "అమ్మమ్మ గారు ఇలా మెత్తగా కాకుండా క్రిస్ప్‌గా ఉండాలంటే 2 చెంచాలు బొంబాయి రవ్వ కూడా కలపండి.

పూరీలు నూనెలో నుండి తీసినతరువాత బ్లాటింగ్ పేపర్‌మీద వెయ్యండి. నూనె పీల్చేసి చాలా నీట్‌గా ఉంటాయి. హెల్దీకూడా..." సలహా పడేసింది.

ఏకంగా 16 కిలోలు!

అలియాభట్ కుటుంబానికి సినీనేపథ్యం ఎంతగా ఉందో తెలిసిన విషయమే.

ఆలియాభట్‌కూ తారను కావాలన్న కోరిక తారాపథంలో ఉండేదట. కాని, బొద్దు అందాలను బాలీవుడ్ భరించలేదు కదా.

దీంతో 2012 నాటి 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' కోసం బరువు తగ్గితే ఛాన్స్ అన్న దర్శకుడి మాట విన్నాక, అదే పనిగా పెట్టుకుందట.

ఒకటా, రెండా- ఏకంగా పదహారుకిలోలు బరువు తగ్గేసి అప్పుడు ఎంత లావుగా వుండేదాన్నో అంటూ ఇప్పుడు గుర్తుచేసుకుంటున్నది.

"ఈ మాటు నువ్వు చెప్పినట్లే చేస్తాను. ఇన్ని చెపుతున్నావు, నీకు వంట వచ్చా అమ్మడూ" అని ఆరాగా అడిగింది రుక్మిణమ్మ.

"అమ్మా... అత్తయ్యా... బామ్మా... ముగ్గురూ కలిసి ఒకేసారి మూడురకాల పిలుపులు కలిపి ఒకే అరుపుతో 'ఆ ఒక్కటీ అడగొద్దన్నమా" అని రుక్మిణమ్మమీదపడి నోరుమూసినంత హడావిడిచేశారు.

"మీ కంగారు కాకులెత్తుకెళ్ళ. ఇది రైలుప్రయాణం" అంటూ రుక్మిణమ్మ వాళ్ళను ప్రక్కకు నెట్టి "నిన్ను ఎక్కడో చూసినట్లనిపిస్తోంది" అంటూ ఆ పిల్లను పైనుండి క్రిందకు ఓ లుక్ ఇచ్చింది.

"బహుశా టి.వి. షోలో చూసుంటారు. నేను వంట ప్రోగ్రామ్స్ ఇస్తుంటా" చెప్పిందా పిల్ల.

"రాక్షసీ, నువ్వే మావాడి పెళ్ళి చెడిపోవటానికి కారణం. ఆ రోజు టీవీలో నీ వంట ప్రోగ్రామ్ చూసి ఆగలేక, అప్పటిదాకా మూగనోము పట్టినదాన్ని టెంప్ట్ అయిపోయి 'నీకు వంటవచ్చా?' అనిపెళ్ళికూతుర్ని అడగరాని ప్రశ్న అడిగాను. అంతే... ఆ సంబంధం ఫట్ అయిపోయింది. నిన్ను ఊరికే వదలను" అంటూ ఆ అమ్మాయి పీక పట్టుకోబోయింది.

అందరూ కలిసి రుక్మిణమ్మను ఆపి బిత్తరపోయిన ఆ అమ్మాయికి బీరుపోకుండా పూసగుచ్చినట్లుమొత్తం ఫ్లాష్‌బ్యాక్ చెప్పేశారు. దాంతో ఆ అమ్మాయి కళ్ళు చెరువులైపోయాయి. అదిచూసి రుక్మిణమ్మ కళ్ళూ చెరువులయ్యి ఆ పిల్లదానికి సారీ చెప్పింది.

ఆపైన 'నీకు వంటమీద ఇంత పట్టు ఎలా... ఏమిటీ, ఎందుకు...' అని అంటూ ప్రశ్నాపత్రం విప్పింది.

"మా పేరెంట్స్‌ది తిరుపతి. నా ఉద్యోగం హైదరాబాద్‌లో. నేను బయట ఫుడ్ తినీ తినీ కడుపులో మంటతో హాస్పిటల్‌లోపడి 'బయట ఫుడ్ బాన్' అని డాక్టర్స్ డిక్లేర్ చేశారు.

మంట పోవాలంటే వంట తప్పని పరిస్థితి. అలా వండుకునీ వండుకునీ వంటమీద పిచ్చపిచ్చగా ప్రేమొచ్చేసింది. చివరకు దేశీ, విదేశీ వంటలమీద కూడా మోజు పెరిగిపోయింది.

'మన వంట నో మంట' అని కుక్ బుక్స్ కూడా రిలీజ్ చేశాను. మంటలు ఉన్నవాళ్ళందరూ బుక్ కొనుక్కుని స్వయంపాకం మొదలుపెట్టారు. టి.వి. వాళ్ళుకూడా నన్ను షోస్‌కి పిలుస్తున్నారు" గుక్క తిప్పుకోకుండా చెగోడిలాంటి మాటలతో చరిత్ర అంతా చెప్పేసింది.

"ఇన్నాళ్ళకు వంటమీద ఇష్టం ఉన్న ఈ తరం అమ్మాయిని చూశాను" చాలా సంతోషంగా అంది రుక్మిణమ్మ.

"ఎంత సంపాదించినా జానెడు పొట్టకోసమేకదా! అది నింపుకోలేనపుడు ఎందుకీ సంపాదన?" నిక్కచ్చిగా చెప్పింది ఆ పిల్ల.

"ఇంత గొప్పగా చెప్తున్నావు నీ పేరేంటమ్మా?"

"వకుళ, అమ్మమ్మగారు"

"ఆ ఏడుకొండలవాని తల్లి వకుళమాత, కొండ మీద వంటలు అన్నీ తానే స్వయంగా పర్యవేక్షిస్తుందట. ఆ పేరుపెట్టిన నిన్ను కన్న ఆ పుణ్యదంపతులను కళ్ళారా చూడాలని ఉంది" అంటూ వకుళ తల మీద చెయ్యేసి పామేస్తూ ఎమోషనల్ అయిపోయింది రుక్మిణమ్మ.

"దానికి ఇంత ఎమోషన్ ఎందుకు అమ్మమ్మగారు. డైరెక్ట్‌గా మా ఇంటికే వచ్చెయ్యండి" అంది వకుళ.

నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్ తిరుపతి నుండి భాగ్యనగరంవైపు పరుగు పెడుతోంది.

ఓ ప్రక్కగా గువ్వ పిట్టల్లాగా చేరి కాబోయే జంట అమిత్, వకుళకబుర్లు ఆడుకుంటున్నారు.

"ఇప్పటికన్నా అర్థమయ్యిందా ఆ వెంకన్నమహిమ. మూడు రోజుల్లోనే ఎట్లాంటి పిల్లతో ఎంగేజ్‌మెంట్ చేయించి వెనక్కి పంపుతున్నాడో..." అంది రుక్మిణమ్మ గర్వంగా.

"అవును అత్తయ్యా, మీ సంకల్పానికి ఆయన ఆశీర్వచనం లభించింది. ఇది మా అదృష్టం" అంటూ రుక్మిణమ్మను కావిలించుకుని ఆనంద బాష్పాలు జలజలారాల్చింది సుమతి.

"అవును సుమ్మీ..." తనుకూడా ఆనందబాష్పాలు రాలుస్తూ ఇంకో ప్రక్కనుండి తల్లిని కావిలించుకున్నాడు రాగాలరావు.

"మీ కౌగిలింతలతో వాడి పెళ్ళి చూడకుండానే నన్ను చంపేసేటట్లున్నారు. వదలండి..." కెవ్వుమంటూ రివ్వున విదిలించింది రుక్మిణమ్మ.



భారతీయులే అమెరికాకు స్ఫూర్తి... వారి సృజనాత్మకత, పనిచేసే విధానం మాకు ప్రేరణ.

-ఇవాంకా ట్రంప్
అమెరికా అధ్యక్ష సలహాదారు

అంతా రాజకీయమే

పటేల్ జ్ఞాపకాలు

గుజరాత్ ఎన్నికల వేళ హఠాత్తుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ అందరికీ గుర్తుకువస్తున్నాడు.

పటేల్ సామాజికవర్గంవారు రిజర్వేషన్ డిమాండ్ చేస్తున్నారు. ఆ రిజర్వేషన్స్ కల్పిస్తామని వాగ్దానం చేస్తున్నది కాంగ్రెస్. ఫలితంగా ఇక పటేల్స్ అందరూ మావైపే అంటూ అసలు సర్దార్ పటేల్ మావాడేనని తెలుసుకోండి అని కాంగ్రెస్ అంటున్నది.

బి.జె.పి.వైపునుండి సర్దార్ పటేల్‌కి జరిగిన అన్యాయం గుర్తుచేస్తున్నారు. కాంగ్రెస్ సర్దార్ పటేల్‌ని ఎలా నిర్లక్ష్యం చేసిందో వివరించి, పటేల్‌ని వాడుకుని వదిలేసినవారికి హార్దిక్ పటేల్‌ని పక్కన పెట్టటం ఒక లెక్కా అంటూ రెచ్చగొడ్తున్నారు.

గతంలో చిమన్‌భాయ్ పటేల్‌ని ముఖ్యమంత్రిని చేసి ఆ తర్వాత ఎలా అవమానించింది, బి.జె.పి. నుండి కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయితే కాంగ్రెస్ ఎలా దాడిచేసింది గుర్తులేదా అంటూ ప్రధాని మోడీ ప్రశ్నిస్తున్నాడు. మీరు ఆనందిబెన్ పటేల్‌ని సి.ఎమ్.ని చేసి తీసెయ్యలేదా అంటున్నది కాంగ్రెస్. ఇలా మొత్తం మీద పటేల్ జ్ఞాపకాలచుట్టూ గుజరాత్ ఎన్నికల ప్రచారం నడుస్తున్నది. ◆

మరో మన్మోహన్

రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి స్థానంలో 2019లో చూడటమే తమ లక్ష్యం అని చాలామంది కాంగ్రెస్ నేతలు అంటారు.

అందుకే రాహుల్‌ని కాంగ్రెస్ అధ్యక్ష స్థానంలో కూర్చోపెడుతున్నామని చెప్పారు.అయితే రాహుల్ గాంధీని ప్రధానమంత్రి స్థానంలో కూర్చోపెట్టటం మీద వారి సందేహాలు వారికున్నాయి.

అసలు రాహుల్‌గాంధీ పార్టీని సమర్థవంతంగా నడపగలడా అన్న ఆలోచన లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీలోని మరో వర్గం మా పార్టీకి మెజారిటీ వచ్చినా రాహుల్‌ని ప్రధానిని చెయ్యమంటున్నారు.

నిజానికి కాంగ్రెస్ సొంతగా మెజారిటీ వచ్చే అవకాశం లేదు. ఇతర పార్టీలను కలుపుకుని సంకీర్ణం ఏర్పాటుచేయాల్సిందే.

ఆ మిత్రపక్షాలకు రాహుల్‌గాంధీ అంగీకారం కాదేమోనన్న సందేహం ఉంది. అందువల్ల 2004లో సోనియాకాక మన్మోహన్‌సింగ్‌ని ప్రధానిని చేసినట్టే 2019లో అవసరమయితే ప్రధాని అభ్యర్థిగా శ్యామ్ పిట్రోడాని తెరమీదకు తెస్తారట. అందుకే శ్యామ్ పిట్రోడా గుజరాత్‌లో చాలా చురుకుగా ప్రచారంలో పాల్గొంటున్నాడట. ◆

క్యూలో అధికారులు

కేంద్ర సర్వీసుల్లో పనిచేస్తూ, రిటైర్‌మెంట్‌కి దగ్గరలో ఉన్న అధికారులు చాలామంది ఇటీవలి కాలంలో ఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయందగ్గర కనిపిస్తున్నారు. ఎన్.డి.ఎ. అధికారంలోకి వచ్చినతరువాత చాలామంది పాత ఆఫీసర్లకు పలురకాల పోస్టులు ఇచ్చారు.

కొందరిని మంత్రులుగా కూడా తీసుకున్నారు. ఇదంతా చూసినతర్వాత అధికారులలో ఆశ పెరిగింది. తమ ఉద్యోగ సర్వీస్ అయిపోగానే నేరుగా రాజకీయాల్లోకి జంప్ చెయ్యాలనుకుంటున్నారు.

సర్వీస్‌లో ఉన్నవారు కూడా టిక్కెట్టు ఇస్తామన్న గ్యారెంటీ ఇస్తే ముందస్తు రిటైర్‌మెంట్‌కి సిద్ధం.గుజరాత్ ఎన్నికల్లో ఒకరిద్దరు పోలీసు అధికారులు అలా రిజైన్‌చేసి ఇలా బి.జె.పి. టికెట్ సంపాదించారు. దీనితో అధికారులకు ఆశలు పెరిగాయి.

గతంలో పలువురు అధికారులు కాంగ్రెస్ ఆఫీసు ముందు తిరిగేవారు. ఇప్పుడు బి.జె.పి.వైపు మొగ్గుతున్నారు.అంతే తేడా.ఎవరు అధికారంలోకి వస్తారో ముందుగా గుర్తించేది అధికారులే. ◆

ఎదురుకొడుతుంది

జగన్‌మీద మైండ్‌గేమ్ బాగానే ఉందికాని ఫిరాయింపులతో వచ్చే ఎదురుదెబ్బల సంగతేమిటి బాబూ! వలస పక్షులు ఎటైనా ఎగిరిపోగలవు.

కొల్లేరులో కాలుష్యంగా ఉంటే మరో చోటికి పక్షులు వెళ్ళి గూళ్ళుకట్టటం తెలియదా! రాజకీయ వలసపక్షులూ అంతే. వేరే పార్టీమీద గెలిచినవాడిని తీసుకువస్తున్నప్పుడు స్థానికంగా ఉన్న సొంత పార్టీవాడి పరిస్థితి ఏమిటి!

పార్టీ ఫిరాయింపులు ఏదో ఒక లబ్ధి లేకుండా జరగదన్నది బహిరంగ రహస్యమే. అధికార పార్టీ అందించే 'అధికారిక సహాయం'తో ఆర్థికంగా లబ్ధిపొంది, ఆ 'సంపద'తో ఎన్నికల్లో తిరిగి పాత పార్టీవైపు వెళ్ళిపోతే ఏంచెయ్యగలవు బాబూ!

సొంత పార్టీలో అసమ్మతి వర్గం ఇప్పటికే ఇరవై రెండు నియోజకవర్గాల్లో మొదలైన విషయం తెలియదా! ఎన్నికల వేళకు ఏదోక ఎత్తుగడలు వేయగలనని అనుకోవటం బాగానే ఉంది.

కాని ఆ ఎత్తుగడలు ఓటర్లు హర్షించకపోతే సుపరిపాలన అందించక ఓటర్లకు అసెంబ్లీలో సభ్యులను పెంచుకోవటానికి ప్రాధాన్యతనిస్తున్న పార్టీగా ప్రజలు ఇప్పటికే చెవులు కొరుక్కుంటున్నారని తెలియదా బాబూ! ◆

మూడో వికెట్ పడింది

కేరళలో వామపక్ష ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరంన్నర దాటలేదు. కాని అప్పుడే ముగ్గురు మంత్రులు అవినీతి ఆరోపణలతో తమ పదవులకు రాజీనామా చేయాల్సివచ్చింది.

అంతకుముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందని, మేము అధికారంలోకి వస్తే 'ఎల్లకు సరియాకుమ్' (అన్నీ బాగుంటాయి) అనే నినాదంతో వామపక్ష ఫ్రంట్ అధికారంలోకి వచ్చింది.

కాని వామపక్షం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రుల అవినీతి కొనసాగుతున్నది. తాజాగా రాజీనామా చేసిన థామస్‌చాందీకి ముందు ఒక టీవీ జర్నలిస్ట్‌తో సెక్సీ ఛాటింగ్ చేస్తూ దొరికిపోయిన శశిధరన్ మంత్రివర్గంనుండి తప్పుకోవాల్సి వచ్చింది. అంతకుముందు సి.పి.ఎమ్.కి చెందిన మంత్రి ఇ.పి.జయరామన్ పబ్లిక్ సెక్టార్ సంస్థలలో తన బంధువులను కీలక ఉద్యోగాల్లో కూర్చోబెట్టి దొరికిపోయి రాజీనామా చెయ్యాల్సివచ్చింది.

ఇలా సి.పి.ఎమ్. నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వ హయాంలో అవినీతి పెరుగుతూ ఇప్పుడు మూడో మంత్రివర్గ వికెట్ పడిపోయింది. ◆

ప్రారంభమే అదిరేది

కొన్ని సినిమాల్లో ప్రారంభ సన్నివేశాలు అదురుతాయి. క్లయిమాక్స్‌కి వచ్చేసరికి తేలిపోతాయి. చివరికి సినిమాలు ఫ్లాప్ అవుతాయి.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టేది ఏ పథకమైనా, విధానమయినా ఓపెనింగ్ అదురుతుంది. కాని క్లయిమాక్స్ ఉండదు. ఆ మధ్య 'సకలజన సర్వే' అంటూ దేశంలో ఎక్కడ ఉన్న తెలంగాణ పౌరుడయినా తమ తమ సొంతగూటికి వచ్చి ఒక్కరోజు నిలబడేలా చేశాడు కె.సి.ఆర్.

వణుక్కుంటూ, ముక్కుతూ, మూలుగుతూ ఇంటికి వచ్చినవారికి ఆ సర్వే ఫలితం ఏమిటో! ఎందుకు తీసుకున్నారో తెలియదు. నాకేదో పెద్ద లక్ష్యం ఉందంటాడు కె.సి.ఆర్. ఇప్పుడు 'భూ సర్వే' అంటూ మరో కొత్త సీన్‌కి క్లాప్ కొట్టాడు.

మొత్తం భూ రికార్డులన్నీ చక్కదిద్దుతామంటున్నాడు. కాని చివరికి సర్వేలో అధిక భూమి 'దొరల' చేతిలోనే ఉందని తేలగానే ల్యాండ్ సర్వేకి క్లైమాక్స్ సీన్ లేకుండా పోతుంది. ఈలోగా రావాల్సిన ప్రచారం, బెదిరించాల్సినవారిని బెదిరించటం ముగుస్తుంది. అసలు లక్ష్యం అదేకదా!

తక్కువకాలంలోనే ఎక్కువ ఖ్యాతి గడించింది రకుల్‌ప్రీత్ సింగ్. నటనలో, గ్లామర్ ఒలికించడంలో తిరుగులేని తారగా గుర్తింపు పొంది రేసులో ముందున్నది. రకుల్ చెప్పే కబుర్లలో చిలిపితనంతోపాటు మరెంతో పరిపక్వత కూడా కనపడుతుంది. ఆమెతో ఇంటర్వ్యూ.





పర్ఫెక్షన్, పంక్చువాలిటీ

మీ తోటితారలతో పోల్చితే తక్కువ సమయంలోనే సక్సెస్ సాధించారు. మీ కామెంట్?

రాత్రికి రాత్రి స్టార్‌ని అయిపోలేదు. హీరోయిన్ కావాలన్న కోరికతోపాటు 'ది బెస్ట్' అనిపించుకోవాలనీ అనుకునే దాన్ని. కష్టపడితేనే ఫలితం వస్తుందనే కాన్సెప్ట్ నాది. అదే చేశాను.

కొత్తలో ఛాన్సులు మిస్సయ్యాను. అయినా నిరుత్సాహపడలేదు. వరసగా విజయాలు వరించాయి.

మరీ నాజూగ్గా తయారయ్యారే?

నా ఎత్తుకు తగిన బరువులోనే ఉన్నాను. కావాలనే కొంత సన్నబడాలనుకున్నాను. అలా అని డైట్లు చెయ్యలేదు. ఆరోగ్యపూరితమార్గంలోనే ఫిట్‌నెస్ మెయిన్‌టెయిన్ చేస్తుంటా.

వర్కవుట్లు చేస్తా. ఆహారనియంత్రణ అంటూ కడుపుమాడ్చుకుంటూ వుండలేను. కొంచెం బరువు పెరిగినట్లు అనిపిస్తే మాత్రం వదిలించుకునే ప్రయత్నం ఖచ్చితంగా చేస్తాను.

ఈ పరిశ్రమలో వున్నారు కాబట్టి ఫిట్‌నెస్‌పట్ల ఎక్కువ కాన్షస్‌తో వుంటున్నారా?

ఫిజిక్‌ను హీరోయిన్లే మెయిన్‌టెయిన్ చేయాలనుకోను.

ప్రతిఒక్కరూ స్లిమ్‌గా, ఆరోగ్యంగా వుండాలి. ఇది అవసరం కూడా.

అందుకే ఫిట్‌నెస్ వ్యాపారంలోకి దిగారా?

నేను ఈ బిజినెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాను. ఫిట్‌నెస్ అంటే నాకు ఇష్టం. హైదరాబాద్, వైజాగ్‌లలో మంచి స్పందన వుంది. అప్పుడప్పుడు క్లయింట్స్‌తో మాట్లాడుతుంటా.

చాలామంది బాగా ఎంజాయ్ చేస్తున్నామని చెప్తున్నారు. నావల్ల ఇంకొకరి జీవితంలో ఎంజాయ్‌మెంట్ దక్కుతుందంటే సంతోషమే కదా.

మీకు ఆధ్యాత్మికత ఎక్కువేమో?

దేవుడిని బాగా విశ్వసిస్తాను. అలా అని దైవం ఇప్పటికే మనకోసం అన్ని ఏర్పాట్లూ చేసివుంటాడని భావించను. నా ప్రయత్నాలు,నా కృషినేను చేస్తాను. సద్గురు ఇన్నర్ ఇంజనీరింగ్ పుస్తకాలు చదువుతాను. వీటిలోని వాస్తవిక విషయాలు నాకెంతో నచ్చుతాయి. పైగా పవిత్రగ్రంథాల్లో ఉండే విషయాలు మార్పుతెస్తాయన్నది నా అభిప్రాయం.

ఈ మధ్య గ్లామర్‌పాళ్ళు కొంచెం పెంచారేమో?

(నవ్వేస్తూ) ఇది గ్లామర్ పరిశ్రమ. పాత్ర, సందర్భాన్నిబట్టి తప్పవు. అలా అని నా పరిధిని, సౌకర్యాన్ని దాటలేను.

ఢిల్లీ కంటే హైదరాబాద్‌కే ఎక్కువ కనెక్ట్ అయినట్లున్నారే?

(నవ్వేస్తూ) అవును. నిజానికి నేను పూర్తిగా ఢిల్లీలో పెరగలేదు. మా నాన్నగారు ఆర్మీలో పనిచేశారు కాబట్టి, అనేక ప్రదేశాలకు వెళ్ళాము.

సినిమాలు చేయడం మొదలు పెట్టాక హైదరాబాద్‌లోనే ఉంటున్నాను





కాబట్టి నా హోమ్‌టౌన్ ఇదే అయిపోయింది.

మీ కాబోయేభర్తకు ఎటువంటి క్వాలిటీస్ వుండాలని మీరు కోరుకుంటారు?

నేను బాగా ఎత్తు కదా. కాబట్టి అబ్బాయి ఖచ్చితంగా ఆరడుగులు వుండాల్సిందే. ఫిట్‌నెస్ అంటే ఇష్టపడాలి. మంచివ్యక్తి అయివుండాలి.

చురుగ్గా వుండాలి. ఇవి తప్పనిసరిగా వుండాల్సిన లక్షణాలు.

తెలుగబ్బాయిని చేసుకుంటారా?

ఇప్పుడే ఎలా చెప్పనండీ. ముందు అబ్బాయి నచ్చాలికదా.

సమయపాలన పాటిస్తారట కదా?

షూటింగ్‌లకు సరిగ్గాటైమ్‌కివెళ్తాను. ఏ పని చేసినా పర్‌ఫెక్ట్‌గా, పంక్చువల్‌గా, కరెక్ట్‌గా వుండాలన్నది నా అభిప్రాయం. ఈ విషయాల్లో నా తొలి గురువు మా నాన్నగారు.

మీ దృష్టిలో విజయం అంటే ఏమిటంటారు?

నేను ఎవరితో కలసి పనిచేసినా వారంతా నా పట్ల మంచి అభిప్రాయం కలిగివుండడమే నా దృష్టిలో నిజమైన విజయం. ఆర్థికంగా ఎదగడమే విజయం అని కొందరు భావిస్తుంటారు.

ఎంత సంపాదించినా చుట్టూ నలుగురు మనుషులు లేకపోతేఅదిగెలుపు అవదుకదా. మన మేలుకోరే వ్యక్తులు, మంచిస్నేహితులు తోడుగా ఉంటే జీవితం గొప్పగా వుంటుందని, విజయం దక్కినట్లేనని నేను భావిస్తాను.

పారితోషికం బాగా పెంచేశారన్న టాక్ ఉంది?

ఉద్యోగంలో ప్రమోషన్, జీతంలో పెరుగుదల ఉంటుంటాయికదా నటన కూడా ఓ ప్రొఫెషనే. అటువంటప్పుడు నా జీతం ఎందుకు పెరగకూడదు? నా తొలిసినిమా పారితోషికం ఐదు లక్షల రూపాయలు. అప్పటికీ, ఇప్పటికీ వ్యత్యాసం వుండదా?

కొన్ని సినిమాలకు నెలరోజులు కాల్షీట్లు ఇస్తే, కొన్నింటికి అరవైరోజులు ఇవ్వాల్సివుంటుంది.

ఆ రెండింటి పారితోషికంలో రెండింతలు తేడా వుంటుంది. అప్పుడు రకుల్ పారితోషికాన్ని పెంచిందనడంలో అర్థంలేదు కదా అంటూ ముగించింది రకుల్‌ప్రీత్ సింగ్.

అయినపూరి సుజాత

సీరియల్

మనిషి లో మనిషి



విస్మయంగా అటే చూస్తూ కొంత తడవు అలాగే వుండిపోయారు సంజనా, కార్తికేయలు. ముఖ్యంగా చివరిగా ఆయన తనపేరు పలకటం దిగ్భ్రాంతి కలిగించింది. ఎందుకంటే మణిసిద్ధుడు తన పేరు చెప్పాడుగాని తమపేర్లు ఆయనకు పరిచయం చేయలేదు.

అపరిచితునికి తన పేరు ఎలా తెలిసింది. అంటే సంజనా పేరుకూడా ఆయనకు తెలిసేవుండాలి. చూస్తూంటే ఆయనకు సర్వం తెలుసనిపిస్తోంది.

పైగా ఎక్కడుంటాడో తెలీని ఆ పుంగవునివద్దకు తను వెళ్ళటం సంభవమా?

అసలు ఆయన్ని వెతుకుతూ వెళ్ళాల్సిన అవసరం తనకేముందని? మళ్ళీ కలుస్తామని ఎందుకన్నాడు? బుర్ర చించుకున్నా ఆయన మాటలకు, ఆ సంఘటనకి అర్థం తెలీలేదు కార్తికేయకు. "సంజూ!ఆయన



మాటలు నీకేమన్నా అర్థమయ్యాయా?'' సంజనావంక చూసి అడిగాడు.ఆమె తేలిగ్గా నవ్వేసింది. "సిద్ధుల మాటలు అలాగే విచిత్రంగా ఉంటాయి. అంత ప్రాధాన్యత ఇవ్వక్కర్లేదు కార్తీ. ఇక పోదాం" అంటూ జీప్‌ని ముందుకు పోనిచ్చింది సంజనా.

E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్‌మోహనరావు

పర్లాకిమిడి చేరుకునేసరికి అర్ధరాత్రి కావచ్చింది సమయం. దారిలో స్టీరింగ్ కార్తికేయ తీసుకోగానే అతడి భుజంమీద తలాన్చి నిద్రపోయింది సంజనా. కొన్ని వీధులు దాటి ఒక విశాలమైన వీధిలో ప్రవేశించింది జీప్. నిర్మానుష్యంగా వుందా వీధి.

స్ట్రీట్‌లైట్లకింద చెలగాటమాడుతున్న వీధికుక్కలు నాలుగు జీప్ హారన్ సౌండ్‌కి దూరంగా పరుగులు తీశాయి. వీధి మధ్యలో కుడిపక్క-చుట్టూ కాంపౌండ్ వాల్‌తో ఒక దాబా ఇల్లుంది.


ఆ ఇల్లు కార్తికేయది. అతడు అప్పట్లో ఓసారి పర్లాకిమిడి సంస్థానం తరపున హైదరాబాద్‌లో జరిగిన ఆలిండియా కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతగానిలిచి సంస్థానం పేరు నిలిపాడు.

ఆ సందర్భంగా రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్ ఆ డాబా ఇంటిని బహుమతిగా ఇచ్చారు. ఆ ఇంటిని కనిపెట్టుకుని అవుటవుస్‌లో వృద్ధదంపతులుంటారు. కార్తికేయ అక్కడున్నా రాకపోయినా ఇంటిని, తోటను పరిశుభ్రంగా చూసుకుంటారు.కార్తికేయ జీప్‌ని గేట్ ముందుకు పోనిచ్చి హారన్ కొట్టాడు.

సౌండ్‌కి మెలుకువ వచ్చి లేచి సరిగా కూచున్న సంజనా దృష్టి గేటుమీది నేమ్ ప్లేట్‌మీద పడింది. కార్తికేయ - సూపర్‌వైజర్ - రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్ ఎస్టేట్స్ అని ఉంది.

"సో.... నువ్వు రాజావారి ఎస్టేట్స్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నావన్నమాట" అంటూ నవ్వింది సంజనా.

"ఏదోటి కవర్ చేసుకోవాలిగదా. తప్పదు..." అని అంటూ తనూ నవ్వాడు కార్తికేయ.



అంతలో వృద్ధ నౌకరు వచ్చి గేటు బార్లా తీశాడు.

జీప్ లోనకు రాగానే తిరిగి గేటు మూసి తాళం వేసి పోర్టికోలోకి పరుగెత్తాడు. అప్పటికే అతని భార్య ఇంటి తాళం తీసి లైట్లు వేసింది.

జీప్ పోర్టికోలో ఆపి దిగాడు కార్తికేయ.

వెనకే దిగిన సంజనాను వాళ్ళు ఆశ్చర్యపోయి చూశారు. ఎప్పుడొచ్చినా ఒంటరిగానే వచ్చే కార్తికేయ ఈసారి ఒక సౌందర్యరాశితో వచ్చాడు. అలాగని కార్తికేయనేమీ ప్రశ్నించలేదు వాళ్ళు.



4. జరిగిన కథ

తమకు అడవిలో తారసపడిన బందిపోట్లను చావగొట్టి తరిమికొడతారు కార్తికేయ, సంజనా. రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్ కోరిక మేరకు ఆయన కుమార్తె సౌందర్యానందసహనా దేవి జాతకాన్ని పరిశీలించి రానున్నది ఆమెకు గడ్డుకాలమని, ఆమె కోమాలోకి వెళ్ళి ఆ తర్వాత తనువు చాలించే అవకాశం ఉందని చెపుతాడు మున్నలూరు కృష్ణశాస్త్రి.

అది విని ఖిన్నుడవుతాడు రాజావారు. ఇరవై నాలుగేళ్ళ వయసులోపే సహనాదేవికి పెళ్ళి చేస్తే ఆ గండం గడిచే అవకాశం వుందని తెలియజేస్తాడు కృష్ణశాస్త్రి.

వికాస్‌చంద్ర వివాహానికి అటెండ్ అవుతారు కార్తికేయ, సంజనా. దారిలో వారికి సిద్ధయోగి మణిసిద్ధుడు తారసపడతాడు. ఇక చదవండి.



అరుదైన అదృష్టం

తన అదృష్టంగురించి చెప్పడంలో సమంత సదా ముందుంటుంది. ఎప్పటికప్పుడు తన అదృష్టాల చిట్టా విప్పుతూనే ఉంటుంది. కెరీర్‌లో తొలి అడుగు నుంచే తన మనస్సుకు నచ్చిన కథలు ఎంచుకోగల అవకాశం లభించిందంటూ చెప్తోంది.

"తొలినుంచి నా మనస్సుకు నచ్చిన కథలు ఎంచుకోగల అరుదైన అవకాశం, అదృష్టం నాకు లభించాయి. నాకు ఇప్పుడు, కెరీర్ ఆరంభంలోనూ కూడా లక్ష్యాలంటూ ప్రత్యేకంగా ఏవీ లేవు. అయితే, కథానాయికగా ఈ దశకు చేరుకోవడానికి మాత్రం ఎంతో పోరాటం చేశాను" అని చెప్పింది.

"బాబూ! భోంచేశారో లేదో వంట ఏమన్నా చేయమంటారా?" అడిగింది వృద్ధురాలు.

"అక్కర్లేదమ్మా. మేం భోంచేసివచ్చాం. మీరు వెళ్ళండి. ఉదయం త్వరగా వంటచేస్తే బాగుంటుంది" అన్నాడు కార్తికేయ.

"అలాగే బాబూ...!" అంటూ అవుటవుస్‌కి వెళ్ళిపోయారు వాళ్ళు.

సంజనాతో లోనకు అడుగుపెట్టి డోర్ మూశాడు కార్తికేయ. హాలునానుకొని ఎటాచ్డ్ బాత్రూమ్‌లతో రెండు డబుల్‌బెడ్ గదులున్నాయి. సకల సౌకర్యాలు ఉన్నాయి. హాలు చివర కిచెను, స్టోర్‌రూమ్ కూడా ఉన్నాయి. డైనింగ్ రూమ్ కూడా అక్కడే ఉంది.

"ఎలా ఉంది మన ఇల్లు?" తిప్పి చూపిస్తూ అడిగాడు కార్తికేయ. "సింపుల్ అండ్ సూపర్బ్. ప్రస్తుతం ఇది చాలు. తరువాత పెద్ద రాజభవనమే కట్టించుకుందాం" అంది సంజనా.

"రాజభవనాలు మనకెందుకు. ఇది చాలు. ఓకే! ఆ గది నీకు. ఈ గది నాకు. వెళ్ళి స్నానంచేసిపడుకో. రాత్రి చాలా టైమైంది. అన్నట్టు అక్కడ కప్‌బోర్డులో నైటీలు, చీరలన్నీ ఉన్నాయి. నీకు నచ్చినవి వేసుకో" అన్నాడు. రెండు చేతులూ నడుంమీద ఉంచుకుని అనుమానంగా చూసింది సంజనా.

"ఇక్కడికి వచ్చేది, ఉండేది నువ్వొక్కడివేగా! లేడీస్ వేర్స్ ఇక్కడికెలా వచ్చాయి? ఎంజాయ్ చేసేవాడివా?" కళ్ళు ఎగరేస్తూ సంజనా నిలదీస్తుంటే కార్తికేయకు నవ్వొచ్చేసింది.

"ఏయ్! అన్యాయంగా మాట్లాడకు. ఏదో రోజు నీతో ఇక్కడికి వస్తానని తెలుసు. అందుకే ముందు జాగ్రత్తగా అవక్కడ ఉంచా. కావాలంటే చూడు. అవన్నీ మడత నలగని కొత్త బట్టలు" అన్నాడు.

"అలాగా... చూస్తాగా" అంటూ భుజంమీద చేయి వేసి కళ్ళలోకి ఆరాధనగా చూసింది.

"మనకి రెండు గదులు అవసరమంటావా? నేను స్నానం చేసి నీ గదిలోకి వచ్చేస్తాను. నువ్వూ స్నానం చేసి రెడీగా ఉండు" అంది గుసగుసలాడుతున్నట్టు.

"స్నానం చేసి రెడీగా ఉండాలా.. దేనికి?" అమాయకంగా అడిగాడు కార్తికేయ.

"జోలపాడి నిద్రపుచ్చుదామని... వద్దా?" కొంటెగా అడిగింది సంజనా.

"వామ్మో... సంజనా... ప్లీజ్ వద్దు.... హద్దు...."

"గాడిదగుడ్డు! యవ్వనాల తోటలో కోరికలనే అందమైన పూలు పూస్తున్నాయి. కంచె దాటొద్దు కోసుకోవద్దంటే ఎలా? మనం ప్రేమించుకున్నాక మనసు ఆగుతుందా! వచ్చేస్తానంతే"

"ఓ మైగాడ్! అల్లరిచేయకు. మన పెళ్ళివరకు ఆ పూలను అలాగే పూస్తూ వుండనీ. ఇప్పుడే కోసేస్తే వాడిపోతాయి. సంజనా గుడ్‌గర్ల్ కదా. వెళ్ళి స్నానంచేసి హ్యాపీగా నిద్రపో..." అంటూ గదిలోకి నెట్టాడు. సంజనా అలిగి ముఖంమీదే ధడాలున తలుపు మూసుకుంది.

నవ్వుకొంటూ తన గదివైపు నడిచాడు కార్తికేయ.

మరునాడు ఉదయం ప్యాలెస్‌కు బయలుదేరడానికి కార్తికేయ రెడీ అవుతున్నాడు. అంతక్రితమే కాఫీ, టిఫిన్లు ముగించారు.

డైనింగ్‌రూమ్‌లో "ప్యాలెస్‌కు నేను రాను. రాజావారితో నాకేంపని? నేను టీవీ చూస్తూంటాను. నువ్వెళ్ళిరా?" అంటూ రానని మొండికేసింది సంజనా.

"రాకపోతే ఎలా? నువ్వు నా సెక్రటరీవి, ల్యాబ్ ఇన్‌చార్జ్‌వి. పక్కన నువ్వు లేకుండా ఎలా? రావాల్సిందే త్వరగా రెడీ అవు" అంటూ ఒప్పించాడు కార్తికేయ.


"కార్తీ... కార్తీ..." అంటూ సంజనా తలుపు కొడుతూంటే ఆలోచనలనుంచి బయటపడి వెళ్ళి తలుపు తీశాడు. ఎదురుగా సంజనాను చూసి నిర్ఘాంతపోయాడు. లంగా జాకెట్‌తో డోర్‌లో నిలబడివుంది తను. చక్కని జరీ డిజైన్‌తో కూడిన గ్రీన్‌శారీ కుప్పగా ఆమె చేతిలో ఉంది.

"ఓ మైగాడ్! సంజూ... ఏంటీ అవతారం?" అంటూ ఫక్కున నవ్వేశాడు.

"నవ్వకు" అంది బుంగమూతిపెట్టి.

"నాకు చీర కట్టడం రాదు. నేర్పించు" అంటూ లోనకొచ్చి నిలబడింది.

అసలే అందాలరాశి. ఆపైన లంగా-జాకెట్‌లో నిలవటంతో ఆమె పరువాలు మతిపోగొడుతున్నాయి. తెల్లని పాలరాతి శిల్పంలా ఉంది. పలకదేరిన బాడీ షేపులు మరులుగొలిపి నరాలు జివ్వుమనిపిస్తున్నాయి.





రామ జన్మభూమివైపు వెళుతున్న కరసేవకులపై నేను పోలీసు కాల్పులు జరిపించటం సరైనదే. దేశ సమగ్రతకోసం నాడు 28 మందిని పోలీసులు కాల్చి చంపాల్సివచ్చింది.

-ములాయంసింగ్ యాదవ్, ఎస్.పి నేత

కొద్దిక్షణాలు గుండెవేగం అనూహ్యంగా పెరిగి పోయి కంగారుపుట్టించాయి.

తనను తాను కంట్రోల్ చేసుకుంటూ విచిత్రంగా చూశాడు. "సంజా! నిజంగానే నీకు చీర కట్టడం రాదా?" అనడిగాడు.

"రాదంటున్నాగా. అక్కడ ఫ్రాక్‌లు, మిడ్డీలు, గౌన్లతో తిరిగేదాన్ని. చీరకట్టు నాకెలా తెలుస్తుంది. ఇండియా వచ్చాక పంజాబీ డ్రస్‌లు, చుడీదార్‌లు అలవాటు చేసుకున్నాను. అవైతే ఎంచక్కా ప్యాంటు, షర్టులా తొడిగేసుకోవచ్చు.

కాని ఈ చీర ఒంటికెలా చుట్టుకోవాలో తెలీటం లేదు. కాని ఎప్పట్నుంచో చీరకట్టాలని నాకు బోలెడు ఆశ తెలుసా?" అంది కళ్ళు చక్రాల్లా తిప్పుతూ.

"ఆశ మంచిదే కాని..." అంటూ ఆపైన మాటలు మింగేశాడు కార్తికేయ. అతడి చూపులు లోతయిన ఆమె నాభికమలంమీదా, నడుం ముడతలమీద చిక్కుకుపోయి మూగవాడైపోయాడు.

అతడి అవస్థ గమనించి ముసిముసిగా నవ్వుతూ ముందుకొచ్చి పెదవులమీద వెచ్చటి ముద్దిచ్చింది.

"ఏంటీ... రాత్రి విందుభోజనం వడ్డిస్తానంటే బెట్టుచేసి ఇప్పుడీ కొంటెచూపులేమిటి?" అంది హస్కీ వాయిస్‌తో.

"వామ్మో!" అంటూ తలవిదిలించి వెనక్కి జరిగాడు కార్తికేయ. "సంజా! ఇనపకచ్చడాలు బిగించిన యోగులుకూడా కాంతలముందు ఏకాంతంలో భోగులయిపోతారంటే అది పెద్ద జోక్ అనుకునేవాడ్ని. కాదని ఇప్పుడు అర్థమవుతోంది.

ఇంత అందాన్ని చూస్తుంటే కరెంట్‌షాక్ తిన్నట్టు మైండ్ బ్లాకయిపోయింది" అన్నాడు.

"అంత అవస్థదేనికి. కావలసింది తీసుకోవచ్చుగా!" అని ఉడికిస్తూ అతడి చేతుల్నిలాగి నడుంమీద ఉంచుకుంది. కంగారుగా చేతులు వెనక్కి లాక్కున్నాడు. "కవ్వించకు... తట్టుకోలేను" అన్నాడు.

తియ్యని గొంతూ

వరుస హిట్లతో 'కీర్తి' బావుటా ఎగరేసిన కీర్తి సురేష్ తన రాబోయే త్రివిక్రమ్, పవన్‌కళ్యాణ్ కాంబినేషన్ చిత్రంలో స్వంతగొంతు వినిపిస్తోంది.

"నా చక్కని ముఖంతోపాటు నా తియ్యని గొంతునూ షేర్‌చేసుకుంటున్నా" అంటూ స్వీట్‌గా ట్వీట్ చేసింది. సంక్రాంతి పండుగకు ఈ తీపి గొంతును వినిపిస్తానంటూ సంబరంగా చెప్తోంది.

"తొలిసారిగా తెలుగులో డబ్బింగ్ చెప్పాను. ఇప్పుడు పరిపూర్ణ తారను" అంటున్నది.



"అయితే చీర కట్టిపెట్టు" అంటూ చీర అతని మీదకు విసిరి చేతులు రెండూ పైకెత్తి ఎల్లోరా శిల్పంలా నిలబడింది.

"ఓర్నాయనో! మగాడ్ని. చీర కట్టడం నాకేం తెలుసు. ఒక్కక్షణం ఆగు" అంటూ "జయమ్మా..." అని పిలిచాడు కార్తికేయ.

వృద్ధనౌకరుభార్యపేరుజయమ్మ. వంటలు అద్భుతంగా చేస్తుంది. పిలవగానే గబగబా వచ్చింది.

"జయమ్మా! ఈ అమ్మాయికి చీర కట్టడం రాదు. నేర్పించు" అని సంజనాను ఆమెకు అప్పగించి గదిలోంచి బయటికి నడిచాడు. ముసిముసిగా నవ్వుతూ తలుపు మూసింది జయమ్మ.

కాసేపు హాల్లో కూర్చున్నాడు కార్తికేయ. ఇరవైనిమిషాలతర్వాత తలుపుతీసిన అలికిడి విని తలతిప్పి చూశాడు. అంతే కాసేపు కన్నార్పటం మర్చిపోయాడు. హఠాత్తుగా గగనతలంలో మెరిసిన మెరుపుకన్య డోర్‌లో ప్రత్యక్షమైందా అనిపించింది. చీరలో దివినుంచి దిగివచ్చిన దేవకన్యలా మెరిసిపోతోంది సంజనా.

"ఓకేనా?" కళ్ళెగరేస్తూ అడిగింది సంజనా.

"డబుల్ ఓకే! ఇక బయలుదేరదాం..." అంటూ లేచాడు కార్తికేయ. "బాబూ! భోజనానికి వచ్చేస్తారుగా?" కిచెన్‌వైపు వెళుతూ అడిగింది జయమ్మ.

"బహుశా రాకపోవచ్చు. ప్రిపరేషన్స్ ఏమీ వద్దు... వచ్చాక చూద్దాం" అన్నాడు కార్తికేయ... మరికొద్దిసేపట్లోనే జీప్‌లో ప్యాలెస్‌కు బయలుదేరారు సంజనా, కార్తికేయలు.

DISHA PATANI Photography : NICK SAGLIMBENI Courtesy : MAXIM



ప్యాలెస్ - రాజావారి ఏకాంతమందిరం. సౌండ్ ప్రూఫ్, ఎ.సి. కలిగినటువంటి పాలరాతి మందిరం. రాజావారు ఎక్కువ సమయం ఇక్కడే గడుపుతారు. సీక్రెట్ విషయాలు ముఖ్యమైన మనుషులతో మాత్రమే ఇక్కడ మాట్లాడతారు. లేదంటే సమావేశమందిరంలోనే వారి దర్శనం.

కార్తికేయతో సమావేశం ఎప్పుడూ ఇక్కడే జరుగుతుంది. వారి మాటలు ఎవరికీ వినిపించే అవకాశం లేదు. టైమ్ ఖచ్చితంగా పదిగంటలయ్యేసరికి రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్ ఆ మందిరంలో ప్రవేశించారు. లాంగ్ టేబుల్‌వెనక కుషన్ ఛైర్‌లో ఆసీనులయ్యారు. ఎయిర్ పర్‌ఫ్యూమ్ సువాసనలు ఆహ్లాదం కలిగిస్తున్నాయి. కార్తికేయ రాకకోసం ఎదురుచూస్తూ ఏవో ఫైల్స్ వెరిఫై చేయసాగారు.


ఇంతలో టేబుల్‌మీది ఇంటర్‌కమ్ సిస్టమ్‌రింగైంది. వెంటనే ఆన్‌చేసి "చెప్పండి వర్మగారూ!" అన్నారు.

"బావగారూ! కార్తికేయ వచ్చాడు" అవతలినుంచి సూర్యప్రకాశవర్మ చెప్పాడు.

రాజధాని నిర్మాణం విషయంలో నా ఆలోచనలు అంతర్జాతీయ స్థాయిలో వుంటే సి.ఆర్.డి.ఎ. ఆలోచనలు గ్రామస్థాయిలో వున్నాయి. -చంద్రబాబునాయుడు
సి.ఎమ్. ఆంధ్రప్రదేశ్



చిలిపి



ఆడవాళ్ళు కంటారు. మగవాళ్ళు కంటారు- ఏమిటి?
కలలు

భర్త బేరం... మరి భార్య?
భారం.

నిప్పులేకుండా కాలేది?
కడుపు.

ఇంటికి దీపం ఇల్లాలైతే మరి భర్త?
చమురు!

మీ గోడ గడియారం సరిగా పని చేయడంలేదు ఎందుకని?
గోడ సరిగా లేదండి.

రాత్రిపూట లైట్లు ఆఫ్ చేసేదెందుకు?
దోమలకు మనం కనిపించకుండా.

మధురమైన సంగీతం?
ఆడవాళ్ళ నిశ్శబ్దం...

మొక్కై వంగనిది మానై వంగునా?
వంగదు, విరుగుతుంది.

'సింహం' ఎలా ఉంటుంది?
బోనులో పెడితే ఉంటుంది.

నిజాన్ని నిర్మొహమాటంగా చెప్పే ఏకైక వస్తువు?
అద్దం.

ప్రతిరోజూ చెవిలో పువ్వు పెట్టుకునేది ఎవరు?
గుడిలోని పూజారి.

'సిటీబస్' ఎక్కడమెందుకు?
'ఎక్సర్‌సైజ్' చేసేందుకు!

"లోనకు పంపించండి"
"వెంట ఒక యువతి ఉంది"
"యువతి...? ఎవరామె?"
"తన సెక్రటరీ అంటున్నాడు"
"ఓకే! ఇద్దర్నీ లోనికి పంపించండి"

ఇంటర్‌కమ్ స్విచ్ ఆపి కుతూహలంగా డోర్‌వంక చూశారు రాజావారు. తను ఇండియా వచ్చి రెండేళ్ళయింది. కాబట్టి ఇక్కడి విషయాలు పూర్తిగా తెలీదు. ఆపైన కార్తికేయ కూడ తనకో సెక్రటరీని నియమించుకున్నట్టు ఫోన్‌లో ఎప్పుడూ చెప్పలేదు.

ప్రయోగాలు చివరిదశకు చేరుకుంటున్న ఈ టైమ్‌లో సెక్రటరీ అవసరమా! ఆమె ఒకవేళ శత్రు గూఢచారి అయితే ప్రమాదం గదా. రాజావారి ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి.

అంతలో మందిరం డోర్ తెరుచుకుంది. వెంట చిన్న బ్రీఫ్‌కేస్‌తో ముందుగా కార్తికేయ, అతడి వెనకే అందాలరాశి సంజనా లోన అడుగు పెట్టారు. డోర్ ఆటోమేటిక్‌గా క్లోజయింది.

మోచేతులు టేబుల్‌మీద ఆన్చి వేళ్ళు మడిచి చుబుకం కిందవుంచుకుని లోనకొచ్చిన ఇద్దర్నీ గమనిస్తున్నారు రాజావారు. మొదట ఒకింత విసుగు... ఆ వెంటనే కళ్ళలో విచిత్రమైన మెరుపు... పిమ్మట ముఖంనిండా ఆశ్చర్యం...

ఇలా క్షణంలో అనేక భావాలు ఆయన ముఖంలో కదిలాయి. కార్తికేయ పక్కనే తడబడుతున్న అడుగులతో ఎదురుగా టేబుల్ వద్దకొచ్చి నిలబడింది సంజనా. రాజావారి చూపులు ఆమెను ఇబ్బందిపెడుతున్నాయి. వస్తూనే నమస్తే సార్" అంటూ వినయంగా చేతులు జోడించి నమస్కరించాడు కార్తికేయ. మొక్కుబడిగా తనూ చేతులు జోడించింది సంజనా. "ఎవరీ అమ్మాయి?" సంజనావంక చూస్తూ అడిగారు రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్.

"తను సంజనా సర్"
"సంజనా?"
"అవునండి"

"వెరీ నైస్ నేమ్. చూస్తుంటే మొదటిసారిగా చీర కట్టినట్టుంది. పాపం నడవటానికి ఇబ్బందిపడుతోంది" అన్నారు రాజావిష్ణుచంద్ర గజపతి మహదేవ్

"అవును సార్. ఈ అమ్మాయి ఎన్నారై. బయో టెక్నాలజీలో జీనియస్. ఈ మహాయజ్ఞంలో పాలు పంచుకోవాలని నాతోకలిసి పనిచేయాలని జాబ్‌లో చేరింది. ప్రస్తుతం నా సెక్రటరీ. అలాగే ల్యాబ్ ఇన్‌ఛార్జ్ కూడా"

"బాగుంది. ఇంత బాధ్యతతో కూడిన ఉద్యోగాన్ని ఒక ఎన్నారై అదీ ఒక అమ్మాయికెలా ఇచ్చావ్? తను శత్రుగూఢచారి కాదని నమ్మకం ఏమిటి? నీ ల్యాబ్ సీక్రెట్స్, ప్రయోగ వివరాలు బయటకు పోవని గ్యారంటీ ఉందా?" అని అడిగారు రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్.

"ఉంది సార్! టూ ఇయర్స్‌గా తను మాతో పని చేస్తోంది. ఇంతవరకు చిన్న కంప్లయింట్ కూడా లేదు. నమ్మొచ్చు!"

"నమ్మొచ్చు.... వెరీగుడ్" అంటూ నిట్టూర్చి- "సిడౌన్" అన్నారు ఎదురుగా ఛైర్స్‌ని చూపిస్తూ.

బ్రీఫ్‌కేస్ టేబుల్‌మీద ఉంచి కూర్చున్నాడు కార్తికేయ. "సంజూ! కూర్చో" అన్నాడు సంజనాతో.

అయిష్టంగానే కూర్చుందామె. చిన్నగా నిట్టూర్చి సంజనావంక నిశితంగాచూశారు రాజావారు.

"చూడమ్మాయ్! నీ పేరు సంజనాయేనా...?" అని సూటిగా ప్రశ్నించారు. "కాదనుకుంటున్నారా?" అని ఎదురు ప్రశ్నించిందామె.

"ఒకవేళ... అసలుపేరు మార్చుకుని ఈ జాబ్‌లో చేరావేమోనని చిన్న డౌటు"

"ఆ అవసరం నాకు లేదు"


"అవసరాలు చెప్పిరావు. సమయానుకూలంగా వస్తాయి. నీ పేరెంట్స్ యు.కె.లో ఏంచేస్తుంటారు?"

ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ముఖం మాడ్చుకుని చివాలున లేచి నిలబడింది సంజనా. "కార్తీ! ఇందుకే నేను రానని ముందే చెప్పాను. విన్నావ్ కాదు. ఇది నీతో వచ్చినట్టులేదు. రాజావారితో ఇంటర్వ్యూకి వచ్చినట్టుంది. సారీ! నేను వెళుతున్నాను. నువ్వు తర్వాత రా" అంటూ వెళ్ళిపోవడానికి సిద్ధమైంది.

కార్తికేయకు ఈ పరిస్థితి చాలా ఇబ్బందిగా మారింది.

ఇంకా ఉంది

కులం, మతం, లింగ భేదాలన్నింటినీ బద్దలుకొట్టగలిగిన శక్తివంతమైనవి క్రీడలు.
-జగ్గీ వాసుదేవ్, ఆధ్యాత్మిక గురు



మనుషులంతా ఒక్కటే



ప్రపంచవ్యాప్తంగా రాజరికాలుపోయి ప్రజాస్వామ్యం వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రభువులు ఎంత స్వతంత్రంగా,గౌరవంగా బతికేవారో అంతేగౌరవమర్యాదలతో జీవించేహక్కు ప్రజలకువుండి తీరాలి.

అయితే మనుషులంతా ఒక్కటే అన్నమాటను అంగీకరించలేని మనస్తత్వం కొందరిది. ఎన్నో ఇతర కారణాలతో అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటిని గురించి ఆలోచించి, వారికి సమాన హోదాను కల్పించాల్సిన అవసరం వుంది.

ఎన్నెన్నో అసమానతలను గుర్తించి, వాటిని తొలగించేందుకు ఉద్యమాలు నిర్వహించి, సమానత్వపు చట్టాలనుతీసుకువచ్చేలా ప్రభుత్వాలపై ఒత్తిడిని తీసుకురావాల్సిన అవసరముంది.

ఈ విషయాన్ని ప్రపంచ దేశాలన్నీ గుర్తించి అమలుచేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తుంది మానవహక్కుల దినోత్సవం. ప్రపంచవ్యాప్తంగా **డిశంబర్ 10వ తేదీని మానవ హక్కుల దినోత్సవంగా** జరుపుకుంటారు.

ఐక్యరాజ్యసమితి ఏర్పడిన తొలి సంవత్సరంలో సాధించిన ఒక గొప్ప విషయం మానవ హక్కులతీర్మానం. బలమున్నదేశాలది రాజ్యంగా మారి, వలసపాలనతో ఇతర దేశాలవారిని బానిసలుగా అణిచివేసిన సంస్కృతి రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత క్రమంగా అంతమైంది.

పలు కొత్తస్వతంత్రదేశాలు అవతరించాయి. అవన్నీ ప్రజాస్వామ్య దేశాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. అటువంటి సమయములో ఆ కొత్త దేశాలు తప్పనిసరిగా నిర్వహించాల్సిన విధులలో ఒకటిగా మానవ హక్కుల అంశమున్నది ఐక్యరాజ్యసమితి గుర్తుచేసింది.

యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ అనేది డిశంబర్ 10, 1948న ఐక్యరాజ్యసమితిచేసింది. ఆ తేదీకి గుర్తుగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని డిశంబర్10న ప్రతిఏటా జరపాలని ఐక్యరాజ్యసమితి 1950లో తీర్మానం చేసింది. ప్రతి ఏటా ప్రపంచ శాంతికి ఇచ్చే నోబెల్ బహుమతిని డిశంబర్ 10నే అందచేస్తారు. ఆ విధంగా డిశంబర్ 10ని ఒక ప్రత్యేక దినోత్సవం చేసింది ప్రపంచం.

వాస్తవంలో ఐక్యరాజ్యసమితి తీర్మానాలు అన్ని దేశాలు అంగీకరించాలని లేదు.

ఆ సమితి చేసేది సూచననే, కాని ఐక్యరాజ్యసమితిది నైతిక బలం. ప్రపంచ దేశాలన్నీ ఒక వేదికమీద చర్చించి, తమతమ వ్యతిరేకతలను వినిపించే అవకాశం వినియోగించుకున్న తర్వాత తీసుకునే నిర్ణయం.

అది చట్టం కాకపోయినా ఒక శక్తివంతమైన నైతిక ఆయుధంగా మిగిలినవారిమీద ప్రయోగించగలుగుతారు. ఒత్తిడిని పాలకులమీద పెంచేందుకు ఆ తీర్మానం సహాయపడుతుంది.

ప్రపంచ దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘన అంశాలమీద అధ్యయనంచేసి ఆ యా దేశాలలోని పరిస్థితులను బహిర్గతం చేస్తుంది 'సమితి'.

మానవ హక్కులు లభించని బాధితులు ప్రపంచంలో ఏ మూలన వున్నా వారి గోడును వినిపించేందుకు అవకాశం కల్పిస్తుంది. ఆ బాధితులపట్ల మిగిలిన దేశాలు మద్దతుగా నిలబడతాయి.

1948లో మానవ హక్కుల తీర్మానం చేసినప్పుడు రాజకీయ, పౌర, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను ప్రస్తావించారు. సభ్యదేశాలన్నీ ఆ హక్కులను ప్రజలందరికీ కల్పించాలన్నారు.

ఈ తీర్మానం అమలు తీరును పరిశీలించేందుకు, అంతర్జాతీయ స్థాయి మానవ హక్కుల నిర్మాణం కోసం 'హ్యూమన్ రైట్స్ కమిషనర్' ప్రపంచ సంస్థ తరపున ఏర్పడింది. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ నిర్వహణ అంశంలో ప్రధాన పాత్ర ఆ 'కమిషనర్' కార్యాలయానిదే.

అన్ని రకాల అసమానతలు పోవాలని, అన్ని రంగాలలో అవకాశాలు అందరికీ అందాలన్న లక్ష్యంతో 1948లో ప్రారంభమైన మానవ హక్కుల దినోత్సవానికి 70 ఏళ్ళు వస్తున్నాయి. ఈ 70 ఏళ్ళలో మానవ హక్కుల పరిరక్షణ మెరుగయిందా! అనే ప్రశ్నకు 2006లో హ్యూమన్ రైట్స్ కమిషనర్ చేసిన ప్రకటన 'లేదు' అనే వివరించింది. ప్రపంచంలో రాజకీయ హక్కులు ప్రజలకు అందించని దేశాలు అనేకం.

అందులో ఐక్యరాజ్యసమితిలో వీటో అధికారం వున్న చైనాది ప్రథమ స్థానం. మానవ హక్కులు అందించని చైనాను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత స్వదేశంగా వుంచటం ఒక విచిత్రం.

మానవహక్కుల తీర్మానానికి అర్థంలేదని ఐక్యరాజ్యసమితే అంగీకరించినట్టవుతుంది. ఆర్థికపరమైన అవకాశాలు అందరికీ అందించటంలో పలుదేశాలు విఫలమయ్యాయి. 'పేదరికం' అనేది మానవ హక్కుల అమలుకు పెద్దఅడ్డంకి. విద్య,వైద్య అవకాశాలు అన్నివర్గాలకు ఒకేస్థాయిలో అందటం లేదు. ఇవన్నీ మానవ హక్కుల ఉల్లంఘన కిందికే వస్తాయి. అభివృద్ధి ఫలాలు అందరికీ అందని నమూనాలు నేడు అన్నిదేశాలలో అమలవుతున్నాయి. అంది పుచ్చుకోగలిగినవారు అతివేగంగా ఎదుగుతుంటే వెనకపడిన వర్గాలు మరింత వెనకపడుతున్న వైనాన్ని చక్కదిద్దమన్నదే యు.ఎన్.ఓ. పిలుపు.

హక్కులు, స్వాతంత్ర్యం అనేవి రాజీపడకూడని అంశాలు. ప్రతి ఒక్కరి హక్కులకు మిగిలినవారంతా బాధ్యత తీసుకోవాలి. అన్యాయం జరుగుతున్నచోట కలిసికట్టుగా ఎదిరించి, నిలవమన్నది గత సంవత్సర కాలంగా జరిగిన హ్యూమన్ రైట్స్ థీమ్.

తన హక్కులకు భంగం కలగటంలేదు. ఇతరుల హక్కులగురించి నాకేమిటి అనుకుంటే ఏదో ఒక రోజు నీ హక్కులుకూడా కబళించబడతాయి జాగ్రత్త అన్న హెచ్చరికను గుర్తుచేస్తుంది మానవ హక్కుల దినోత్సవం. హక్కులను కాపాడుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత. బాధ్యతాయుతంగా వ్యవహరించటం ఒక అవసరం. అయితే దురదృష్టవశాత్తు సమాజంలో హక్కుల గురించి పోరాడే సంస్థలు పెరిగాయి. బాధ్యతలు గుర్తుచేసేవారు కరువయ్యారు.

అలాంటి అర్థంలేనిపోరాటాలవలనే మానవహక్కుల సంస్థలకు మన దేశంలో విలువ లేకుండా పోతున్నది. హింసకు పాల్పడకూడదని, చట్టాన్నిధిక్కరించి తుపాకీ చేపట్టటం ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు వ్యతిరేకమని ఈ మానవహక్కులదినోత్సవంనాడైనా ఆ యా గుర్తించి ముందడుగు వేస్తాయని ఆశిద్దాం.

కదిలే బొమ్మల కబుర్లు

నో 'ఐటమ్స్'

ఇద్దరు, ముగ్గురు హీరోయిన్ల నడుమ సర్దుకుపోతూ వస్తున్న క్యాథరిన్ థ్రెస్సా ఐటమ్ సాంగులు చేయనంటూ నొక్కి వక్కాణించి చెప్తోంది.

"పాటల్లో మాత్రమే డ్యాన్స్ చేస్తుంటే నటిగా నాకు ఏమాత్రం సంతృప్తి దొరకదు.

అప్పుడు ఓ హీరోయిన్‌గా నా రూటే మారిపోతుంది. అది నాకు ఎంత మాత్రం ఇష్టం లేదు. ఉన్నంత వరకు ఏదోఒకభిన్నమైనపాత్రలనే అంగీకరిస్తున్నాను. సినిమా అంగీకరించడానికి ముందే నాకథ, పాత్రల గురించి క్షుణ్ణంగా తెలుసుకుంటుంటా" అని చెప్పుకొచ్చింది.

ఏంపాత్రలు దక్కుతున్నాయనో ఈ ఆనందం. ◆





సంతోషం, ఉత్సాహం

తెలుగు పీరియడ్ డ్రామా 'స్వర్ణఖడ్గం'తో టెలివిజన్‌లోకి అడుగుపెట్టడంపట్ల సంజనా ఎంతో ఎగ్జయిట్ అవుతున్నానంటున్నది.

"ఈ షోలో నేను వారియర్ క్వీన్‌గా చేస్తున్నాను. కత్తి యుద్ధం,గుర్రం స్వారీలకోసం బాగా శిక్షణ తీసుకుంటున్నా. ఇటువంటి పెద్ద పాత్ర చేయడం కల నిజమైనట్లుగా వుంది. నేను చేసే సినిమాలకు సంబంధించిన పని అంత సులువైనదేం కాదు. గుర్తింపు కోసం ఎంతగానో కష్టపడుతున్నాను. స్థిరంగా ఎదిగేందుకు శక్తి వంచన లేకుండా కృషిచేస్తున్నా" అని సంతోషంగా, ఉత్సాహంగా చెప్పింది. ◆

Review

ఊపిరి ఆడనివ్వని సినిమా

సినిమాకు వెళ్ళి వచ్చిన ప్రతివోడూ కథ వివరంగా చెప్పేయలేడు. అలాఅని కథ వివరంగా చెప్పడంవచ్చిన ప్రతివోడూ సినిమాతీసేయలేడు. అందుకే అందరు రచయితలు దర్శకుడు కాలేరు.

కానీ అలా అనేసుకోకుండా, తమ బలహీనత తాము గుర్తించకుండా,కథ అల్లేశాం కదా అని కెమేరా కూడా పట్టుకుని, టేక్, కట్, ఓకె అని చెప్పేసుకుంటూ వెళ్ళిపోతే, ఇదిగో అచ్చంగా 'ఆక్సిజన్' సినిమాలా వుంటుంది. పైగా పులిని చూసి వాతలు పెట్టుకునే పని ఒకటి. మురుగదాస్ 'తుపాకీ' సినిమా తీశాడు కదా? మనం కూడా అలా ఎందుకు తీయలేం అని తమకు తామే డిసైడ్ అయిపోయి, తమ దర్శకత్వ ప్రావీణ్యం అంతా ఉపయోగిస్తే, అది కాస్తా సినిమాలో సాంగ్ వీడియోకి బదులు, రికార్డింగ్ డ్యాన్స్ చూసినట్లుగా వుంటుంది.

'ఆక్సిజన్' అన్న మాంచి టైటిల్‌తో వచ్చిన ఈ సినిమా కథేంటంటే, రఘుపతి(జగపతిబాబు)ది పెద్ద కుటుంబం. ముగ్గురు అన్నదమ్ములు (శ్యామ్, అభిమన్యుసింగ్, బ్రహ్మాజీ) భార్య (సితార), కూతురు శృతి (రాశీఖన్నా) ఇంకా చాలామంది.

అలాంటి ఫ్యామిలీని ఇద్దరు శత్రువులు టార్గెట్ చేస్తారు. ఒకరు వీరభద్రం (షియాజీ షిండే). ఇంకొకరు ఎవరోతెలీదు. కానీ ఫ్యామిలీకి చెందిన వారిపై అటాక్స్ జరుగుతుంటాయి. ఇలాంటి టైమ్‌లోఅమెరికానుంచి పెళ్ళిచూపులకువస్తాడు కృష్ణప్రసాద్(గోపీచంద్). అతగాడికి శృతి నచ్చేస్తుంది. పెళ్ళి ఫిక్సవుతుంది.ఇలాంటి టైమ్‌లో కృష్ణప్రసాద్‌పైకూడా దాడి

Review

సేన లేదు సందడీ లేదు

పేరు గొప్ప ఊరుదిబ్బ అంటే ఇదే. సినిమా టైటిల్ చూస్తే, రాజమౌళి సినిమాలెవెల్లో, మల్టీప్లెక్స్ మాదిరిగా వుంటుంది. సినిమా చూస్తే టూరింగ్ టాకీస్‌కుకూడా తక్కువే అన్నట్లువుంటుంది. అదే ఈ వారం విడుదలైన 'ఇంద్రసేన'.

పక్కా తమిళంలో క్లాస్ ఇల్లు, లొకేషన్లు చూడగానే ఎవరైనా గుర్తుపట్టేసే తమిళ మొహాలు, దీనికి తోడు మావోడి మొహం నవ్వినా, ఏడ్చినా ఒకేలా వుంటుంది అనే విధంగా ఎక్స్‌ప్రెషన్లు, ఇలా అన్ని విధాలా, సినిమాకు వెళ్ళిన తరువాత ఎందుకొచ్చాంరా బాబూ అనిపించే సినిమా 'ఇంద్రసేన'.

ఎందుకంటే సినిమా ఆద్యంతం విషాదగీతం ఆలపిస్తూనే వుంటుంది. అదికూడా అర్థంపర్థంలేని విషాదం. 'కోరి చేసుకోరా....' అని వెనకటి ఓ మాట వుంది. ఈ సినిమాలో హీరో క్యారెక్టర్‌ది అలాంటి వ్యవహారం. ప్రేమించి, పెళ్ళిచేసుకుందామనుకున్న అమ్మాయి చనిపోతే, ఇక ఆ జ్ఞాపకాల్లో అలా తాగుతూనే వుంటాడు.



జరుగుతుంది. దానిని అతగాడు తిప్పికొడతాడు. కానీ మళ్ళీ మరోసారి జరుగుతుంది. అప్పుడు అనుకోని సంఘటన జరిగి, మొత్తం కథనే మార్చేస్తుంది.అలా మారిపోయిన కథేంటీ,అసలు ఈ వ్యవహారం అంతా ఏమిటన్నది మిగిలిన సినిమా.

కథలో ఇంటర్వెల్ బ్యాంగ్ వస్తే బాగుంటుంది. అంతేకానీ, ఇంటర్వెల్ బ్యాంగ్ కోసం కథను అటు ఇటు కాకుండా రెండు సగాలు చేస్తే, అర్థవంతంగా వుండదు. ఇంటర్వెల్ బ్యాంగ్ కోసం సినిమా ప్రథమార్థం అంతా వేరే జోనర్‌లోకి తీసుకెళ్ళి, సోది నింపేసి, నడిపించారు.

అదంతా ఫ్యామిలీ డ్రామా,ఫన్ అని ప్రేక్షకులను అనుకోమంటాడు దర్శకుడు.సూపర్ ఇంటర్వెల్‌ట్విస్ట్ ఇచ్చాను కదా అని చూసుకోండి నా రాజా అన్నట్లు ద్వితీయార్థం మొదలుపెడతాడు. ఇంటర్వెల్ బ్యాంగ్ కోసం మొత్తంకథ అంతా ద్వితీయార్థం కోసం దాచేయడంతో సిసింద్రీ గొట్టంలో మందు కూరేసినట్లు వుంటుంది వ్యవహారం. మురుగదాస్ 'తుపాకి' సినిమాచూసి కథ రాసుకున్నాడేమో? దర్శకుడు అని అనుమానం కలుగుతుంది. కానీ 'తుపాకి' సినిమా చక్కగా స్మూత్‌గా పద్ధతిగా సాగుతుంది.ఈ సినిమా గజిబిజి గందరగోళం అన్నట్లు సాగుతుంది.

దాన్ని దర్శకుడు రేస్ స్క్రీన్ ప్లే అని అనుకుని వుండవచ్చు. కానీ అది అంత గొప్పగా అయితేలేదు. దీనికితోడు లాజిక్‌లు గాలికి వదిలేశాడు దర్శకుడు. గొప్ప సందేశాన్ని అండర్ కరెంట్‌గా చెబుతున్నాను అనుకున్నాడు కానీ, అదేమంత గొప్పగా లేదన్న సంగతి గమనించుకోలేదు.

పైగా తొలిసగంలో దర్శకుడి అమెచ్యూరిటీ చూస్తుంటే భలే నవ్వు వస్తుంది. కానీ అతగాడు అందించడానికి ప్రయత్నించిన కామెడీ చూస్తేమాత్రం నవ్వరాదు. ఆలీ కామెడీ ట్రాక్ చూసినా, తొలిసగంలో ఫ్యామిలీ వ్యవహారాలు చూసినా, దర్శకుడు జ్యోతికృష్ణ ఇంకా ఏబిసిడిల రేంజ్‌లోనే వున్నాడనిపిస్తుంది.

హిట్ సినిమాల్లోని అనేక సీన్లు చూసి ఇన్‌స్పయిర్ అయ్యేదశలోనే వున్నాడు తప్ప, తను సీన్లు క్రియేట్ చేసే రేంజ్‌కు ఎదగలేదని అనిపిస్తుంది. ద్వితీయార్థంలో కావచ్చు, ముగింపు సీన్లలో కావచ్చు లాజిక్‌లు అన్నీ వదిలేసి సన్నివేశాలు రాసుకుని, తనకు తానే శహభాష్ అనేసుకున్నట్లు అనిపిస్తుంది.

ఇలాంటి కథకు బలమైన దర్శకుడు కావాలి. అలా బలమైన దర్శకుడు వుండివుంటే తొలిసగం ఇలా వృథాచేయకుండా, ఇంటర్వెల్ బ్యాంగ్ కోసం మలిసగం అలా కుక్కేయకుండా, సరైన ఎమోషన్ సీన్లు రాసుకుని, బలమైన సినిమా మార్చే అవకాశం వుండివుండేది.కానీ అడుగుఅడుగునా వేరే దర్శకులు, సినిమా ప్రభావంతో సినిమా చేయడం వల్ల ఆక్సిజన్ కాస్తా కార్బన్ డయాక్సైడ్ అయిపోయింది. ఇలాంటి సినిమాలో గోపీచంద్, ఒప్పుకున్నాక తప్పుతుందా అన్నట్లు నటించుకుంటూ వెళ్ళిపోయాడు.


మిగిలినవారంతా ఇంతో అంతో నటన వచ్చిన వారే, కానీ దర్శకుడి వ్యవహారం తెలిసిపోయిందికాబట్టి తమకు తోచింది తాము చేసుకువెళ్ళిపోయారు.

ఖర్చు భారీగా చేశారు. అందువల్ల ఫొటోగ్రఫీవరకు ఓ.కె. చిన్నా నేపథ్య సంగీతం తీర్థానికి తీర్థం, ప్రసాదానికి ప్రసాదం అన్నట్లువుంది. సీన్ల దారి సీన్లది, చిన్నా బాదుడు చిన్నాదే.యువన్ శంకర్‌రాజా అందించిన సంగీతంలో ఒక్కపాట బాగుంది. మొత్తం మీద బోలెడు రోజులు షూటింగ్‌లో, మరిన్ని రోజులు కోల్డ్ స్టోరేజ్‌లో వుండి బయటకువచ్చిన ఆక్సిజన్ ప్రేక్షకులకు అంతగా ఊపిరి ఆడనిచ్చే సినిమా కాదు.

ప్లస్‌పాయింట్స్...
పెద్దగా ఏమీ లేవు

మైనస్‌పాయింట్స్...
ఉన్నవన్నీ అవే

పంచ్‌లైన్
కార్బన్ డయాక్సైడ్



అదికూడా మోహం కడుక్కున్న దగ్గరనుంచి,నిద్రపోయేవరకు. అది ఒక్కటి చాలు కదా, మరిన్ని సమస్యలు తెచ్చిపెట్టడానికి. సో, ఇలాంటి ఇంద్రసేన (విజయ్ ఆంటోనీ), కారణంగా తల్లికి బాధ, తండ్రికి దుకాణం పోతుంది, అచ్చం అతగాడిలాగే వుండే తమ్ముడు రుద్రసేన (విజయ్ ఆంటోనీ) ఉద్యోగం ఊడుతుంది. పెళ్ళి ఆగుతుంది.

ఆఖరికి ఈ ఇంద్రసేన జైలుకెళ్తే, ఆ తమ్ముడు రౌడీగా మారాల్సి వస్తుంది. మరింక అలాంటి ఇంద్రసేన జీవితం ఎలా విషాదాంతం అయిందన్నది మిగిలిన సినిమా. ప్రేక్షకుడు అయ్యో అనుకునేలా కథలో విషాదం, అచ్చొ అనుకునేలా విషయంవుండాలి కానీ, అబ్బా.... అనుకునేలా సినిమా వుండకూడదు.

కథలో పాత్రలు సింపతీని పుట్టించాలి కానీ, సింపతీకోసం పాత్రలు తయారుచేయకూడదు. ఎందుకంటే అనుకోకుండా కిందపడినవాడిని చూస్తే అయ్యో అనాలి అనిపిస్తుంది తప్ప, కోరి కష్టాలు తెచ్చుకునేవాడిని చూసి కాదు.ఆడు అంతేరా... అని జనం లైట్ తీసుకుంటారు.

'ఇంద్రసేన' సినిమాతో ఇదొక్కటే సమస్య కాదు. సినిమా ఆద్యంతం తమిళ లుక్‌తో నడుస్తుంది. విలన్ దగ్గరనుంచి ప్రతి ఒక్కరు, అన్ని క్యారెక్టర్లు నేలబారుగా, తమిళ వాసనతో వుంటాయి. మన ప్రేక్షకులకు ప్రతీదీ గ్లామరస్‌గా వుండాలి. పనిమనిషి అయినా కాస్త లీడ్ యాక్ట్రస్ వుంటేనే చూస్తారు.కానీ అక్కడ వ్యవహారం వేరు.

అంతా అత్యంత సహజంగా వుండాలి. మనకు హీరో వెళ్ళాడు అంటే అది భారీ పబ్ అయి వుండాలి. అక్కడ ఓ చిన్న సారాకొట్టు అయితే చాలు. ఇలా కథ ఆకట్టుకునేలా లేకుండా, సినిమా హంగులు చూడగలిగేలా లేకుండా వుంటే, పరిస్థితి ఏమిటి? అందుకే 'ఇంద్రసేన' టైటిల్ మల్టీప్లెక్స్‌లా వుంటుంది. సినిమా టూరింగ్ టాకీస్‌లా వుంటుంది.

సినిమా ప్రథమార్థం దగ్గరనుంచి ఇంటర్వెల్‌దాకా ప్రేక్షకుడి పని ఏమిటో ఈ సినిమా అన్నది చూడాలని. ఇంటర్వెల్ నుంచి అయిపోయేదాకా, ఏమిటో ఈ సినిమా అనుకుంటూ చూడడం.

హీరో విజయ్ ఆంటోనీకి వైవిధ్యమైన కథలు ఎన్నుకుంటాడు అని పేరు. అందువల్ల ఈ సినిమా మీద కాస్త ఆసక్తి వుంటుంది. సినిమా ప్రారంభం, ఇంద్రసేన క్యారెక్టర్ పరిచయంతో ఆ ఆసక్తి కాస్త సజీవంగానే వుంటుంది.

కానీ రాను రాను సినిమా అలా ఓ నవల మాదిరిగా చాప్టర్లు చాప్టర్లు అనాసక్తిగా సాగిపోతూ వుంటే, తల పట్టుకోవడం మినహా చేసేదేమీ వుండదు.

విజయ్‌ఆంటోనీ ఫేస్‌కితగినరెండు హీరోపాత్రలు. అలా చేసుకుంటూ వెళ్ళిపోయాడు. మిగిలినవాళ్ళ గురించి చెప్పడానికి ఏమీ వుండదు పెద్దగా. సాంకేతిక విలువలుఫరవాలేదు. నేపథ్యసంగీతం బావుంది. అంతకు మించి చెప్పడానికేమీ లేదు. ఎ.సిలో నిద్రపోవాలంటేవెళ్ళాలి కానీ, థియేటర్లోకాలక్షేపంకోసం కూర్చోవడానికి కూడా అంతగా ఉపకరించదీ సినిమా.

ప్లస్‌పాయింట్స్...
సినిమా టైటిల్

మైనస్‌పాయింట్స్...
సినిమా

పంచ్‌లైన్
'ఏందిరా ఈ సేన'

Review

జనాల జవాను

ఇంటికన్నా దేశం గొప్పది, ఓ కుటుంబం పోయినా ఫరవాలేదు. కానీ దేశంపోతే లక్షలాది కుటుంబాలు పోతాయి అనే ఓ మెసేజ్ మాత్రం పక్కాగా జోడించగలిగిన సినిమా 'జవాన్'. సాయిధరమ్ తేజ హీరోగా బి.వి.ఎస్.రవి దర్శకత్వంలో కృష్ణ నిర్మించిన 'జవాన్' ఈ వారం థియేటర్లలోకి వచ్చింది.ఇలా వచ్చిన ఈ 'జవాన్' కథేంటంటే....

ఆరెస్సెస్ భావజాలంతో పెరిగి పెద్దయినవాడు జయ్ (సాయిధరమ్). ఎలాగైనా దేశంలోని ప్రఖ్యాత డిఫెన్స్ సంస్థ డి.ఆర్.డి.ఓలో సైంటిస్ట్ కావాలన్నది కోరిక.జయ్‌కు చిన్ననాటి స్నేహితుడు కేశవ (ప్రసన్న). చిన్నప్పటినుంచే డబ్బు తప్ప మరేదీ అక్కర్లేదు అంటూ పెడత్రోవపడతాడు.

ఇలాంటి నేపథ్యంలో డి.ఆర్.డి.ఓ రూపొందిస్తున్న మిస్సైల్ లాంచర్ ఆక్టోపస్‌ను తన చేతుల్లోకి తీసుకోవాలని పన్నాగం పన్నుతాయి శత్రుదేశాలు.

అయిదు వందల కోట్ల ఈ డీల్ కేశవకు వస్తుంది. డి.ఆర్.డి.ఓలోకి వెళ్ళి దానిని తేగల సమర్థుడు కేవలం జయ్ అనే అభిప్రాయంతో అతగాడిని కార్నర్ చేయాలని, అతడి కుటుంబాన్ని టార్గెట్ చేయాలని కేశవ ప్రయత్నాలు ప్రారంభిస్తాడు.

కానీ ఇవన్నీ తన స్నేహితుడేచేస్తున్నాడని జయ్‌కు తెలియదు. ఇలా స్టార్ట్ అయిన గేమ్ ఎలా ముగిసిందన్నది మిగిలిన సినిమా. 'ధృవ' సినిమా చూసి కాస్త ప్రభావితం అయినట్లున్నాడు దర్శకుడు కమ్ కథకుడు బి.వి.ఎస్.రవి.

మంచి సినిమాను తీసే ప్రయత్నం అయితే చేయగలిగాడు కానీ, బలమైన ముద్రవేయగల సినిమాను మాత్రం అందించలేకపోయాడు.

'ధృవ' సినిమాను చూసి కేవలం రెండు పాత్రలు సృష్టించి, దాని చుట్టూ కథ అల్లేసుకుంటే సరిపోదు. ఆ రెండు పాత్రలను మరింత బలంగా రూపొందించగలిగే సన్నివేశాలు రాసుకోగలగాలి. అక్కడ దర్శకుడు దారుణంగా ఫెయిలయ్యాడు.

అయిదు వందల కోట్ల డీల్ చేతిలోకి తీసుకున్న విలన్ అంటే ఎంత బలంగా, మరెంత భయంకరంగా వుండాలి.అలాంటి విలన్ పాత్రను దర్శకుడు సృష్టించలేకపోయాడు. ఎంతసేపూ ఒకే ఒక కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని, చిల్లరి ఐడియాలు చేస్తూ వుండే విలన్ బలమైన విలన్ ఎలా అవుతాడు?

సినిమాకు కీలకమైన సన్నివేశాలు అన్నీ బలహీనమే. ముఖ్యంగా క్లైమాక్స్. సినిమాకు బలమైన క్లైమాక్స్‌ను రాసుకోవడంలోనే దర్శకుడు పూర్తిగా విఫలమయ్యాడు. ఇక సినిమాలో లాజిక్‌లు అయితే పూర్తిగా గాలికి వదిలేశాడు దర్శకుడు.

సూట్‌కేస్‌లో పట్టే మిస్సైల్ లాంచర్ అంటాడు. దాన్ని భారీ లారీలో పంపిస్తాడు. అదికూడా పెద్దగా సెక్యూరిటీ లేకుండా. అలాగే దాన్ని చూపించినప్పుడు మహాభారీగా చూపిస్తాడు. అయిదు వందల కోట్ల



డీల్ అంటాడు.విలన్ చూస్తే, చేతకానివాడిలా, ఎంతసేపూ ఫోన్‌లో మాటలు తప్ప, చేతలు వుండవు.

అయితే దర్శకుడి విజయం ఎక్కడ వుందీ అంటే సినిమాను పద్ధతిగా నడపడంలో, ఎక్కడా బోర్ కొట్టించకుండా, స్క్రీన్‌ప్లేలో ఏమీ పెద్దగా ప్రయోగాలు చేయకుండా, తన దగ్గర వున్న చిన్న కథనే కాస్త ఆసక్తిగా చెప్పే ప్రయత్నం చేశాడు.

అది సినిమాకు ప్లస్ అయింది. సినిమాలో వినోదం పాలు లేకున్నా, ఉన్నంతలోనే ఇటు రెగ్యులర్ ఫార్మాట్‌ను,అటు థ్రిల్లర్ ఫార్మాట్‌ను కలిపి స్మూత్‌గా రన్ చేసుకున్నాడు. దానివల్ల సినిమా ఫరవాలేదులే అన్న స్థాయికి చేరుకుంటుంది.

సినిమాకుతగ్గ కాస్టింగ్అన్నది మరో ప్లస్‌పాయింట్ అయింది. జయప్రకాష్, సాయిధరమ్, మెహరీన్, ప్రసన్న, ఇలా అందరూ తమతమ పాత్రలకు పక్కాగా సూట్ అయ్యారు. దానికి తోడు సాంకేతిక సహకారం బాగుంది. తీసినసీన్లు అన్నీపక్కాగా సరిపోయాయి.

అందువల్ల పెద్దగా ఇబ్బందిపడడు ప్రేక్షకుడు. కానీ అవసరమైన చోటల్లా మరింత బలమైన సీన్లు రాసుకుని వుంటే సినిమా స్థాయి ఖచ్చితంగా మళ్ళీ 'ధృవ' రేంజ్‌లో వుండేది. కానీ ఇప్పుడు జస్ట్ ఇమిటేషన్ జ్యూయలరీగా మారిపోయింది.

ఈ సినిమా ఎవరికిపనికివస్తుంది అంటే హీరో సాయిధరమ్ తేజకే. ఎందుకంటే సరైన హిట్‌లేకుండా ఇబ్బందిపడుతున్నాడు. అతగాడికి ఈ సినిమా కాస్త పేరు తెస్తుంది. మరి కొన్ని సినిమాలకు బీజంవేస్తుంది. దర్శకుడు బి.వి.ఎస్.రవి దర్శకుడికి ఫరవాలేదు.

స్క్రిప్ట్ పడితే డీల్ చేయగలడు అన్న నమ్మకం కలుగుతుంది. అంతకన్నా పెద్దగా ఫలితం వుండదు. సినిమాకు థమన్ సంగీతం ప్లస్ అయింది. గుహన్ సినిమాటోగ్రఫీ బాగుంది. దర్శకుడు రాసుకున్న మాటలు చాలావరకు ప్లస్ అయ్యాయి.

కేవలం ఓ థ్రిల్లర్‌గా తీసుకునే అవకాశంవున్న కథను, ఆరెస్సెస్, దేశభక్తి, ఇలాంటివి అన్నీ కలిపి తీయడం వల్ల సినిమా గట్టెక్కేసే అవకాశం ఏర్పడింది.

పైగా దర్శకుడు ఎక్కడా పక్కదోవపట్టకుండా, సబ్జెక్ట్ మీదనే వెళ్ళడంకూడా కలిసి వచ్చింది.

ప్లస్‌పాయింట్స్...

సాయి ధరమ్, స్క్రిప్ట్ ఆర్డర్

మైనస్‌పాయింట్స్...

వీక్ క్లైమాక్స్, వీక్ విలనీ

పంఛ్‌లైన్

మాటలు తప్ప తూటాలు లేవు ◆

ఎలా ఆడుతున్నాయి?

- 'మెంటల్ మది'లో సినిమా యావరేజ్‌గా కూడా మిగలలేదు. పెద్దగా కలెక్షన్లు రాలేదు.
- 'ఖాకీ' సినిమా మాత్రం ఫరవాలేదనే రేంజ్ కలెక్షన్లు తెచ్చుకుంది. ఆపైన 'గృహం' సినిమాకూడా



దాని రేంజ్‌కు తగిన కలెక్షన్లు సాధించింది.
- 'బాలకృష్ణుడు' సినిమా ఫ్లాప్‌గా నమోదైంది.
- ఇక నవంబర్ నెల మొత్తం మీద బోలెడు చిన్న సినిమాలు విడుదలయ్యాయి కానీ, దేనికీ ఎదురు ఖర్చులే తప్ప, వసూళ్ళు లేవు.
- డిశంబర్ ఆఖరివారంకూడా మూడు సినిమాలు విడుదలయ్యాయి. వీటిలో రెండు ('ఇంద్రసేన', 'ఆక్సిజన్') డిజాస్టర్లు అయ్యే సూచనలు క్లియర్‌గా వున్నాయి. ఒకటి మాత్రం ('జవాన్') కాస్త కలెక్షన్లు నమోదు చేయవచ్చు. ◆

'నిత్యా'నందం

కొన్నాళ్ళుగా తెలుగునాట సినిమాలుతగ్గి కామ్‌గా వుండిపోయిన నిత్యామీనన్ మళ్ళీ జోరందుకున్నది. కథ పాత్ర పూర్తిగా నచ్చితే తప్ప చేయనని మొదటి నుంచీ చెప్పుకునే నిత్య అదే సూత్రాన్ని పాటిస్తూ వస్తోంది. ఏ దక్షిణాది భాషలోనైనా మంచి ఆఫర్ వస్తే చేసుకుంటూపోతున్న నిత్యకు, కారణం ఏదైనా ఈమధ్య పెద్దగా అవకాశాల్లేకపోయాయి.

మళ్ళీ అవకాశాలు తలుపు తట్టడంతో ఆనంద పడిపోతున్నది. ప్రస్తుతం ఓ మూడు, నాలుగు సినిమాలు చేయడానికి రెడీ అయిపోయింది. S

చివరి రోజుల్లో...

"మా పూర్వీకుడు మతిరామ్ మొఘలాయిల పాలననుండి విముక్తికోసం ప్రాణాలు అర్పిస్తే నేను బ్రిటీష్ పాలకులనుండి నా దేశమాత విముక్తి కోసం ఉరికంబం ఎక్కుతున్నా... దేశం కోసం మేము చెయ్యదగిన త్యాగం ఇంతకన్నా ఏముంటుంది... నా పెద్దల అడుగుజాడల్లో నడుస్తున్నందుకు ఆనందంగా వుంది"

వంశపారంపర్యంగా ఎటువంటి లక్షణాలు వస్తాయి రూపం, అనారోగ్యాలు వస్తాయన్నది అందరూ అంగీకరించే విషయం. గుణాలు కూడా వస్తాయా!వస్తే పౌరుషం, తిరుగుబాటు ధోరణి వంటి గుణాలు కూడా రక్తంలో ప్రవహిస్తాయా! అనే ప్రశ్నకు 'అవును' అని చెప్పాల్సివస్తుంది విప్లవవీరుడు భాయ్‌బాల్‌ముకుంద్ జీవితంగురించి విన్నప్పుడు.

ఆయన పేరులో 'భాయ్' అని ఎందుకున్నదిఅనే సందేహం ఆ కాలంలోనే చాలామందికివుండేది.కాని ఆ భాయ్ అనేది ప్రజలు గౌరవంగా ఇచ్చిన బిరుదు. ఆ కుటుంబ పెద్ద సాహసం చూసిన తర్వాత ఆయన్నే కాదు ఆయన వారసులందరిని 'భాయ్' అని పిలవటం మొదలుపెట్టారు నాటి పంజాబీలు.

వారి వంశ ఆద్యుడు మతీరామ్ ఔరంగజేబు కాలం నాటివాడు. వీరిది జెలుమ్ జిల్లా. ప్రస్తుతం పాకిస్తాన్‌లో వున్న పంజాబ్‌లో భాగం.

ఆ జిల్లాలో ముస్లిమ్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించిన మతీరామ్‌ని ఖైదీగా పట్టుకుని ఔరంగజేబు ముందు నిలబెట్టారు.

'నువ్వు ఇస్లాం మతం స్వీకరిస్తే చేసిన తప్పు లన్నీ క్షమించి, నిన్ను ఆ ప్రాంత పెద్దగా నియమిస్తా' అని ఆశపెట్టాడు ఔరంగజేబు. మతీరామ్ ఆ ప్రలోభాలకు లొంగ లేదు. ఇస్లామ్ మతం స్వీకరించకుంటే కళ్ళు పీకేస్తానన్నాడు. మతీరామ్ బెదరలేదు.

తలతీసేస్తానన్నాడు. 'నీలాంటివాడి పాలనలో బ్రతికే కన్నా, నా స్వధర్మంలో వుండి ప్రాణత్యాగం చెయ్యటం నాకెంతో ఇష్టం'అని ధైర్యంగా నిలబడిన వాడు మతీరామ్.

అలా ఔరంగజేబుచేతిలో మతీరామ్ తలతీసేయ పడితే ఆ తర్వాత మూడు వందల సంవత్సరాలతర్వాత మతీరామ్ వంశస్థుడు బాల్‌ముకుంద్ బ్రిటీష్‌పాలకులకు ఎదురుతిరిగి ఉరికంబం ఎక్కాడు.

బాల్‌ముకుంద్ తండ్రి భాయ్ మథురదాస్ స్కూల్‌టీచర్‌గా పనిచేస్తుండేవాడు.

1889లో పుట్టిన బాల్ ముకుంద్ మిగిలిన పిల్లల లాగానే నాటి చదువులు చదువుకున్నాడు.

అతనికి పదహారేళ్ళ వయసులో దేశంలో 'వందేమాతరం' ఉద్యమం ఉధృతంగా నడవటం చూశాడు. ఆ ఉద్యమంలో పాల్గొనకపోయినా ఎలాగైనా తాను కూడా పోరాటం చెయ్యాలన్న కోరిక మొదలైంది.

డిగ్రీ చదువుతున్న రోజుల్లో స్వాతంత్ర్య సమర యోధుడు లాలాలజపతిరాయ్‌ని కలుసుకునే అవకాశం వచ్చింది. ఆయనతో తన మనసులోని మాట చెపితే ముందుగా ప్రజల మధ్య పనిచేసి వారిని కలుపుకుని రావటం నేర్చుకోమన్నాడు.అలా పనిచేస్తున్న సమయంలోరాస్ బిహారిబోస్ గురించి విన్నాడు.



భాయ్ బాల్ ముకుంద్
(1889-1915)

1910లో ఉత్తరభారత దేశం విప్లవసంస్థ స్థాపనకు నియమింపబడినవాడు బోస్. పంజాబ్‌లో ఆ పార్టీని ఏర్పాటుచేసి లాహోర్‌ని ఉద్యమకారుల కేంద్రంగా తీర్చిదిద్దటం మొదలు పెట్టాడు. ఆ విప్లవనాయకుడితో కలిగిన పరిచయంతో పంజాబ్ ప్రాంత విప్లవసంస్థ నిర్వాహకుడయ్యాడు బాల్ ముకుంద్.

విప్లవసాహిత్యం పంచి పెడుతుండేవాడు. పోలీసుల కన్ను తన మీద ఉందని తెలుసుకున్న బాల్ ముకుంద్ తన మకాం ఢిల్లీకి మార్చాడు. అయినా లాహోర్‌తో విప్లవసంబంధాలు అలాగే వున్నాయి.

1912లో బ్రిటీష్ పాలకులు తమ రాజధానిని కలకత్తా నుండి ఢిల్లీకి తరలించారు. డిశంబరు 23న నాటి వైస్రాయి హార్డింగ్స్‌ని అతని భార్యను ఏనుగు అంబారీమీద కూర్చోపెట్టి ఢిల్లీ వీధుల్లో తీసుకు వస్తున్నారు. స్వదేశీ పాలకులు అనేకమంది బ్రిటీష్ పాలకులకు తలలు వంచి నమస్కరించి ఆ ఊరేగింపుల్లో సామంతరాజులుగా నడుస్తున్నారు.

ఆ దృశ్యం విప్లవవీరుల రక్తాన్ని కుతకుతా ఉడికించింది.చాందినీచౌక్ ప్రాంతానికి రాగానే ఒక్కసారిగా బాంబులు విసిరారు. వైస్రాయి, అతని భార్యకు హాని కలగలేదుగాని భద్రతా సిబ్బంది మరణించారు. బాంబులు విసిరిన బాల్‌ముకుంద్ మెల్లగా లాహోర్‌కి వెళ్ళిపోయాడు. ఆరునెలలు అజ్ఞాతంగా వున్న బాల్ ముకుంద్ మే 17 1913లో లాహోర్‌లో సమావేశంలో వున్న బ్రిటీష్‌అధికారులమీద బాంబులు విసిరి పొరుగునవున్న జోధ్‌పూర్ సంస్థానంలోకి వెళ్ళాడు.

అక్కడ యువరాజుకు శిక్షణనిచ్చేందుకు ఉపాధ్యాయుడు అవసరం అని ప్రకటన వచ్చింది. ఇంటర్వ్యూలో రాజు బాల్ ముకుంద్ భాయ్ మోతీరామ్ వంశంవాడని తెలియగానే వెంటనే ఉద్యోగమిచ్చాడు. దాదాపు 9 నెలలపాటు రహస్యంగా పనిచేశాడు బాల్‌ముకుంద్.

అయితే ఈలోగా లాహోర్‌లో పోలీసులు పెట్టిన చిత్రహింసలను తట్టుకోలేక ఎవరోకరు బాల్‌ముకుంద్ పాత్ర బయటపెట్టారు. ఫలితంగా జోధ్‌పూర్‌లోని నివాసం మీద దాడిచేసి 1914 ఫిబ్రవరిలో బాల్ ముకుంద్‌ని అరెస్టు చేసి ఢిల్లీకి తరలించారు. ఢిల్లీ కుట్ర కేసుకింద విప్లవవీరుడు బాల్‌ముకుంద్ అతని తోటి విప్లవకారులమీద విచారణ మొదలైంది.

అక్టోబరు 5, 1914న తీర్పు వెలువడింది. బాల్ ముకుంద్‌కి ఉరిశిక్ష విధించారు.

ఆయనతో పాటుగా మరిద్దరికి ఉరిశిక్ష విధించగా మిగిలినవారికి జీవితకాలపు ద్వీపాంతరశిక్ష విధించి అండమాన్‌కి పంపించారు.

తీర్పుప్రకటించటం న్యాయమూర్తి ముగించ గానే బాల్ ముకుంద్ "నాకెంతో గర్వంగా వుంది" అని అరిచాడు. "మా పూర్వీకుడు మతిరామ్ మొఘలాయిల పాలననుండి విముక్తికోసం ప్రాణాలుఅర్పిస్తే నేను బ్రిటీష్ పాలకులనుండి నా దేశమాత విముక్తి కోసం ఉరికంబం ఎక్కుతున్నా...

దేశం కోసం మేము చెయ్యదగిన త్యాగం ఇంతకన్నా ఏముంటుంది...

నా పెద్దల అడుగుజాడల్లో నడుస్తున్నందుకు ఆనందంగా వుంది" అని ప్రకటించాడు. ఉరిశిక్ష కోసం అంబాలా జైలుకు తరలించారు.

బాల్ ముకుంద్ అరెస్టు వార్త తెలిసినప్పటినుండి ఆయన భార్య ఆహారం మానేసి, నేలమీద పడుకోవడం మొదలుపెట్టింది.నిత్యం ధ్యానంలో వుండేది. చివరికి 1915 మే 11న బాల్ ముకుంద్‌ని ఉరితీశారు. అప్పటికి ఆయన వయసు కేవలం 26 సంవత్సరాలు. భర్త ఉరి తెలిసిన భార్య అలా ధ్యానంలోనే సమయం గడుపుతూ కళ్ళు మూసింది.ఆమె వయసు 20 కూడా వుండదేమో!

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్న-సమాధానం

ఉత్తమ ప్రశ్నకు ₹500
ప్రతి ప్రశ్నకు ₹300 బహుమతి

▸ టి.రమ్యదీప్తి, సత్తెన్నపల్లి
మనుషుల నైజం అంటే?
కష్టాలొస్తే అందరి దగ్గరకు వెళ్ళడం సుఖాలొస్తే అందర్నీ విడిచి వెళ్ళడం.

▸ కె.హెచ్.రామకృష్ణారెడ్డి, బెంగళూరు
అనాదిగా వస్తున్నది?
నాది.

▸ పి.నాగలక్ష్మి, తుర్లపాడు
టీచర్ అవాక్కయ్యేది?
ఆకాశానికి నిచ్చెనెయ్యటం సాధ్యమా అంటే గ్రాఫి క్స్‌లో సాధ్యం టీచర్ అన్నప్పుడు.

▸ ఎన్.ఎస్.చంద్రబోస్, విశాఖపట్నం
'కుటుంబం' కలిసుండేదెక్కడ?
ఫోటో ఆల్బమ్‌లో.

▸ ఎన్.ఎస్.చంద్రబోస్, విశాఖపట్నం
'వాటర్' నుండి 'కరెంట్' ఎందుకు తీస్తారు?
మనం స్నానంచేసేటప్పుడు 'షాక్' కొట్టకుండా ఉండడానికి.

▸ ఎమ్.కృష్ణ, కాకినాడ
రంగస్థల నటుల కితాబు?
ఒన్స్‌మోర్.

▸ ఎస్.శంకరయ్య, కోసిగి
నాడు... నేడు...?
పేదరికంతో చిరిగిపోయిన బట్టలు వేసుకునేవారు నాడు. ఫ్యాషన్‌కోసం చిరిగిపోయిన బట్టలు వేసుకుంటున్నారు నేడు.

▸ ఎస్.వి.సుదర్శనరావు, గుడివాడ
చేపలను పట్టుకోవడానికి 'నెట్' వాడతారు. మరి అమ్మాయిలను పట్టుకోవడానికి వాడేది?
ఇంటర్‌నెట్.

ఈ కార్టూన్ మీదే



B క్వోట్స్

"మా దేశంలో లైడిటెక్టర్‌ని విరివిగా వాడతాం తెలుసా"అని చెప్పాడు అమెరికా పోలీసు ఆఫీసర్.

"మేమూ అంతే... మా దేశంలో ప్రతి ఒక్కరి ఇంట్లో ఒక లైడిటెక్టర్ వుంటుంది" అన్నాడు భారతీయ పోలీసు అధికారి.

"ఏ దేశంనుండి కొంటారు!" అని అడిగాడు అమెరికన్.

"కొనటం ఏమిటి! మేం పెళ్ళిచేసుకుంటాం"

ఏమిటే మీ ఆయన ఇంతకుముందు మర్యాదస్తుడిగా వుండేవాడు. ఇప్పుడంతా పైనుండి కిందిదాకా చూస్తున్నాడు. మాటల్లో డబుల్ మీనింగ్‌లు ప్రయోగిస్తున్నాడు.

అదా... ఆయన ఈ మధ్య సినిమా సెన్సారింగ్ బోర్డ్‌లో మెంబర్ అయ్యాడులే.

మహిళామండలిలో ఫ్యాన్సీడ్రెస్ పోటీలు పెట్టారు. అందరినీ భయపెట్టగలిగిన వేషంలో రమ్మన్నారు. అందరినీ పరిశీలించి కాంతమ్మని విన్నర్‌గా ప్రకటించారు. టీవీ ఛానల్‌వాళ్ళు వచ్చి అంతగా ఎలా భయపెట్టారండీ అందరినీ అడిగితే "ఏముంది... ఇవాళ మేకప్ ఏమీ వేసుకోకుండా మామూలుగా వచ్చా"

"ప్రియా నీ కళ్ళలోకి ఇలా చూస్తుంటే నాకు అసలు కష్టాలే లేవు అనిపిస్తోంది"

"కష్టాలా... నీకేముంటాయి... నన్ను పెళ్ళిచేసుకోకుండా!"

"స్వర్గీయ రామలింగయ్య విమానంలో ప్రయాణం చేస్తుండగా పక్కసీటులో వున్న వ్యక్తి ఏదో విషయం మీద ఎందుకండీ అలా నిజాలు చెప్పటం...అబద్ధం చెప్పి తప్పించుకోక" అన్నాడు.

"నిజమే అనుకోండి... కాని అబద్ధాలు ఆడటానికి నేను మీలాగా లాయర్‌ని కాదు కదా..." అంటూ ఎదురు చురక అంటించాడు.

"అమ్మాయి పెళ్ళి విషయం ఏం చేశారు?"

"మన అమ్మాయికి తగిన సంబంధం వెతుకుతున్నా... ఎవడో ఒకడు తలకు మాసినవాడికి ఇవ్వలేం కదా..." అన్నాడు భర్త.

"నిజమేనండి... ఇంత ఆలోచన మా నాన్న అప్పుడు ఎందుకు చెయ్యలేదో..." అంది భార్య.

ఎవడైనా సరే మా నాన్నముందు నోరు తెరవాల్సిందే తెలుసా! చెప్పాడు స్కూల్ కుర్రాడు.

ఏమిరా! మీ నాన్న అంత భయంకరంగా వుంటాడా!

కాదు... టీచర్... మా నాన్న డెంటిస్టు...

శ్రీలక్ష్మి ఫోన్‌చేసి "ఇవ్వాళ మా ఇంట్లో ఎవరూ లేరు వస్తావా ఆనంద్" అని అడిగింది.

ఆనంద్ సరే అనగానే "వచ్చినా... నన్నేమీ చెయ్యకూడదు" అని రెచ్చగొట్టింది.

"అలాగే నిన్నేమీ చెయ్యను... ప్రామిస్ అన్నాడు ఆనంద్ అమాయకంగా. ఏమి చెయ్యవా! అయితే నువ్వు రావద్దులే... ఆ సురేష్‌ని పిలుచుకుంటా.... బై..." అంటూ ఫోన్ కట్ చేసింది.

"నిన్న గోదావరి ఒడ్డున మీ ఆయన ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, పదిమంది ఆడాళ్ళను వెంటేసుకుని తిరుగుతున్నాడే" అంటూ ఫోన్ చేసింది కాంతం కూతురికి. కంగారేమీ లేదమ్మా... ఆయన గోదావరి టూరిజం గైడ్‌కదా...

SWATI SAPARIVARA PATRIKA PRINTED AT ANIL SWATI PRESS AUTONAGAR VIJAYAWADA
RNI 38008 / 1984 REGD NO.VJ / 025 / 2015-17 L.NO.PMG/ VJA/PWPP/2/2015-17

